




మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక








ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక:69:- మంగళవారం 28 అక్టోబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు27:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్


### తుఫాను వార్తలపై

# సంయమనం పాటించండి

- సోషల్ మీడియా, డిజిటల్ మీడియా నిర్వాహకులను సూచన
- థంబ్‌నెయిల్ ప్రజలను తప్పుదారి పట్టించొద్దు
- సంచలన హెడ్డింగ్‌లతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయవద్దు
- తుపాను సహాయక చర్యలకు ప్రభుత్వ యంత్రాంగం పూర్తి సన్నద్ధంగా ఉంది
- విపత్కర సమయంలో తప్పుడు ప్రచారాలకు, గందరగోళానికి ఆస్కారం ఇవ్వొద్దు
- మొంథా తుఫాను నేపథ్యంలో హెూం మంత్రి వంగలపూడి అనిత


**అమరావతి (మనసులో మాట), అక్టోబరు 27**: మొంథా తుఫాన్ నేపథ్యంలో రాష్ట్ర అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉందని హెూం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఇలాంటి సమయంలో సోషల్ మీడియా, డిజిటల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారాలకు ఆస్కారం ఇవ్వొద్దని హెూం మంత్రి ఒక ప్రకటనలో కోరారు. అన్ని విభాగాలు సమన్వయంతో పని చేస్తున్నాయని ఆమె తెలిపారు. రాష్ట్రంపై తుపాను ప్రభావం ఉంటుందని వాతావరణ హెచ్చరిక వచ్చినప్పట్నుంచి సీఎం ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా అలెర్ట్ అయిందని... గత మూడు రోజుల నుంచి రాష్ట్ర ప్రభుత్వం తుపాను ప్రభావిత ప్రాంతాల్లో అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటోందని మంత్రి అనిత వివరించారు. సీఎం చంద్రబాబుతో పాటు



ఐటీ మంత్రి నారా లోకేష్, తాను ఆర్టీజీ సెంటర్ నుంచి సమీక్షలు నిర్వహించి అన్ని విభాగాలను అలెర్ట్ చేశామని, యంత్రాంగాన్ని సిద్ధం చేశామని అనిత చెప్పారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు సహా వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులందరూ సమన్వయంతో పని చేయడానికి అవసరమైన ప్రణాళికను ప్రభుత్వం సిద్ధం చేసిందని, జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించడంతో పాటు తుపాను సహాయక చర్యలకు అవసరమైన నిధులను విడుదల చేశారని వివరించారు. అలాగే మిగతా 2

### కొలిక్కి వచ్చిన జిల్లాల

# పునర్వ్యవస్థీకరణ




- మరో 10 రెవెన్యూ డివిజన్లు, మండలాలు
- కొత్తగా మరో ఆరు జిల్లాలు
- అమరావతి కేంద్రంగా అర్బన్ జిల్లా
- నేడు సీఎం చంద్రబాబుతో మంత్రి వర్గ ఉప సంఘం భేటీ
- తుది నిర్ణయం ప్రభుత్వానిదే అంటున్న మంత్రివర్గ ఉప సంఘం
- కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాలతో సరికొత్త ఆంధ్ర
- పూర్తిగా మారిపోనున్న నైసర్గిక స్వరూపం
- జిల్లాల పేర్ల మార్పుపై భిన్నాభిప్రాయాలు
- గురజాల జిల్లా ఏర్పాటు హుళుక్కేనా..?

**అమరావతి (మనసులోమాట) అక్టోబరు 27:** రాష్ట్రంలో కొత్త జిల్లాల పునర్వ్యవస్థీకరణ కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల ఏర్పాటు, జిల్లాలకు పేర్ల మార్పు తదితర అంశాలను మంత్రి ఉప సంఘం ప్రభుత్వానికి నివేదించనుంది. ఈ మేరకు మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబుతో మంత్రి వర్గ ఉప సంఘం భేటీఅవుతోంది. ప్రభుత్వం అనుకున్నది అనుకున్నట్లుగా జరిగితే కొత్త జిల్లాల ఏర్పాటుతో ఆయా ప్రాంతాలలో నైసర్గిక స్వరూపమే మారుతుంది. ఇప్పటి వరకు పాలనా పరమైన ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలకు పాలన మరింత సులభతరం కానుంది. గత ప్రభుత్వం పరిపాలనా సౌలభ్యం కోసం 13 జిల్లాలను 26 జిల్లాలుగా ఏర్పాటు చేసింది. వాటికి సంబంధించి పేర్లను కూడా పెట్టింది. అయితే అప్పట్లో ఆ ప్రభుత్వం విమర్శలను ఎదుర్కొంది. కొత్త జిల్లా ఏర్పాటు ప్రక్రియలో ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండానే ఏకపక్షంగా జిల్లాలను ఏర్పాటు చేసిందన్న అసంతృప్తులు, విమర్శలను ఎదుర్కొంది. కాగా కొత్త జిల్లాలను ఏర్పాటుచేయడంలో ఆయా ప్రాంతాల నైసర్గిక స్వరూపమే మారిపోయింది. దీంతో అనేక విమర్శల పాలయింది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కొన్ని కొత్త జిల్లాలను ఏర్పాటు చేయడంతో పాటుగా, రెవెన్యూ డివిజన్లు, మండలాలను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. అయితే ప్రజల భాగస్వామ్యం ఉండాలన్న భావనతో ఆయా ప్రాంతాలను పరిశీలించి అన్నిఅంశాలతో నివేదికలు ఇవ్వాలని కొత్త మంత్రి వర్గ ఉప సంఘం సూచనలు చేసింది. కొత్త జిల్లాలను ఏర్పాటు చేయాలన్న భావనతో ఆయా ప్రాంతాలను పరిశీలించి అక్కడి ప్రజల వినతులను స్వీకరిం చింది. సుమారు 200 అర్జీలు వచ్చినట్లు తెలు స్తోంది. అదే విధంగా పూర్తి స్థాయిలో అధ్యయనం చేసింది. నేడు (మంగళవారం) మంత్రి వర్గ ఉప సంఘం ముఖ్యమంత్రి చంద్రబాబును కలవనుంది. నవంబరు 7 వ తేదీన మంత్రి వర్గం సమావేశం చర్చించి ఆమోద ముద్ర వేసే అవకాశం ఉందని భావిస్తున్న తరుణంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. వెంటనే గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేస్తారు. డిసెంబరు 31 వ తేదీలోగా మొత్తం ప్రక్రియను పూర్తి చేసే అవకాశం ఉంది.

**కొత్తగా ఏర్పాటు చేయబోయే ఆరు కొత్త జిల్లాలు..**

వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 26 జిల్లాతో పాటుగా కూటమి ప్రభుత్వం మరో ఆరు కొత్త జిల్లాలను ఏర్పాటు మిగతా 2

## నేడు రెండోదశ ఎస్ఐఆర్ ప్రారంభం: సీఈసీ



**దిల్లీ, (మనసులోమాట) అక్టోబరు 27:**రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ఓటర్ల జాబితాలను నవీకరించడమే లక్ష్యంగా భారత ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ రెండవ దశను ప్రారంభించనున్నట్లు సోమవారం ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ప్రకటించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో భాగంగా రెండోదశ ప్రక్రియ మంగళవారం ప్రారంభం కానుందన్నారు. గత రెండు దశాబ్దాలలో భారతదేశంలో ఇది మొట్టమొదటి ఇంటెన్సివ్ ఓటర్ల జాబితా సవరణ అవుతుంది. ఓటర్ల రికార్డు ఖచ్చితత్వం పెరిగేలా చూసేందుకు ఎన్నికల సంఘం ఈ కసరత్తు మిగతా 2

# డిజిటల్ అరెస్ట్..అత్యంత భయంకరమైన ముప్పు

### రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

**దిల్లీ, (మనసులోమాట) అక్టోబరు 27:** డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ నేరగాళ్లు ప్రజలను బెదిరింపులకు గురి చేస్తూ..భారీ మొత్తంలో డబ్బును కాజేస్తుండడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ( ఆందోళన వ్యక్తం చేశారు. డిజిటల్ అరెస్టును ప్రజలకు ఉన్న అత్యంత భయంకరమైన ప్రమాదాల్లో ఒకటిగా పేర్కొన్నారు. ఇటువంటి వాటిని ఎదుర్కోవాలంటే సైబర్ నేరాలపై ప్రజలకు పోలీసులు సరైన అవగాహన కల్పించాలన్నారు. పోలీసుల పట్ల ప్రజలకు భయం ఉండకూడదని, వారు తమకు రక్షణగా నిలుస్తారనే గౌరవం ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్రపతి భవన్‌లో ప్రొబేషనరీ ఐపీఎస్‌లను ఉద్దేశించి ప్రసంగించిన ముర్ము ఈ వ్యాఖ్యలు చేశారు. సైబర్ నేరగాళ్లు వీడియో కాల్స్ చేసి..తాము పోలీసులమని బెదిరిస్తారని.. తాము చెప్పినట్లు చేయకపోతే డిజిటల్ అరెస్టు చేస్తామని భయపెడతారని ద్రౌపదీ ముర్ము అన్నారు. ఇటువంటి సమయాల్లో ప్రజలు చాకచక్యంగా వ్యవహరించి పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ డిజిటల్ అరెస్టు ప్రభావం పోలీసు వ్యవస్థపైనా అధికంగా ఉంటుందన్నారు. సైబర్ నేరగాళ్లు పోలీసుల మాదిరి ప్రజలను నమ్మించి మోసం చేయడంతో.. అసలైన పోలీసులు ఎవరనే విషయాన్ని కూడా వారు మిగతా 2





**మొంథా తుఫాను ప్రభావం రాష్ట్రంపై గట్టిగానే ఉంటుందని భారత వాతావరణ శాఖ చెబుతోంది. తీరం దాటి క్రమంలో సముద్రం అల్లకల్లోలంగా మారుతుందని స్పష్టం చేసింది.**

# మొంథా మొదలైంది

గంటకు 110 నుండి 120 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని భారీ వర్షాలు సైతం నమోదవుతాయని చెబుతోంది. గతంలో హుద్ హుద్, తిత్లి వంటి తుఫాన్లు ఏపీకి అపార నష్టం కలిగించాయి. మరోసారి అటువంటి హెచ్చరికలే వస్తుండడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ప్రధానంగా ఉభయగోదావరితో పాటు విశాఖపట్నం, జిల్లాలకు భారీ హెచ్చరికలు వస్తున్నాయి. ఉత్తరాంధ్రతో పాటు ఉమ్మడి కృష్ణా జిల్లాలో సైతం ఈ తుఫాను ప్రభావం అధికంగా ఉంటుంది. మరోవైపు తీరం వెంబడి ఉన్న పోర్టుల్లో ఒకటో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు.

## కోస్తా, ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో విధ్వంసం తప్పదా..?

ప్రకృతి ప్రకోపిస్తే ప్రచండం..ఆపై చిగురు టాకులా వణికి పోయే జనం.. ఆ ప్రకృతి ప్రకోపాన్ని ఆపలేకున్నా నష్టాన్ని తగ్గించవచ్చు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో అధికార యంత్రాంగం అంతా అప్రమత్తమై ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నారు. ఏదైనా విపత్తు జరిగాక కాదు..దాని వల్ల ఎవరికీ ఏ హానీ జరగక ముందే.. ఆ విపత్తు తీవ్రతను బట్టి ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తూ ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకుని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడం అభినంద నీయం. నాటి హుదూద్ లాంటి మహా ప్రళయ ప్రచండం చూసిన భయానక పరిస్తితి కళ్ళ ముందు కదలాడుతూ ఉంటే..ఒక్కసారిగా ఒళ్లు జలదరాస్తుంది. రాష్ట్ర ప్రజలను ప్రకృతి విపత్తు నుండి కాపాడుకోవడం పాలకుల కర్తవ్యం కావొచ్చు కానీ ప్రజలకు బాధ్యతతో మెలిగి ప్రభుత్వ సూచనలను పాటిస్తూ మరో రెండ్రోజులు జాగ్రత్తగా ఉండాల్సిన సమయం ఆసన్నమైంది.


### తీరప్రాంత ప్రజలను

### పునరావాస కేంద్రాలకు

# తరలించండి

- ప్రతీ కేంద్రానికి ఇన్‌ఛార్జ్... నాణ్యమైన ఆహారం, మెడికల్ క్యాంపులు
- తాగునీరు కలుషితం కాకుండా ప్రత్యేక చర్యలు
- వాలంటరీగా వచ్చేవారితో సహాయక చర్యలు చేపట్టండి
- జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు నిర్దేశం

అమరావతి (మనసులో మాట), అక్టోబరు 27: మొంథా తుపాను ముప్పు ఉన్న తీర ప్రాంత ప్రజలను తక్షణం పునరావాస కేంద్రాలకు తరలించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మంగళవారం నుంచి తుపాను ప్రభావం తీవ్రంగా ఉండటంతో ప్రజలను అప్రమత్తం చేయాలని చెప్పారు. మిగతా 2






# తుపాను వార్తలపై సంయమనం పాటించండి

**మొదటి పేజీ తరువాయి**

కంట్రోల్ రూంలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం మీడియా ద్వారా, సోషల్ మీడియా ద్వారా కూడా ఎప్పటికప్పుడు ప్రజలకు సమాచారం చేరవేస్తోందని ఆ ప్రకటనలో హెూం మంత్రి పేర్కొన్నారు.

**సోషల్ మీడియా, డిజిటల్ మీడియా సంయమనం పాటించాలి..**

ఇలాంటి సమయంలో ప్రజలకు వేగంగా సమాచారాన్ని చేరవేసే సోషల్ మీడియా, డిజిటల్ మీడియా సంస్థలు తుపాను వార్తల కవరేజ్ విషయంలో సంయమనం పాటించాల్సిన అవసరం ఉందని మంత్రి అనిత అభిప్రాయపడ్డారు. అయితే ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో కొన్ని మీడియా సంస్థలు, సోషల్ మీడియా, డిజిటల్ మీడియా ఫ్లాట్ ఫార్మ్‌లపై తుపాను గురించి తప్పుడు ప్రచారాలు చేస్తున్నట్లు ప్రభుత్వ పరిశీలనలో తేలిందని ఆమె చెప్పారు. ఈ క్రమంలో కొన్ని యూ ట్యూబ్ చానళ్లు, డిజిటిల్ మీడియా సంస్థలు పెట్టే థంబ్ నెయిల్స్ ప్రజలను భయపెట్టేలా ఉంటున్నాయని అన్నారు. సోషల్ మీడియా, డిజిటల్ మీడియాలో పెడుతోన్న కొన్ని థంబ్ నెయిల్స్ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా ఉన్నాయని... ఈ మేరకు ఆర్టీజీ సెంటర్ నుంచి తమకు సమాచారం వచ్చిందని మంత్రి అనిత తెలిపారు. సంచలనాల కోసం పెట్టే తప్పుడు హెడ్డింగ్ లు, థంబ్ నెయిల్స్ కారణంగా ప్రజల్లో తీవ్ర గందరగోళం నెలకొనే అవకాశం ఉందని ఆమె చెప్పారు. ఇది ప్రజల్లో అలజడికి కారణం అవుతుందని... ఈ నేపథ్యంలో తుపాను విషయంలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా కాకుండా.. వాస్తవాలకు అద్దం పట్టే విధంగా వార్తల కవరేజ్ చేయాలని ప్రభుత్వం సోషల్ మీడియా, డిజిటల్ మీడియా సంస్థలను అనిత కోరారు. సంచలనాల కోసం, వ్యూస్ కోసం ప్రజలను భయపెట్టేలా వ్యవహరించడం చట్ట విరుద్ధమన్నారు. అభూత కల్పనలు, అవాస్తవాలు, తప్పుదారి పట్టించేలా తుపానుకు సంబంధించిన సమాచారం ప్రజల్లోకి వెళితే ఆ ప్రభావం ముంపు ప్రాంతాల ప్రజలు, వారి కుటుంబ సభ్యులుపై తీవ్రంగా ఉంటుందని...దీన్ని నివారించాల్సిన అవసరం ఉందన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకుని వాస్తవాలకు అద్దం పట్టేలా తుఫాను వార్తల కవరేజ్ ఉండాలని ప్రభుత్వం ఆయా సంస్థలను హెూం మంత్రి కోరారు. ప్రజలకు సమాచారం చేరవేడంలో అత్యంత కీలకమైన పత్రికలు, టీవీ ఛానెళ్లతో పాటు సోషల్ మీడియా, డిజిటల్ మీడియా మరింత జాగ్రత్తగా, బాధ్యతగా వార్తలు ప్రజలకు చేరవేయాలని హెూం మంత్రి అనిత తెలిపారు

# మొంథా మొదలైంది

**మొదటి పేజీ తరువాయి**

**అమరావతి (మనసులోమాట) అక్టోబరు 27:**నైరుతి, ఆనుకుని ఉన్న పశ్చిమమధ్య బంగాళాఖాతంలోని మొంథా తుపాను సోమవారం సాయంత్రం గంటకు 15 కి.మీ వేగంతో కదిలిందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఇది చెన్నైకి 420కి.మీ, విశాఖపట్నంకి 450 కి.మీ, కాకినాడకి 500 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉందన్నారు. ఇది ఉత్తర-వాయువ్య దిశగా ప్రయాణిస్తూ మంగళవారం ఉదయానికి తీవ్రతుపానుగా బలపడుతుందని వెల్లడించారు. నేడు సాయంత్రం లేదా రాత్రి సమయంలో మచిలీపట్నం , కాకినాడ మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందన్నారు. తీరం దాటే సమయంలో గంటకు 90-110 కి.మీ. వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయన్నారు. దీని ప్రభావంతో కొన్నిచోట్ల అత్యంత భారీ వర్షాలు, శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు అతిభారీ వర్షాలు, రాయలసీమలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అకాశం ఉందన్నారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుని ఇంట్లోనే సురక్షితంగా ఉండాలన్నారు.

**తుఫాను ప్రభావం...**

మొంథా తుపాను 233 మండలాల్లోని 1419 గ్రామాలు ,44 మున్సిపాలిటీల్లో ప్రభావం చూపే అవకాశం ఉందని, ఆయా ప్రాంతాల్లో ఇప్పటికే 2194 రిలీఫ్ క్యాంపులు సిద్ధంగా ఉన్నాయన్నారు జైన్. అవసరమైన చోట పునరావాస కేంద్రాలకు తరలించడానికి జిల్లాల యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. సంరక్షణ కోసం 3,465 మంది గర్భిణీలు/బాలింతలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. స్టేట్ కంట్రోల్ రూమ్ (1), జిల్లా కంట్రోల్ రూమ్(19), రెవెన్యూ డివిజన్లో (54), మండల/గ్రామల్లో కంట్రోల్ రూమ్లు (484) మొత్తంగా 558 కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎటువంటి సహాయం కోసమైనా కంట్రోల్ రూమ్స్ ని 24/7 సంప్రదించవచ్చన్నారు. కమ్యూనికేషన్ సిస్టమ్ కోసం 16 శాటిలైట్ ఫోన్లు, 35 డిఎమ్మార్ సెట్లు, ఇతర పరికరాలు జిల్లాల్లో అందుబాటులో ఉంచామన్నారు. ప్రభుత్వ యంత్రాంగం మీతో ఉందని భయాందోళనలకు గురికావొద్దని సూచించారు. సహాయకచర్యలు కోసం 11 ఎన్డీఆర్ఎఫ్, 12 ఎస్డియార్ఎఫ్ బృందాలు జిల్లాల్లో ఉన్నాయని, మరికొన్ని బృందాలు హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.

# రేపు రెండోదశ ఎస్ఐఆర్ ప్రారంభం: సీఈసీ

**మొదటి పేజీ తరువాయి**

చేపట్టబడింది. సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరించి జనవరి 31, 2026 నాటికి స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి కానున్నందున, మంచుతో కప్పబడిన రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలైన జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, సిక్కిం మరియు లడఖ్‌లతో పాటు, మొదటి దశ సవరణలో మహారాష్ట్రను మినహాయించనున్నట్లు వర్గాలు తెలిపాయి.రేపట్నుంచి అండమాన్- నికోబార్ దీవులు, గోవా, పుదుచ్చేరి, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, లక్షద్వీప్ (9 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాల)లో మంగళవారం నుండి ఓటర్ల జాబితాల ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (%ా×=%) రెండవ దశ ప్రారంభమవుతుంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 7వ తేదీ నుంచి తుదిదశ ఓటర్ల జాబితా ప్రకటన జరుతుందని సీఈసీ వెల్లడించారు12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో రెండవ దశ ఎస్ఐఆర్ ను అమలు చేయబోతున్నామని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ చెప్పారు. అయితే, ఈ చొరవ ఇప్పటికే రాజకీయంగా దుమారం రేపింది. ఈసీ ప్రకటనకు ముందే, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఓటర్ల జాబితా నుండి పేర్లను తొలగించడానికి బీజేపీ కుట్ర పన్నుతోందని ఆరోపించారు.

# డిజిటల్ అరెస్ట్..అత్యంత భయంకరమైన ముప్పు

**మొదటి పేజీ తరువాయి**

గ్రహించలేకపోతారన్నారు. దీనిని నివారించాలంటే సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, పోలీసులు నూతన సాంకేతికతపైనా పట్టు సాధించాలని సూచించారు.

# న్యాయవాదిపై కోర్టు ధిక్కార చర్యలకు నిరాకరించిన సిజెఐ

న్యూఢిల్లీ : తనపై దాడి చేసిన న్యాయవాదిపై కోర్టు ధిక్కార కేసు నమోదు చేసేందుకు సిజెఐ జస్టిస్ బి.ఆర్. గవారు నిరాకరించారని సుప్రీంకోర్టు సోమవారం తెలిపింది. న్యాయవాదికి వ్యతిరేకంగా చర్యలు తీసుకునేందుకు సిజెఐ తిరస్కరించారని పేర్కొంది. కోర్టులో నినాదాలు చేయడం, వస్తువులను విసిరేయడం కోర్టు ధిక్కరణ చర్యల కిందకు వస్తాయని జస్టిస్ సూర్యకాంత్ ,జస్టిస్ జోమాల్య బాగ్చి లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. అయితే చట్టప్రకారం కేసు కొనసాగించాలా వద్దా అనేది సంబంధిత న్యాయమూర్తిపై ఆధారపడి ఉంటుందని వెల్లడించింది. ధిక్కార నోటీసు జారీ చేయడంతో న్యాయవాదికి అనవసరమైన ప్రాముఖ్యత లభిస్తుందని, ఘటన కాలపరిమితి పెరుగుతుందని పేర్కొంది. ఘటన సహజ మరణం పొందేలా చూడాలని తెలిపింది. సిజెఐపై దాడికి పాల్పడిన న్యాయవాది రాకేష్ కిషోర్‌పై ధిక్కార చర్య తీసుకోవాలని కోరుతూ సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ (ఎస్‌సిబిఎ) దాఖలు చేసిన పిటిషన్‌ను ధర్మాసనం నేడు విచారించింది. ఇటువంటి ఘటనలను



నివారించేందుకు మార్గదర్శకాలు రూపొందించడాన్ని పరిశీలిస్తామని తెలిపింది. వివిధ కోర్టుల్లో జరిగిన ఇటువంటి సంఘటలన వివరాలను క్రోడీకరించాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను ఆదేశించింది.అక్టోబర్ 6న విచారణ జరుగుతుండగా కోర్టు గదిలో సిజెఐపై న్యాయవాది షూ విసిరిన సంగతి తెలిసిందే. ఈ చర్యను వ్యతిరేకిస్తూ బార్ కౌన్సిల్ అతని లైసెన్స్‌ను తక్షణమే రద్దు చేసింది.

## చంద్రబాబుకు ప్రధాని మోదీ ఫోన్ !

అమరావతి (మనసులో మాట), అక్టోబరు 27:ఏపీ సీఎం చంద్రబాబుకు ప్రధాని మోదీ ఫోన్ చేశారు. ఏపీకి తుపాను మొంథా గండం పొంచి ఉండటంతో కేంద్రం తరపున పూర్తి స్థాయి సహాయ సహకారాలు ఉంటాయని భరోసా ఇవ్వడానికి మోదీ ఫోన్ చేశారు. తుపాను సన్నద్ధతలు, కేంద్ర బృందాలు అందిస్తున్న సహకారం గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాని మోదీకి వివరించినట్లుగా తెలుస్తోందితుపాను మొంథా ప్రభావం కోస్తాపై తీవ్రంగా ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే చాలా చోట్ల వర్షాలు ప్రారంభమయ్యాయి. కోస్తాలో మేఘాలు కమ్ముకున్నాయి. మంగళవారం, బుధవారం పరిస్థితి తీవ్రంగా ఉంటుందని వాతావరణ నిపుణులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. పరిస్థితి తీవ్రంగా ఉంటుందని భావిస్తున్న ప్రాంతాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలను మోహరింప చేశారుతుపాను వచ్చి వెళ్లిపోయాక వీలైనంత వేగంగా కరెంట్, రోడ్లు వంటి మౌలిక సదుపాయాల్ని అందుబాటులోకి తీసుకు రావడానికి ఇప్పటికే పూర్తి స్థాయిలో సన్నద్ధమయ్యారు. అవసరమైన సరంజామాను రెడీ చేసుకున్నారు. కేంద్రం కూడా ఎలాంటి సాయం అయినా అందించేందుకు సిద్ధంగా ఉండటంతో.. వీలైనంత మేర నష్టం తగ్గించడానికి ప్రభుత్వ యంత్రాంగం శ్రమిస్తోంది.

# కొలిక్కి వచ్చిన జిల్లాల పునర్వ్యవస్థీకరణ

**మొదటి పేజీ తరువాయి**

చేయాలని నిర్ణయం తీసుకుంది. పరిపాలనా సౌలభ్యం కోసం కొత్తగా రంపచోడవరం, మార్కాపురం, పలాస, మదనపల్లి, గూడూరు, అమరావతి ఉన్నాయి. అయితే గురజాల కేంద్రంగా కొత్త జిల్లాను ఏర్పాటు చేయాలన్న డిమాండు వైసీపీ ప్రభుత్వంలోనే వచ్చింది. దీనికి గాను అక్కడ పోరాటం చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అఖిల పక్ష కమిటీని ఏర్పాటు చేశారు. యరపతినేని గురజాల జిల్లాగా ఏర్పాటుచేసే వరకు పట్టు వీడనని కూడా ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. అయితే ప్రభుత్వం ప్రతిపాదించిన కొత్త జిల్లాల ఏర్పాటు ప్రక్రియలో గురజాల లేకపోవడం పల్నాడు వాసులు తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారు. ఇదిలా వుండగా, కొత్తగా ఏర్పాటు కానున్న అమరావతి జిల్లాను అర్బన్ జిల్లాగా ఏర్పాటు చేయబోతున్నారు. దీని పరిధిలో సుమారు 29 గ్రామాలతో పాటుగా మంగళగిరి, తాటికొండ, పెదకూరపాడు, నందిగామ అమరావతిలో కలిపే అవకాశం ఉంది. అదే విధంగా ప్రకాశం జిల్లాలో మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటు చేయనున్నట్లు ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు.మార్కాపురం కేంద్రంగా కనిగిరి, మార్కాపురం, యర్రగొండపాలెం, దర్శి నియోజకవర్గాలు ఉండే అవకాశం ఉంది. అదే విధంగా గూడూరు జిల్లాలో వెంకటగిరి, సర్వేపల్లి, సూళ్లూరుపేట నియోజకవర్గాలు, మదనపల్లి జిల్లా కేంద్రంగా మదనపల్లి, పీలేరు, పుంగనూరు, తబ్బళ్ళపల్లి నియోజకవర్గాలు, పలాస జిల్లాగా మార్చే ప్రతిపాదన ఉన్న నేపథ్యంలో ఇచ్చాపురం, పలాస, టెక్కలి, పాతపట్నం నియోజక వర్గాలు ఉండే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా ..రంపచోడవరం నియోజక వర్గంపై పూర్తి కసరత్తు జరిగినట్లు తెలుస్తోంది. పాడేరు జిల్లా కేంద్రంలో ఉన్న రంపచోడవరం జిల్లా కేంద్రానికి సుమారు 180 కిలో మీటర్లు ఉంది. దీంతో అక్కడి ప్రజలు జిల్లా కేంద్రానికి రావాలంటే సమయంతో పాటుగా వ్యయం తో కూడిన పనిగా భావించిన ప్రభుత్వం రంపచోడవరం కేంద్రంగా జిల్లాను ఏర్పాటుచేయాలని నిర్ణయం తీసుకుంది. దీంతో కొత్త జిల్లాగా రంపచోడవరం వచ్చే అవకాశం ఉంది. రంపచోడవరం, చింతూరు డివిజన్లు కలిపి కొత్తగా ఏర్పాటు చేస్తున్నారు.నూతనంగా 10 రెవెన్యూ డివిజన్లు.. రాష్ట్రంలో మరో 10 రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అద్దంకి, మడకశిర ను రెవెన్యూ డివిజన్లుగా మార్చుతున్న నేపథ్యంలరెవెన్యూ డివిజన్లుగా చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. నియోజకవర్గాల పునర్విభజనను దృష్టిలో ఉంచుకుని కొత్తగా కొన్ని మార్పులు తీసుకొస్తున్నారు. అదే విధంగా కొత్త మండలాల ఏర్పాటు కూడా జరిగే అవకాశం ఉంది. ముఖ్యంగఅదో మండలంలో సుమారు 1.5 లక్ష జనాభా ఉన్న తరుణంలో వాటిని విభజించాలన్న డిమాండు కూడా ప్రభుత్వం వద్ద ఉంది. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే భారీ మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉంది. దీంతో ప్రభుత్వం కూడా మార్పులు చేర్పులపై దృష్టి పెట్టింది. ప్రస్తుతం కృష్ణా జిల్లాలో ఉన్న గన్నవరం, పెనమలూరు నియోజకవర్గాలను ఎన్టీఆర్ జిల్లాలో కలపాలని భావిస్తున్నారు. ఇదే విధంగా 5 ప్రాంతాలు మారే అవకాశం ఉంది. మొత్తం మీదకొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి కసరత్తు పూర్తి చేసింది. అనుకున్న విధంగా గడువులోగా కొత్త జిల్లాల ఏర్పాటు జరగనుంది

# తీరప్రాంత ప్రజలని పునరావాస కేంద్రాలకు తరలించండి

**మొదటి పేజీ తరువాయి**

పునరావాస కేంద్రాల్లో నాణ్యమైన ఆహారాన్ని అందించడంతో పాటు, మెడికల్ క్యాంపులు నిర్వహించాలని సూచించారు. పునరావాస కేంద్రాలకు ప్రత్యేకంగా ఇన్‌ఛార్జ్‌లను నియమించాలని ఆదేశించారు. సోమవారం ఉదయం సచివాలయంలోని ఆర్టీజీఎస్ నుంచి మొంథా తుపానుపై అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి, మధ్యాహ్నం నుంచి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర అధికారులతో టెలీకాన్ఫరెన్స్ చేపట్టారు. తాగునీటి సమస్య తలెత్తకుండా, ఎక్కడా కలుషితం కాకుండా చూసుకోవాలని చెప్పిన సీఎం అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. తుపాను ప్రభావిత జిల్లాల్లో విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించాలని స్పష్టం చేశారు. ఎక్కడా ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించకుండా అధికారులు బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు నిర్దేశించారు. జిల్లాల్లో తుపాను రక్షణ చర్యలను పర్యవేక్షించాల్సిన బాధ్యత కలెక్టర్లదేనని, వాలంటరీగా వచ్చేవారిని తుపాను సహాయక కార్యక్రమాలకు వినియోగించుకోవాలని చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగమంతా నిబద్ధతతో పనిచేసి మొంథా తుపానును సమర్ధవంతంగా ఎదుర్కోవాలని అన్నారు.

**కొండచరియలు జారిపడకుండా జాగ్రత్తలు..**

మానవ ప్రయత్నంలో ఎటువంటి అలసత్వం కనిపించకూడదని చెప్పిన ముఖ్యమంత్రి... వివిధ జిల్లాల కలెక్టర్లతో అక్కడ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. నెల్లూరు జిల్లాలో ఆదివారం రాత్రి నుంచి వర్షాలు కురుస్తున్నాయని... అన్ని రక్షణ చర్యలు తీసుకున్నామని ఆ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సీఎంకు వివరించారు. ఆర్టీజీఎస్ నుంచి సమాచారం ఎప్పటికప్పుడు అందుతుందని..ఎక్కడా చెరువులు, కాలువ గట్లు తెగకుండా చూసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. భారీ వర్షాలతో నీరు ఎక్కడా నిలిచిపోకుండా తుపాను సమయంలో ప్రజలు ఎవరూ బయటకు రాకుండా చూసుకోవాలని చెప్పారు. విజయవాడ, మంగళగిరి, విశాఖ వంటి కొండ ప్రాంతాల్లో కొండచరియలు జారిపడి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని నిర్దేశించారు. మొంథా తుపాను కార్యాచరణ భవిష్యత్తులో వచ్చే తుపాన్లను ఎదుర్కొనేందుకు ఒక మోడల్ కావాలని సీఎం చంద్రబాబు చెప్పారు.

# ఏసిబి చిక్కిన మున్సిపల్ ఉద్యోగులు

**బీమిలి,అక్టోబర్26 (మనసులో మాట):** తగరపువలస గ్రామానికి చెందిన పిన్నింటి దుర్గారావు, అతని తాత పేరుమీద మునిసిపల్ రికార్డులలో వున్న ఇంటి పన్ను అసెస్ మెంట్ ను మార్చి, దాని స్థానంలో అతని భార్య మరదలు పేరును చేర్చవలసినదిగా కోరుచూ, అన్ని ఆధారాలతో, భీమిలి మునిసిపల్ కార్పోరేషన్, జోన్-1 కార్యాలయానికి దరఖాస్తు చేసుకోగా, ఆ దరఖాస్తును ప్రాసెస్ చేసి, వారి పేర్లమీద ఇంటి పన్ను అసెస్ మెంట్ ను మార్చడానికి గాను గాను, అదే కార్యాలయంలో రెవిన్యూ ఇన్స్ పెక్టర్ గా పనిచేయుచున్న ముగడ రాజు మరియు బొగ్గు రోడ్డు - 2 వార్డు సచివాలయంలో టాక్స్ కలెక్టర్ వార్డ్ అడ్మిన్ సెక్రటరి గా పనిచేయుచున్న ఎర్నింటి స్వామి నాయుడులు, అతని వద్దనుండి రూ.60,000/-లు లంచంగా డిమాండ్ చేసినారు. సదరు దుర్గారావు అంత ఇచ్చుకోలేనని అనగా, అయితే రూ. 50,000/- లు అయినా ఇవ్వమన్నారు. అయితే సదరు



దుర్గారావుకు ఆ లంచం డబ్బులు కూడా ఇవ్వడం ఇష్టం లేక, ప్రస్తుతం తన వద్ద అన్ని డబ్బులు లేవని అనగా, అయితే ప్రస్తుతం రూ.30,000/- ఇవ్వు, మిగిలిన రూ. 20,000/- పని అయిపోయిన తరువాత ఇద్దువుగాని అని అన్నారు. అయితే సదరు దుర్గారావుకు ఆ డబ్బులు కూడా ఇవ్వడం ఇష్టంలేక సదరు ఇద్దరు అధికారులపై తగుచర్య తీసుకోవలసినదిగా కోరుచూ విశాఖపట్నం ఎ.సి.బి అధికారులకు రిపోర్టు ఇవ్వగా, వారు ఆ రిపోర్టు ను వారి ఆఫీసు క్రైం. నెం. 8//2025, అవినీతి నిరోధక (సవరణ) చట్టం 2018 సెక్షన్ 7 క్రింద కేసు నమోదు చేసి, సదరు అధికారులు ఇద్దరూ ఆ లంచం డబ్బులు రూ.30,000/-లను ఫిర్యాదు దారుని వద్దనుండి తీసుకొంటుండగా, వారివురిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని, అరెస్టు చేసినారఅరెస్టు కాబడిన వారివురిని రేపు అనగా మంగళవారం నాడు విశాఖపట్నం లోని ఎ.సి.బి. ప్రత్యేక న్యాయస్థానంలో హాజరు పరచనున్నారుప్రభుత్వ కార్యాలయాలలో జరుగుచున్న అవినీతిని గురించి ఎవరైనా సంభందిత జిల్లా ఎ.సి.బి అధికారులకు కాని లేదా ఎ.సి.బి టోల్ ఫ్రీ నెంబరు 1064 లేదా ఎ.సి.బి మొబైల్ నెం. 94404 40057 కు కాని లేదా ఎ.సి.బి ఈ-మెయిల్ ఐ.డి. నెం. complaints-acb@ap.gov.in కు కానీ తెలియపరచవచ్చు.

# పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి చేయాలనేది లక్ష్యం

**-2027లో ప్రధాని మోదీ చేతుల మీదుగా జాతికి అంకితం**

**-పోలవరం పనుల ప్రగతిపై కేంద్రం సంతృప్తి**

**-ఢిల్లీలో సమీక్షా సమావేశం అనంతరం మంత్రి రామానాయుడు వివరాలు వెల్లడి**



న్యూ ఢిల్లీ (మనసులో మాట), అక్టోబరు 27:

పడకేసిన 'పోలవరం' పనుల ను పట్టాలెక్కించి, పరుగులు తీయిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వ పనితీరు పట్ల కేంద్రం పూర్తి సంతృప్తిని వ్యక్తం చేసినట్లు ఏపీ రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఢిల్లీలో సోమవారం కేంద్ర జల శక్తి మంత్రి పాటిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోలవరం పనుల సమీక్షా సమావేశం వివరాలను మంత్రి మీడియాకు వివరించారు. 2019-24 మధ్య జగన్ ఐదేళ్ల పాలనలో పోలవరానికి జరిగిన నష్టాన్ని, విధ్వంసాన్ని, 2024 లో కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తరువాత పరిస్థితులను చక్కదిద్ది.. పనులను పరుగులు పెట్టిస్తున్న నేటి స్థితి వరకు సమీక్షలో చర్చించామన్నారు. కాల వ్యవధి లక్ష్యాన్ని నిర్ణయించుకుని 2027 డిసెంబరు కల్లా.. వీలైతే పుష్కరాలకు ముందు అంటే అదే ఏడాది జూన్ లోనే పోలవరం పూర్తిచేసి ప్రధాని మోదీ చేతుల మీదుగా జాతికి అంకితం చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని పాటిల్ స్వాగతించి, సంతృప్తిని వ్యక్తం చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ కి జీవనాడి, జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరం నిర్దేశిత గడువులో పూర్తి చేయడానికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని కేంద్ర జల శక్తి మంత్రి పాటిల్ హామీ ఇచ్చినట్లు మంత్రి రామానాయుడు స్పష్టం చేశారు. ఇందుకు ఆయనకు, ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ఎన్డీఏ డబుల్ ఇంజన్ సర్కార్ ఉండటం వల్ల పోలవరం పూర్తి కావడం, పోలవరం నీటితో రాష్ట్రం సస్యశ్యామలం కావటం ఖాయమన్నారు. 2019లో తెలుగుదేశం ప్రభుత్వం కొనసాగి ఉంటే 2021 లోనే పోలవరం పూర్తయ్యేదని మంత్రి రామానాయుడు చెప్పారు. 72 శాతం పూర్తయిన పోలవరం ప్రాజెక్టుని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల, రివర్స్ పాలన తో నీరుగార్చడం వల్ల ప్రాజెక్టుకు అపార నష్టం జరిగిందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టుకు జరిగిన నష్టంతో పాటు ఐదేళ్లలో రాష్ట్రంలోని అన్నదాతలకు రావలసిన 50 వేల కోట్ల ఆదాయం నష్టపోయినట్లు మంత్రి అంచనా వేశారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే 23.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు స్థిరీకరణ జరుగుతుం దన్నారు. 28.5 లక్షలు మందికి తాగునీరు అందుతుందన్నారు. 960 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి జరుగుతుందన్నారు. పోలవరంతో రాష్ట్రం దశ దిశ మారిపోవడం ఖాయమన్నారు. ఈ ఆశయంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయం పర్యవేక్షణలో ప్రతి 15 రోజులకు సమీక్ష చేస్తూ పనులను పరుగులు పెట్టిస్తున్నారని చెప్పారు. అందులో భాగంగా అత్యంత కీలకమైన డయాఫ్రమ్ వాల్ 1398 మీటర్లకు గాను ఇప్పటికి 686 మీటర్లు అంటే 56 శాతం పూర్తయినట్లు చెప్పారు. ప్రస్తుత వర్షాకాలంలో రోజుకి 5 లక్షలు పైగా క్యూసెక్కులు వరద నీరు ప్రవహిస్తున్నా పనులు ఆపలేదన్నారు. అదే జగన్ ఐదేళ్ల హయాంలో ఎగువ, దిగువ కాపర్ డ్యాముల మధ్య వరద నీరు రిజర్వాయర్ ను తలపించేదన్నారు. ఇలా జరగకుండా బట్రస్ డ్యామ్ నిర్మించి సిపేజీని అరికట్టామన్నారు. పోలవరం ప్రాజెక్టుకి నాటి జగన్ ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని, దశల వారీ జరిగిన విధ్వంసాన్ని మంత్రి కళ్ళకు కట్టినట్లు వివరించారు. వారి బాధ్యతా రాహిత్యాన్ని ఎండగట్టారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం 2014-19 మధ్య కాలంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఖర్చు పెట్టిన 3750 కోట్లు, జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రియంబర్స్మెంట్ గా వస్తే ఆ నిధులను దారి మళ్లించేసినట్లు మంత్రి రామానాయుడు వివరించారు.

ప్రాజెక్టుకి నిధుల సమస్య లేదు..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోలవరం ప్రాజెక్టుకి రూ.12157 కోట్లు కేంద్రం మంజూరు చేయగా ఇప్పటికే 5052 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు. చేసిన పనులు తాలూకు వివరాలు ఎప్పటికప్పుడు కేంద్రానికి సమర్పిస్తే, దశల వారీగా నిధులు కేంద్రం మంజూరు చేస్తుందని.. అందు వల్ల నిధుల సమస్య లేనే లేదని మంత్రి స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు ఫేజ్ -1కి సంబంధించి (అంటే 41.15 మీటర్ల ఎత్తుకు నీటిని నిలబెట్టే వరకు) నిర్వాసితులు ఎవరైతే ఉన్నారో వారందరికీ నష్టపరిహారం, కాలనీల నిర్మాణం, వసతులు సమకూర్చడం వంటి అన్ని పనులు 2026 మే నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి చెప్పారు. మొదటి ఫేజ్ లో 20,946 మంది నిర్వాసితులు ఉన్నట్లు చెప్పారు. వీరందరికీ 75 కాలనీలు నిర్మించాల్సి ఉండగా ఇప్పటికి 26 పూర్తయినట్లు చెప్పారు. మిగిలిన 49 ప్రోగ్రెస్ లో ఉన్నాయన్నారు. బ్యాలెన్స్ పనులకు, ఇతర సదుపాయాలు సమకూర్చడానికి రూ.900 కోట్లు కేటాయించి టెండర్లు పిలిచామన్నారు. ఫేజ్- 2 కి సంబంధించి నిర్వాసితులకు 2027 మార్చి కల్లా కాలనీలు నిర్మించి, సదుపాయాలు సమకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు రామానాయుడు చెప్పారు.పోలవరం ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేమని చేతులెత్తేసిన నాటి ముఖ్యమంత్రి జగన్ కి, గడువు చెప్పి.. ప్రారంభానికి పనులు పరుగులు పెట్టిస్తున్న నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దక్షతకు తేడా గమనించాలని రామానాయుడు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మొదటి ఫేజ్ లో 41.15 మీటర్లు కాంటూరు కి సంబంధించి 38వేల 060 కుటుంబాలను గుర్తించామన్నారు. ఇందులో మొదటి విడతలో 20,946, తరువాత రాడార్ సర్వే ద్వారా మరో 17,174 కుటుంబాలకు మరో 49 కాలనీలో పురోగతిలో ఉన్నాయని వివరించార 2019-24 జగన్ పరిపాలనా కాలంలో ఒక్క కాలనీలో ఒక్క నిర్వాసితుడి ఇంటికి, అరబస్తా సిమెంట్ గానీ, మౌలిక వసతుల కోసం ఒక్క రూపాయి గానీ ఖర్చు పెట్టలేదని విమర్శించారునాడు చంద్రబాబు ప్రభుత్వంలో నిర్మించిన కాలనీలు తప్ప, ఒక్క నిర్వాసితుడి ఇంటిని కూడా పూర్తి చేయలేదని మంత్రి నిమ్మల అన్నారు.

# మేం గెలిస్తే వేతనాలు రెట్టింపు చేస్తాం

**బీహార్ సీఎం అభ్యర్థి, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ -పంచాయతీరాజ్ వ్యవస్థ, గ్రామ కోర్టుల ప్రతినిధులకు హామీ**

**పట్నా,అక్టోబర్27(మనసులో మాట):** బీహార్ ఎన్నికల్లో మేం గెలిస్తే బీహార్ పంచాయతీ రాజ్ వ్యవస్థ, గ్రామ కోర్టుల ప్రతినిధుల వేతనాలను రెట్టింపు చేస్తామని ఇండియా కూటమి సీఎం అభ్యర్థి, ఆర్జేడీ నేత తేజస్వీయాదవ్ అన్నారు. ఈ కీలక ప్రకటన ఆదివారం చేసి బీహార్ ఓటర్లను ఆయన ఆకట్టుకున్నారు. అంతేకాదు వారికి పెన్షన్, రూ.50 లక్షల బీమా కల్పిస్తామని చెప్పారునితీశ్ నేతృత్వంలోని ప్రభుత్వంలో విసిగిపోయిన రాష్ట్ర ప్రజలు మార్పు కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ఆయనకు ప్రజలు 20 సంవత్సరాలు అవకాశం ఇచ్చినా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేదని విమర్శించారు. తమ ప్రభుత్వం వచ్చిన 20 నెలలలోనే బీహార్‌ను అభివృద్ధిలో నంబర్1 రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని చెప్పారుఎన్డీఏ నాయకులు మహాగఠ్‌బంధన్‌లో చీలికలు ఏర్పడ్డాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారని



ఆగ్రహించారు. వీఐపీ వ్యవస్థాపకుడు, డిప్యూటీ సీఎం అభ్యర్థి ముకేశ్ సహనీ తానూ కలిసే ప్రచారం చేస్తున్నామని, త్వరలో కాంగ్రెస్ అగ్రనేతలు కూడా ఈ ప్రచారంలో పాల్గొంటారని పేర్కొన్నారు. చేతివృత్తులపై బతుకుతున్న వారికి రూ.5లక్షల వడ్డీలేని రుణాన్ని ఇస్తామని హామీ ఇచ్చారు.

## డిజిటల్ అరెస్ట్‌ల మోసాలపై నేడు సుప్రీంకోర్టులో విచారణ



**న్యూఢిల్లీ, అక్టోబర్27 (మనసులో మాట):** డిజిటల్ అరెస్ట్‌ల మోసానికి గురై రూ.కోటికి పైగా పోగొట్టుకున్న వృద్ధ బాధితుల కేసును సుప్రీం కోర్టు సోమవారం విచారణ చేయనుంది. ఈ విచారణను జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీతో కూడిన ధర్మాసనం జరుపుతుందని కాజ్ లిస్ట్ పేర్కొందిఈ తరహా నేరాలపై ఈ నెల 17న జరిపిన విచారణ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర పోలీసల సమన్వయంతో దేశవ్యాప్తంగా కఠిన చర్యలు తీసు కోవాల్సిన అవసరాన్ని సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పింది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం, సీబీఐ వంటివి స్పందించాలని పేర్కొందికొందరు మోసగాళ్లు హరియాణాలోని అంబాల పట్టణంలో ఓ వృద్ధ దంపతులకు కోర్టు జారీ చేసినట్టుగా ఫోర్జరీ పత్రాలు చూపించి, వారి నుంచి రూ.1.05 కోట్లు కొట్టేసిన ఘటనపై సుప్రీంకోర్టు స్వయంగా విచారణ చేపట్టింది. ఇలాంటి మోసాలు న్యాయవ్యవస్థ గౌరవాన్ని, హుందాతనాన్ని దెబ్బ తీస్తాయని, ఇలాంటి నేరాలను సాధారణమైన మోసాలుగా, సైబర్ క్రైమ్ కేసులుగా పరిగణించవద్దని అభిప్రాయం వ్యక్తం చేసింది.

## తోబుట్టువుల ఏఐ చిత్రాలతో బెదిరింపులు..యువకుడి ఆత్మహత్య

**దిల్లీ,అక్టోబర్27 (మనసులో మాట):** సైబర్ నేరగాళ్ల బెదిరింపులకు ఓ యువకుడు బలయ్యాడు. తన తోబుట్టువులకు సంబంధించిన మార్ఫింగ్ ఫొటోలు పంపించి డబ్బులు డిమాండ్ చేయడంతో మనస్తాపం చెందిన యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన హరియాణాలోని ఫరీదాబాద్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఫరిదాబాద్‌కు చెందిన రాహుల్ భారతి (19) అనే యువకుడికి రెండు వారాల క్రితం సైబర్ నేరగాళ్లు పలు చిత్రాలు పంపారు. అందులో అతడి ముగ్గురు తోబుట్టువుల చిత్రాలు మార్ఫింగ్ చేసి ఉండడాన్ని చూసి షాక్‌కు గురయ్యాడు. నాటి నుంచి సైబర్ నేరగాళ్లు అతడికి పలుమార్లు కాల్ చేసి..రూ.లక్షల్లో డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే మార్ఫింగ్ ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తామని బెదిరించారు. దీంతో తీవ్ర మనోవేదనకు గురైన యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబసభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు సైబర్ నేరగాళ్ల బెదిరింపుల వల్లే రాహుల్ భారతి



ఆత్మహత్య చేసుకున్నట్లు వెల్లడించారు. దర్యాప్తులో రాహుల్‌ను సాహిల్ అనే వ్యక్తి బెదిరించినట్లు అతడి ఫోన్‌లో పలు సందేశాలను గుర్తించామన్నారు. అందులో నిందితుడు మృతుడి తోబుట్టువుల అశ్లీల చిత్రాలను పంపి.. డబ్బు డిమాండ్ చేసినట్లు తెలిపారు. అంతే కాకుండా అతడే రాహుల్‌ను ఆత్మహత్యకు ప్రేరేపించినట్లు పేర్కొన్నారు. కేసుపై దర్యాప్తు కొనసాగుతుందన్నారు.

## డంకీ రూట్‌లో అమెరికా ప్రయాణం.. 54 మంది భారతీయులు వెనక్కి



**దిల్లీ,అక్టోబర్27 (మనసులో మాట):** వలసలపై డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం కఠినచర్యలు తీసుకుంటున్న సమయంలో కూడా అమెరికాకు అక్రమ మార్గంలో వెళ్లేవారి సంఖ్య ఆగడం లేదు. అలా డంకీ మార్గంలో తమ దేశంలోకి ప్రవేశించారనే ఆరోపణలతో 54 మంది భారతీయులను అగ్రదేశం వెనక్కిపంపింది దాంతో వారంతా దిల్లీలోని అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారని, వారిని వారి కుటుంబీకులకు అప్పగించామని పోలీసులు వెల్లడించారుఈ 54 మంది భారతీయుల్లో అత్యధికులు హరియాణాకు చెందినవారే ఉన్నారు. కర్నాల్, ఖైతాల్, అంబాలా, యమునానగర్, కురుక్షేత్ర, జింద్, సోనీపత్ నుంచి డంకీ రూట్‌లో అమెరికా వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. అయితే ప్రస్తుతానికి వారిని పంపించిన ఏజెంట్లపై మాత్రం ఎలాంటి ఫిర్యాదు అందలేదు. అక్రమ మార్గంలో విదేశాలకు వెళ్లవద్దని, దానివల్ల కొత్త సమస్యలు కొనితెచ్చుకోవద్దని పోలీసులు సూచించారుఏమిటీ డంకీ రూట్‌విదేశాలకు అక్రమంగా వెళ్లేందుకు అనుసరించే మార్గాన్నే 'డంకీ' రూట్‌గా వ్యవహరిస్తుంటారు ఇది పంజాబీ వాడుక భాష నుంచి వచ్చింది. అంటే ఎటువంటి ప్రణాళిక లేకుండా ఒకచోట నుంచి మరోచోటుకు వెళ్లడం. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి, షిప్ కంటైనర్లు, వాహనాల్లో రహస్య కంపార్టుమెంట్లలో దేశ సరిహద్దులు దాటిస్తారు. ఇందుకోసం భారీ మొత్తంలో ఏజెంట్లు డబ్బులు వసూలు చేస్తారు. ప్రమాదకర పరిస్థితుల్లో అంతర్జాతీయ సరిహద్దులు దాటించుకుంటూ చట్టవిరుద్ధంగా ఓ దేశంలోకి పంపించేందుకు ఇచ్చే షెంజెన్ టూరిస్టు వీసాతో ఈ పద్ధతి మొదలవుతుంది. దీనివల్ల 26 దేశాల్లో తిరిగేందుకు వీలుంటుంది. నకిలీ దస్త్రాలు లేదా వాహనాల్లో రహస్యంగా యూకే లేదా అమెరికా దేశాలకు వెళ్లేందుకు అక్కడ కన్సల్టెంట్ల సాయం తీసుకుంటారు. ఏ దేశంలోకి అక్రమంగా ప్రవేశించాలన్నా ఈ తరహా పద్ధతిని ఉపయోగిస్తారు. కొందరు భారతీయులు మాత్రం కెనడా, అమెరికా, యూకేలకు అక్రమంగా వెళ్లేందుకు ఈ మార్గాన్ని ఎంచుకుంటున్నారు.

## పని చేయకుండానే ఆ అధికారి భార్యకు రూ.37లక్షల జీతం


**దిల్లీ,అక్టోబర్27 (మనసులో మాట):** ఎటువంటి పని చేయకుండానే ఓ అధికారి భార్య రెండు సంస్థల నుంచి రూ.37 లక్షల జీతం పొందిన ఘటన రాజస్థాన్‌లో చోటుచేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని రాజ్‌కంప్ ఇన్ఫో సర్వీసెస్‌లో ఐటీ విభాగం జాయింట్ డైరెక్టర్ ప్రద్యుమ్నా దీక్షిత్ అనే అధికారి భార్య ఏ పని చేయకుండానే లక్షల రూపాయల జీతాన్ని పొందిందని ఆరోపిస్తూ.. ఓ వ్యక్తి రాజస్థాన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.ఓరియన్ ప్రో సొల్యూషన్స్, ట్రీజెన్ సాఫ్ట్‌వేర్ లిమిటెడ్ సంస్థలకు ప్రభుత్వ టెండర్లు ముట్టజెప్పినందుకు గాను ఐటీ విభాగం జాయింట్ డైరెక్టర్ ప్రద్యుమ్నా దీక్షిత్ తన భార్యను ఆయా కంపెనీలలో ఉద్యోగిగా నియమించుకోవాలనే షరతు పెట్టాడు. అందుకు అంగీకరించిన ఆ సంస్థలు వారి వద్ద ప్రద్యుమ్నా దీక్షిత్ భార్య పూనమ్ దీక్షిత్ పని చేస్తున్నట్లుగా తప్పుడు పత్రాలు సృష్టించారు. దీంతో రెండేళ్లుగా ఆమెకు ఆయా కంపెనీల నుంచి నెలవారీ జీతం అందుతోంది. రెండేళ్ల పాటు రెండు కంపెనీలు ఆమెకు మొత్తం రూ.37లక్షల వేతనాన్ని అందించాయి.ఈ విషయంపై దర్యాప్తు చేయాలని రాజస్థాన్



హైకోర్టు అవినీతి నిరోధక బ్యూరో కు ఆదేశాలు ఇవ్వడంతో ఈ ఏడాది జులై 3న అధికారులు విచారణ ప్రారంభించారు. దర్యాప్తులో ఓరియన్ ప్రో సొల్యూషన్స్, ట్రీజెన్ సాఫ్ట్‌వేర్ లిమిటెడ్ సంస్థల ఉద్యోగిగా పేర్కొంటూ.. 2019 సెప్టెంబర్, 2020 మధ్య పూనమ్ దీక్షిత్‌కు చెందిన ఐదు బ్యాంకు ఖాతాలకు జీతం మొత్తం రూ.37 లక్షలు బదిలీ అయినట్లు తేలింది. అయితే ఈ రెండేళ్లలో ఆమె ఒక్కరోజు కూడా ఆ కంపెనీలకు వెళ్లలేదని అధికారులు గుర్తించారు. పూనమ్ దీక్షిత్ ఆయా కంపెనీలలో పని చేస్తున్నట్లు తెలిపే నకిలీ హాజరు నివేదికలకు ప్రద్యుమ్నా దీక్షిత్ స్వయంగా ఆమోదం తెలిపినట్లు అధికారులు పేర్కొన్నారు.

# పాక్‌అఫ్ఘాన్ సరిహద్దులో మరోసారి ఉద్రిక్తతలు..

**ఇస్లామాబాద్,,అక్టోబర్27 (మనసులో మాట):** పాకిస్తాన్-అఫ్ఘనిస్తాన్ సరిహద్దులో మరోసారి ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ఖైబర్ పఖ్తుంఖ్వాలో జరిగిన వేర్వేరు ఆపరేషన్లలో పాకిస్తాన్ భద్రతా దళాలుఅఫ్ఘనిస్తాన్ నుండి రెండు ప్రధాన చొరబాటు ప్రయత్నాలను భగ్నం చేశాయి. నలుగురు ఆత్మాహుతి బాంబర్లు సహా 25 మంది ఉగ్రవాదులను హతమార్చాయని సైనిక మీడియా విభాగం తెలిపింది. ఈ ఘర్షణల్లో ఐదుగురు పాక్ భద్రతా సిబ్బంది కూడా మరణించినట్లు తెలిపింది. ఇంటర్-సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ ప్రకారం, శుక్రవారం రాత్రి ఉత్తర వజీరిస్తాన్, కుర్రం జిల్లాల్లో స్పిన్వామ్, ఘాకి సమీపంలో పాకిస్తాన్‌లోకి సరిహద్దు దాటడానికి ప్రయత్నిస్తున్న రెండు పెద్ద ఉగ్రవాదుల సమూహాల కదలికలను దళాలు గుర్తించిన తర్వాత ఈ ఆపరేషన్లు జరిగాయి"సైనికులు ఈ ఉగ్రవాద గ్రూపులను సమర్థవంతంగా ఎదుర్కొని, పదిహేను మంది ఖ్వారీజ్‌లను హతమార్చారు. వీరిలో ఫిట్నా అల్ ఖ్వారీజ్‌కు చెందిన నలుగురు ఆత్మాహుతి బాంబర్లు ఉన్నారు" అని ప్రకటన పేర్కొంది. నిషేధిత తెహ్రీక్-ఎ-తాలిబాన్ పాకిస్తాన్‌ని సూచించడానికి ఫిట్నా అల్-ఖ్వారీజ్ అనే పదాన్ని గత సంవత్సరం ప్రభుత్వం అధికారికంగా స్వీకరించింది. ఇది ప్రారంభ ఇస్లామిక్ చరిత్ర నుండి హింసాత్మక శాఖతో సమాంతరంగా ఉంది. కుర్రం జిల్లాలోని ఘాకిలో అదే రోజు మరో 10 మంది చొరబాటుదారులు హతమయ్యారని, హతమైన ఉగ్రవాదుల నుండి పెద్ద మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రి, పేలుడు పదార్థాలను స్వాధీనం



చేసుకున్నట్లు ఆ ప్రకటన పేర్కొంది."తుర్కియేలో పాకిస్తాన్ - ఆఫ్ఘనిస్తాన్ ప్రతినిధులు చర్చలు జరుపుతున్న సమయంలో ఫిట్నా అల్ ఖ్వారిజ్ చేసిన ఈ చొరబాటు ప్రయత్నాలు జరిగాయి. ఈ ప్రాంతంలో మిగిలి ఉన్న ఉగ్రవాదులను నిర్మూలించడానికి ప్రస్తుతం శానిటైజేషన్ ఆపరేషన్ జరుగుతోందని పాక్ సైన్యం తెలిపింది. ఇటీవలి నెలల్లో పాకిస్తాన్‌లో ఉగ్రవాద దాడులు బాగా పెరిగాయి. ముఖ్యంగా ఖైబర్ పఖ్తుంఖ్వా, బలూచిస్తాన్‌లో భద్రతా సిబ్బంది, చట్ట అమలు సంస్థలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిగాయి. 2022లో టీటీపీతో కనిపించింది. గత వారం, ఖైబర్ పఖ్తునా?వ అంతటా బహుళ ఆపరేషన్లలో భద్రతా దళాలు 34 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాక్- అఫ్ఘాన్ ఘర్షణను పరిష్కరిస్తానని తెలిపారు.

## రైతుల ఆందోళనపై వివాదాస్పద పోస్ట్.. క్షమాపణ చెప్పిన కంగన

**దిల్లీ,అక్టోబర్27 (మనసులో మాట):** ప్రభుత్వం తీసుకొచ్చిన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా 2020-21లో దేశ రాజధానిలో రైతులు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టిన సంగతి తెలిసిందే. అప్పట్లో రైతుల ఆందోళనపై బాలీవుడ్ నటి, భాజపా ఎంపీ కంగన రనౌత్ చేసిన పోస్టు వివాదాస్పదమయ్యింది. సోమవారం ఈ కేసు విచారణ నిమిత్తం నేడు కోర్టుకు హాజరైన కంగన ఈ సందర్భంగా అప్పట్లో తాను చేసిన పోస్టుకు క్షమాపణలు తెలియజేశారు. ఈ వ్యాఖ్యలు తాను కావాలని చేసినవి కాదని..అలా చేసినందుకు విచారిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా గత నెలలో తనపై నమోదైన పరువు నష్టం కేసును కొట్టేయాలంటూ కంగన సుప్రీంను ఆశ్రయించగా..ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టేసింది.ప్రభుత్వం తీసుకొచ్చిన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా 2020-21 దేశ రాజధానిలో రైతులు పెద్దఎత్తున నిరసనలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మహీందర్ కౌర్ అనే 73 ఏళ్ల మహిళపై కంగనవివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా షాహీన్‌బాగ్‌లో నిరసన ప్రదర్శన నిర్వహించిన బిల్కిస్ బానో, రైతు ఉద్యమంలో పాల్గొంటున్న మహీందర్ కౌర్ ఇద్దరూ ఒకటే నంటూ తాను చేసిన ఒక పోస్టును కంగనా రీ ట్వీట్ చేశారు. ఈ క్రమంలో మహీందర్ కౌర్ ఫిర్యాదు మేరకు కంగనాపై కేసు నమోదైంది.



## అంతర్జాతీయ వృద్ధికి పునాది..



**దిల్లీ,అక్టోబర్27 (మనసులో మాట):-** కౌలాలంపుర్అంతర్జాతీయ సుస్థిరత, వృద్ధికి భారత్-ఆసియాన్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం శక్తిమంతమైన పునాదిగా అవతరిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. 2026ను సముద్రరంగంలో భారత్-ఆసియాన్ సహకార సంవత్సరంగా ప్రకటించారు. అనిశ్చిత పరిస్థితుల్లోనూ ఇరు వర్గాల మధ్య బంధం మంచి పురోగతి సాధించిందని పేర్కొన్నారు. భారత్ - ఆసియాన్(ఆగ్నేయాసియా దేశాల సంఘం) వార్షిక సదస్సును ఉద్దేశించి మోదీ ఆదివారం వర్చువల్ విధానంలో ప్రసంగించారు. దాదాపు 15 ఏళ్ల కిందటే అమల్లోకి వచ్చిన భారత్-ఆసియాన్ సరకు వాణిజ్య ఒప్పందాన్ని (ఏఐటీఐజీఏ) త్వరగా సమీక్షించుకోవాల్సిన ఆవశ్యకతఉందని మోదీ పేర్కొన్నారు. ఈ ఏడాది చివరికల్లా ఆ ప్రక్రియ పూర్తవ్వొచ్చని మలేసియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీం తెలిపారు. కొత్త సభ్యదేశంగా తూర్పు తైమూర్ ఆసియాన్‌లో నూతన (11వ) సభ్యదేశంగా తూర్పు తైమూర్ ఆదివారం లాంఛనప్రాయంగా చేరింది. దీంతో తమ కల సాకారమైనట్లయిందని ఆ దేశ ప్రధానమంత్రి షనానా గుస్మావో పేర్కొన్నారు. 1990ల తర్వాత ఆసియాన్ తొలి విస్తరణ ఇదే. తూర్పు తైమూర్‌ను తైమూర్ లెస్ట్‌గానూ పిలుస్తుంటారుకంబోడియా-థాయిలాండ్ ఒప్పందంకంబోడియా, థాయిలాండ్ ఆదివారం కాల్పుల విరమణ విస్తరణ ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఆసియాన్ వార్షిక శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు కౌలాలంపుర్‌కు వచ్చిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సమక్షంలో కంబోడియా ప్రధాని హున్ మానెట్, థాయ్ ప్రధానమంత్రి అనుతిన్ చర్న్‌విరకుల్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. దీని ప్రకారం- థాయిలాండ్.. తమ వద్ద బందీలుగా ఉన్న 18 మంది కంబోడియా సైనికులను విడుదల చేయాలి. సరిహద్దుల నుంచి భారీ ఆయుధాలను ఇరు దేశాలూ ఉపసంహరించుకోవాలి. ట్రంప్ చొరవతో ఈ రెండు దేశాల మధ్య ఇటీవల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి గమనార్హంపాక్ ప్రధానిపై మళ్లీ ట్రంప్ ప్రశంసలుకంబోడియా-థాయిలాండ్ మధ్య కాల్పుల విరమణ విస్తరణ ఒప్పందంపై సంతకాల కార్యక్రమంలో పాకిస్థాన్ ప్రధాని షహబాజ్, ఆ దేశ సైన్యాధిపతి అసీమ్ మునీర్‌లపై ట్రంప్ ప్రశంసల వర్షం కురిపించారు. వారిద్దరినీ గొప్ప వ్యక్తులంటూ కొనియాడారు. పాక్-అఫ్గానిస్థాన్ సంఘర్షణకు త్వరగా పరిష్కారం కనుగొంటామని పేర్కొన్నారు. గతంలో అమెరికా అధ్యక్షులు యుద్ధాలను మొదలుపెట్టారే తప్ప, ఎవరూ ఆపలేదని వ్యాఖ్యానించారుమరోసారి కిమ్‌తో భేటీ? దక్షిణ కొరియాలో ఈ నెల 31 నుంచి నవంబరు 1 వరకు జరగనున్న ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార సదస్సులో ట్రంప్ పాల్గొననున్నారు. ఆ తర్వాత తాను ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్‌తో సమావేశమయ్యే అవకాశం ఉందని ట్రంప్ తాజాగా పేర్కొనడం గమనార్హం. 2019లో కిమ్‌తో ట్రంప్ భేటీ అయ్యారు.రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ పూర్తిగా తగ్గించుకుంటోంది: ట్రంప్ రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ నిలిపివేయబోతోందని ట్రంప్ మరోసారి పేర్కొన్నారు. ఆసియాన్ సదస్సులో పాల్గొనడం కోసం మలేసియాకు వెళ్తూ ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. "రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ పూర్తిగా తగ్గించుకుంటోంది. చైనా కూడా మాస్కో నుంచి చమురు దిగుమతుల్లో భారీగా కోతలు విధించుకుంటోంది" అని పేర్కొన్నారు. "భారత్-పాకిస్థాన్ ఘర్షణ సహా కొన్ని ఇతర యుద్ధాలు ఆపడం కష్టమని నేను అనుకున్నా. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నిలిపివేయడం సులభమని భావించా. కానీ అది తప్పు. రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీల మధ్య చాలా విద్వేషం ఉంది" అని పేర్కొన్నారు దిల్లీ 'యాక్ట్ ఈస్ట్ పాలసీ'కి ఆసియాన్ మూలస్తంభం. ఇండో-పసిఫిక్‌లో ఈ సంఘానికి సముచిత ప్రాధాన్యమిస్తున్నాం. ప్రతి సంక్షోభంలో ఆసియాన్ మిత్ర దేశాలకు అండగా భారత్ స్థిరంగా నిలబడింది. విద్య, పర్యాటకం, శాస్త్ర సాంకేతికత, ఆరోగ్యం, హరిత ఇంధనం, సైబర్ భద్రత సహా పలు రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత పెంచుకునేందుకు ఇరు వర్గాలూ కృషి చేస్తున్నాయి 21వ శతాబ్దం భారత్-ఆసియాన్‌దే. యావత్ మానవాళికి మెరుగైన భవిష్యత్తును అందించేందుకు ఆసియాన్ కమ్యూనిటీ విజన్-2045, వికసిత్ భారత్-2047 లక్ష్యం దోహదపడతాయని విశ్వసిస్తున్నామోస్టెప్పులతో ఆకట్టుకున్న ట్రంప్ఆసియాన్ సదస్సు కోసం మలేసియాకు వచ్చిన ట్రంప్ డ్యాన్స్ స్టెప్పులతో ఆకట్టుకున్నారు. కౌలాలంపుర్‌లో ఎయిర్ ఫోర్స్ వన్ విమానం నుంచి దిగగానే ఆయనకు.. మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం స్వాగతం పలికారు. ట్రంప్ రెడ్ కార్పెట్‌పై నడుచుకుంటూ వస్తుండగా.. అక్కడ ఓ బృందం సంప్రదాయ నృత్యం చేసింది. వెంటనే ఆయన ఉత్సాహంగా అటువైపు నడిచి తన మార్కు స్టెప్పులతో అలరించారు. దాంతో అన్వర్ ఇబ్రహీం సైతం సంగీతానికి అనుగుణంగా స్టెప్పులు వేశారు.

### పాక్ నౌకాదళంలోకి మూడు అధునాతన హోవర్‌క్రాఫ్ట్‌లు

ఇస్లామాబాద్: పాకిస్థాన్ నౌకాదళంలోకి మూడు అధునాతన హోవర్‌క్రాఫ్ట్‌లు చేరాయి. నౌకాదళ సామర్థ్యాన్ని పెంచేందుకు, సముద్ర సరిహద్దును బలోపేతం చేసేందుకు మూడు 2400టీడీ హోవర్‌క్రాఫ్ట్‌లను ప్రవేశపెట్టినట్లు పాకిస్థాన్ మీడియా విభాగం ఇంటర్ సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ (ఐఎస్‌పీఆర్) ప్రకటించింది. నౌకాదళ అధిపతి, అడ్మిరల్ నవీద్ అష్రఫ్ ప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యారు. సర్‌క్రీక్ ప్రాంతంలో కార్యాచరణ సంసిద్ధతను సమీక్షించడానికి, దాడికి సిద్ధంగా ఉంచేందుకు వీటిని వినియోగించనున్నారు. ఈ హోవర్‌క్రాఫ్ట్‌లు ఇసుక దిబ్బలు, నిస్సార జలాలు, చిత్తడి నేలలపై ఏకకాలంలో పనిచేయగలవు. ఈ సందర్భంగా అష్రఫ్ మాట్లాడుతూ...హిందూ మహాసముద్రంలో శాంతి, స్థిరత్వాన్ని కాపాడటంలో పాకిస్థాన్ సైన్యం ముందంజలో ఉందని, ప్రాంతీయ సముద్ర భద్రతలో ముఖ్య పాత్ర పోషిస్తోందన్నారు.

**భారత్‌ను పణంగా పెట్టకుండానే పాక్‌తో సంబంధాలు: రూబియో**

**వాషింగ్టన్,అక్టోబర్26 (మనసులో మాట):** పాకిస్థాన్‌తో వ్యూహాత్మక సంబంధాలను విస్తరించుకోవాలని అమెరికా భావిస్తోందని, అయితే దాని కోసం భారత్‌తో ఉన్న చారిత్రాత్మక, బలమైన, ముఖ్య మైన సంబంధాలను పణంగా పెట్టబోమని అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రుబియో స్పష్టంచేశారు. సోమవారం మలేసియా రాజధాని కౌలాలంపూర్‌లో భారత విదేశీ వ్యవ హారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్‌తో భేటీ కానున్న నేపథ్యంలో ఆయన విలేకరులతో ముచ్చటించారు.'

### షట్‌డౌన్ ఎఫెక్ట్.. అమెరికాలో 8000 విమానాలు ఆలస్యం..




**అమెరికా,అక్టోబర్27 (మనసులో మాట):** అమెరికాలో ప్రభుత్వ షట్‌డౌన్ ప్రభావం విమాన సర్వీసులపై తీవ్రంగా పడింది. అగ్రరాజ్య వ్యాప్తంగా ఆదివారం దాదాపు 8వేలకు పైగా విమాన సర్వీసులకు అంతరాయం కలిగింది. ప్రభుత్వ షట్‌డౌన్ కారణంగా చాలాచోట్ల ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సిబ్బంది విధులకు హాజరుకాకపోవడంతో వేలాది విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాంఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్‌కు చెందిన 22 ప్రాంతాల్లోని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సిబ్బంది కొరత ఏర్పడిందని అమెరికా రవాణా మంత్రి శాన్ డఫీ వెల్లడించారు. రానున్న రోజుల్లో సిబ్బంది కొరత మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని, దీంతో విమానాల ఆలస్యం, సర్వీసుల రద్దు మరింత పెరగొచ్చని పేర్కొన్నారు. అమెరికా కాలమానం ప్రకారం ఆదివారం రాత్రి 11 గంటల వరకు దాదాపు 8 వేలకు పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నట్లు ఫ్లైట్ అవేర్ వెబ్‌సైట్ వెల్లడించిందిసౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్‌లో 45శాతం అంటే దాదాపు 2వేల విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. అమెరికన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన 1200, యునైటెడ్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన 739, డెల్టా ఎయిర్‌లైన్స్‌కు చెందిన 600 విమాన సర్వీసులకు అంతరాయం ఏర్పడిందిలాస్ ఏంజెలెస్ ఎయిర్‌పోర్టుకు విమానాలు నిలిపివేతఅటు సిబ్బంది కొరత కారణంగా అమెరికాలో అత్యంత రద్దీ అయిన లాస్ ఏంజెలెస్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టులో కార్యకలాపాలకు ఆటంకం కలిగింది. ఈ ఎయిర్‌పోర్టుకు వెళ్లే విమానాలను కొంత సేపు నిలిపివేశారు. దాదాపు రెండు గంటల పాటు ఈ ఎయిర్‌పోర్టుకు విమానాలు వెళ్లలేదు. వాషింగ్టన్, ఈ సమస్య నెలకొందని ఫెడరల్ ఏవియేషన్ అధికారులు వెల్లడించారు.అక్టోబరు 1 నుంచి అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్‌లోకి వెళ్లిన సంగతి తెలిసిందే. దీంతో దాదాపు 13వేల మంది ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లు, 50వేల మంది ట్రాన్స్‌పోర్ట్ సెక్యూరిటీ అడ్మినిస్ట్రేషన్ అధికారులు ఎలాంటి వేతనం లేకుండానే విధులు నిర్వర్తించాలనే ఆదేశాలున్నాయి.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

## మరి పేదరికం మాటేమిటీ?

%భారత్‌లో కేంద్ర ప్రభుత్వం అవలంబించిన వ్యవసాయ, ఆర్థిక ప్రణాళిక, పారిశ్రామిక పెట్టుబడి, ఉత్పత్తి, మార్కెటింగ్, సమాచారం, విదేశీ వర్తకం, సాంకేతిక పరిజ్ఞాన విధానాల వల్ల ధనికులు మరింత ధనవంతులవుతుంటే.. పేదరికంలో ఉన్నవారు మరింత పేదరికంలోకి కూరుకుపోతున్నారు. ప్రస్తుతం ప్ర పంచంలో జీడీపీ పరంగా నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ 2030 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థకు చేరుకుంటుందని 'ఎస్ అండ్ పీ గ్లోబల్ రేటింగ్' సంస్థ తాజాగా ప్రకటన విడుదల చేసింది.4.19 ట్రిలియన్ లక్షల కోట్ల డాలర్ల స్థాయిలో ఉన్న భారత దేశ ఆర్థిక వ్యవస్థ పరిమాణం 2046 నాటికి 8 రెట్ల కు పెరుగుతుందని చెప్పడం గొప్ప విషయమే. అయితే దేశంలో ఇప్పటికీ అట్ట డుగు స్థాయిలో జీవిస్తున్న పేదల సంఖ్య తగ్గకపోవడమనేది ఆలోచించాల్సిన అం శం. ఇటీవలే ఐక్యరాజ్యసమితి పేదరికం ఎక్కువగా ఉన్న దేశాల జాబితాను విడుదల చేసింది.అయితే ఈ జాబితాలో భారత్ స్థానం మెరుగ్గా ఉన్నప్పటికీ దేశం లో పేదల జనాభా తగ్గుదలలో మాత్రం పెద్దగా మార్పు కనపడలేదు. ఐక్యరాజ్యసమితి ప్రకారం భారత్‌లో ఇప్పటికీ 23.4 కోట్ల మంది పేదరికంలో మగ్గుతున్నారని తమ అధ్యయనంలో తేలిందని పేర్కొంది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో భారత్ అగ్రభాగంలో ఉన్నప్పటికీ పేదరికం అనే అం శం దానికి అడుగడుగునా అడ్డుపడుతుందనేది కాదనలేని వాస్తవంపజల ఆదా యాలు, జీవన ప్రమాణాలే మెరుగుదల అభివృద్ధికి సరైన కొలమాణాలు. జీడీపీలో ఉన్నత స్థాయికి చేరుకుంటున్న భా రత్ తలసరి ఆదాయం పరంగా మాత్రం 140 దేశాల కన్నా దిగువన ఉంది. ఆక్స్‌ఫా మ్ నివేదిక ప్రకారం దేశ జనాభాలో ఒక శాతం వర్గం చేతుల్లోనే 40 శాతం దేశ సం పద కేంద్రీకృతమై ఉందని, ఆర్థిక ప్రగతితో ప్రజ్వరిల్లుతున్నప్పటికీ, ఆర్థిక అసమానతలు పేదరికాన్ని రూపుమపడంలో విఫల మవుతున్నాయి.సంపదంతా ఒక్క శాతం వదేసమాజంలో ఉన్నత వర్గాల సంపద ఆదాయం పెరుగుతూ ఉంటే దిగువ శ్రేణి లో వున్న వారి పరిస్థితి నానాటికి దిగజారిపోతుంది. మన దేశంలో రోజుకు 70 మంది కొత్తగా మిలియనీర్లు పుట్టుకొస్తున్నారు. దేశంలో ఉత్పత్తి చేయబడిన 73 శాతం వస్తువుల్లో ఒక్క శాతం ఉన్న అత్యం త ధనవంతుల వద్దకే ఇది ఎక్కువగా చేరుతున్నట్లు ఆర్థిక నిపుణులు అభిప్రాయప డుతున్నారు.అయితే దేశంలో 670 మిలియన్ పేదల సంపదలో కేవలం ఒక్క శా తం మాత్రమే పెరుగుదలను సూచించడం గమనార్హం. జీడీపీ పరంగా అమెరికా, చైనా, జర్మనీ తర్వాత నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నప్పటికీ ప్ర జల ఆదాయాల సంపద, ఆర్థిక వ్యత్యాసా లు పెరుగుతూనే వస్తున్నాయి. ఇటీవల హురూన్ ఇండియా రిచ్‌లిస్ట్ సంస్థ దేశం లో అత్యంత సంపన్నుల జాబితాను విడుదల చేసిందిజూలై 31 నాటికి దేశంలో కుబేరుల సంఖ్య 1539కి పెరిగింది. వీరి వద్ద పోగైన సంపద విలువ దాదాపు రూ. 159 లక్షల కోట్లుగా ఉంది. అంతేకాదు వీరి ఆస్తులు ఈ ఏడాది 46 శాతం వృద్ధి చెం దాయి. మరి జీడీపీ పరంగా వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశంలో పేదరికం అలాగే ఉండడానికి ఒక్క శాతం బిలీయనర్ల సంపదే కారణమా అనే అనుమానం రాక మానదుఎందుకంటే దేశంలో ఒక్క శాతమున్న అత్యంత ధనవంతుల వద్దే 40.01 శాతం సంపద కేంద్రీకృతమై ఉండడమే ఇందుకు నిదర్శనం. దీనికి కారణం కేంద్ర ప్రభుత్వం అనుసరించిన 1991 ఆర్థి క సంస్కరణలే అని చెప్పొచ్చు. 1991కి ముందు మన దేశ జీడీపీ 3 శాతం వృద్ధితోనే ఆగిపోయింది. సంస్కరణల తర్వాత మన దేశ జీడీపీలో 68 శాతం వృద్ధి రేటు పెరగడం కనిపించింది. అయితే ఇదే సమయంలో అతి తక్కువ శాతం ఉన్న జనాభా వద్ద మాత్రమే సంపద గరిష్ఠంగా పెరుగు తూ వచ్చింది. ఆర్థిక అంతరాలు తగ్గించే చర్యలను ప్రభుత్వం తీసుకోలేదు.ఆర్థిక వ్యవస్థలో ఉపాధి రహిత ఉత్పత్తి ఉత్పాదకత పెరిగి ఆర్థిక, ఆదాయ అసమానతలను తీవ్రతరం చేశాయి. అయితే దేశంలో గణనీయమైన అభివృద్ధి వల్ల సుమారు 25 కోట్ల మంది కఠిన పేదరికం నుంచి విముక్తి పొందారని నీతి ఆయోగ్ ప్రకటించింది. కేవలం ఐదు శాతం కంటే తక్కువ మంది భారతీయులు మాత్రమే పేదరికంలో ఉన్నారని నీతి ఆయోగ్ సీఈవో పేర్కొన్నారు. మరోవైపు 81 కోట్ల మంది ప్రజలకు ప్రభుత్వమే ఉచితంగా ఆహార ధాన్యాలను పంపిణీ చేస్తుంది. అయితే ప్రభుత్వానికి వచ్చే ఆదాయం, రాబడి లెక్కల మీద ఆధారపడి పేదరికాన్ని లెక్కిం చడం సరైన పద్ధతి కాదుపెరుగుతున్న ఆర్థిక భారపేద వర్గాల ప్రజలు ప్రభుత్వ ఆసు పత్రుల్లో కనీస వైద్య సేవలు అందుబాటు లో లేకపోవడంతో ప్రైవేటు కార్పొరేట్ ఆ సుపత్రులను ఆశ్రయిస్తున్నారు. అక్కడ ఖ రీదైన ఖర్చులు భరించలేక అప్పులపాలై ఆర్థిక భారాన్ని మోయలేక ఉన్న ఆస్తులను అమ్ముకొని వారంతా మరింత పేదరికానికి నెట్టివేయబడుతున్నారు. అధికారంలో ఉ న్న ప్రభుత్వాలు ప్రైవేటు పరమైన అభివృద్ధిని పక్కనబెట్టి ముందు ప్రభుత్వ ఆసు పత్రుల్లో సరైన మౌలిక వసతులు ఏర్పా టు చేసి పేదలకు వైద్యం అందిస్తేనే పేదరికాన్ని జయించినట్లవుతుందిదేశంలో 15 నుంచి 49 ఏళ్ల వయసు ఉన్న స్త్రీలలో 57 శాతం, పురుషుల్లో 25 శాతం రక్త హీనత తో బాధపడుతున్నారని జాతీయ కు టుంబ ఆరోగ్య సర్వే పేర్కొంది. ఐదేళ్ల లో పు పిల్లల్లో పౌష్టికాహార లోపంతో ఎదుగుదల లోపించింది. మానవ వనరుల అభి వృద్ధిలో ఆశించిన మేర ప్రగతి కనిపించ డం లేదు. ఐక్యరాజ్యసమితి జన సంక్షేమానికి 17 సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను నిర్దే శించింది.ఆ లక్ష్యాల సాధనలో భారత్ ఇప్పటికీ వెనుకబడి ఉంది. పెరుగుతున్న వినియోగ వ్య యానికి తగినట్లుగా ఆదాయాలు పెరగడం లేదు. అనేక కుటుంబా లు అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నాయి. వ్యవసాయ రంగంలో పెట్టుబడికి తగిన గిట్టుబాటు లేక రైతులు వ్యవసాయ రంగం నుంచి నిష్క్రమించి పట్టణాలకు వలసలు పోతున్నారు. కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక, మధ్యవర్తుల దళారీల మోసాలకు బలై ఆర్థికంగా చితికిపోతున్నారు.గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టికి ఆర్థిక స్వావలంభనకు ఆయువు పట్టుగా నిలిచే చేతి వృత్తుల ఉత్పత్తులకు గిరాకీ తగ్గడం వల్ల కునారిల్లుతున్నాయి. ప్రభుత్వం చేతివృత్తుల ఆధునికీకరణకు సహాయం అందించి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తే వారి జీవితాల్లో ఆర్థిక వెలుగులు చూసే అవకాశముంటుంది.యవతలో నైపుణ్యలేమిదేశ జనాభాలో 60 శాతం ఉన్న యువతలో చదువుకు తగిన నైపుణ్యాలు లేవు. ఉపాధి పొందే స్థితిలో లేకపోవడం వల్ల నిరుద్యోగం శాపంగా పరిణమించింది.



డాక్టర్ కంచర్ల అచ్యుతరావు
ఎడిటర్, మనసులో మాట దిన పత్రిక

# నోటి చర్మం.. నిలిపింది ప్రాణం


మూత్రనాళాన్ని పునర్నిర్మించి, యువకుడిని కాపాడిన ఏఐఎన్‌యూ వైద్యులసంక్లిష్టమైన యూరాలజీ శస్త్రచికిత్సలు చేయడంలో పేరెన్నికగన్న ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ) వైద్యులు 38 ఏళ్ల నేపాలీ యువకుడికి పాడైన మూత్రనాళాన్ని అతడి నోటి చర్మంతో పునర్నిర్మించి విజయవంతంగా శస్త్రచికిత్స చేశారు. తీవ్రమైన యూరాలజీ సమస్యలున్న యువతకు అత్యాధునిక మినిమల్లీ ఇన్వేజివ్, పునర్నిర్మాణ శస్త్రచికిత్సలు చేయడంలో ఆస్పత్రి నిబద్ధతను ఈ విజయం మరోసారి చాటిచెప్పింది.కిడ్నీల నుంచి మూత్రకోశానికి మూత్రాన్ని తీసుకెళ్లే మూత్రనాళాలు చాలా సన్నగా ఉంటాయి. అవి దెబ్బతింటే వాటికి మరమ్మతులు చేయడంగానీ, పునర్నిర్మించడంగానీ చాలా కష్టం అవుతుంది. అయితే, నోట్లో ఉండే చర్మం (బకల్ మ్యుకోసా) పొరను ఉపయోగించి నేపాలీ యువకుడికి మూత్రనాళాన్ని పునర్నిర్మించి అతడికి ప్రాణదానం చేశారు ఏఐఎన్యూ వైద్యులు.చిన్నతనంలోనే కిడ్నీ సమస్యనేపాల్‌కు చెందిన రోగికి చిన్నతనంలోనే కిడ్నీ సమస్య రావడంతో ఒక కిడ్నీ బాగా చిన్నగా అయిపోయింది. చాలాకాలం నుంచి ఒక కిడ్నీతోనే ఉంటున్నారు. ఇటీవల ఆ కిడ్నీ నుంచి వెళ్లే మూత్రనాళం పైభాగంలో రాళ్లు ఏర్పడటంతో తమ స్వదేశంలో చికిత్స కోసం వెళ్లారు. అక్కడ ఆయనకు లేజర్ పరిజ్ఞానంతో రాళ్లు పగలగొట్టి తీశారు. అయితే దురదృష్టవశాత్తు ఆ సమయంలో మూత్రనాళం కొంత దెబ్బతిందిఅసలే సన్నగా ఉండే మూత్రనాళం మరింత సన్నగా అయిపోయింది. దాంతో మూత్రవిసర్జనకు సంబంధించిన సమస్యలు తలెత్తి అక్కడి నుంచి భారత్‌కు పంపారు. ఇక్కడ ఏఐఎన్యూ ఆస్పత్రిలో ఆయన్ను పరీక్షించి, నోటి చర్మంతో మూత్రనాళ పునర్నిర్మాణం చేశాం. అది సన్నటి పొరలా ఉంటుంది. దెబ్బతిన్న మూత్రనాళం దగ్గర దాన్ని అతికించినప్పుడు చుట్టూ అతుక్కుపోయి.. ట్యూబుకు పంక్చర్ వేసినట్లుగా దాన్ని సరిచేస్తాం. ఇదంతా చాలా సంక్లిష్టమైన ప్రక్రియ.యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్లు యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్లు చాలావరకు లైంగికంగా వ్యాపిస్తాయి. దానివల్ల మూత్రమార్గం (యూరేత్రా) కొంత దెబ్బతింటుంది. అలా అయినప్పుడు దాన్ని సరిచేయడానికి మేం నోటి చర్మం పొరను ఉపయోగించేవాళ్లం. అయితే, దాన్ని ఇప్పుడు మూత్రనాళం పునర్నిర్మాణానికి ఉపయోగించడం అనేది మాత్రం పూర్తిగా కొత్త విధానం. దీనంతటినీ సాధారణంగా ఓపెన్ పద్ధతిలో చేస్తారు. కానీ మేం లాప్రోస్కోపిక్ లేదా రోబోటిక్ పద్ధతుల్లో చేస్తున్నాం. బకల్ మ్యుకోసా: అంటే నోటిలోపల ఉండే చర్మం పొర అనేది సాధారణంగా మనం తినే ఆహారాన్ని తినడానికి, నమలడానికి, రుచి చూడడానికి ఉపయోగపడుతుంది. అలాంటిదాన్ని గతంలో మూత్రమార్గం పునర్నిర్మాణానికి, ఇప్పుడు మూత్రనాళాల పునర్నిర్మాణానికి కూడా ఉపయోగిస్తున్నాం.మూత్రమార్గం, మూత్రనాళం రెండూ వేర్వేరు. మూత్రనాళాలు కిడ్నీల నుంచి మూత్రాన్ని బ్లాడర్కు (మూత్రకోశానికి) తీసుకెళ్తాయి. మూత్రమార్గం అనేది మూత్రకోశం నుంచి శరీరం బయటకు మూత్రాన్ని తీసుకెళ్తుంది. లేజర్‌ను వాడే క్రమంలో జాగ్రత్తలుటెక్నాలజీ అనేది ఎప్పుడూ వరంలాగే ఉంటుంది. లేజర్ రాక ముందు, వచ్చిన తర్వాత కిడ్నీల్లో రాళ్ల తొలగింపు ప్రక్రియ చాలా మారింది. చాలామంది వైద్యులు రోగులకు ఇబ్బంది లేకుండా ఉండాలని లేజర్ పరిజ్ఞానం వాడదామని సూచిస్తారు. రోగులు కూడా ఇదే మంచిదని దీనికి ప్రాధాన్యం ఇస్తారు. అంతవరకు బాగానే ఉంటుంది. అయితే, లేజర్‌ను వాడే క్రమంలో కొన్ని జాగ్రత్తలు కూడా తప్పనిసరిగా పాటించాలలాగే దాన్ని సమర్థంగా ఉపయోగించుకోవాలి. మూత్రమార్గం (యూరేత్రా) పునర్నర్మాణం కొంతవరకు పర్వాలేదు. అది బ్లాడర్ నుంచి బయటకు మూత్రాన్ని తీసుకెళ్తుంది. మూత్రనాళాలతో (యూరేటర్) పోలిస్తే ఇది కొంత పెద్దగానే ఉంటుంది కాబట్టి దాని మరమ్మతులు చేయగలం. కానీ మూత్రనాళాలకు పునర్నిర్మాణం చేయడం సవాలుగా మారుతోంది.



ఇప్పుడు నోటి చర్మం పొర ఉపయోగంతో దీన్ని కూడా అధిగమించగలుగుతున్నాంనాలుగు నగరాల్లో ఏడు అత్యాధునిక ఆస్పత్రులఏఐఎన్యూ అనేది యూరాలజీ, నెఫ్రాలజీ విభాగాలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టిన, దేశంలోని ప్రముఖ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల నెట్‌వర్క్ అయిన ఏషియా హెల్త్‌కేర్ హోల్డింగ్స్‌లో భాగం. నాలుగు నగరాల్లో ఏడు అత్యాధునిక ఆస్పత్రులతో ఏఐఎన్యూ అంతర్జాతీయ స్థాయి కిడ్నీ, యూరాలజీ చికిత్సలు అందించడంలో ముందంజలో ఉంది. ఏఐఎన్యూలో అత్యాధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయిఅవి.. యూరాలజీ రోబోటిక్ సర్జరీ, యూరో-ఆంకాలజీ, రీకన్స్ట్రక్టివ్ యూరాలజీ, నెఫ్రాలజీ, కిడ్నీ మార్పిడి, డయాలసిస్, మహిళల యూరాలజీ, పీడియాట్రిక్ యూరాలజీ, పురుషుల ఆరోగ్యం, ఆండ్రాలజీ. భారతదేశంలో యూరలాజికల్ శస్త్రచికిత్సలలో అగ్రగామి అయిన ఏఐఎన్యూ ఇప్పటివరకు 5 లక్షల మందికి పైగా రోగులకు చికిత్సలు అందించి, 1400కు పైగా రోబోటిక్ శస్త్రచికిత్సలు చేసింఈ ఆస్పత్రిలో 500కు పైగా పడకలున్నాయి. ఎన్ఏబీహెచ్ అక్రెడిటేషన్‌తో పాటు డీఎన్బీ, ఎఫ్ఎన్బీ లాంటి పీజీ శిక్షణ కార్యక్రమాలు ఇవ్వడానికి కూడా గుర్తింపు పొందింది. ప్రత్యేక చికిత్సలు, ఆవిష్కరణల విషయంలో ఏఐఎన్యూ ఎప్పుడూ ప్రమాణాలను పునర్నిర్వచిస్తోంది.

# అరుంధతీ రాయ్ 'మదర్ మేరీ కమ్స్ టుమి

అన్ని పుస్తకాలకూ ముఖచిత్రాలుంటాయి. అవి రచనలోని విషయానికి మరింత వన్నె తేవడానికి ఏదో విధంగా ప్రయత్నిస్తుంటాయి. అయితే మదర్ మేరీ కమ్స్ టు మి భారతీయ ఎడిషన్ వలె అంత కళాత్మకంగా వుండేవి అరుదు. హాఫ్‌డస్ట్ జాకెట్‌తో వచ్చిందీ పుస్తకం. అట్ట మీద రచయిత్రి చిన్నప్పటి ఫొటో కట్టిపడేసాలా, కళ్లలో కలలతో, సిగరెట్ కాలుస్తూ ఆలోచనల్లో మునిగిపోయినట్టు కనిపిస్తూ. ఆమె జుట్టు గిరిజాలను కత్తిరించినట్టు తెలుస్తున్నా వాటికి ఓ విధానం వుందని మాత్రం అర్థమవుతుంది. వెనక కవర్‌కు వెళ్లండి.. ఆమె ఉంగరాల జుట్టు నెమ్మదిగా తెల్లబడుతుండటం, ఆమె కళ్లలో చూపు మరింత వూహాత్మకంగా వుండటం, ఎముకలు కూడా కాస్త వలయాకరంగా మారడం.. ఇవన్నీ వుంటాయి. ఈలోగా అనుకోకుండా కవర్ జాకెట్ వూడిపడిపోయిందనుకోండి. గడచిపోయిన కాలాన్ని ఫొటోల కన్నా బాగా చిత్రించే ప్రయత్నం. అక్కడ ఎర్రటి కవర్‌పై ఓ రెక్కల పురుగు. అభిరుచి కలిగినవారు, మేధావులు నినాదాలిస్తున్న నేపథ్యంలో ఆ రెక్కల పురుగుల ఉనికి ఏదో జ్ఞాపకాలు మేల్కొల్పుతున్న వైనానికి ప్రతీక.ఈ రెక్కల పురుగు కీటకశాస్త్ర నిపుణుడైన ఆమె తాతకు ప్రతీక కాదు. అరుంధతి పుట్టిన ఏడాదే ఆయన చచ్చిపోవడం కారణం కాదు. ఏ దిక్కులేని ఆ కుటుంబానికి ఊటీలో ఆయన కట్టిన ఇల్లే ఆశ్రయమవడం కారణం కాదు. అక్కడే మనకు అరుంధతి చిన్నపిల్లగా పరిచయమవుతుంది. "భయపడిపోయిన హృదయమే.. (ఆమె) నిరంతర సహచరి. ఈ రెక్కల పురుగు దానికే ప్రతీక. మదర్ డైరీలోని బ్రహ్మాండమైన కాల్పనికత అంతటిలోకీ కీలకమైనవి కొన్ని వున్నాయి. తుచ తప్పని ఖచ్చితమైన వ్యక్తీకరణ, పరిపూర్ణ అవగాహనతో తేడా రానీకుండా భాషను ఉపయోగించడం ఇవన్నీ.. అరుంధతీరారు పేరుకు పర్యాయపదాలుగా మారాయి. ఇది ఎందాక వెళ్లిందంటే పాఠకుడు పుస్తకం ద్వారా ఆమే మాట్లాడుతున్నారని అనుకోవడం మొదలెడతాడు. ఆ రెక్కల పురుగు పుస్తకం పేజీల్లోంచి బయటకు వచ్చి పాఠకుల హృదయంలోకి వచ్చి కూచోవడం మొదలెడుతుంది. భయం కలుగుతుంది. అయిదేళ్ల వయసులోనే తల్లిదండ్రులను ఇంట్లో చూడలేకపోవడం, లేదంటే ఏడవ ఏట జరిగిన ఓ రభస%ా% ఇవన్నీ జీర్ణం చేసుకోలేని పరిస్థితి, దానివల్ల కలిగే భావాలు, గ్రహింపులూ, కనిపించే దాన్ని ఎలా తీసుకోరాదో చెప్పే సంఘర్షణలు.. అన్నీ కూడా తన వాళ్లను కోల్పోయినట్టు చెబుతూ తేలిగ్గా అర్థమయ్యే కథాంశాలే. వీటి ద్వారానే అరుంధతి రారు తన కథను విశ్వజనీనంగా చేయగలిగారు.వాస్తవంగా చెప్పాలంటే మేరీరాయ్ కొట్టాయంలో స్కూలు పెట్టి పాఠాలు చెప్పడం ప్రారంభించిన రోజునే తన జీవిత కథ రాసుకోదగిన వ్యక్తి అయ్యారు. కేరళలోని ఆ నిశ్శబ్ద పట్టణంలో 1970లలోనే కొత్త తరహా బోధనాపద్ధతులు ప్రవేశపెట్టడం మామూలు మనుషులు చేయగలిగింది కాదు. దాన్ని విజయవంతంగా సాగించడం, పిల్లల తల్లిదండ్రులకు కూడా అవన్నీ అర్థమయ్యేలా ఒప్పించి బహుముఖ




ప్రజ్ఞావంతులైన ఒక తరం విద్యార్థులను సృష్టించడం దానికదే ఒక విజయం. ఆ విజయానికి తోడుగా 1906 తిరువాన్కూరు క్రైస్తవ వారసత్వ చట్టంలో మార్పు కోసం పోరాడి సాధించడం, మరే క్రైస్తవ మహిళకైనా పుట్టింటి ఆస్తిలో వాటా లేకుండా పోయే పరిస్థితి రాకుండా చేయటం ద్వారా ఆమె నిజంగానే అమరజీవి అయ్యారఅయితే మేరీ రాయ్ మామూలు మనిషి కాదు గనకే ఆమె అరుంధతీ రాయ్ ని పొందగలిగారు. ఆమె జీవిత కథ ఎవరు రాస్తారనే ప్రశ్నకు అవకాశం లేకుండా చేయగలిగారు. ఫలితంగానే మదర్ మేరీ అనే భావాత్మక టైటిల్. అసలంటూ ఆ పేరుతో ఎవరైనా వుంటే. నిజానికి ఇది ఇద్దరు ప్రతిభామూర్తులైన మహిళల కథ. నిశితమైన, వజ్రసన్నిభమైన సృజనాత్మకమైన పట్టుదలతో స్వాతిశయంతో నడిచిన కథ. పేగుబంధాన్ని మించి మరింత బలమైన ప్రాథమికమైన మరేదో కలిపివుంచిన కథ. మామూలుగా ప్రేమ అని పిలిచేదాన్ని కన్నా సంక్లిష్టమైనదేదో కలిపి వుంచిన కథతల్లిదండ్రులు పిల్లలకు సంబంధించిన కథలన్నిటిలోనూ సమతూకం లోపించడం బలంగా కనిపిస్తుంటుంది. దాన్ని మనం గుర్తించి అదృష్టవంతులమైతే సరిచేసే లోపే ఇద్దరిలో మరొకరు ఎవరో వచ్చి దాన్ని సమతూకం చేయడం జరిగి పోతుంటుంది. కానీ, ఇక్కడ మేరీరారు ఏ విధంగానూ సాధారణ వ్యక్తి కాదు. తాగుబోతైన తన భర్తను వదిలేసి నిలబడగలిగింది. (ఈ పుస్తకంలో ఆయన 'దండగ మారి మనిషి') అప్పటికి ఆమెకు డిగ్రీ మాత్రమే వుంది. ఇద్దరు చిన్న పిల్లలు. ఊపిరి తీసే ఆస్తమా. అయినా తన స్వంత యాత్ర ప్రారంభించింది. అదీ దేశం ఆ చివరన. ఆమె తరచూ జిత్తులమారిగా, బూతులతో, క్రూరంగా విద్వేషిగా చాలాసార్లు అసలు సిసలు రాక్షసిలా వ్యవహరిస్తుంది. (డిడోను అసలు క్షమించడం కష్టంకొంత నిశ్శబ్దం, కాస్త వ్యవధానం. అమ్మనాన్నల నుంచి ఎలా కాపాడుకోవాలో పిల్లలు తెలుసుకున్నారు. రక్షణ వ్యవస్థ నిర్మించుకున్నారు. కొట్టాయంలో తనను భయపెట్టే ఇంటి కప్పులు నుంచి అరుంధతీరారు బయటపడ్డారు. సుప్రసిద్ధుడైన లారీ బేకర్ తన తల్లి కోసం స్కూలు కడుతుంటే తను అనుసరిస్తూ, స్కూలు చదువు పూర్తి చేసేసరికి ఆర్కిటెక్చర్ అంటే తనకు ఇష్టమని తెలుసుకోగలిగారు. మరో రెండేళ్లు గడిచింది. ఆమె సెలవులకు ఇంటికి రావడం మానేశారు. ఆ అచేతనావస్థ ఏడేళ్లు గడిచాక మళ్లీ ఒక విధమైన సర్దుబాటు చేసుకోగలిగారు. అయితే ఒక్కసారి కూడా ఈ ఏడేళ్లలోనూ ఆ తర్వాత కూడా ఆ తల్లి తన కూతురు ఎక్కడుందనేది గానీ, ఎలా వుందనేది గానీ తెలుసుకునే ప్రయత్నం చేయలేదని మదర్ మేరీ పుస్తకం చెబుతుఅరుంధతీ రాయ్ తొలి నవల గాడ్ ఆఫ్ స్మాల్ థింగ్స్ రాసినపుడు ఆమెకు 36 ఏళ్లు. ఎంతో ప్రతిభావంతమైన ఆత్యాధునికమైన రచన అది. దాని అంకితం ఆమె ఇలా రాశారు : "మేరీ రాయ్ నేను వదలి వెళ్లిపోయేంత స్వేచ్ఛ నిచ్చినందుకు" అని. నిజంగా మంచిగానే రాశారు. దేవుడి వాక్యంలా ఆ విషయం అరుంధతి తరచూ గుర్తు చేస్తుండేవారు. "ఆ పుస్తకంలో ఏదైనా కల్పన అంటూ వుంటే ఈ వాక్యమేనని మా సోదరుడు ఎప్పుడూ అంటుంటాడు.ఆర్ద్రత. నిరంతరాయంగా.. ఇంకా ఇంకా. ఈ పుస్తకంలోని వాక్యాలు ఎప్పటికప్పుడు కలిగించే అనుభూతి అదే. మదర్ మేరీలో ప్రప్రధాన భావోద్వేగం అదే. రెక్కల పురుగు బొమ్మతో ప్రతిబింబించిన, భయోద్వేగాన్ని ఏ పేరుతో పిలవాలో తెలియదు గాని అదే పుస్తకమంతా పరుచుకుని వుంటుంది. ఆమెకు బూకర్ పురస్కారం వచ్చాక 'శభాష్ బాగా సాధించావ్' అంటూ పొడిపొడిగా అభినందించడం వంటివి కొన్ని జెన్ ఎక్స్‌కు అలవాటైన అరుదైన ప్రశంసలు. అరుంధతీ రారు దయార్ద్రత.. తన తల్లిపై ఎలాటి తీర్పులకూ రాకుండా అర్థం చేసుకునే ప్రయత్నం. ప్రేమంటేనే పాపమని భావించే భారత దేశంలో మనం కోరుకునే ఒకే ఒక్క సొంతఆఖరుగా చూస్తే మదర్ మేరీ ఓ తల్లీకూతుళ్ల సంక్లిష్ట సంబంధాల ఆవిష్కరణే గాక భారతీయ సమాజ అధ్యయనం కూడా. స్వేచ్ఛాయుత భావనలతో పెరిగిన ఓ స్త్రీవాది బాల్యం ఆమెది. ఆ తర్వాత ఢిల్లీలో ఆమె అనుభవాలు, సంబంధాలు, పక్కదారులూ, పని, ప్రసిద్ధి, సంపద, రాజకీయాలు క్రియాశీలత, ఏకాకితనం స్వదేశాన్ని మించిపోయిన స్త్రీత్వాన్ని కళ్లకు కడుతుంది. అయితే ఒకటి నిజం. మేరీ రారు నడిచారు గనకే అరుంధతీ రారు పరిగెత్తగలిగారు. ఆమె పరిగెత్తింది. అనుపర్ణారారు వంటివారు చిత్రాలు తీసి అంతర్జాతీయ పురస్కారాలు పొందగలిగారు. (మేరీ రాయ్ ఆవిష్కరణ తర్వాత కొద్ది రోజులకే ఇది జరిగింది గనక) జ్ఞాపకాలకూ ప్రేమకూ సంబంధించిన ఈ గట్టి పుస్తకం నుంచి మీరేదైనా ఒకే ఒక అంశాన్ని తీసుకోవాలనుకుంటారా? అదొక్కటే. తన ఆడబిడ్డల కోసం భారతదేశం ఎదగాలి.

# ఆధునిక బాల సాహితీ హరివిల్లు

మౌఖిక జీవనదుల ద్వారా ఒక తరం నుంచి మరో తరానికి ప్రవహించి ఆనందపు విజ్ఞానాలు పంచే కథల ఖజానా మన జానపద సాహిత్యం. రాయలసీమకు చెందిన డాక్టర్ ఎం.హరికిషన్ తన బోధన వృత్తిలో భాగంగా స్థానిక జానపద కథాంశాలను తన విద్యార్థుల మాటల్లో దొరకబట్టి- తనదైన బాణిలో వాటికి ఆసక్తి హాస్యాలను మేళవించి అందమైన జానపద కథలుగా మలిచి భద్రపరుస్తున్నారు. దానిలో భాగంగా ఇప్పటికి పిల్లలు చెప్పిన కథలతో 15 కథా సంపుటాలు వెలువరించారు. మరికొన్ని కథలతో 50 బాలసాహితీ పుస్తకాలు ప్రచురించారు. సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్, వాట్సాప్, టెలిగ్రామ్ తదితరాల ద్వారా సమూహాలు ఏర్పాటు చేసి వేలాదిమంది సభ్యులకు తన కథలను చేరవేస్తున్నారు. పుస్తకాలు ముద్రించి, పంచుకోవడమే తప్ప అమ్మడం సాధ్యం కాదన్న చాలామంది రచయితల అనుభవాలను తిరగరాశారు డాక్టర్ హరికిషన్. వేలాది ప్రతులను విక్రయం ద్వారా సాహిత్యాభిమానుల ఇళ్లకు చేర్చారు'వంద రోజులు వంద కథలు' పేరుతో హరికిషన్ ఏర్పాటు చేసిన వాట్సాప్ గ్రూపు తెలుగు బాల సాహిత్యంలోనే అతి పెద్ద కథల సమూహం. కరోనాకాలంలో ఆవిర్భవించిన ఈ సమూహం ఇప్పుడు 30 వేలకు పైగా సభ్యులతో 38 సమూహాలుగా విస్తరించింది. వీటిద్వారా హరికిషన్ సరదా కథలు, సామెతలు, పొడుపు కథలు, గేయాలు, జానపద కథలు అందిస్తున్నాంరెండు దశాబ్దాలుగా ప్రౌఢ, బాల సాహిత్యాల్లో కృషి చేస్తున్న హరికిషన్%ా% నంద్యాల దగ్గరి పాణ్యంలో 1972 మే 19న మాసుల్దార్ హుస్సేనయ్య, కృష్ణవేణమ్మ దంపతులకు జన్మించారు. 'కేతు విశ్వనాథరెడ్డి కథలు- సామాజిక దృక్పథం' అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేటు పొందారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. స్థానిక చరిత్రలు, వ్యక్తుల జీవితాలు, భావితరాలకు ప్రేరణాత్మకంగా తెలియజేయాలనే సంకల్పంతో కర్నూలు జిల్లా చరిత్ర, కొండారెడ్డి బురుజు, కర్నూలు జిల్లా మహనీయులు అనే పేర్లతో అపురూపమైన చిత్రాలు పొందుపరిచి స్థానిక చరిత్రలను వెలువరించారు. ఒకటి తిందునా రెండు తిందునా, నాకు మూడు నీకు రెండు, నలుగురు మూరు?లు, చిలుక ముక్కు ఊడిపాయ వంటి జానపద కథల సంపుటాలతో పాటు నల్లకుక్క రింగుబిళ్ళ, తిండిపోతు దయ్యం, దెబ్బకు ఏడు మంది వంటి సాధారణ కథా సంపుటాలుబీ మెరుపుల వాన, తేనె చినుకులు, రేపటి వెలుగులు వంటి బాలగేయ సంపుటాలుబీ మిన్ను, చిన్ని- మిన్ను, యువరాణి లాస్య వంటి బాలల నవలలు ప్రచురించారు. బొమ్మలతో సామెతలు రెండు భాగాలుగా వెలువరించారు. ప్రాథమిక విద్యార్థులు లక్ష్యంగా ఆయన బాల సాహిత్యాన్ని రాతరూపంలోనూ, మౌఖితంగానూ అందిస్తున్నారు. ద్విత్వాక్షరాలు, సంయుక్తాక్షరాలు లేకుండా ఆయన రూపొందించిన కథలు పిల్లల్లో భాష పట్ల ఆసక్తి కలిగిస్తాయి. హరికిషన్ రాసిన సంయుక్తాక్షరాలు లేని బాలల కథా సంపుటి 'చందమామ చెప్పిన కథలు'కు తాజాగా సురవరం






ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం బాల సాహిత్య పురస్కారం లభించింది. ఈ అవార్డును ఈనెల 29న హైదరాబాదులో ప్రదానం చేయనున్నారు. గతంలో హరికిషన్ సాహిత్య అకాడెమీ బాలల సాహిత్య పురస్కారం కూడా పొందారుతెలుగు విశ్వవిద్యాలయ బాల సాహితీ పురస్కారం పొందిన చందమామ చెప్పిన కథలు సంపుటిలో మొత్తం 25 కథలు ఉన్నాయి. 'నా మాటకు తిరుగులేదు.. పో'తో మొదలు 'మనది కానిది మనకెందుకు' వరకు సాగిన ఈ కథల పయనంలోని ప్రతి కథా చిన్నారుల చిట్టి బుర్రలకు ఎంచక్కని సందేశాన్ని ఇస్తుంది. 'నా మాటకు తిరుగులేదు.. పో' కథలో %-% నిరుపేద యువకుడు తనకు గల పరోపకార గుణంతో ఆ రాజ్యపు రాజు మనసు గెలుచుకుంటాడు. బల్లిని నక్క హేళన చేసి చివరికి దాని చేతిలో ఎలా ఓడిపోయిందో తెలిపే కథ 'ఎవరి గొప్ప వాళ్ళదే'. చెప్పుడు మాటలు విని స్నేహాలను ఎలా చెడగొట్టుకొని, నష్టపోవటాన్ని ఆవిష్కరించిన కథ 'బుర్ర లేని పుంజులు'. తన పిల్లలను తింటున్న పిల్లికి పావురం తెలివితో ఎలా బుద్ధి చెప్పిందో వివరించే యుక్తి కథ 'పావురం చేసిన రెక్కలు'. తెలివంటే నీదే మామ, తల్లిని కాపాడిన పిల్లలు, కుందేలు కొబ్బరికాయలు వంటి కథలు కూడా అలరిస్తాయి.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
మంగళవారం 28 అక్టోబర్ 2025


# హర హర మహాదేవ శంభో శంకర అంటూ మారుమ్రోగుతున్న శివాలయాలు



**అనకాపల్లి రూరల్ అక్టోబర్ 27(మనసులో మాట):**కార్తీక మాసం తొలి సోమవారాన్ని పురస్కరించుకొని నియోజవర్గంలోని భోగ లింగేశ్వర స్వామి ఆలయం కాశీ విశ్వేశ్వర ఆలయం, శారదా నది వద్ద ఉన్న ఉమామహేశ్వర ఆలయం, కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న శివాలయాలు కశింకోట మండలం లోని ప్రఖ్యాతి గాంచిన శివాలయాలు భక్తుల శివనామ స్మరణతో కిటకిటలాడాయి. అందులో భాగంగా గవరపాలెం కోటవీధిలో 1614 సంవత్సరంలో స్వయంభుగా వెలసిన శ్రీశ్రీశ్రీ బోగలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఆలయ చైర్మన్ కాంద్రేగుల సత్యనారాయణ, దేవాదాయ శాఖ కార్యనిర్వాహణాధికారి బి.మురళి కృష్ణ ఆధ్వర్యంలో కార్తీక మాసం నెల రోజులు వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కార్తీక మాస తొలి సోమవారం బోగలింగేశ్వర స్వామికి వేకువ జామునే అర్చకులు పంచామృతాలతో అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఓం నమశ్శివాయ, ఓం నమశ్శివాయ, నామ సంకీర్తన తో దేవాలయ ప్రాంగణమంతా భక్తి భావంతో నిండిపోయింది. మహిళలు జమ్మి చెట్టు, గంటస్తంభం, వద్ద దీపాలు వెలిగించి పూజలు చేశారు. నవగ్రహ ప్రదక్షిణలతో శివనామస్మరణ చేశారు. బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ ఆద్వర్యం లో చైర్మన్ పి ఎస్ అప్పారావు, అధ్యక్షులు బి ఎస్ ఎన్ కే జోగి నాయుడు, కార్యదర్శి పెంటకోట ప్రభాకర్, కోశాధికారి భరిణికాన శ్రీనివాసరావు, చేతుల మీదుగా ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ప్రాకార సేవ, ఉంజల సేవ, కోలాటాలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆలయ కమిటీ ఏర్పాటు చేశారు.శ్రీ బోగలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కాంద్రేగుల సత్యనారాయణ (ఎస్ ఎఫ్ ఐ) మాట్లాడుతూ కార్తీకమాసంలో ఆలయానికి పుష్పాలంకరణ దాతలు ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. నవంబర్ 9 ఆదివారం స్వామి వారి జన్మ నక్షత్రం అయిన ఆరుద్రనక్షత్రం నాడు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు ఆలయ ప్రధానార్చకులు పేరూరి చిన్ని స్వామి సాత్విక్ లు నిర్వహిస్తారన్నారు. 21నవంబర్ పోలి పాడ్యమి సందర్భంగా భక్తుల సహకారంతో భారీ అన్నసమారాధన ఉంటుందన్నారు. నవంబర్ 3 రెండవ సోమవారం శ్రీ అయ్యప్ప స్వామి వారి భారీ అంబల పూజ రాత్రి 7 గంటలకు ఉంటుందన్నారు. నవంబర్ 17 నాలుగవ సోమవారం ఓం నమశ్శివాయ నామ సంకీర్తన అర్ధ ఏకాహం , నవంబర్ 18 మంగళవారం మాస శివరాత్రి నాడు లక్షపత్రి పూజ శాంతి కళ్యాణము లక్ష కుంకుమార్చన దీపారాధన హెూమం స్వామి వారికి ప్రత్యేక అలంకరణ జరిపిస్తామన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు చిన్ని స్వామి మాట్లాడుతూ కార్తీక మాస విశిష్టత తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ధర్మకర్తలు మద్దాల నారాయణరావు, పెంటకోట అనూష గణేష్ కుమార్, రాపేటి లీలా నాగ సంతోష్, ఎలమంచిలి బంగారు రాజు, మళ్ళ సూరిబాబు, దూలం సత్యవతి, కాట్ర హరి, బాదంపూడి కొండమ్మ, భక్తులు పాల్గొన్నారు. బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ ఉపాధ్యక్షులు భీమరశెట్టి శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి బుద్ధ శివ, తదితరులు పాల్గొన్నారు.



# 17 కుటుంబాలను సురక్షిత ప్రాంతానికి తరలింపు

**కోటవురట్ల (మనసులో మాట) అక్టోబర్ 27:**మొంథా తుఫాన్ నేపథ్యంలో ఎటువంటి పరిస్థితుల్లోనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు కోటవురట్ల తహసిల్దార్ తిరుమల బాబు తెలిపారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మాట్లాడుతూ చినబొడ్డేపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో 17 ఇందిరమ్మ ఇల్లు వర్షాలకు కారిపోతున్నట్లు తెలిపారు. ఆ ఇళ్లల్లో నివసిస్తున్న 17 కుటుంబాలను సురక్షిత ప్రాంతానికి తరలించామన్నారు. వారికి రేషన్ అందజేశామన్నారు. మండలంలో కోటవురట్ల ప్రభుత్వ హైస్కూల్, జల్లూరు, పాములవాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పునరావస కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. గ్రామ రెవెన్యూ కార్యదర్శులు, పంచాయతీ సెక్రెటరీల ద్వారా ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. స్థానిక తాహసిల్దార్



కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసా మన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలిగినా కంట్రోల్ రూమ్ కు తెలియజేయవచ్చునన్నారు.

## తుఫాన్ కారణంగా తాండవ గేట్లు ఎత్తివేత



**నాతవరం, అక్టోబర్ 27,( మనసులో మాట):**నాతవరం మండలం తాండవ ప్రాజెక్ట్ నిండిపోవడంతో ఏరుకు దగ్గరగా ఉన్న ఇల్లు పాకలో వాళ్ళు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ఏరున ఆనుకొని ఉన్న గ్రామాల వారు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు తుఫాన్ కారణం వల్ల నీటిమట్టం పెరగడుతుంది కావున వదలడం జరుగుతుందని తెలియజేశారు

# ప్రజల ప్రాణాలుతో చెలగాటమా తుఫాన్ లో టెండర్లు ఎలా



**ఎస్. రాయవరం, అక్టోబర్ 27,(మనసులో మాట):**ఎస్. రాయవరం మండంలం రేవుపోలవరం, కొత్త రేవుపోలవరం గ్రామాలలో ఉన్న సాల్ట్ డిపార్ట్మెంట్ ఆధీనంలోని జీడి తోటలు టెండర్లు వాయిదావేయాలని ఎస్. రాయవరం వైస్ ఎంపిపి చోడిపల్లి అప్పన్న డిమాండ్ చేసారు.మొంథా తుఫాన్ కారణంగా మూడురోజులుపాటు బైటకువెళ్ళవద్దంటూ జిల్లా యంత్రాంగమంతా హెచ్చరిక లు చేస్తుండగా సుమారు వంద కిలో మీటర్లుదూరంలో భీమిలిలో సాల్ట్ డిపార్ట్మెంట్ అధికారులు తుఫాన్ సమయంలో టెండర్లు ఎలా నిర్వహిస్తారని ఆయన ప్రశ్నించారు. టెండర్లు వేసేందుకు వెళ్ళిన వారికి ఏమైన ప్రమాదం జరిగితే ఎవ్వరు భాద్యత వహిస్తారని అప్పన్న ప్రశ్నించారు. తుఫాన్ తీవ్రత దృష్టిలో ఉంచుకుని టెండర్లు ప్రక్రియ వాయిదావేయాలని అప్పన్న అధికారులుకు విజ్ఞప్తి చేసారు.

## కార్తీక మాసం తొలి సోమవారం ప్రత్యేక పూజలు




**అచ్చుతాపురం అక్టోబర్ 27 మనసులో మాట:** కార్తీక మాసం తొలి సోమవారం కావడంతో మండలంలో హరహర మహాదేవ అంటూ భక్తులు తెల్లవారుజామున నుండి ప్రత్యేక పూజలు చేశారు. కొండకర్ల జగదీశ్వర్ ఆలయం, ఎం జగన్నాధపురం, దోసూరు, మడుతూరు, దుప్పితూరు పలు శివాలయాల్లో శివనామ స్వరాలతో భక్తులు కిటకిటలాడాయి మండలంలో ఎక్కడ చూసినా శివనామస్మరణలతో భక్తులతో దేవాలయాలన్నీ కిటకిటలాడే ఆయా గ్రామాల్లో ప్రజలు ఎక్కువమంది భక్తిశ్రద్ధలతో శివుని పూజించారు.

# హుకుంపేట గిరిజన సంక్షేమ ఆశ్రమ ఇంగ్లీష్ మీడియం పాఠశాల 02లో భవనం సమస్యలు తీవ్రం

**సమస్యల నడమ్మ సదువులు.**
**అక్కడే నేల మీదనే చదువులు అక్కడే పడక**



**హుకుంపేట అక్టోబర్ 27 (మనసులో మాట) :** గిరిజన సంక్షేమ ఆశ్రమ ఇంగ్లీష్ మీడియం పాఠశాల (బాలురు - 02) కు ఇప్పటికీ సొంత భవనం లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రస్తుతం ఈ పాఠశాల విద్యార్థులు హుకుంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనంలోనే తాత్కాలికంగా వసతి, భోజనం, చదువులు కొనసాగిస్తున్నారు. మొత్తం 320 మంది విద్యార్థులు ఉండగా, వారికి కేవలం నాలుగు గదులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఆ గదుల్లోనే పగటిపూట చదువులు, రాత్రిపూట వసతి ఏర్పాట్లు జరుగుతుండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రిపూట తేలు, పాములు తిరగడం వంటి ప్రమాదాలూ ఎదురవుతున్నాయని విద్యార్థులు చెబుతున్నారు. వంటగది, వసతి, తరగతులు అన్నీ ఒకే భవనంలో కలసి నడుస్తుండటంతో పరిశుభ్రత, భద్రత సమస్యలు తలెత్తుతున్నాయి. అదనంగా, పాఠశాలలో మొత్తం 18 మరుగుదొడ్లలో కేవలం 9 మాత్రమే పనిచేస్తుండటంతో విద్యార్థులు, సిబ్బంది తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. 2018-19 విద్యా సంవత్సరంలో సర్వ శిక్ష అభియాన్ నిధులతో పాఠశాలకు కొత్త భవనం మంజూరైనప్పటికీ, ఆరేళ్లుగా ఇప్పటికీ నిర్మాణం పూర్తి కాక భవనం అర్థాంతరంగా వదిలేయబడి దిష్టిబొమ్మలుగా మారింది. ప్రధానోపాధ్యాయుడుజి జె.ఏ. కొండలరావు అభిప్రాయం 01:-తొందరగా పాఠశాల భవనం ఏర్పాటు చేసి విద్యార్థులకు సౌకర్యవంతమైన వసతి కల్పించాలి. వసతి సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను విద్యా కమిటీ చైర్మన్‌ల ద్వారా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం," అన్నారు. వార్డెన్ ప్రవీణ్ తేజ అభిప్రాయం 02:-సొంత వంటగది, వసతి లేక విద్యార్థులు భోజనం విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో జూనియర్ కళాశాల విద్యార్థులు, ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఒకే భవనంలో ఉండటంతో సమస్యలు మరింత పెరిగాయి," అని తెలిపారు.



# 27 నుంచి 29 వరకు అనకాపల్లి జిల్లాలో పాఠశాలలు సెలవు



మాడుగుల అక్టోబర్ 27 (మనసులో మాట):బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ కారణంగా అనకాపల్లి జిల్లాలో అన్ని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలకు ఈనెల 27 నుంచి 29 వరకు సెలవు ప్రకటించారు. కలెక్టర్ విజయ్ కృష్ణన్ ఆదేశాల మేరకు డీఈఓ గిడ్డి అప్పారావు నాయుడు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పాఠశాలలు తెరవకూడదన్నారు. ఏదైనా పాఠశాల తెరిచినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవలసి వస్తుందని హెచ్చరించారు.


# మొంథ తుపాను నేపథ్యంలో వినూత్న అవగాహన కార్యక్రమం

**ఆటోలో మైక్ ప్రచారం నిర్వహించిన సూకూరు సర్పంచ్ సత్యవతి**



**హుకుంపేట అక్టోబర్ 27 (మనసులో మాట):** మండలంలోని సూకూరు గ్రామ పంచాయతీ పరిధిలో మొంథ తుపాను నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ సత్యవతి పిలుపునిచ్చారు.సోమవారం రోజు సర్పంచ్ సత్యవతి వినూత్న రీతిలో ప్రజల్లో అవగాహన కల్పించారు. ఆటోలో మైక్ ఏర్పాటు చేసి గ్రామాల్లో తిరుగుతూ దండోరా ద్వారా తుపాను హెచ్చరికలు, జాగ్రత్తలు ప్రకటించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "అత్యవసరం అయితే తప్ప ఎవరూ బయటకు వెళ్లకూడదు. మేకలు, పశువులు కాసేవారు మరియు రైతులు ఉరుములు, మెరుపులు ఉన్న సమయంలో బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదు. వర్షం సమయంలో చెట్లు, పాడుబడ్డ భవనాల వద్ద ఆశ్రయం తీసుకోవద్దు. అలాగే కాఫీ, మిరియాల తోటలకు కూడా వెళ్లకూడదు," అని హెచ్చరించారు.తుపాను కారణంగా ఎవరైనా నష్టం ఎదుర్కొంటే వెంటనే గ్రామ సచివాలయం, సర్పంచ్, సెక్రటరీ లేదా వీఆర్వోకు సమాచారం అందించాలి అని ప్రజలకు మైక్ ద్వారా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సరోజినీ, హార్టికల్చర్ మరియు వెటర్నరీ అసిస్టెంట్లు, స్థానిక నాయకులు మురళి, పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ వలనపెద్దేరు ద్వారా 498 క్యూ సెక్యూలు వరదనీరు విడుదల



**మాడుగుల అక్టోబర్ 27 (మనసులో మాట):** కురుస్తున్న వర్షాల కారణంగా మాడుగుల మండలం పెద్దారు జలాశయం నుండి సోమవారం తెల్లవారుజామున 498 క్యూ సెక్యుల వరదనీరుని విడుదల చేసినట్లు జలాశయం ఏఈ సుధాకర్ రెడ్డి తెలిపారు జలాశయం నీటిమట్టం 137 మీటర్లకు చేరుకునే గా సోమవారం తెల్లవారుజామును కు 136. 15 మీటర్లకు చేరింది జలాశయంలోకి 68 క్యూసెక్కుల వరద నీరు చేరుకోవడంతో మూడో నెంబర్ గేటు ద్వారా 498 క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు,

# మొంథా' తుఫాన్ ఎదుర్కొనేందుకు యంత్రాంగం సిద్ధం కండి



**మాడుగుల అక్టోబర్ 27 (మనసులో మాట):**మొంథా తుఫాన్ రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపించే అవకాశం ఉండటంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ఈనెల 27, 28, 29 తేదీల్లో తీరప్రాంత జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, తీవ్రమైన గాలులు వీస్తాయని వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో ఆదివారం అధికారులతో ముఖ్యమంత్రి టెలికాన్ఫరెన్స్ తీసుకున్నారు. వాయుగుండం 28వ తేదీ ఉదయం నాటికి తీవ్రమైన తుఫానుగా మారుతుందని, ఈ సమయంలో ఎక్కడా ఎటువంటి ప్రాణ-ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మచిలీపట్నం నుంచి కాకినాడ ప్రాంతం వరకు తుఫాన్ తీవ్ర ప్రభావం చూపిస్తుందని, ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసేలా సమాచార వ్యవస్థలు సిద్ధంగా ఉండాలని సీఎం చెప్పారు. ఎస్ఎంఎస్ అలర్ట్స్, సోషల్ మీడియా, ఐవీఆర్ఎస్ కాల్స్, వాట్సాప్‌ల ద్వారా ప్రజలకు ముందస్తుగా హెచ్చరికలు పంపించాలన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తుఫాన్ ప్రభావంపై సమాచారం వేగంగా చేరవేసి, నష్ట నివారణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఇప్పటికే తీర జిల్లాలలో మోహరించామని వెల్లడించిన ముఖ్యమంత్రి... తుఫాన్‌పై ప్రెడిక్టివ్ మోడల్, రియల్ టైమ్ డేటా ఆధారంగా విశ్లేషణ చేస్తున్నామన్నారు. రిజర్వాయర్లు, ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షించి అందుకు అనుగుణంగా కార్యాచరణ అమలు చేయాలని స్పష్టం చేశారు.

# ఏడుఏళ్ళ క్రిందట కొట్టుకుపోయిన మూలపాలెం ఆనకట్ట

**అంచనాలు ప్రతిపాదనకే పరిమిత మైన ఇరిగేషన్ అధికారులు**



**ఎస్. రాయవరం, అక్టోబర్ 27,(మనసులోమాట):**తుఫాన్ కారణంగా కురుస్తున్న వర్షాలుకు వరహానదికి వరద భయంతో ఎస్. రాయవరం మండలం సోమిదేవపల్లి గ్రామస్తులు కు కంటి నిండా నిద్ర కరువైంది.ఏడుఏళ్ళ క్రిందట సంభవించిన వరదలు కారణంగా ఎస్. రాయవరం మండలం సోమిదేవపల్లి గ్రామంవద్ద వరహానదిలో ఉన్న మూలపాలెం గ్రోయిన్ తో పాటు మూలపాలెం ఆనకట్ట, వరహానది గట్టు పూర్తిగా కొట్టుకుపోయాయి. నది గట్టుపై ఉన్న అమ్మవారిఆలయం సైతం వరద ముంపుకారణంగా కొట్టుకుపోయి, రోడ్డు కోత కు గురిఅయింది. దీనితో వర్షాలు పడితే వరహానదికి వరదలువస్తాయి అనేభయంతో గ్రామస్తులు వరహాగట్టు కోతకు గురికాకుండా అప్రమత్తంఅయ్యేందుకు నది ఒడ్డునే రాత్రి సమయంలో వేచి ఉంటున్నారు. ఏడుసంవత్సరాలుగా గ్రోయిన్, ఆనకట్ట, గట్టు నిర్మాణం కోసం సుమారు రూ. 37 కోట్ల అంచనా వ్యయంతో అధికారులు ప్రతిపాదనలు చెసినప్పటికి నిధులు మంజూరు కాకపోవటంతో పనులు జరగలేదు. గత ప్రభుత్వం హయాం లోఅప్పటి శాసనసభ్యుడు గొల్లబాబూరావుతోపాటు ప్రస్తుత రాష్ట్ర మంత్రి వంగలపూడిఅనిత నిధులు మంజూరుకు హామిలు ఇచ్చినప్పటికి అమలుజరగలేదు. గత ప్రభుత్వం హయాంలో ఇరిగేషన్ ఉన్నతాధికారులు పలుమార్లు మూలపాలెం గ్రోయిన్ పరిశీలించి ప్రతిపాదనలు చేసినప్పటికి నిధులు మంజూరు కాలేదు. ఇటీవల గ్రామంలో పర్యటించిన మంత్రిఅనిత త్వరలో నిధులు మంజూరు చేయిస్తానంటూ గ్రామస్తులుకు హామి ఇచ్చారు. గ్రోయిన్,ఆనకట్ట కొట్టుకు పోవటంతో వరహానదికి ఎప్పుడు వరదలు వచ్చినా గ్రామానికి ముంపుతప్పదంటూ ఆగ్రామస్తులు తెలిపారు. చినుకుపడితే గ్రామస్థులు భయకంపితులుఅవుతున్నట్లు గ్రామానికి చెందిన ఎ. నూకరాజు తెలిపారు. పాలకులు నిర్లక్ష్యం కారణంగా గత ఏడుఏళ్ళుగా మూలపాలెం కాలువ ప్రవహించకపోవుటంతో వందలాది ఎకరాలుకు సాగునీరందక నాలుగు గ్రామాల రైతులు నష్ట పోతున్నట్లు రైతులు తెలిపారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని ఆగ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# తుఫాను పునరావాస క్రేంద్రాలలో మౌళిక సదుపాయలు కల్పించాలి

**మండల ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి**
**ప్రాణ, ఆస్థి నష్టం కలుగకుండా రక్షణ చర్యలు చేపట్టాలి**
**ఎస్.డి.ఆర్.ఎఫ్., ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలు సిద్ధం**
**తుఫాను జిల్లా ప్రత్యేక అధికారి వి. వినయ్ చంద్**



**అనకాపల్లి, అక్టోబరు 27(మనసు లో మాట):** మొంథా తుఫాను కారణంగా ప్రభావితమయ్యే తీర, నదీపరివాహక మరియు ఇతర ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రజలను, పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తుఫాను జిల్లా ప్రత్యేక అధికారి వి. వినయ్ చంద్ ఆదేశించారు. మొంథా తుఫాను ముందస్తు జాగ్రత్త చర్యలు, ఏర్పాట్లపై సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, జిల్లా ఎస్.పి. తుహిన్ సిన్హా లతో కలిసి జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారుల తో సమావేశం నిర్వహించారు. తుఫాను జిల్లా ప్రత్యేక అధికారి వి. వినయ్ చంద్ శాఖల వారీగా చేసిన ముందస్తు ఏర్పాట్లను అడిగి తెలుసుకొని, అదనంగా చేపట్టవలసిన పనులగూర్చి ఆదేశాలు జారీచేసారు. ఈ సమావేశంలో తుపాను జిల్లా ప్రత్యేక ఆధాకారి వినయ్ చంద్ మాట్లాడుతూ తుఫాను 28 వ తేది మద్యాహ్నం నాటికి తీరం దాటే అవకాశం ఉందని, తుఫానుకు ప్రభావితమయ్యే తీరప్రాంత, నదీపరివాహన గ్రామాలు, ప్రాంతాలను గుర్తించి అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి ఉద్యోగి వారి కార్యస్థానంలోనే ఉండాలని, తుఫాను ముందస్తు రక్షణ చర్యలలో అశ్రద్ధ వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ అత్యవసరవిధులలో గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందిని కూడా వినియోగించుకోవాలని తెలిపారు. ప్రస్తుతం గుర్తించిన గ్రామాలు కాకుండా ఏవైనా గ్రామాలు ముంపునకు గురయ్యే ప్రమాదం గుర్తిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలనన్నింటిని మ్యాపింగు చేసుకొని అక్కడ సచివాలయ సిబ్బందిని నియమించాలన్నారు. గుర్తించిన గ్రామాలలోని ప్రజలను తుఫాను షెల్టర్లకు తరలించాలని, అదనంగా పాఠశాలలు, కాలేజీ భవనాలను గుర్తించి సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో శిధిలమైన, పాడుబడిన, వర్షాలకు నానిపోయి కూలిపోయేందుకు అవకాశం గల గృహాలలో నివశిస్తున్న వారిని కూడా ముందుగానే సురక్షిత భవనాలలోనికి తరలించాలని, ప్రజలను తరలించుటకు అవసరమైన చోట్ల పోలీసు వారి సహకారం తీసుకోవాలన్నారు. నిత్యావసర సరుకులు ముందుగానే ఆయాగ్రామాలకు తరలించాలని, సురక్షిత ప్రాంతాలలో నిల్వచేసు కోవాలన్నారు. ప్రతి పునరావాస కేంద్రానికి ఇంచార్జి అధికారిని నియమించాలని, ప్రతి కేంద్రంలోను ఆహారం, మంచినీరు, కరెంటు, చిన్నపిల్లలకు పాలు, మందులు సిద్దంగా ఉంచుకోవాలని, మెడికల్ టీం సిద్దంగా ఉండాలని, పారిశుద్యం సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. రోడ్లపై చెట్లు పడిపోతే వెంటనే తొలగించి, రాకపోకలకు ఎటువంటి ఆటంకం కలుగకుండా చర్యలు తీసుకోవాలని రోడ్లుభవనాలు,పంచాయతీరాజ్, పోలీసు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విద్యుత్ శాఖ అదనపు కరెంటు స్థంబాలు, ట్రాన్స్ ఫార్మర్లు, సిబ్బంది, వాహనాలు సిద్దంగా ఉంచుకొవాలని, ఎక్కడైనా కరెంటు స్థంబాలు విరిగిపోతే వెంటనే మార్చాలని, విద్యుత్ పునరుద్దరణ చేయాలని తెలిపారు. సమాచారం అంతరాయం కలుగకుండా సెల్ టవర్లు వద్ద జనరేటర్లు నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన డీజిల్ నిల్వచేసుకోవాలన్నారు. జలాశయలు, చెరువులలో నీటి ప్రవాహం నిరంతరం పర్యవేక్షించాలని, గండ్లు పడేందుకు అవకాశం గల గుర్తించిన ప్రాంతాలలో తక్షణచర్యలు తీసుకొనుటకు అవసరమైన ఇసుక బస్తాలు, ఇతర మెటీరియల్ సిద్ధం చేసుకోవాలని తెలిపారు. రిజర్వాయర్లు నుండి నీటిని విడుదల చేసినప్పుడు ముందుగానే సమాచారం అందించాలని, దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. పొంగిపొర్లే వాగులు, వంకలను ప్రజలు దాటకుండా నిరోధించాలని సూచించారు. మత్స్యకారులు చేపలవేటకు సముద్రంలోనికి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. హై రిస్కుగల, వారంరోజులలో ప్రసవం జరిగే గర్భిణీలను ముందుగానే ఆసుపత్రులకు తరలించాలని, గర్భిణిలు, బాలింతలకు ముందుగానే పౌష్ఠికాహారసరుకులు అందించాలని వైద్య ఆరోగ్య, శిశుసంక్షేమ అధికారులను ఆదేశించారు. అత్యవసర వెద్యసేవలకు జిల్లా ఆసుపత్రిని సిద్దంగా ఉంచుకోవాలని, వైద్యులందరూ ఎల్లవేలలా అందుబాటులో ఉండాలని, 104, 108 వాహనాలను కూడా సిద్దంగా ఉంచుకోవాలని తెలిపారు. ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందం ప్రస్తుతం పాయకరావుపేటలో సిద్దంగా ఉందని, మరొక ఎన్.డి.ఆర్.ఎఫ్. బృంధం జిల్లా కేంద్రంలో సిద్దంగా ఉందని అవసరాన్నిబట్టి మోహరించడం జరుగుతుందని తుఫాను జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ చంద్ తెలిపారు. జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ జిల్లాలో తుఫాను ప్రభావిత ప్రాంతాలలో తీసుకున్న ముందస్తు చర్యలను, పునరావాస కేంద్రాల ఏర్పాట్లను తుఫాను జిల్లా ప్రత్యేక అధికారికి వివరించారు. ఈ సమావేశంలో జాయింటు కలెక్టరు ఎం.జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, మండల ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## మోంథా తుఫాన్‌లి కారణంగా ఏర్పడిన
# నీటి ప్రవాహ అడ్డంకులను తొలగించిన పోలీసులు

**జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆదేశాల మేరకు తక్షణ చర్యలు**



అనకాపల్లి రూరల్, అక్టోబర్ 27: (మనసులో మాట):అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ ఆదేశాల మేరకు వర్షాల కారణంగా నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న చోట్ల పోలీసు అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు.నాతవరం మండలం గన్నవరం మెట్ట వద్ద, తుని నర్సీపట్నం ప్రధాన రహదారి ఎర్రిగడ్డ సమీపంలోని కల్వర్ట్ కింద నీటి ప్రవాహాన్ని అడ్డుకున్న రెండు తాటి చెట్లను గుర్తించి, నాతవరం ఎస్సై వై.తారకేశ్వరరావు పర్యవేక్షణలో ఆర్ అండ్ బీ జేఈ సహకారంతో జేసీబీ సాయంతో తొలగించారు.అలాగే, సబ్బవరం మండలం ఆదిరెడ్డి పాలెం వద్ద సబ్బవరం నుంచి గుల్లెపల్లి రహదారిపై ఉన్న కల్వర్ట్ వద్ద నీటి ప్రవాహం అడ్డంకులు ఏర్పడిన నేపథ్యంలో, సబ్బవరం ఇన్‌స్పెక్టర్ జి.రామచంద్రరావు సిబ్బందితో కలిసి వెంటనే స్పందించి ఆ అడ్డంకులను ప్రోక్లైనర్తో తొలగించారు.తుఫాన్ నేపథ్యంలో జిల్లా పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి, ఎటువంటి సమస్యలు తలెత్తినా వెంటనే స్పందించి ప్రజల భద్రత కోసం చర్యలు తీసుకుంటున్నారని ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ తెలిపారు.

# ఉత్కంఠ భరితంగా జిల్లా చదరంగం పోటీలు

**జిల్లా విజేతగా నిలిచిన వంశీకృష్ణ**




**విశాఖ పట్నం(మనసులోమాట) అక్టోబరు 27** : విశాఖ జిల్లా చెస్ ఛాంపియన్ కోసం. ఆల్ విశాఖ చెస్ అసోసియేషన్, ఆంధ్ర చెస్ అసోసియేషన్ నేత్రత్వంలో ఆదిత్య చెస్ అకాడమీ ఆధ్వర్యంలో పోర్ట్ స్టేడియం దరి నవోదయ జూనియర్ కళాశాలలో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా నవోదయ జూనియర్ కళాశాల వ్యవస్థాపకులు భీశెట్టి రాము, డాక్టర్ రంగల బాబురావు హాజరైనారు. చెస్ ప్లేయర్స్, వారి తల్లిదండ్రులను ఉద్దేశించి, ఆగకుండా కురిసే ప్రతి వర్షపు చినుకు భారీ వరదలకు కారణం అవుతుంది అలాగే నిరంతరం చదరంగం సాధన చేస్తే గెలుపు మీ ముంగిట ఉంటుందని వివరించారు. ఏసీఏ ప్రధాన సలహాదారు కే వి వి శర్మ ఏసీఏ అధ్యక్షులు ఏ సురేష్ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నారని, ఈ టోర్నీలో జిల్లా వ్యాప్తంగా 175 మంది క్రీడాకారులు పాల్గొన్నారని వెల్లడించారు. ఆఖరి పోరాటంలో ఆరుగురు పోటీపడ్డారని, ఛాంపియన్ కోసం. ఉత్కంఠ భరితంగా సాగిన చదరంగ క్రీడ అని డాక్టర్ ఆర్ బాబురావు వ్యాఖ్యానించారు. పోటీలలో విన్నర్ గా వంశీకృష్ణ, రన్నర్ గా తనీష్ చొప్పా, సెకండ్ రన్నరప్ ప్రశాంత్ కోసూరు, చంద్రశేఖర్ ఎస్. సుధీర్ కుమార్ ఎస్ వి. అన్రేటెడ్ ఛాంపియన్ దివ్య దర్శని నిలిచారని నిర్వాహకులు తెలియచేసారు.

# లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసిన టీడీపీ నాయకులు

**పాయకరావుపేట అక్టోబర్ 27 మనసులో మాట:**మొంథా తుఫాను నేపథ్యంలో పాయకరావుపేట తాండవ నది పరివాహక ప్రాంతాలలోని లోతట్టు ప్రాంతాలైన చాకలి పేట,కర్ణం గారి వీధి,వీవర్స్ కాలనీ లో టిడిపి నాయకులు పర్యటించారు. అక్కడ పునరావాస కేంద్రాలను పరిశీలించి ప్రజలను అప్రమత్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు, పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాల బాబు, పెదిరెడ్డి చిట్టిబాబు,గొర్రెల రాజబాబు,పల్లా విలియం కేరి,మజ్జూరి నారాయణరావు,పెదిరెడ్డి శ్రీను,గూటూరు శ్రీను,జూరెడ్డి



ప్రసాద్,తెలుగు యువత అధ్యక్షుడు గొల్లపల్లి నాగు, వేములపూడి అప్పారావు,ముంజులూరి దుర్గాప్రసాద్,ఆది రాజన్, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

# "మొంథా" తుఫాను దృష్ట్యా సముద్రంలోకి వేటకు వెళ్ళవదు



**విజయనగరం: (మనసులో మాట)అక్టోబర్ 27**:మొంథా తుఫాను తీవ్రత దృష్ట్యా మత్స్యకారులెవ్వరూ సముద్రంలోకి వేటకు వెళ్ళవద్దని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ అక్టోబరు 27న కోరారు. మొంథా తుఫాను తీవ్రతను పరిశీలించేందుకు జిల్లా కలెక్టరు ఎస్.రామసుందర్ రెడ్డితో కలసి జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ భోగాపురం మండలం ముక్కాం గ్రామాన్ని సందర్శించి, గ్రామస్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ %-% మొంథా తుఫాను తీవ్రంగా ఉంటుందని, తీరం వెంబడి గాలులు తీవ్రంగా ఉంటాయన్నారు. తుఫాను తీరం చేరేంత వరకు మత్స్యకారులెవ్వరూ సముద్రంలోకి చేపల వేటకు వెళ్ళవద్దన్నారు. తీర ప్రాంత గ్రామాలో రక్షణ చర్యలు చేపట్టేందుకు పోలీసుశాఖ సిద్ధంగా ఉందన్నారు. ప్రజలకు సహాయక చర్యలు అందించేందుకు రెవెన్యూ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో మినహాప్రజలెవ్వరూ ఇల్లు విడిచి బయట ప్రాంతాలకు వెళ్ళవద్దన్నారు. గతంలో వచ్చిన హుద్ హుద్, నీలం తుఫానులను దృష్టిలో పెట్టుకొని, ప్రభుత్వం అన్ని ముందస్తు చర్యలు, జాగ్రత్తలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా తీరంలో పరిస్థితులను ఎదుర్కొనేందుకు పోలీసు బృందాలను ఏర్పాటు చేసామన్నారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించి, తక్షణ చర్యలు చేపట్టేందుకు జిల్లా పోలీసుశాఖ అన్ని ఏర్పాట్లు చేసామన్నారు. ఎలక్ట్రికల్, వైద్య, రెవెన్యూ మరియు ఇతర శాఖలను కూడా అప్రమత్తం చేసామన్నారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలను పాటించి,వారికి సహాయపడాలన్నారు. అనంతరం, జిల్లా ఎస్పీ ముక్కాం గ్రామస్థులు, గ్రామ పెద్దలతో సమావేశమై, గ్రామంలో పరిస్థితులు, శాంతిభద్రతల సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. యువత చెడు వ్యసనాల జోలికి పోకుండా గ్రామపెద్దలు చర్యలు చేపట్టాలన్నారు. మాదక ద్రవ్యాలు, గంజాయి, మద్యం జోలికి పోవద్దని, ప్రజలు సైబరు మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని, నేరాలు జరుగుతున్న తీరు గురించి ఎప్పటికప్పుడు తెలుసుకొని, గ్రామస్థులను అప్రమత్తం చేయాలని గ్రామ పెద్దలను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ కోరారు. ప్రజలకు ఏ సహాయం కావాలని పూసపాటిరేగ ఎస్ఐ 9121109447, భోగాపురం సిఐ 9121109445, భోగాపురం రూరల్ సిఐ 9121109428 లేదా పోలీసు కంట్రోల్ రూం ఫోను నంబర్లు 08922 224455, 9121109483, 9121109423, డయల్ 100/112 లను సంప్రదించవచ్చునని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. జిల్లా ఎస్పీ వెంట విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు, భోగాపురం సిఐ కే.దుర్గా ప్రసాద్, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, రిజర్వు ఇన్స్‌పెక్టరు ఎన్.గోపాల నాయుడు, ఆర్.రమేష్ కుమార్, ఇతర పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు, మెరైన్ పోలీసులు, సిబ్బంది, ముక్కాం గ్రామస్థులు పాల్గొన్నారు.


# హుకుంపేటలో జ్ఞానసాగర్ టెట్ కోచింగ్ సెంటర్ ప్రారంభం

**హుకుంపేట అక్టోబర్ 27 (మనసులో మాట):** మండల కేంద్రంలోని జ్ఞానసాగర్ ఉత్తి విద్య కళాశాల ఆధ్వర్యంలో జ్ఞానసాగర్ టెట్ కోచింగ్ సెంటర్ ప్రారంభించబడినట్లు కళాశాల ఫౌండర్ బ్రహ్మకుమారి సోమవారం పత్రికా ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిసెంబర్ 10 నుంచి జరగబోయే టెట్ పరీక్షల కోసం అడ్మిషన్లు కొనసాగుతున్నాయి. మా కోచింగ్ సెంటర్ ప్రత్యేకతగా అనుభవజ్ఞులైన బోధక బృందం ద్వారా పాఠ్యాంశాలను పూర్తిస్థాయిలో బోధించడం, ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధతో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది, అని పేర్కొన్నారు.అలాగే అత్యధిక మార్కులు సాధించే లక్ష్యంతో శిక్షణ కార్యక్రమం రూపొందించామని తెలిపారు.

మహిళా అభ్యర్థుల కోసం పూర్తిస్థాయి రెసిడెన్షియల్ వసతి సదుపాయం, పురుష అభ్యర్థుల కోసం మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించబడిందని తెలిపారు.ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఫోన్ నంబర్లు: 9553880181, 8332050447, 8500925496 వాటిని సంప్రదించవచ్చని బ్రహ్మకుమారి తెలిపారు.

## రాధాకృష్ణ మహోత్సవాలు
# విజయవంతం చేయాలి

**జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు అక్కరమాని వెంకట్రావు**



**పెందుర్తి( మనసులోమాట) అక్టోబరు 27** : నవంబరు 5 న విశాఖ నగరంలో నిర్వహించనున్న రాధాకృష్ణ మహోత్సవాల్లో యాదవ కుటుంబాలన్నీ పాల్గొని విజయవంతం చేయాలని విశాఖ జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు అక్కరమాని వెంకటరావు, ఉపాధ్యక్షుడు ఊరుకూటి మహాలక్ష్మి నాయుడు పిలుపునిచ్చారు. రాధాకృష్ణ మహోత్సవాలు విజయవంతం చేయాలని కోరుతూ పెందుర్తి మండలం, ఆర్ . ఆర్. వెంకటాపురంలో యాదవ కులస్తులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమాల భాగంగా విజయోత్సవ పోస్టర్ ను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం విశాఖ నగరంలో శ్రీరంగాపురం గోకుల్ పార్కు సముద్ర తీరాన యాదవ కులస్తులతో రాధాకృష్ణ మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం కూడా ఘనంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నామనిచ ప్రతి యాదవ కుటుంబం ఈ మహోత్సవంలో పాల్గొని, శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు అభిషేకాలు జరిపించి, పునీతులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు యాదవ సంగం ప్రతినిధులు పాల్గొన్నారు

# జిల్లా ప్రత్యేకాధికారి రవి సుభాష్

**పలు పునరావాస కేంద్రాల తనిఖీ**



**విజయనగరం(మనసులో మాట):అక్టోబర్ 27**:క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది అంతా అప్రమత్తంగా ఉండాలని మొంథా తుఫాను జిల్లా ప్రత్యేకాధికారి రవి సుభాష్ ఆదేశించారు. ఆయన సముద్రతీర ప్రాంతంలో సోమవారం పర్యటించారు. ముందుగా కోనాడ జిల్లాపరిషత్ పాఠశాలలో మత్స్యకారులకోసం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని తనిఖీ చేశారు. అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. మత్స్యకారులతో మాట్లాడి వారికి కల్పించిన సదుపాయాలు, సమస్యలను తెలుసుకున్నారు. కోనాడలో నెల్లిమర్ల ఎంఎల్ఏ లోకం నాగమాధవి ప్రత్యేకాధికారిని కలిసి చర్చించారు. తీరంలోని సమస్యలను ఆమె వివరించారు.అనంతరం చింతపల్లి మండల పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించారు. అక్కడి ఏర్పాట్లను తనిఖీ చేశారు. రేషన్ సరుకులకు ఇబ్బంది రాకుండా చూడాలని, ఎప్పటికప్పుడు అందజేయాలని ఆదేశించారు. డెంకాడ గ్రామ సచివాలయాన్ని పరిశీలించారు. సిబ్బంది విధులను తెలుసుకున్నారు. ప్రతీఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, తమకు అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పరస్పరం సమన్వయంతో వ్యవహరించి, తుఫాను వల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బంది రాకుండా చూడాలని, ప్రాణ ఆస్తి నష్టాలను నివారించాలని, ముందుగానే హెచ్చరికలు జారీ చేయాలని సుభాష్ సూచించారు.ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ ఎస్.సేథు మాధవన్, ఆర్‌డిఓ డి.కీర్తి, తాహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# 6వ వార్డులో ఘనంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



**పెదవలస గ్రామ పంచాయతీ.గూడెం/సీలేరు అక్టోబర్ 27:(మనసులో మాట)**:వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, మాజీ ముఖ్యమంత్రి వర్యులు, వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు, అల్లూరి సీతారామరాజు జిల్లా వైసీపీ అధ్యక్షులు, మత్స్యరాస విశ్వేశ్వరరాజు సూచనలు మేరకు, గూడెం కొత్త వీధి మండలం, పెదవలస గ్రామ పంచాయతీ, వైస్. సర్పంచ్ సింహాచలం కుమారి, మరియు గ్రామ పంచాయతీ వైసీపీ అధ్యక్షులు, ఉప అధ్యక్షులు వారి ఆధ్వర్యంలో ఈరోజు పెదవలస పంచాయతీలో, 6వ వార్డులో పాడేరు నియోజకవర్గ యువజన విభాగా అధ్యక్షులు, లమ్మసింగి రమేష్ సారాధ్యంలో స్థానిక ప్రజలు, మహిళా మూర్తులతో కలిసి ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ...! అక్టోబర్ 28వ తేదీన మంగళవారం పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ర్యాలీని "మొంథా తుఫాను కారణంగా...! నవంబర్ 4వ తేదీకీ వాయిదా వేసినట్టు పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది.మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ...! వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "కోటి సంతకాల సేకరణ" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బిఅనంతరం నవంబర్ 4వ తేదీన పాడేరులో జరిగే ప్రజా పోరు కార్యక్రమాన్ని విజవంతం చేయుట కొరకు ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ పెద్దలు స్థానిక వైస్. సర్పంచ్ ఎల్.కుమారి, గ్రామ పంచాయతీ స్థాయి అధ్యక్షులు కంకిపాటి శ్రీరాములు, ఉప అధ్యక్షులు రాట కన్నబాబు, వార్డు నెంబర్ దేశెట్టి రాంబాబు, మాజీ వైస్. సర్పంచ్ మాఊరి రామారావు, మహిళా మూర్తులు (మహిళ మణులు), యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తుఫాన్ నేపథ్యంలో గిరిజన గర్భిణీని అతి కష్టం మీద ఆరోగ్య కేంద్రానికి తరలింపు



**రావికమతం అక్టోబర్ 27 మనసులో మాట** : తుఫాన్ నేపథ్యంలో గిరిజన గ్రామానికి చెందిన గర్భిణిని అతి కష్టం మీద కొత్తకోట పిహెచ్సికి సోమవారం తీసుకొచ్చారు. పక్కా రహదారి సౌకర్యం లేని రావికమతం మండలం చీమలపాడు పంచాయతీ నేరేడు బంద గ్రామానికి చెందిన గ్రామానికి చెందిన తంబీలి రచ్చో నవంబర్ 1న ప్రసవం అవుతుందని ఆరోగ్యశాఖ అధికారులు లెక్క కట్టారు.. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ ఈ గర్భిణీ ని హుటాహుటిన మైదాన ప్రాంతానికి తరలించాలని అదేశాలు జారీ చేశారు. ఈ మేరకు డిప్యూటీ ఎండిఓ ఎన్ సీతారామస్వామి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఆరోగ్య సిబ్బందిని వెంటబెట్టుకొని జడ్ జోగంపేట వరకు వాహనం మీద ఆపై నాలుగు కిలోమీటర్లు జారు బురదలో నడిచి నేరేడు బంద చేరుకున్నారు. ప్రసవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కల్పిస్తామని గర్భిణీ రచ్చో కు తెలియజేశారు. ఆమె ఇంటి వద్ద ఉంటానని పిహెచ్సికి రానని భీష్మించు కూర్చుంది. వివిధ రకాలుగా ఆరోగ్య సిబ్బంది డిప్యూటీ ఎండిఓ నచ్చచెప్పి కాన్పుకు పిహెచ్సి కి వచ్చేందుకు గర్భిణీ ని ఒప్పించారు . నిండు గర్భిణి అయినప్పటికీ రహదారి సౌకర్యం లేకపోవడంతో నాలుగు కిలోమీటర్లు నడిచి జోగంపేట చేరుకుంది. అక్కడి నుంచి ఆటోలో కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఆమె ప్రసవం అయ్యేవరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది కంటికి రెప్పలా చూసుకోవాలని డిప్యూటీ ఎండిఓ సీతారామస్వామి ఆదేశాలు జారీ చేశారు



# విరామమెరుగని యంత్రాంగం వర్షం బేఖాతర్

**విజయనగరం (మనసులో మాట)అక్టోబర్ 27**: నిజమే! ఎంత ఉద్యోగమైనా ఒకోక్కసారి క్లిష్టపరిస్థితులను తట్టుకోవాలని. తుఫాను వస్తున్నాదని తెలిసిన దగ్గర నుండి జిల్లా యంత్రాగం క్షణం తీరిక లేకుండా పనిచేస్తున్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పి బృందం తీర ప్రాంతాలను పరిశీలిస్తున్నారు. ఒక వైపు వర్షం..గాలి...అయినా విధినిర్వహణలో విశ్రాంతి లేదని కష్టపడుతున్నారు. ఏ అధికారికీ శెలవులేదు. ప్రకృతి వైపరీత్యాల్లో ఈ కష్టాలు తప్పవు. ఒకవైపు కంట్రోల్ రూంని అనుసంధానం చేసుకుంటూ గ్రామాల్లో పరిస్థితులని గెడ్డలని పరిశీలిస్తున్నారు. తాటిపూడి జలాశయం నుంచి అదనంగా వచ్చే నీటిని విడుదల చేశారు. అది క్రింద గ్రామాలను అప్రమత్తం చేయక తప్పదని ముందుగానే పలుగ్రామాల్లో దండోరా వేయించారు. నగరంలో ఉదయం నుంచి ముసురు...ఒక్కోసారి పెద్దవర్షం...భోగాపురం మండలం ముక్కాం సముద్ర తీర ప్రాంత గ్రామంలో పర్యటించి మత్స్యకారులకు సూచనలు జారీ చేస్తున్న జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి, ఎస్ పి ఏ ఆర్ దామోదర్.అనంతరం కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పనితీరును పరిశీలించి తగు సూచనలు జారీ చేస్తున్న కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి. తుఫాన్ నేపథ్యంలో



భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున విజయనగరం జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల తో పాటు ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ విద్యాసంస్థలకు నేటి నుండి మూడు రోజులపాటు సెలవు ప్రకటించిన జిల్లా కలెక్టర్ ఎస్ రామ సుందర్ రెడ్డి.విజయనగరం తుపాన్ కంట్రోల్ రూముల వివరాలు :కలెక్టర్ ఆఫీస్ : 08922-236947, 8523876706,రెవెన్యూ డివిజనల్ ఆఫీస్, విజయనగరం 8885893515,రెవెన్యూ డివిజనల్ ఆఫీస్ చీపురుపల్లి 9704995807.రెవెన్యూ డివిజనల్ ఆఫీస్ బొబ్బిలి 9989369511.మున్సిపల్ కార్పొరేషన్ విజయనగరం 9849906486,ఏపీ ఈపీడీసీఎల్ 9490610102,టోల్ ఫ్రీ నెంబర్ 1912. ప్రకటించారు.

# కంట్రోల్ రూమ్ నందు తుఫాను సన్నద్ధతపై సమీక్ష నిర్వహణ

## జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్




**విజయనగరం (మనసులో మాట) అక్టోబర్ 27**:"మొంథా" తుఫాను నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రవి సుభాష్, ఐఎఎస్ గారిని ప్రత్యేక అధికారిగా నియమించింది. ఈ సందరరేగా ప్రత్యేకాధికారి రవి సుభాష్ జిల్లాలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్ మరియు కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి, ఐఎఎస్ గారితో పరిశీలించారు. తుఫాను సన్నద్ధతపై ప్రత్యేకాధికారి రవి సుభాష్, సమక్షంలో వివిధ శాఖలతో సమీక్ష నిర్వహించిన జిల్లా ఎస్పీ మరియు కలెక్టర్. ఈ సమీక్షా సమావేశంలో తుఫానును ఎదుర్కొనుటకు తీసుకున్న ముందు జాగ్రత్త చర్యలను ప్రత్యేకాధికారి రవి సుభాష్, ఐఎఎస్ గారికి వివరించిన జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్. ఈ కంట్రోల్ రూమ్లో అన్ని శాఖల సిబ్బందితో పాటు పోలీసు శాఖ నుండి కూడా అధికారులు సిబ్బంది ఉంటారని, ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఎటువంటి ప్రాణ మరియు ఆస్తి నష్టం వాటిల్లకుండా చూసేందుకు ఏర్పాటులు చేసినట్టు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ వివరించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రత్యేకాధికారి రవి సుభాష్ తో పాటు జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి మరియు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సృజనాత్మకత, ఆవిష్కరణలతో గిరిజన యువత ముందుకు సాగాలి

**సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ టి. శ్రీనివాసన్ పేర్కొన్నారు.**



**విజయనగరం (మనసులో మాట్) 27అక్టోబర్**: 25, 26, 2025 తేదీలలో విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీలో కోడ్‌ఐయామ్ క్లబ్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, మరియు ఎ-హబ్ సంయుక్తంగా నిర్వహించిన కోడ్‌ఐయామ్ స్పార్క్ నేషన్ హ్యాకథాన్ 2025లో విశిష్ట ప్రతిభ కనబరచిన బి.ఎస్.సి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యార్థులను ఉపకులపతి ప్రొ. టి. శ్రీనివాసన్ మరియు రిజిస్ట్రార్ ప్రొ. జితేంద్ర మోహన్ మిశ్రా అభినందించారు.సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ నుండి డా. బొంతు కొటయ్య, అసోసియేట్ ప్రొఫెసర్ మరియు కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి మార్గదర్శకత్వంలో మూడు విద్యార్థి బృందాలు ఈ పోటీలో పాల్గొన్నాయి. ఈ బృందాలను వరుసగా యుగంధర్ రావు, ఆదర్శ్ కుమార్, మరియు అనారన్య భౌమిక్ నాయకత్వం వహించారు.ఆదర్శ్ కుమార్ నేతృత్వంలోని బృందం (అంజనా కుమారి, ఐ. జ్యోతి, పింటు) అత్యుత్తమ సాంకేతిక ప్రతిభను ప్రదర్శించి పోటీలో రెండవ బహుమతిని గెలుచుకుంది.మిగిలిన రెండు బృందాలు (యుగంధర్ రావు, తేజేంద్ర అదుగుల, ఎల్. కిరణ్, కె. యశ్విత) మరియు (రౌషన్ కుమార్, అనారన్య భౌమిక్, కుమార్ నిరోట్‌పాల్, సలోని కుమారి) కూడా అద్భుత ప్రదర్శన చేసి రెండవ రౌండ్‌కు అర్హత సాధించాయి.బహుమతులను మిరాకిల్ సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్ ఇన్క్., భోగాపురం సంస్థ సీఈఓ మరియు అధ్యక్షులు లోకం ప్రసాద్, కె. సతీష్ (కలం లాబ్స్), దుర్గేష్ సాహూ (గ్లోటెల్), మరియు ప్రొ. శశి ఎం. (డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్, ఆంధ్ర యూనివర్సిటీ) సమక్షంలో ప్రదానం చేశారు.ఉపకులపతి ప్రొ. టి. శ్రీనివాసన్, రిజిస్ట్రార్ ప్రొ. జితేంద్ర మోహన్ మిశ్రా, విభాగాధిపతి డా. బొంతు కొటయ్య, మరియు ఫ్యాకల్టీ సభ్యులు విద్యార్థుల విజయాన్ని ప్రశంసించారు. "ఇటువంటి పోటీలలో విద్యార్థులు పాల్గొనడం ద్వారా సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచన, వ్యాపార దృక్పథం మరియు సాంకేతిక నైపుణ్యాలు పెంపొందుతాయి. విశ్వవిద్యాలయం ఇలాంటి కార్యక్రమాలకు నిరంతర మద్దతు అందిస్తుంది," అన్నారు.ఈ కార్యక్రమంలో డీన్‌లు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

# వైపరీత్యం నష్టానికి ప్రభుత్వం మే ఆదుకోవాలి

**పెదబయలు మనసులో మాట అక్టోబర్ 27 (మనసులో మాట):** వైపరీత్యం వలన జరిగే నష్టాలకు రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి ని వైసీపీ నాయకులు కొమ్మ.బాలరాజు బాలరాజు కోరారు. ఈనెల అక్టోబర్ 26, సాయంత్రం మొదలుకొని అక్టోబర్ 28 వరకు వచ్చే తుఫాను ను ప్రభుత్వం హెచ్చరిక అవగాహన కల్పించాలి. ఆదివాసి ప్రాంతంలో గతంలో వచ్చిన తుఫాను కారణంగా అనేక మూగజీవులు చనిపోవడం జరిగింది, నేటికీ నష్టపరిహారం



అందలేదు, గోమంగి, గుల్లేలు పంచాయతీలలో గతంలో పేద కుటుంబాలు పూరి గుడిసెలు పడిపోయినప్పుడు ఎటువంటి నష్టపరిహారం అందలేదు. ఇటువంటి పరిస్థితులను ప్రభుత్వం ముందు చూపుగా చూడాలని రాష్ట్ర ప్రభుత్వానికి వైఎస్ఆర్సిపి నాయకులు కొమ్మ బాలరాజు అరకు వేలి నియోజకవర్గం నుండి కోరారు

## ఎం వీ జీ ఆర్ ఇంజినీరింగ్ కళాశాల మ్యానుఫ్యాక్టరింగ్ పరిశ్రమలలో ఏ.ఐ పాత్రపై ప్రోగ్రామ్



**విజయనగరం(మనసులో మాట)అక్టోబర్ 27:** మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమలలో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ యొక్క పాత్రపై " ఐదు రోజుల ఆన్లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభ సెషన్ 27వ అక్టోబర్ 2025న విజయవంతంగా నిర్వహించబడిరది. ఈ కార్యక్రమం మహారాజ్ విజయరామ్ గజపతి రాజ్ ఇంజినీరింగ్ కళాశాల (ఎంవీజీఆర్‌సి)లో మెకానికల్ ఇంజినీరింగ్ శాఖ మరియు డేటా ఇంజినీరింగ్ శాఖ సంయుక్తంగా నిర్వహించారు. ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ యొక్క లక్ష్యం ఫ్యాకల్టీ సభ్యులను పరిశ్రమలలో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ యొక్క రూపాంతరాత్మక ప్రభావం గురించి ఆధునిక జ్ఞానంతో సన్నద్ధం చేయడం. ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. కె. రవి కుమార్, పాల్గొనేవారిని స్వాగతించి, పరిశ్రమలలో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఆయన తర్వాత, మెకానికల్ ఇంజినీరింగ్ శాఖ హెడ్ ప్రొ. రవి కుమార్ ప్రసంగించారు, తయారీ రంగంలో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ఆధారిత ఆవిష్కరణలను స్వీకరించమని ప్రేరణాత్మక ప్రసంగం ఇచ్చారు. డేటా ఇంజినీరింగ్ శాఖ హెడ్ ప్రొ. జ్యోతి, తయారీ ప్రక్రియలను మెరుగుపరచడంలో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ యొక్క ప్రాధాన్యతను వివరించారు.ప్రిన్సిపాల్ ప్రొ.వీ. శేఖర్, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ను నిర్వహించిన కమిటీకి అభినందనలు చెబుతూ, కళాశాల పరిశ్రమల్లో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ప్రావీణ్యాన్ని అభివృద్ధి చేయడానికి చేసిన కృషిని మెచ్చుకున్నారు. ముఖ్య అతిథిగా ప్రొ. రమేష్, ఎంవీజీఆర్‌సి మెకానికల్ ఇంజినీరింగ్ శాఖ, ప్రారంభ ప్రసంగం ఇచ్చి, తయారీ పరిశ్రమలో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ప్రవృత్తులపై లోతైన అవగాహనను పంచుకున్నారు. ఆయన మషీన్ లెర్నింగ్, ఆటోమేషన్, మరియు ప్రక్రియ అభివృద్ధి అంశాలపై చర్చించారు. 250 కంటే ఎక్కువ ఫ్యాకల్టీ సభ్యులు, పరిశోధనా పండితులు, మరియు పరిశ్రమ వృత్తిపరులు ఈ ప్రారంభ సెషన్‌లో పాల్గొన్నారు.ప్రారంభ సెషన్ తర్వాత, కృష్ణా విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ. కూనా రాంజీ అతిథి ప్రసంగం ఇచ్చి, మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమలలో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ ఈవెంట్, ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ఆధారిత డేటా విశ్లేషణ, మ్యానుఫ్యాక్చరింగ్ తయారీ, మరియు సాపేక్ష పొరపాట్లు గుర్తింపు వంటి అంశాలపై సెషన్లతో కొనసాగుతుంది. ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. శ్రీనివాస్, అన్ని పాల్గొనేవారికి మరియు ప్రసంగకర్తలకు ధన్యవాదాలు తెలుపుతూ, ఈ ఈవెంట్ విజయవంతంగా నిర్వహించడంలో వారి పాత్రను అభినందించారు. అలాగే, డా. పి. శ్రీనివాసరావు, రాజేశ్, డా. ప్రమోద్ కుమార్, సంతోష్ కుమార్ మరియు గోవిందరావు వంటి కో-కోఆర్డినేటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## తుఫానుకు అప్రమత్తంగా ఉండండి పెదబయలు పోలీస్ వారి విజ్ఞప్తి

**పెదబయలు మండలం(మనసులో మాట)అక్టోబర్ 27:**మొంథా తుఫాన్ దూసుకొస్తున్న నేపథ్యంలో స్థానిక ప్రజలు, పర్యాటకులు భద్రత దృష్ట్యా ప్రతి ఒకరు మరింత బాధ్యత తో జాగ్రత్త వహించాలి... తుఫాన్ సమయం లో ఎక్కువ వేగంగా గాలి వీస్తుండటం తో చెట్టులు విరిగి పడి పోయే ప్రమాదం ఉంది... కనుక ప్రజలు అందరు ఎంతో అత్యవసర పరిస్థితులు లో తప్ప, ఇంటిలో నుండి బయట కు రాకుండా ఈ నెల 27 నుండి 30 వరకు జాగ్రత్తగా ఉండాలి.... అలానే పాడు బడన పాత ఇంటిలో, గోడలు బలం తక్కువా ఉన్న ఇంటిలో ఉండకుండా, ఈ నాలుగు రోజులు భద్రత దృష్ట్యా స్నేహితులు లేదా ఫ్యామిలీ మెంబెర్స్ ఇంటిలో ఉండాలి ... ప్రతి ఇంటిలో కరెంట్ పోయే సమయం లో వెలుతురు కోసం ఛార్జింగ్ లైట్స్ కల్గి ఉండాలి... గెడ్డ లు, కాలువ లో వర్షం నీరు ప్రవాహం ఎక్కువా గా ఉంటుంది కనుక గెడ్డలు పొంగి ప్రవహిస్తాయి కనుక వాటిని దాటే సాహసాలు ఎవ్వరు చేయకూడదు....దూరం ప్రయాణాలు కొన్ని రోజులు వాయిదా వేసుకోవాలి.. స్కూల్స్ సెలువు కనుక తల్లి తండ్రులు మీ యొక్క పిల్లులు విషయం లో అంత్యంత శ్రద్ధ వహించండి, పిల్లలు చెరువు లు, గెడ్డ లు, కాలువ లు



వద్దకు వెళ్లకుండా చాలా జాగ్రత్త పాటించాలి పిల్లలు విషయం లో... పెదబయలు మండలం లో జామిగూడ పంచాయతీ, గిన్నెలు కోట పంచాయతీ సరిహద్దు లో ఉన్న తరాబు జలపాతం తాత్కాలిక గా నిషేధం విధించడం అయినది, పర్యాటకులు, ప్రజలు ఇది గమనించగలరు. ప్రజలు అందరు ఎలక్ట్రికల్ వైర్స్ మరియు విద్యుత్ స్తంబాలు కు దూరం గా ఉండాలి, అజాగ్రత్త గా వాటిని ముట్టటం చేయకండి. తుఫాన్ సమయం లో ఎవ్వరు కు ఏమైనా ఇబ్బంది కల్గిన వెంటనే 9440904227 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని ఎస్సై రమణ కోరారు..

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**చీడికాడ, అక్టోబర్ 27, (మనసులో మాట)** :మొంథా తుఫాను నేపథ్యంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉండటం తో ముందు చర్యలలో భాగంగా పంచాయితీలో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను,హోర్డింగులను తొలగించవలసిందిగా ఎంపీడీవో హేమసుందర్ కోరారు ముంథా తుఫాన్ పై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ శాఖల అధికారులు ఎంపీడీవోలతో ఎంపీడీవో హేమసుందర్ చీడికాడ మండల పరిషత్ కార్యక్రమంలో సమీక్ష సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలహీనమైన నిర్మాణాల్లో నివాసం ఉంటున్న ప్రజలు ప్రభుత్వ శాఖల సూచనలకు అనుగుణంగా తక్షణమే అక్కడి నుండి ఖాళీ చేసి ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు చేరుకోవాల్సిందిగా అలాగే నిత్యావసర సరుకులుకూడా ముందుగానే సమకూర్చుకోవాలని అనవసర ప్రయాణాలు ఆపుకోవలని కోరారు ప్రభుత్వ శాఖల వారికి ప్రజలు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. వివిధ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు ఈ మూడు రోజులు పాటు గ్రామాల్లో ఉండీ తుఫాను సమస్యను ఎప్పటికప్పుడు ఎంపిడిఓ కార్యాలయంకు తెలియజేయాలని కోరారు

# వాడ్రాపల్లిలో వైద్య శిబిరం

**మునగపాక, అక్టోబర్ 27, మనసులో మాట** :మండలంలోనివాడ్రాపల్లి గ్రామంలో బి సి డిమరియు మల్ల వరహా నర్సింగరావు ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు జరిగినది. ఈ వైద్య శిబిరానికి ప్రజలు తరలివచ్చి వైద్య పరీక్షలు వైద్య పరీక్షలు అనంతరం రోగులకు ఆయా సంబంధిత వ్యాధుల మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ క్యాంపులో స్టీల్ ప్లాంట్ డాక్టర్ అమృత లక్ష్మి, కార్డియాలజీ డాక్టర్ డాబాడ జ్ఞాన దీపిక, సీనియర్ గైన్కాలేజీ రెసిడెన్స్ కింగ్ జార్జ్ ఆసుపత్రి డాక్టర్ వైజాగ్ డాక్టర లక్ష్మి, సుమారుగా 15 మంది డాక్టర్స్ వచ్చి పెద్ద రామాలయం



దగ్గర యొక్క మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి పేషెంట్లకు మెడిసిన్ ఇవ్వడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో పెతకం శెట్టి లీల భాస్కర్, మల్లమణి, ఆడారి బాలాజీ, మల్ల శంకరు, కొనతాల శివరామకృష్ణ పాల్గొన్నారు.

## పొట్టిదొరపాలెం వద్ద బిఎన్ రోడ్డులో ట్రాక్టర్ బోల్తా



**బుచ్చయ్యపేట, (మనసులో మాట) అక్టోబర్ 27:** వర్షానికి బియన్ రోడ్డు మరీ అధ్వానంగా మారింది. పొట్టి దొరపాలెం వద్ద బిఎన్ రోడ్డులో పామాయిల్ గెలలు లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ తొట్టి అదుపు తప్పి బోల్తా పడింది. మొంథా తుఫాన్ కారణంగా సోమవారం ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. బిఎన్ రోడ్డులో గోతులు వర్షపు నీరు నిల్వ చేరి చెరువులను తలపిస్తున్నాయి. ట్రాక్టర్ రావికమతం నుండి వస్తుండగా పొట్టి దొరపాలెం వద్ద ఉన్న పెద్ద గొయ్యిలో అదుపు తప్పింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదని స్థానికులు తెలిపారు.

# టిడిఆర్ నోటిఫికేషన్ రద్దుచెయ్యాలి

**మునగపాక, అక్టోబర్ 27, మనసులో మాట** :అచ్యుతాపురం-అనకాపల్లి రోడ్డు విస్తరణలో స్థలాలు, ఇళ్లు పోయిన బాధితులకు ఏపి హైకోర్టు ఆదేశాల ప్రకారం 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని అనకాపల్లి టు అచ్యుతాపురం రోడ్డు విస్తరణ బాధితుల సంఘం సదస్సు సోమవారం మునగపాకలో నిర్యాహించడం జరిగింది . ఈ సందర్భంగా భూ నిర్వాసితుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కె లోకనాధం మాట్లాడుతూ విఎంఆర్డిఎ ద్వారా బాధితులకు టిడిఆర్లు ఇవ్వాలన్న ఆలోచన ఇప్పటికైనా ప్రభుత్వం విరమించుకోవాలని టిడిఆర్ వ్యతిరేకపోరాటంలో పాల్గొన్న, సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతోంది. బాధితుల ఐక్యపోరాటంలో ఇది తొలి విజయం. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నగదు చెల్లించే వరకు ఈ స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. ప్రభుత్వం భేషజాలకు పోకుండా నగదు చెల్లింపులకు తక్షణ చర్యలు చేపట్టాలని టిడిఆర్లకు వ్యతిరేకంగా అనకాపల్లి టు అచ్యుతాపురం రోడ్డు విస్తరణ బాధితుల సంఘం ప్రజలను సమీకరించి పోరాటాలు నిర్వహించడంతో పాటు బాధితులకు జరుగుతున్న అన్యాయంపై హైకోర్టును (పిటిషన్ నెంబరు 27890/2025) ఆశ్రయించింది. టిడిఆర్లు ఇవ్వడానికి విఎంఆర్డిఎ జారీచేసిన



నోటిఫికేషన్ రద్దుచేస్తూ ఈ నెల 14న హైకోర్టు ఆదేశించింది. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం బాధితులకు నగదు చెల్లించే వరకు పట్టుదల ప్రదర్శించాలి. టిడిఆర్ విలువలో సగం ధర కూడా రావడంలేదని అనుభవాలు చెబుతున్నాయి. జివిఎంసి పరిధిలోని టిడిఆర్లు తీసుకున్న అనేకమంది అవసరాలకు అమ్ముకోలేక అనేకఇబ్బందులు పడుతున్నారు. వాస్తవ ధర కంటే తక్కువకు అమ్ముకుంటున్నారు. ఈపరిస్థితులుఅచ్యుతాపురం-అనకాపల్లి రోడ్డు విస్తరణ బాధితులకు రాకుండా అప్రమత్తం కావాలి.రాజకీయ పార్టీలకు అతీతంగా ఐక్యమై నష్టం కలిగే టిడిఆర్ల వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలి. భూమి భాధితుల మనోభావాలను గౌరవించి ప్రభుత్వం నడుచుకోవాలి. భయపెట్టే చర్యలు మానేసి బాధితులకు నగదు చెల్లింపులు ప్రారంభించాలి. టిడిఆర్లకు తాము అంగీకరించేదిలేదని గతంలో చెప్పిన మాట మళ్లీమళ్లీ చెప్పాలి. నగదు చెల్లించకుండా స్థలాలు, ఇళ్లు, భూములు అప్పగించేదిలేదని ప్రభుత్వ చెవులు చిల్లులుపడేలా నినదించాలి.పూలింగ్ కు అంగీకరించని అమరావతి రైతులకు చట్టం ప్రకారం పరిహారం ఇస్తామని ప్రభుత్వం ముందుకొచ్చినట్లే, ఇక్కడ టిడిఆర్ లు వద్దన్న రోడ్డు బాధితులకు నిర్ణయించిన ప్రకారం నగదు జమచేయాలి. డబ్బులు లేకే టిడిఆర్ లు జారీచేస్తున్నట్లు ప్రభుత్వం మోసపూరిత మాటలు చెబుతోంది. ఈ మాటలు నమ్మకుండా నికరంగా నగదు చెల్లించే వరకు పోరాడాలి. నగదు చెల్లించే వరకు స్థలాలు, ఇళ్లు వదిలిపెట్టబోమని చెప్పాలి. బాధిత రైతులకు నగదు చెల్లింపు జరిగే వరకు నిర్వహించే పోరాటంలో అనకాపల్లి టు అచ్యుతాపురం రోడ్డు విస్తరణ బాధితుల సంఘం అండగా వుంటుంది. పోరాటంలో ముందుభాగాన వుంటుందని తెలియజేస్తున్నాం. బాధితుల ఏకమై నగదు చెల్లింపు సాధన వరకు ఇదే ఐక్యత తో పోరాడాలని సదస్సులో పిలుపునివ్వడం జరిగింది . ఎస్ బ్రహ్మాజీ అధ్యక్షతన జరిగిన సదస్సులో నిర్వాసితుల సంఘం నాయకులు జి కోటేశ్వరరావు, కన్వీనర్ ఆర్ రాము, కో కన్వీనర్ రామ సదాశివరావు, కర్రి అప్పారావు ,గని శెట్టి సత్యనారాయణ , నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

### తుపాకి వినియోగంపై విద్యార్థులకు అవగాహ కల్పించిన



**పెదబయలు అక్టోబర్ 27, మనసులో మాట** : మండల కేంద్రంలో పోలీస్అమర వీరుల స్మరక దినోత్సవం పురష్క రించుకోని పెదబయలు పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని స్టేషన్ లో, ఎస్ కొల్లి.రమణ, సి ఆర్ పి ఎఫ్ సిబ్బంది, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులకు పోలీసులు ఉపయోగించే ఆయుధాలా గురించి, పోలీసులు చేయు విధులు, చట్టాల పై అవగాహనా కల్పించారు. విద్యార్థినిలు చదువుతోపాటు అన్ని శాఖలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో పోలీసులు కస్తూరిబా గాంధీ స్కూల్ కాలేజీ ప్రిన్సిపాల్ సుజాత, సిబ్బంది పాల్గొన్నారు

### శ్రీ దక్షిణేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



**మునగపాక, అక్టోబర్ 27, మనసులో మాట:**ఎలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం వాడ్రాపల్లి గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ దక్షిణ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం కి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ సోమవారం విచ్చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ సూరిశెట్టి పరమేశ్వర రావు ఎమ్మెల్యే కి స్వాగతం పలికి అనంతరం శివాలయం పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి నియోజకవర్గం టిడిపి నేతదొడ్డి శ్రీనివాసరావు,రవి కుమార్,డ్రీమ్స్ నాయుడు, జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షుడుటెక్కలి పరశురాం, రాష్ట్ర తెలుగు రైతు ఆర్గనైజింగ్ కార్యదర్శి దాడి ముసలి నాయుడు, కోయిలాడ దశావతారం, ఆడారి గణేష్, కాంద్రేగుల నూక అప్పారావు , సూరిశెట్టి శివ సూరిశెట్టి రామ,హరికృష్ణ, బీవీసాలాపు మురళి,పాడుగు లక్ష్మణరావు,హరికృష్ణ

### మొంథా తుఫాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయభారతి



**చింతపల్లి అక్టోబార్ 27(మనుసులోమట)** :జిల్లాలో తుపాను కారణంగా భారీ వర్షాలు, గాలులు ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం నేపథ్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయభారతీ గారు మీటింగ్ నిర్వహించి కీలక ఆదేశాలు జారీ చేశారు.కళాశాల విద్యార్థినీ విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి. అలాగే పర్మిషన్ లేకుండా కళాశాల హాస్టల్ విడిచి బయటికి వెళ్ళకూడదని సూచన.కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ ఏదైనా ప్రమాదకర విపత్తు జరిగిన ఎడల సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉండాలని ఎన్ఎస్ఎస్ టీం సూచన. అలాగే మీ గ్రామాల్లో మీ తల్లిదండ్రులకు కూడా అప్రమత్తంగా ఉండాలని తల్లిదండ్రులకు, గ్రామస్తులకు తెలియజేయాలని సూచన. ప్రజలను గ్రామస్థాయిలో అప్రమత్తం చేయాలి. విద్యుత్, తాగునీరు, పారిశుద్యం, వైద్య శాఖలు నిత్యం అందుబాటులో ఉండాలి. ప్రమాదకర భవనాల్లో ఎవరూ ఉండరాదు రైతుల పంటలు రక్షణకు ముందస్తు చర్యలు తీసుకోవాలి.అదేవిధంగా పర్యాటక ప్రాంతాల్లో అక్టోబర్ 31 వరకు ప్రవేశం నిలిపివేశారు.ప్రజలు ఏవైనా అత్యవసర సమాచారం కోసం కంట్రోల్ రూమ్ నంబర్ 7780292811, పాడేరు సమాచారం కొరకు 9440812511 కు సంప్రదించవచ్చు.

## ఒక పక్క మొంథా తుఫాన్ మరొక పక్క వేడి వేడి భోజనాలు

### సర్పంచ్ సుందరపు తాతాజీ పర్యవేక్షణలో



**మునగపాక, అక్టోబర్ 27, మనసులో మాట** :మునగపాక మండలం వెంకటాపురం గ్రామంలో గల శ్రీ శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో 6వ రోజు అన్నసంతర్పణ కార్యక్రమంలో ఒక పక్క మొంథా తుఫాన్ తో జోరుగా వర్షం మరొక పక్క వేడి వేడి భోజనాలు చేస్తున్న భక్తులు. ఈ తుఫాన్ లో కూడా అన్నసంతర్పణ కార్యక్రమం చేయడం చూసి ఉప్పొంగి పోతున్న భక్తులు. కార్తీక మాసం మొదటి సోమవారం అన్నసంతర్పణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పరవాడ మండలం జనసేన పార్టీ ఇంచార్జ్ పంచకర్ల ప్రసాద్,మరియు బుగిడి రామగోవిందరావు, వెన్నెల నరసింహారావు, పరవాడ మండల టీడీపీ అధ్యక్షులు వియ్యపు చిన్నారావు, రాష్ట్ర వీఆర్వో ల సంఘం నాయకులు బొమ్మిరెడ్డిపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ మద్దాల వీరునాయుడు తదితరులు పాల్గున్నారు. మరియు సుందరపు రామారావు - అమ్మాజీ దంపతులు వీరి ముగ్గురు కుమారులు కలిసి శివలింగమునకు 30 తులాలు వెండి నామాలు బహూకరించారు. అదే విధంగా సుందరపు నాన్నబాబు - కాసులమ్మ కుమారులు శివాలయానికి బీరువా ఇవ్వడం జరిగినది. కావున వీరందరికీ కమిటీ తరుపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ అన్నసంతర్పణ కార్యక్రమం నవంబర్ 20 వ తేది వరకు ప్రతీ రోజు కొనసాగుతుందని వెంకటాపురం సర్పంచ్ సుందరపు తాతాజీ తెలిపారు.

## మొంథా తుఫానుపై అత్యంత సమీక్ష సమావేశం



**అరకులోయ, అక్టోబర్ 27 మనసులో మాట:** వేగంగా దూసుకు వస్తున్న మెంతా తుఫాను ప్రభావం దృశ్య ప్రజలను అప్రమత్తం చేయడానికి అరకులోయ మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల అధికారులతో సోమవారం అత్యవసర సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి కె.కర్ణ పాల్గొని మండల అధికారులకు మొంథా తుఫాను ప్రభావంపై దిశా నిర్దేశం చేశారు. ప్రధానంగా మెంతా తుఫాను విజృంభించక ముందే ప్రజారక్షణ కోసం అన్ని విధాలుగా ఏర్పాటు పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. కూలడానికి సిద్ధంగా ఉన్న చెట్లు, విద్యుత్ స్తంభాలు గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ముఖ్యంగా కొండవాలు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను పునరవాస కేంద్రాలకు తరలించాలని, ప్రభుత్వ పాఠశాలలను పునారవాస కేంద్రాలుగా మార్పు చేయాలని ఆయన అధికారులకు తెలియజేశారు. మూడు నాలుగు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఏ శాఖకు చెందిన వారు కూడా ఈ నాలుగు రోజులు సెలవులు పెట్టకుండా ఉండాలని ఆయన సూచించారు. ప్రధానంగా జెసిబిలు,ట్రాక్టర్లు,పవర్ రంపాలు, వాటర్ ట్యాంకులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. విద్యుత్ శాఖ మరింత అప్రమత్తంగా ఉండాలని ఎక్కడ విద్యుత్ హై టెన్షన్ వైర్లు పడకుండా ప్రజలకు ప్రాణపాయం కలగకుండా తగు జాగ్రత్తలు ముందుగానే తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందించేందుకు రక్షిత మంచినీటి విభాగం అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ నాలుగు రోజులు అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రాకుండా చైతన్య పరచాలని అధికారులను ఆయన కోరారు. ప్రతి వీధి గ్రామములో మెంతా తుఫాను ప్రభావం పై ప్రచారం చేసి ప్రజలు వాగులు, గడ్డలు వద్దకు వెళ్లకుండా చూడాలన్నారు. శిధిలవస్థ భవనాలను గుర్తించి ప్రజలు ఎవరు ఆ భవనాల వద్దకు వెళ్లి ఉండకుండా చర్యలు చేపట్టాలని ప్రత్యేక అధికారి కర్ణ ఆదేశించారు. సంద్భిత ప్రాంతాలలో హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ప్రసవానికి సిద్ధంగా ఉన్న మహిళలను ముందుగానే ఆరోగ్య కేంద్రాలకు తరలించాలని ఆయన వైద్య శాఖను కోరారు. ప్రజలకు ఎవరికీ అత్యవసరం ఏర్పడిన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ లను తక్షణమే సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సంప్రదించాల్సిన ఫోన్ నంబర్ 6281779281 అలాగే 9866266606 ప్రజలు ఫోన్ చేసి సహాయం పొందవచ్చని ఆయన కోరారు. ఈ అత్యవసర సమీక్ష సమావేశంలో ఎంపీడీవో లవరాజు,ఎమ్మార్వో కుమారస్వామి,ఎంఈఓ త్రినాధరావు,ఎస్సై జి. గోపాలరావు,పంచాయతి కార్యదర్సులు,వీఆర్వోలు, సచివాల ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

### కార్తీకమాసం వేడుకలలో పాల్గొన్న వైసిపి నాయకులు గండి రవి కుమార్

**సబ్బవరం, అక్టోబర్ 27, (మనసులో మాట) :** సబ్బవరం మండలం మొగలిపురం గ్రామం లో సోమవారం ఈశ్వర ఘాట్ నందు పెందుర్తి నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గండి రవికుమార్ మరియు ఈశ్వర ఘాట్ సేవా సంఘము ఆధ్వర్యంలో కార్తీకమాసం మొదటి సోమవారం శుభసందర్భంగా మాలధారణ చేసిన సుమారు 300 మంది స్వాములకు భిక్ష ఏర్పాటు చేయడమైనిది అలాగే సాయంత్రం ఈశ్వర ఘాట్ శివాలయంనందు దీపారాధన కార్యక్రమం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిరపరపు వాసు , వైయస్ఆర్ కాంగ్రెస్ మండలపార్టీ



ఉపాధ్యక్షులు యడ్ల నాయుడు , గురుస్వామి జాగరపు గోపి , కరక రాము , గురి శ్రీనివాస్ , బత్తిన వెంకట్ , పైల రామునాయుడు , గండి ముత్యాలనాయుడు , అయ్యప్పస్వాములు , భక్తులు పాల్గొన్నారు.

# శివాలయాలకు పోటెత్తిన భక్తులు



**మునగపాక, అక్టోబర్ 27, మనసులో మాట** :మండల వ్యాప్తంగా ఉన్న శివాలయాల్లో వేగుజాం నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి శివుని దర్శించుకున్నారు. జిల్లాలో ప్రసిద్ధి చెందిన వాడరపల్లి శ్రీ దక్షిణ కాశీ విశ్వేశ్వర స్వామిని భక్తులు తరలివచ్చి శివలింగానికి ప్రత్యేకమైన పూజలు నిర్వహించి పాలాభిషేకం నిర్వహించారు. అలాగే మునగపాక శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామిని భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. టీ సిరసపల్లిలోని శ్రీ వీరభద్ర స్వామిని అనకాపల్లి వంటి సుదూర ప్రాంతాల నుంచి వచ్చి వీరభద్ర స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మునగపాక శ్రీ పాలేశ్వర భీమేశ్వర స్వామి ఆలయంలో వేద పండితులు వెలవలపల్లి కోటేశ్వర శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అలాగే నాగులపల్లిలోని శ్రీ రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మునగపాక శ్రీ సాంబశివుని ఆలయంలో ఉదయం నుండే భక్తులు తరలివచ్చి కుంకుమ పూజలు నిర్వహించారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్"



**అనకాపల్లి రూరల్, అక్టోబర్ 27: (మనసులో మాట ):**మోంథా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ప్రజల భద్రత కోసం జిల్లా పోలీసులు ముందస్తు చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం గ్రామంలోని సైక్లోన్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ తో పాటు పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్ , పరవాడ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జునరావు పాల్గొన్నారు. సైక్లోన్ సెంటర్‌లో తుఫాన్ సమయంలో ప్రజలను సురక్షితంగా తరలించడానికి, అవసరమైన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, సహాయక చర్యల సమన్వయం తదితర అంశాలపై ఎస్పీ అధికారులతో సమీక్ష నిర్వహించి, తగిన సూచనలు చేశారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పోలీసులు, రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజల భద్రతను నిర్ధారించాలన్నారు.

# ఆశా వర్కర్స్ మహసభల గోడ పత్రిక అవిష్కరణ

**నర్సీపట్నం ,అక్టోబర్ 27 (మనసులో మాట):**ఆశా వర్కర్ల మహాసభల గోడపత్రిక లను నర్సీపట్నం లో ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర మహాసభల గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వి. సత్యవతి మాట్లాడుతూ ఆశా వర్కర్స్ 26 జిల్లాల నుండి 300 మంది ఆశా కార్యకర్తల జిల్లా నాయకులు మహాసభకు హాజరు కానున్నారని, ఈ మహాసభలో రాష్ట్రవ్యాప్తంగా ఆశా కార్యకర్తల సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలకు దిశా, నిర్దేశం చేయనున్నారని. ఆశా కార్యకర్తలు ప్రజలకు సేవలు అందిస్తున్నారని. కనీస వేతనాలు అమలు కావడం లేదని, గత ఐదు సంవత్సరాలుగా వేతనాలు పెరగక ఇబ్బందులు పడుతున్నారని. వచ్చే జీవితంలో అధిక భాగం ప్రయాణాలకే ఖర్చు పెట్టాల్సి వస్తుందని, పని భారం విపరీతంగా పెరిగిందని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆశా



కార్యకర్తలను పెంచాలని, రాజకీయ జోక్యాన్ని నివారించాలని రాజకీయ వేధింపులు ఎక్కువవుతున్నాయని వీటిని అరికట్టాలని, ఆశా వర్కర్లకు భద్రత కల్పించాలని రానున్న కాలంలో మరిన్ని పోరాటాలు రూపొందించుకొనుటకు జరుగు ఈ మహాసభను ప్రజలందరూ ఆర్థిక, హార్దిక సహాయ సహకారాలు అందించి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ గోడ పత్రిక ఆవిష్కరణలో ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి .సత్యవతి, జిల్లా ఆఫీస్ బేరర్స్ సభ్యులు పాల్గొన్నారు.

# పల్లపు గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే సుందరపు



**రాంబిల్లి అక్టోబర్ 27 ( మనసులో మాట):** మ్నెంథా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు పొంగుతున్న నది పరివాహక ప్రాంతంలోని గ్రామాలను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సోమవారం పర్యటించారు. నదీ ప్రవాహం ప్రమాద స్థాయికి చేరడంతో బలహీనంగా ఉన్న గట్లను పరిశీలించారు ఇందుకు కావలసిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దిమిలి కట్టుబోలు ప్రజల కుమ్మరపల్లి మర్రిపాలెం మురకాడ గ్రామాలు నది గట్లను ఎమ్మెల్యే పరిశీలించారు. కట్టుబోలులో నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి వద్ద నది గట్టు బలహీనం పడి కోతకు గురవుతుందని గ్రామస్తులు విజ్ఞప్తి చేయగా ఎమ్మెల్యే తక్షణ చర్యలకు ఆదేశించారు.

ఆయన వెంట గ్రామ సచివాలయం సిబ్బంది ఇంజనీరింగ్ ఇరిగేషన్ అధికారులు ఆయా గ్రామాల కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

# కట్టుబొలులో శ్రీ గౌరీ పరమేశ్వరుల ప్రతిష్ట

**రాంబిల్లి అక్టోబరు 27 ( మనసులో మాట):**శ్రీ గౌరీ పరమేశ్వరుల ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని కట్టుబొలు గ్రామంలో శ్రీ గౌరీ పరమేశ్వరుల విగ్రహం ఏర్పాటు చేశారు. స్థానిక రామాలయంలో ప్రతిష్టించి పూజలు చేశారు కార్తిక పౌర్ణమి అనంతరం అమ్మవారి అనుపోత్సవం నిర్వహించాలని ఉత్సవ కమిటీ నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రతిరోజు ఉదయం ప్రత్యేక పూజలతో సాయంత్రం పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో



గురుభవాన్నిలు నక్కా నాగేశ్వరరావు, కసిరెడ్డి బాబురావు పలువురు గౌరీ మాతా భక్తులు పాల్గొన్నారు.

## కశింకోట మండలం లోతట్టు ప్రాంతాలను సందర్శించిన ప్రభుత్వ అధికారులు



**కశింకోట, అక్టోబర్ 27 మనసులో మాట :**మొథా తుఫాను కారణంగా కశింకోట మండల ఇంచార్జ్ స్పెషల్ ఆఫీసర్ వి. లక్ష్మీ సుభాషిని , ఎంపీడీవో రవికుమార్ , ఎమ్మార్వో సిహెచ్ తిరుమల రావు , ఇన్స్పెక్టర్ ఏ. స్వామి నాయుడు తదితరులు పై అధికారుల ఉత్తర్వులు మేరకు తుఫాన్ కారణంగా మండలంలోనీ లోతట్టు ప్రాంతాలైన వై.తుని గ్రామం, జోగరావుపేట, పేరంటాలపాలెం గ్రామాలను సందర్శించి ప్రజలకు తుఫాన్ యొక్క తీవ్రత, ప్రభావము గురించి తెలియజేశారు. ఎటువంటి ప్రాణనష్టము , ఆస్తి నష్టము జరగకుండా చూడాలని ఆ గ్రామాలలో నియమించిన అధికారులకు సూచించారు . తుఫాను ప్రభావం వల్ల ప్రజలు ఇంటి నుండి బయటకు రాకుండా ఉండాలని , తగు జాగ్రత్తలు తీసుకొనవలసినదిగా ప్రజలకు తెలిపారు..

# మత్స్యకారులకు అండగా ఉంటాం



**నక్కపల్లి అక్టోబర్ 27 మనసులో మాట:**తీర ప్రాంతంలో బల్క్ డ్రగ్ పార్క్ రద్దయ్యేంతవరకు పోరాటం జరుగుతుందని మత్స్యకారులకు అండగా ఉంటామని బీసీవై పార్టీ మత్స్యకారులకు అండగా ఉంటుందని బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ తెలిపారు. ఈ మేరకు సోమవారం మత్స్యకార గ్రామమైన రాజయ్యపేటలో ఆయన పర్యటించారు. ముందుగా గ్రామంలో రామచంద్ర యాదవ్ కు ఆ పార్టీ కార్యకర్తలు స్వాగతం పలికారు. అనంతరం మత్స్యకారులు నిరసన చేపడుతున్న శిబిరాన్ని చేరుకుని వారికి సంఘీభావం తెలిపారు. ఈ ప్రాంతంలో బల్క్ డ్రగ్స్ పార్క్ వద్దంటూ రాజయ్యపేట ముద్ద అంటూ నినాదాలు చేస్తూ మత్స్యకారులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 44 రోజులుగా బల్క్ డ్రగ్స్ పార్క్ మత్స్యకారులు చేపడుతున్న నిరసనకు చేపడుతున్నారని మత్స్యకార జీవితాలతో కూటమి ప్రభుత్వం ఆడుకుంటుందని ప్రజలకు హాని కలిగించే ఇటువంటి పార్కులు తీసుకొస్తుందని ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా లేదని అన్నారు. మత్స్యకారులు శాంతియుత నిరసన చేస్తుంటే ప్రభుత్వం పోలీసులు అడ్డుపెట్టుకొని మత్స్య కారులపై దౌర్జన్యంగా తప్పుడు కేసులు పెట్టి వారిని భయభ్రాంతులను గురి చేస్తున్నారని మత్స్యకారులు తమ వృత్తిని దైవంగా పూజిస్తున్నారని వారికి ఈ వృత్తి తప్ప ఏ వృత్తిని చేయలేరని తీర సంపాదనను నాశనం చేయడానికి ప్రభుత్వం చూస్తుందనీ ఆరోపించారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో హెటిరో పరిశ్రమ వ్యర్థాల వల్ల ఈ గ్రామ ప్రజలు మత్స్యకారులు ఇబ్బందులు పడుతున్నారని క్యాన్సర్ వంటి రోగాల వల్ల వారి జీవితాలు నాశనం అవుతున్నాయని తెలిపారు. బల్క్ డ్రగ్స్ పార్కును ఈ ప్రాంతం నుండి తరలించేవరకు మత్స్యకారుల పోరాటానికి అండగా ఉంటామని అన్నారు. అవసరమైతే మత్స్యకారులు చేపడుతున్న నిరసనను కేంద్ర ప్రభుత్వం పెద్దల ద్వారా చర్చించే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.

### తుఫాన్ ప్రాంతాలను
# పరిశీలించిన అధికారులు



**( నక్కపల్లి, అక్టోబర్ 27 మనసులో మాట.):**తుఫాన్ వల్ల ఇబ్బంది పడే ప్రాంతాలను అధికారులు సోమవారం పరిశీలించారు. ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు, తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి, డిప్యూటీ ఎంపీడీవో కే . చలపతిరావులు సంబంధిత సచివాలయ సిబ్బంది, పంచాయతీ, రెవిన్యూ కార్యదర్శులతో కలిసి పర్యటిస్తున్నారు. మండలంలోని రాజయ్యపేటలో పాటు ఎన్. నరసాపురం, అమలాపురం, డిఎల్ పురం, బోయపాడు, పెద్ద తీనార్ల ,చిన్నతీనర్ల, బంగారమ్మ పేట, మూలపర్ర ప్రాంతాల్లో పర్యటించడంతోపాటు మత్స్యకారులు ఎవరు వేటకు వెళ్ళవద్దు సముద్ర ఒడ్డుకి అసలు వెళ్ళవద్దని సూచించారు. ఆయా గ్రామాల్లో ఉన్న తుఫాన్ సెంటర్లను పరిశీలించి గ్రామస్థాయి సచివాలయ సిబ్బందికి ఆయా తుఫాన్ సెంటర్లో వద్ద ఏర్పాటుచేసిన బాధ్యులకు తగు సూచనలు చేశారు. గ్రామాల్లో తుఫాను వల్ల పెద్ద ఎత్తున ఈదురు గాలులు ఉంటాయని ,ముందస్తు చర్యలో భాగంగా పలుచోట్ల ఉన్న బోర్డులు, హోర్డింగులను తొలగించారు. అమలాపురం శివారు మూలపర్ర తోపాటు రాజయ్యపేట వద్ద ఉన్న ఉప్పుటేరును పరిశీలించారు. అన్ని గ్రామాల్లో అవసరమైన మంచినీటిని సిద్ధం చేసుకోవాలని, రేషన్ డిపోలో బియ్యం నిల్వ ఉంచేటట్లు చూసుకోవాలని తాసిల్దార్ ,ఎంపీడీవో సచివాలయ సిబ్బందికి తెలియజేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కు తక్షణమే సమాచారం అందజేయాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని అవసరమైన మందులను సిద్ధం చేసుకోవాలని అన్నారు. వారితోపాటు డిప్యూటీ తాసిల్దార్ నారాయణరావు, కార్యదర్శులు పివిసి రాజశేఖర్, సత్యం, మజ్జి శ్రీనివాసరావు, నర్సింగరావు ,కిరణ్, చిన్నమనాయుడు తదితరులు ఉన్నారు.

## సముద్ర ప్రాంతాలను పర్యటించిననాయకులు



**( నక్కపల్లి, అక్టోబర్ 27 మనసులో మాట. ):**టిడిపి నాయకులు మంత్రుల ఆదేశాల మేరకు ముందస్తు చర్యలో భాగంగా తీరప్రాంతాల్లో తుఫాను విషయంలో అప్రమత్తంగా ప్రతి ఒక్కరు ఉండాలని కోరుతూ సోమవారం టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు ,జిల్లా పార్టీ నాయకులు కురుందాసు నూకరాజు తదితరులు అమలాపురం, జి. జగన్నాథపురం, డిఎల్ పురం తదితర గ్రామాల్లో పర్యటించి ప్రజలకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై పలు సూచన చేశారు. అవసరమైతే తుఫాను భవనాలను ఉపయోగించుకోవాలని ,ఏ ఒక్కరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వెంకటేష్ పలువురికి సూచించారు. ఆయనతోపాటు ఎరుపల్లి అప్పలరాజు, సత్తిబాబు ,వంకా సూరిబాబు ,శివాజీ ,మోస గోవిందు ఉన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు
## వారి కుటుంబాలకు ఎప్పుడూ అండగా ఉంటా



**(మనసులోమాట)అక్టోబర్ 27 :**గాజువాక నియోజకవర్గం, 75వ వార్డు, పెదగంట్యాడ దుర్గ వాని పాలెం గ్రామానికి చెందిన యలబిల్లి ఆకాష్ (18) ఆటోనగర్ ఇండస్ట్రీలో పనిచేస్తూ విద్యుత్ షా క్ తో ఈనెల 20వ తారీఖున మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ 75 వ వార్డు నాయకులు వారి కుటుంబ సభ్యులకు తోడుగా ఉండి యాజమాన్యం నుంచి ఆకాష్ కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ విషయాన్ని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి కలెక్టర్కు ఏసీబీ కి ఎమ్మార్వో తో సంప్రదింపులు జరిపి యాజమాన్యం నుంచి 12 లక్షలు నష్టపరిహారం కుటుంబానికి వచ్చేలా కృషి చేశారు. వారి కుటుంబాన్ని పరామర్శించి, తల్లిదండ్రులకి మనోధైర్యం చెప్పి, ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు, వారి కుటుంబాలకు ఎప్పుడూ అండగా ఉంటామని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ప్రమాద ఘటనను వివరించి తెలుగుదేశం పార్టీ నుండి ఆర్థిక సహాయం అందేలా చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఐసీ డైరెక్టర్ ప్రసాదుల శీను , ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ మొల్లి పెంటిరాజు , వార్డు ప్రధాన కార్యదర్శి ములకలపల్లి పెంటయ్య, వార్డు క్లస్టర్ ఇంచార్జ్ ఉరుకూటి అప్పలరాజు, వంగలపూడి అప్పలరాజు, ఎల్లబిల్లి గోవిందు ఇతర నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాను ప్రభావిత కోస్తా మండలాలు

**అనకాపల్లి, అక్టోబర్ 27 (మనసులో మాట):**తుపాను ప్రభావిత మండలాలో సోమవారం జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పర్యటించారు. పరవాడ లో మొబైల్ టవరును తనిఖీచేసి, అధికారులకు జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అదేశాలు జారీచేశారు. అలాగే పి.బోనంగిలో గల విద్యుత్ సబ్ స్టేషను జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ పరిశీలించారు. అనంతరం పరవాడ మండలంలోని పైడమ్మ చెరువును జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తనిఖీ చేశారు. తదనంతరం ముత్యాలమ్మపాలెంలో ఏర్పాటుచేసిన తుఫాను పునరావాస కేంద్రం (సైక్లోన్ రిలీఫ్ సెంటరు) ను జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, ఎస్.పి. తుహిన్ సిన్హా పరిశీలించడం జరిగింది. జిల్లాలో 74 తుఫాను పునరావాస కేంద్రాలుచోడవరం మండలంలో 4, యలమంచిలి మండలంలో 1, సబ్బవరం మండలంలో 2, పరవాడ మండలంలో 3, మాడుగుల మండలంలో 2, నక్కపల్లి మండలంలో 10, గొలుగొండ మండలంలో 1, చీడికాడ మండలంలో 2, మాకవరపాలెం మండలంలో 1, కశింకోట మండలంలో 2, దేవరాపల్లి మండలంలో 2, అచ్యుతాపురం



మండలంలో 2, అనకాపల్లి మండలంలో 1, మునగపాక మండలంలో 3, నాతవరం మండలంలో 2, ఎస్. రాయవరం మండలంలో 5, కె.కోటపాడు మండలంలో 2, రోలుగుంట మండలంలో 1, నర్సీపట్నం మండలంలో 3, బుచ్చెయ్యపేట మండలంలో 2, కోటఉరట్ల మండలంలో 3, రావికమతం మండలంలో 4, రాంబిల్లి మండలంలో 5, పాయకరావుపేట మండలంలో 11 పునరావాసకేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. కేంద్రాలలో నిరంతరం ఉండేలా సిబ్బందిని నియమించారు.

## డ్యాం నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా తొలగింపు చర్యలు చేపట్టిన కూటమి నాయకులు



**కశింకోట, అక్టోబర్ 27 ( మనసులో మాట ):**నర్సాపురం డ్యాం నీటి ప్రవాహానికి అడ్డంకులు తొలగింపు చర్యలు సోమవారం చేపట్టారు. మాజీ మంత్రి ,అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ,రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ,అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రామకృష్ణ ( రాంకీ ), మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొంతిన శ్రీనివాసరావు సూచనల మేరకు నర్సాపురం డ్యాం నుండి ప్రవహించు కాలువ లో చెత్తను తొలగించే పనులు చేపట్టారు. నీటిప్రవాహానికి అడ్డంకి ఏర్పడితే సోమవరం,ఏనుగు తుని,ఎన్.జీ.పాలెం,జమాధులపాలెం, యలమంచిలి మెయిన్ గేట్లు వద్ద చెట్లు,చెత్తతో నిండిపోయి గట్ల మీదకు పొంగి పంట పొలాల్లోకి నీరు వెళ్లి పంటలు పాడు అయ్యే ప్రమాదం ఉండడంతో జెసిబి సహాయంతో చకచకా పనులు చేపట్టారు. డాం నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా, పంటలు మునిగిపోకుండా వారి ఆదేశాల మేరకు ఏనుగు తుని టిడిపి పార్టీ అధ్యక్షుడు గొంతిని చిరంజీవి,నర్సాపురం డాం చైర్మన్ ఉప్పులూరి అప్పలనాయుడు చర్యలు తీసుకున్నారు. రైతులు అభినందిస్తున్నారు.

# మొంథా తుపాన్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**పెందుర్తి (మనసులో మాట) అక్టోబర్ 27:** మొంథా తుఫాను కోస్తా జిల్లాల్లో తీవ్ర ప్రభావం చూపుతోందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని విభజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ షఫీవుల్లా సూచించారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని, విద్యుత్ అంతరం ఏర్పడే అవకాశం ఉన్నందున నీటిని నిల్వ ఉంచుకోవాలన్నారు. బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు చెట్ల కిందకు వెళ్లరాదని, పూరి గుడిసెలు రేకుల షెడ్ల వద్ద నివాసం ఉండరాదని హెచ్చరించారు. వరద ప్రభావ ప్రాంత ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని సూచించారు. ముఖ్యంగా సోమవారం రాత్రి నుండి మంగళవారం సాయంత్రం వరకు తుఫాను ప్రభావం ఎక్కువగా ఉంటుందని సఫి చెప్పారు. కావున ప్రజలందరూ సురక్షితమైన ప్రదేశాలలో ఉండి, అత్యవసర పరిస్థితులలో తప్ప ఇళ్ల బయటకు రావొద్దని, మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లరాదన్నారు. వర్షాల కారణంగా చెట్లు పడిపోతే వెంటనే కంట్రోల్ రూమ్ కు



సమాచారం ఇవ్వాలన్నారు. నీరు నిలిచే ప్రదేశాలకు దూరంగా ఉండాలన్నారు. తుఫాన్ నేపథ్యంలో చెరువుల్లో, నదుల్లో కార్తీక స్నానాలు చేయవద్దన్నారు. విద్యుత్ అంతరాయం కలిగే అవకాశం ఉందని సెల్ ఫోన్లు చార్జింగ్ వంటి వాటిపై దృష్టి సారించాలని సూచించారు. మన భద్రత మన చేతుల్లోనే జాగ్రత్తగా ఉండండి, సురక్షితంగా ఉండండి అని కాంగ్రెస్ నాయకుడు సఫీ ప్రజలకు సూచించారు.

# అనకాపల్లి భోగలింగేశ్వర స్వామి దేవస్థానానికి పోటెత్తిన భక్తజనం



**అనకాపల్లి, అక్టోబర్ 27 (మనసు లో మాట):**అనకాపల్లి శ్రీ భోగ లింగేశ్వర స్వామి దేవస్థానం లో పూజలు జరేపేందుకు జోరు వానను సైతం లెక్కచేయకుండా కార్తీక మాస సోమవారం భక్తులు పోటెత్తారు. వేకువజాము నుంచే స్వామి వారికి అభిషేకం ప్రత్యేక పూజలు చేసేందుకు భక్తులు బారులు తీరారు. ఉదయం నుంచి ఎడతెరిపి లేని వర్షం కురుస్తున్న భక్తులు విశేషంగా వచ్చి పూజలు జరిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థాన చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ ఏర్పాట్లు గావించారు. ఇదిలావుంటే అనకాపల్లి బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ చైర్మన్ పి.ఎస్ అప్పారావు,అధ్యక్షులు పెంటకోట నర్సింగరావు తదితరులు డస్ట్ బిన్ లు అందజేశారు. ఈ డస్ట్ బిన్ లు దేవాలయంలో చాలా ఉపయోగకరంగా ఉంటాయని, బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ వారికి ప్రత్యేకమైన అభినందనలు దేవస్థాన ఛైర్మన్ సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో బుద్ధ రమణజి బొడ్డేడ జోగినాయుడు పెంటకోట ప్రభాకర్ కర్రి మల్లేశ్వరరావు బర్నికాన శ్రీనివాసరావు, ధర్మకర్తలు పెంటకోట అనూష గణేష్ రాపేటి లీలా సంతోష్ ఎలమంచిలి బంగారు రాజు దూలం సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# అరకులోయలో పోలీస్ ఓపెన్ హౌస్ ప్రోగ్రాం



**అరకులోయ, అక్టోబర్ 27 (మనసులోమాట):** పోలీస్ అమరవీరుల సమస్మరణ వారోత్సవంలో భాగంగా అరకులోయ పోలీస్ కార్యాలయంలో సోమవారం ఓపెన్ హౌస్ కార్యక్రమం జరిగింది. అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.హిమగిరి పర్యవేక్షణలో, ఎస్సై జి గోపాలరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక అల్లూరి సీతారామరాజు పబ్లిక్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఓపెన్ హౌస్ కార్యక్రమం సందర్భంగా సిఐ ఎల్ హిమగిరి, ఎస్సై గోపాలరావు విద్యార్థులకు పోలీసుల విధులు,బాధ్యతలు, పోలీస్ చట్టాలు,తదితర అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. సమాజ రక్షణ కోసం, పౌరుల భద్రత కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పోలీసులు బాధ్యతయుతంగా ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన,ప్రాణ సంరక్షణ కోసం పాటుపడుతూ వస్తువులు బాస్తున్నారని వారికి ఘన నివాళులు అర్పించడం కోసమే ప్రతి ఏటా అక్టోబర్ 21 తేదీ నుండి పోలీస్ అమరవీరుల సమస్మరణ వారోత్సవాలు నిర్వహించుకుంటూ వస్తున్నామని సీఐ,ఎస్సై విద్యార్థులకు తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్లో ఆయుధాల ప్రదర్శన కార్యక్రమాన్ని చేపట్టారు. పోలీసులు వినియోగిస్తున్న అధునాతన ఆయుధాల గురించి విద్యార్థులకు సమగ్రంగా వివరించారు. ఈ ఆయుధాలు ఎప్పుడు ఏ విధంగా ఎటువంటి సందర్భాలలో పోలీసులు వినియోగిస్తారు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో సిఐ,ఎస్ఐ వివరించారు. అంతేకాకుండా మంచి చదువులు చదివి ఉన్నత విద్యావంతులుగా మారి ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు, సమాజానికి గొప్ప పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సిఐ,ఎస్ఐ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుపాన్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

.. పెందుర్తి : మొంథా తుఫాను కోస్తా జిల్లాల్లో తీవ్ర ప్రభావం చూపుతోందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని యుపజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ షఫీవుల్లా సూచించారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని, విద్యుత్ అంతరాయం ఏర్పడే అవకాశం ఉన్నందున నీటిని నిల్వ ఉంచుకోవాలన్నారు. బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు చెట్ల కిందకు వెళ్లరాదని, పూరె గుడిసెలు రేకుల షెడ్ల వద్ద నివాసం ఉండరాదని హెచ్చరించారు. వరద ప్రభావ ప్రాంత ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని సూచించారు. ముఖ్యంగా సోమవారం రాత్రి నుండి మంగళవారం సాయంత్రం వరకు తుఫాను ప్రభావం ఎక్కువగా ఉంటుందని షఫి చెప్పారు. కావున ప్రజలందరూ సురక్షితమైన ప్రదేశాలలో ఉండి, అత్యవసర పరిస్థితులలో తప్ప ఇళ్ల బయటకు రావొద్దని, మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లరాదన్నారు. వర్షాల కారణంగా చెట్లు పడిపోతే వెంటనే కంట్రోల్ రూమ్ కు సమాచారం ఇవ్వాలన్నారు. నీరు నిలిచే ప్రదేశాలకు దూరంగా ఉండాలన్నారు. తుఫాన్ నేపథ్యంలో చెరువుల్లో, నదుల్లో కార్తీక స్నానాలు చేయవద్దన్నారు. విద్యుత్ అంతరాయం కలిగే అవకాశం ఉందని, సెల్ ఫోన్లు చార్జింగ్ వంటి వాటిపై దృష్టి సారించాలని సూచించారు. మన భద్రత మన చేతుల్లోనే జాగ్రత్తగా ఉండండి, సురక్షితంగా ఉండండి అని కాంగ్రెస్ నాయకుడు షఫీ ప్రజలకు సూచించారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

కోస్తాంధ్ర

| | | |
|---|---|---|
| తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా |
| గుంటూరు | ప్రకాశం | నెల్లూరు |

మంగళవారం 28 అక్టోబర్ 2025



# శివనామ స్మరణతో మారుమ్రోగిన ద్రాక్షారామ



**రామచంద్రపురం (మనసులో మాట) అక్టోబర్ 27 :** దక్షిణ కాశీగా పేరుందిన ద్రాక్షారామం మాణిక్యంబ సమేత భీమేశ్వర స్వామి ఆలయం శివనామస్మరణతో మారుమోగింది. కార్తీకమాసం మొదటి సోమవారం కావడంతో భక్తులు మాణిక్యంబ సమేత భీమేశ్వర స్వామివారిని దర్శించేందుకు పోటెత్తారు. సోమవారం తెల్లవారుజామున ఆలయంలో అర్చకులు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం తెల్లవారుజాము నుంచి స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో క్యూలైన్లలో నిలబడ్డారు. స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి దర్శించుకున్నారు. ఆలయ ఈవో దుర్గాభవాని ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది అధికారులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేశారు. రాత్రి వరకు భక్తులు స్వామివారి దర్శనార్థం విచ్చేశారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ స్వామి వారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# దిశ మార్చుకున్న... మొంథా?!



- నేటి అర్ధరాత్రి 2 గంటల ప్రాంతంలో అంబేడ్కర్ కోనసీమ జిల్లా శంకరగుప్తం
- పడమటిపాలెం బీచ్ ల మధ్య తీరం దాటే అవకాశం..
- గంటకు 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం..

**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 27:** అందరి దృష్టి 'మొంథా' తుపాను కదలికలపైనే. దాని ప్రభావం ఎలా ఉంటుంది, ఎక్కడ తీరం దాటుతుంది?, తీరం దాటే సమయంలో గాలి వేగం ఎంత ఉంటుంది?.. ఇలా అనేక రకాల ప్రశ్నలు ప్రతీ ఒక్కరిలోనూ కలుగుతున్నాయి. ఇప్పటికే విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ 'మొంథా' తుపానుకు సంబంధించి సమగ్ర సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందజేస్తున్నారు. నేడు (మంగళవారం) కాకినాడ వద్ద తీరం దాటవచ్చునని తెలిపారు. అధికార యంత్రాంగం అందుకు తగ్గ ఏర్పాట్లతో సర్వ సన్నద్ధమైంది. ప్రచండ గాలులు, తుపాను కారణంగా ఎక్కడా ఎటువంటి నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టింది. నిరంతరం ఆయా జిల్లా కలెక్టర్లు అన్ని శాఖల అధికారులతో పరిస్థితులపై టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తునే ఉన్నారు. విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తాజాగా తెలిపిన వివరాల ప్రకారం..ప్రస్తుతానికి చెన్నైకి 600 కిలోమీటర్లు, విశాఖకు 710 కి.మీ., కాకినాడకు 680 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ మంగళవారం ఉదయానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉంది. తీరం వెంబడి గంటకు 90-110 కి.మీ. వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయి. కాగా సోమవారం కాకినాడ, కోనసీమ, పశ్చిమ గోదావరి, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిశాయని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. అలాగే శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, విశాఖ, అనకాపల్లి జిల్లాలలో భారీ వర్షాలు, తూర్పు గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం కనిపిస్తోంది. గడచిన 3 గంటల్లో గంటకు 18 కిలోమీటర్ల వేగంతో మొంథా తుపాను కదులుతోందని వాతావరణ శాఖ చెబుతోంది. ఇదిలా ఉండగా.. విశాఖపట్నం, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లాలలో వర్షం సోమవారం ఉదయం 8.45 గంటలకు వర్షం ఓ మోస్తరుగా ప్రారంభమై క్రమేణా తీవ్రమయింది.

**'మొంథా' తుపాను దిశ మార్చుకుందా?!..**

ఇప్పటి వరకూ కాకినాడ వద్ద మొంథా తుపాను తీరం దాటుతుందనే ప్రచారం జరిగింది. అయితే.. మొంథా దిశ మార్చుకున్నట్టు తెలుస్తోంది. నేటి (మంగళవారం) అర్ధరాత్రి 2 గంటల ప్రాంతంలో అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని శంకరగుప్తం - పడమటిపాలెం బీచ్ ల మధ్య తీరం దాటే అవకాశం ఉందని తాజా సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. ఈ తుపాను తీరం దాటే సమయంలో గంటకు 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని సోమవారం ఉదయం ఉపగ్రహం సంకేతాలు ఇచ్చింది. వాతావరణ సమాచారం మేరకు కళింగపట్నం-మచిలీపటనం మధ్య, ముఖ్యంగా కాకినాడ సమీపంలో తీరం దాటవచ్చని. అయితే కాకినాడ-యానాం మధ్య కాకుండా మొంథా తుపాన్ దిశ మార్చుకుంది. మంగళవారం తెల్లవారుజామున తీరం దాటే సమయంలో గంటకు 60 కిలోమీటర్ల వేగం ఉండవచ్చు. అయితే ఇదే కరెక్ట్ అని కూడా భావించడానికి వీల్లేదు. వాతావరణం అంచనాలు ఎప్పటికప్పుడు మారుతూ ఉంటాయి.

**కోస్తా జిల్లాలలో ఈదురు గాలులతో వర్షాలు**

కాగా సోమవారం కోస్తా జిల్లాలలో ఈదురుగాలులతో వర్షాలు కురుస్తున్నాయి. తుపాను దగ్గరకు వచ్చే కొద్దీ తీవ్ర ప్రభావం కనిపిస్తుంది. గడచిన 6 గంటల్లో గంటకు 18 కిలోమీటర్ల వేగంతో మొంథా తుపాను కదలికలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతానికి చెన్నైకి 520 కిలోమీటర్లు, కాకినాడకి 570 కి.మీ., విశాఖపట్నానికి 600 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉంది. పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ మంగళవారం ఉదయానికి తీవ్ర తుపాను గా మారే అవకాశం ఉంది. తీరం వెంబడి గంటకు 90-110 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు.

**కాకినాడ-ఉప్పాడ బీచ్ రోడ్డు మార్గం క్లోజ్..**

తుపాను హెచ్చరికల నేపథ్యంలో కాకినాడ- ఉప్పాడ బీచ్ రోడ్డు మార్గాన్ని అధికారులు ఇప్పటికే పూర్తిగా మూసివేశారు. ప్రజలు, పర్యాటకులకు బీచ్ వైపు రాకుండా ఆంక్షలు విధించారు. ప్రస్తుతం బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుపాను ప్రభావం తీర ప్రాంతాలపై ఎక్కువగా కనిపిస్తోంది. ఇది కాకినాడ సమీపంలో తీరం దాటవచ్చుననే హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. తుపాను సహాయక చర్యలు, పునరావాస కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు అప్రమత్తమై, కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేశారు. ఈ నెల 30 వరకు ప్రభుత్వ ఉద్యోగులకు సెలవులను రద్దు చేశారు.

**కార్తీక సముద్ర స్నానాలకు రావద్దు.**

తుపాను ప్రభావంతో సముద్రంలో అలల తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉన్నందున కార్తీక మాసంలో సముద్ర స్నానాలు ఆచరించడానికి ఎవరూ రావద్దని అధికారులు కఠిన ఆదేశాలు జారీ చేశారు. పరిస్థితుల కారణంగా తీర ప్రాంత ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్ళ నుంచి బయటకు రావద్దని అధికారులు ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు.

## మొంథా తుపానుపై సీఎం చంద్రబాబు నాయుడు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్


- హాజరైన జిల్లా ఇన్చార్జి మంత్రి నారాయణ
- జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ప్రత్యేక అధికారి కృష్ణ తేజ.



**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 27 :** మొంథా తుఫాను ప్రభావంపై సోమవారం అమరావతి రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నత స్థాయి అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా ఇన్చార్జి మంత్రి నారాయణ, ప్రత్యేక అధికారి కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి , ఎస్పీ జీ.బిందు మాధవ్, రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు, కాకినాడ, అమలాపురం పార్లమెంటు సభ్యులు తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, జీఎం.హరిష్ బాలయోగి లతో కలిసి హాజరయ్యారు. తుఫాను ప్రభావాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేసి, ప్రజలను అప్రమత్తం చేయాలని సీఎం అధికారులకు సూచించారు. తుఫానుకు ఎక్కువగా ప్రభావితం అయ్యే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజలను సురక్షిత ప్రదేశాలకు, పునరవాస కేంద్రాలకు తరలించాలని సీఎం అధికారులను ఆదేశించారు. గతం లో సంభవించిన తుఫాను సంఘటనలను ఆధారంగా అధికారులు మరింత సమర్థవంతంగా పని చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. మీ భద్రతే మా ప్రాధాన్యత

**- తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 27:** తూర్పు గోదావరి జిల్లాలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ రెడ్ అలర్ట్ జారీ చేసిందని, గంటకు 50-60 కిలోమీటర్ల వేగంతో ఎదురు గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిందని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈ పరిస్థితుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. చెట్ల కింద, బహిరంగ ప్రదేశాల్లో నిలవకుండా, విద్యుత్తు ఉపకరణాలను డిస్కనెక్ట్ చేసి భద్రతా చర్యలు తీసుకోవాలని ప్రజలను కోరారు. రైతులు ఉరుములు, మెరుపులు ఉన్న సమయంలో పొలాలకు వెళ్లరాదని, వదులుగా ఉన్న వస్తువులు, వ్యవసాయ పరికరాలను భద్రపరచుకోవాలని కలెక్టర్ సూచించారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేశారు. తుపాను ప్రభావం దృష్ట్యా జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సోమ, మంగళవారం సెలవు ప్రకటించారు. అలాగే ఈ వారం నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు చేయబడిందన్నారు. అన్ని శాఖాధికారులు, ఫీల్డ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి తుపాను పరిస్థితులను పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు వెంటనే కంట్రోల్ రూమ్ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కలెక్టర్ కీర్తి చేకూరి కోరారు. అత్యవసర సహాయ నెంబర్లు 112 , 1070 , 1800 425 0101 (24X7) సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు.

## మంత్రి కందుల దుర్గేష్ ముంబయి పర్యాటక పర్యటన రద్దు

- ముంబయిలోని గోరేగావ్ లో ఇండియా మారిటైమ్ వీక్ -2025 కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఇప్పటికే హైదరాబాద్ చేరుకున్న మంత్రి దుర్గేష్
- మొంథా తుపాను హెచ్చరికల నేపథ్యంలో తిరిగి రాజమండ్రికి పయనం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 27:** మొంథా తుపాను హెచ్చరికల నేపథ్యంలో మంత్రి కందుల దుర్గేష్ ముంబయి పర్యాటక పర్యటన రద్దయింది. ముందుగా నిర్దేశించుకున్న షెడ్యూల్ ప్రకారం అక్టోబరు 27 నుండి 31 వరకు ముంబయి గోరేగావ్ లోని బాంబే ఎగ్జిబిషన్ సెంటర్ లో భారత ప్రభుత్వ ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ నేతృత్వంలో జరుగనున్న ఇండియా మారిటైమ్ వీక్ (ఐఎమ్ డబ్ల్యూ)-2025 సమావేశానికి హాజరయ్యేందుకు మంత్రి కందుల దుర్గేష్ మంబయి బయలుదేరారు. సోమవారం హైదరాబాద్ చేరుకున్న మంత్రి కందుల దుర్గేష్ మొంథా తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో తన పర్యాటక ప్రయాణాన్ని రద్దు చేసుకుని హైదరాబాద్ నుండి రాజమహేంద్రవరం తిరుగు ప్రయాణమయ్యారు. సాయంత్రం నుండి మంత్రి కందుల దుర్గేష్ రాజమహేంద్రవరంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

క్రూయిజ్, ప్యాసింజర్ ఎకానమీ, ప్రపంచ ఉత్తమ పద్ధతులు, పర్యాటక ప్రాంతాలను పర్యాటకుల గమ్యస్థానంగా తీర్చిదిద్దే అంశాలు, పోర్టు ఆధారిత పర్యాటకం, డిజిటలైజేషన్, రివర్ క్రూయిజ్, సుస్థిర ప్రయణీకుల ఆర్థికాభివృద్ధి తదితర అంశాలపై జరిగే ప్రత్యేక చర్చలో మంత్రి దుర్గేష్ పాల్గొనాల్సి ఉంది.. కానీ తుపాను హెచ్చరికల నేపథ్యంలో ప్రజలకు అండగా నిలిచేందుకు తిరిగి రాజమహేంద్రవరం చేరుకోనున్నారు. ఈ కార్యక్రమానికి నౌకాశ్రయాలు, షిప్పింగ్, జలమార్గాల మంత్విత్య శాఖ, హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, రెవెన్యూ విభాగం, బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్, పర్యాటక మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు, ప్రముఖ గ్లోబల్ క్రూయిజ్ లైన్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ లు హాజరుకానున్నారు.

# తుపాన్ సహాయక చర్యలు

## ఉప్పాడ గ్రామంలో పలువురు అధికారులు నాయకుల పర్యటన







**పిఠాపురం, (మనసులో మాట) అక్టోబరు 27:** మొంథా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో పిఠాపురం నియోజకవర్గం యు కొత్తపల్లి మండలం ఉప్పాడ సముద్ర తీర గ్రామాలలో పలువురు అధికారులు తుఫాన్ సహాయక చర్యలలో పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ బిందు మాధవ్, కలెక్టర్ షాన్ మోహన్ కాకినాడ జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమింపబడిన ఐఏఎస్ కృష్ణ తేజ, అడిషనల్ ఎస్పీ దేవరాజ్ మనీష్ సోమవారం ఉప్పాడ తీర ప్రాంతంలో పర్యటించారు. ఉప్పాడ కొత్తపల్లి మండలంలో పొన్నాడ, మూలపేట, అమీనాబాద్, ఉప్పాడ, కొనపాపపేట తదితర ప్రాంతాలలో ఏర్పాటుచేసిన పునరావస కేంద్రాలను పరిశీలించారు, సముద్ర తీర ప్రాంతంలో గల ప్రజలకు పలు సూచనలు అందజేశారు.

**ఉప్పాడ లో పర్యటించిన ఎస్ వి ఎస్ ఎన్ వర్మ**

తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే తెదేపా ఇన్చార్జ్ ఎస్ వి ఎస్ ఎన్ వర్మ తెలియజేశారు, సోమవారం తుఫాన్ రక్షక సహాయక చర్యల్లో ఆయన పాల్గొన్నారు, యు కొత్తపల్లి మండలం లోని ఉప్పాడ సముద్ర తీర ప్రాంతం తో పాటు పలు ప్రాంతాలలో ఆయన పర్యటించారు, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం తుఫాను బాధితులు కు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తుందని ఆందోళన చెందవద్దని తెలియజేశారు,

**తుఫాను ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన మాజీ ఎంపీ వంగా గీత**

మాజీ ఎంపీ పిఠాపురం నియోజకవర్గం వైకాపా ఇన్చార్జ్ వంగా గీత విశ్వనాథ్ సోమవారం యు కొత్తపల్లి మండలంలో పలు గ్రామాలలో పర్యటించారు ఉప్పాడ సముద్ర తీర ప్రాంతంలో తుఫాను తీరం దాటిన ఉందన్న సమాచారం మేరకు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆమె తెలిపారు, ప్రభుత్వ ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని ప్రజలను విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు, అధికారులంతా ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని అవసరమైన సహాయాన్ని అందించాలని తెలియజేశారు, తుఫాను సహాయక చర్యల్లో భాగంగా వైసిపి కార్యకర్తలు మరియు నాయకులు అందుబాటులో ఉండునున్నట్లు ఆమె తెలియజేశారు,

**కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ పర్యటన**

మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మరియు జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి బాబు పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండం దొరబాబులు సోమవారం ఉప్పాడ సముద్ర తీర ప్రాంతంలో పర్యటించారు, అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ ప్రజలకు పలు సూచనలు అందజేశారు. సముద్రపు అలలు ఎక్కువగా వస్తే ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనేదానిపై జిల్లా అధికారులు మరియు ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో మాట్లాడి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టమని తెలియజేశారు.అదేవిధంగా సముద్ర ఒడ్డున ఉన్న ఉప్పాడ ప్రాంత వాసుల గృహాల ముంపుకు గురయ్యే అవకాశం ఉన్నందున వాళ్ళ ఇంటింటికి వెళ్ళి తుఫాన్ తీవ్రతను తెలుపుతూ పునరావాస కేంద్రాలలో తగిన ఏర్పాట్లు చేసారని వెంటనే నివాస గృహాలనుండి కేంద్రాలకు తరలి వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు ప్రజలంతా ప్రభుత్వానికి సహకరించా లన్నారు.





## విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోండి

**-తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**



**రాజానగరం (మనసులో మాట), అక్టోబరు 27:** ప్రస్తుత తుపాను ప్రభావం నేపథ్యంలో కలెక్టర్ కీర్తి చేకూరి సోమవారం రాత్రి రాజానగరం సబ్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాతావరణ శాఖ హెచ్చరికలను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు విద్యుత్తు సరఫరా వ్యవస్థలో ఎటువంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆమె విద్యుత్తు శాఖ అధికారులను ఆదేశించారు. సబ్ స్టేషన్ల నిర్వహణ సామర్థ్యం, లోడ్ వివరాలు, అధిక వర్షాలు కురిసే అవకాశాన్ని పరిగణనలోకి తీసుకుని వినియోగదారులకు నిరంతర విద్యుత్తు సరఫరా ఉండేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తనిఖీ సందర్భంగా సబ్ స్టేషన్లో విధుల్లో ఉన్న క్షేత్ర స్థాయి సిబ్బందితో కలెక్టర్ ముఖాముఖి మాట్లాడి స్థానిక పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏపీ ఈపీడీసీఎల్ ఎస్ఈ కే తిలక్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## ఇర్రిపాక శివాలయానికి పోటెత్తిన భక్తులు

**జగ్గంపేట (మనసులోమాట) అక్టోబరు 27 :** జగ్గంపేట మండలం ఇర్రిపాక ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి, శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి శివ కేశవుల క్షేత్రంలో కార్తీక మాసం మొదటి సోమవారం పురస్కరించుకుని భక్తులు వేలాదిగా తరలివచ్చి పుణ్యనది ఏలేరులో స్నానం చేసి శివకేశవల దర్శనం చేసుకున్నారు. ముఖ్యంగా ఈ క్షేత్రంలో ద్వాదశ జ్యోతిర్లింగాల ఏర్పాటు చేయడంతో భక్తులు అధిక సంఖ్యలో వచ్చి తమ స్వహస్తాలతో జ్యోతిర్లింగాలకు అభిషేకాలు నిర్వహించుకుని కోటి పార్థివలింగాల కుంభాభిషేకం చేసి నిక్షిప్తం చేసిన ప్రదేశంలో స్థానమాచరిస్తూ తమ కోరిన కోరికలు సిద్ధించే కల్పవల్లి ఈ క్షేత్రంలో శివకేశవులు దర్శించుకుంటే సకల పాపాలు నశిస్తాయని భక్తులు ప్రగాఢ విశ్వాసం ప్రదర్శిస్తున్నారు. భక్తులకు ఏదైనా అసౌకర్యం కలగకుండా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.

## శ్రీశైలం మల్లన్న సేవలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ దంపతులు



**జగ్గంపేట (మనసులోమాట) అక్టోబరు 27 :** కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు సోమవారం వేకువ జామున శ్రీశైలం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి భ్రమరాంబిక అమ్మవార్లను దర్శించుకున్నారు. మల్లన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులను తీర్చుకున్నారు. అంతకు ముందు స్వామి, అమ్మవార్ల దర్శనార్థం ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న వీరికి ఆలయ అర్చకులు, అధికారులు ఘనస్వాగతం పలికారు. అనంతరం శ్రీ స్వామి వారి దర్శనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం వేద ఆశీర్వచన మండపంలో వేద పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి, అమ్మవార్ల శేష వస్త్రాలు, లడ్డూ, కుంకుమ ప్రసాదాలను వీరికి ఆలయ అధికారులు అందజేశారు. పరమేశ్వరుడి కృపాకటాక్షాలతో ముంతా తుఫాన్ ప్రజలకు ఏ విధమైన ఇబ్బంది కలిగించకుండా తీరం దాటాలని కోరుకున్నామని నవీన్ లక్ష్మీదేవి దంపతులు తెలియజేశారు.

## మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలకు హిందూ బంధువులు తరలి రండి

### భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి



**జగ్గంపేట (మనసులో మాట) అక్టోబరు 27 :** తెలుగుదేశం యువనాయకులు సత్య సనాతన గో సంరక్షణ పరిషత్ అధ్యక్షులు భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు, పాలచర్ల నాగేంద్ర చౌదరి ముంతా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు పాల్గొనాలని పిలుపునిచ్చి మాట్లాడుతూ హిందూ బంధువులారా, మన కాకినాడ జిల్లాలో తుఫాను ప్రభావం పెరుగుతుంది, ఏలేరు కాలువ ఉద్రిక్తంగా ప్రవహిస్తుంది, కాలవ పరిసర ప్రాంతాలు ముంపుకి గురయ్యే అవకాశాలు ఉన్నాయి, ఈ పరిస్థితిలో తుఫాను ప్రభావం వల్ల ఎక్కడ అసౌకర్యం కలిగిన, మన హిందూ బంధువులందరూ వాలంటీర్లుగా స్వచ్ఛందంగా సేవ చేయడానికి సిద్ధంగా ఉండాలి, మానవసేవే మాధవసేవ అనుకుని, మానవత దృక్పథంతో ప్రతి ఒక్క హిందూ బంధువులు సేవలు అందించవలసిన అవసరం ఎంతో ఉంది, ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండండి, ముఖ్యంగా మన కాకినాడ జిల్లా ఆర్ఎస్ఎస్, బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్, భారతీయ ధర్మ పరిషత్, మిగతా మన హిందూ సంస్థలు అందరూ కూడా సేవలు అందించడానికి ముందుకు రావాలని ఈ సందర్భంగా కోరుతున్నాను అని నాగేంద్ర చౌదరి అన్నారు.

### మొంథా తుపాను హెచ్చరికలతో

# కాకినాడ జిల్లా అంతా చిమ్మ చీకటి

- కాకినాడ జిల్లాలో 269 పురరావాస కేంద్రాలలో సురక్షితంగా ఉన్న ప్రజలు
- ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణలో నిర్వాసితులు

**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 27** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల ఏర్పడిన మొంథా తుఫాన్ కారణంగా కాకినాడ జిల్లా అంతా సోమవారం ఉదయం 10 గంటల నుండే సాయంత్రం 6 గంట లైనట్లు కారు మబ్బులతో చీకటీ కమ్ముకుంది. జిల్లాలో ఉన్న అన్ని గ్రామాలలో మధ్యాహ్నం ఒంటిగంట నుండి ఆకాశం నుండి చిన్నచినుకులతో మొదలైన వర్షం సాయంత్రం అయ్యేటప్పటికీ కొంచెం కొంచెం గా పెరుగుతూ వచ్చింది. విపత్తుల నిర్వహణ శాఖ ప్రకటించిన మొంథా తుఫాన్ వల్ల కాకినాడ ఉప్పాడ యు కొత్తపల్లి ప్రాంతాలలో ఉన్న సముద్రం అలలు తాకిడి పెరిగింది. ఈ తుఫాను మొదటిగా కాకినాడ ప్రాంతంలో తీరం దాటుతుందని అంచనా వేసిన తుఫాను హెచ్చరికల కేంద్రం తిరిగి సోమవారం సాయంత్రానికి తుఫాన్ దిశ మార్చుకుని కోనసీమ జిల్లా పరిసర ప్రాంతాలలో అర్ధరాత్రి తీరం దాటుతుందని తిరిగి ప్రకటించడంతో కాకినాడ జిల్లా వాసులు ఊపిరి పీల్చుకుంటున్నారు. అయితే ముందు జాగ్రత్త చర్యగా శుక్రవారం నుండి జిల్లా యంత్రాంగం సముద్రతీర ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలను నిర్వాసిత ప్రాంతాలకు తరలించడంతో ప్రాణ నష్టం లేకుండా చర్యలు చేపట్టడం ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రభుత్వాన్ని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక ప్రజలు ఎదుర్కొనే పోయే పరిస్థితులను దృశ్య రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఐఏఎస్ అధికారులను జిల్లాలకు నియమించడంతో వారు గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టరేట్లో తుఫాన్ పరిస్థితిని క్షణం క్షణం పరిశీలిస్తూ దిగువ స్థాయి అధికారులకు సూచనలతో కూడిన సలహాలను అందించడం జరుగుతుంది. అయినా తుఫాను సముద్రంలోనే సుడులు తిరుగుతూనే ఉంది. విపత్తు నిర్వహణ సంస్థలు ఎలాంటి పరిస్థితులైన ఎదుర్కొనేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్నా సముద్రం తీరం వెంబడి ఉన్న గ్రామాలలో ఉండే పరిస్థితులను గమనిస్తూ ఎప్పటికప్పుడు జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం ఇస్తున్నారు తుఫాన్ నిర్వాసిత కేంద్రాలలో ఉన్న ప్రజలకు తుఫాను పరిస్థితులను వివరించడం తో పాటు వారికి ఆహారం మంచినీరు వసతి సౌకర్యం చిన్నపిల్లలకు పాలు పంపిణీ వైద్య సహాయం అందించడంతో పాటు వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రెవెన్యూ డివిజనల్ స్థాయి అధికారుల పర్యవేక్షణ జరుగుతుంది.

కాకినాడ జిల్లాలో రూరల్ ప్రాంతాలలో ఏడు పునారవాస కేంద్రాలు అర్బన్ ప్రాంతాలలో 16 తాళ్ళరేవు మండలంలో 20 పునరావాస కేంద్రాలు కరప మండలంలో ఒకటి కాజులూరు మండలంలో 26 కేంద్రాలు పెదపూడి మండలంలో ఒకటి సామర్లకోట మండలంలో ఐదు పిఠాపురం మండలంలో 24 గొల్లప్రోలు మండలంలో 14 యు కొత్తపల్లి మండలం లో 21 కిర్లంపూడి మండలంలో 21 జగ్గంపేట మండలంలో 18 రౌతులపూడి మండలంలో 14 తొండంగి మండలంలో 37 ఏలేశ్వరం మండలంలో ఆరు శంఖవరం మండలంలో 19 కోటనందూరు మండలంలో 16 పెద్దాపురం మండలంలో మూడు వంతున పునరావాస కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పునరవస కేంద్రాలన్నీ ప్రభుత్వ భవనాలు పాఠశాల భవనాలు సంక్షేమ వసతి గృహాలు గ్రామ సచివాలయాలలో ప్రభుత్వ ఉన్నతాధికారులు ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలలో విద్యుత్తు మంచినీరు పాలు భోజనం వంటి సౌకర్యాలను కల్పించడంతోపాటు నిత్యవసర సరుకులు కూడా పునరాస కేంద్రాలలో జిల్లా కలెక్టర్ షణ్ముగన్ సగిలి ఆదేశాల మేరకు అధికారులు ఏర్పాట్లు చేశారు. కాకినాడ జిల్లాలో ముందా తుఫాన్ ప్రభావం అధికంగా ఉంటుందన్న వాతావరణ శాఖ హెచ్చరికలు నేపథ్యంలో జిల్లాలో 269 పునరవాస కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు ఈ కేంద్రాలను అధికారులు పర్యవేక్షిస్తూ ఎటువంటి అసౌకర్యాలకు ప్రజలు గురికాకుండా పరిశీలిస్తున్నారు.

### కాకినాడ ఐడిఏ అధ్వర్యంలో తుఫాను సమయంలో తీసుకోవలసిన

# జాగ్రత్తల పై అవగాహన సదస్సు

### అడబాల ట్రస్ట్ కార్యదర్శి( ఐడిఏ) డాక్టర్ అడ్డాల



**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 27 :** అడబల ట్రస్టు కార్యాలయం వద్ద సోమవారం ఐడిఎ అధ్వర్యంలో తుఫాను సమయం లో తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తల పైన అవగాహన కల్పించారు. కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ నీటి భద్రత చాలా ముఖ్యం అని కాచి చల్లార్చిన నీరు తాగితే మంచిది అని తెలిపారు. తుఫాను నీటి వనరులను కలుషితం చేయవచ్చనీ కాబట్టి తాగేందుకు వంటకు పళ్ల తోముకోవడానికి కాచి చల్లార్చిన నీటిని మాత్రమే ఉపయోగించాలని అన్నారు.కనీసం 15 నిమిషాలు నీటిని మరిగించి తీసుకుంటే మంచిదని అన్నారు.భోజనం చేయడానికి ముందు, వరద నీటిని తాకిన తర్వాత సబ్బు మరియు శుభ్రమైన నీటితో తరచుగా చేతులు కడుక్కోవాలని నిల్వ ఉన్న నీటి కారణంగా దోమలు పెరిగే అవకాశం ఉందని డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు రాకుండా దోమతెరలు వాడడం లేదా దోమలను పారదోలే మందులను ఉపయోగించడం మంచిదని అన్నారు.
ఆహార భద్రత చాలా ముఖ్యం అని ముఖ్యంగా మాంసం పౌల్ట్రీ గుడ్లు వంటి వాటిని సరిగా ఉడికించి వేడిగా ఉన్నప్పుడే తినాలని అన్నారు.వరద నీటిలో నడవకుండా చూసుకోవాలని ఎందుకంటే అది కలుషితమై ఉండవచ్చనీ అన్నారు.
మీకు లేదా మీ కుటుంబ సభ్యులకు అవసరమైన అన్ని మందులను (ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులకు) తగినంత పరిమాణంలో నిల్వ చేసుకోవాలని బ్యాండేజీలు యాంటీసెప్టిక్ క్రీములు నొప్పి నివారణ మందులు వంటి వాటితో ప్రథమ చికిత్స పెట్టెను సిద్ధం చేసుకోవాలి అని తాగునీటిని శుభ్రమైన మూతలు గల పాత్రల్లో తగినంత నిల్వ చేసుకోవాలనీ
విద్యుత్ సరఫరా ఆగిపోయినా లేదా నీరు కలుషితమైనా ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఐడిఎ సభ్యులు అడబల రత్న ప్రసాద్ నిమ్మకాయల వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు

## వాతావరణంలో సంభవిస్తున్న ఆకస్మిక మార్పులు అప్రమత్తం చేస్తున్న ఎస్పి





**ఏలూరు జిల్లా, నూజివీడు (మనసులో మాట) అక్టోబరు 27 :** ఈరోజు జిల్లాలో వాతావరణం లో సంభవిస్తున్న ఆకస్మిక మార్పులు, రాబోయే తుఫాన్ ముప్పు నేపథ్యంలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా ఉండేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ముందస్తు చెరువులో చేపట్టాలని జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ అధికారులను ఆదేశించారు. నూజివీడు పట్టణంలోని మొగల్ చెరువు వద్ద క్షేత్రస్థాయిలో సోమవారం పరిశీలన చేశారు. రక్షణ చర్యలు తీసుకునే విషయంలో కొన్ని సూచనలు సలహాలు తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను అప్రమత్తం చేశారు. ఎస్పీ లోతట్టు ప్రాంతాలను పరిశీలించి అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇడిఆర్ఎఫ్ సహాయక బృందాలు, పడవలు, రెస్క్యూ కీట్లను సిద్ధం చేయాలన్నారు. అత్యవసర పరిస్థితిలో 112, లేదా జిల్లా యంత్రాంగం ప్రకటించిన ప్రత్యేక హెల్ప్ లైన్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు. నూజివీడు ఆర్డీవో వినూత్న, డి.ఎస్.పి ప్రసాద్, పోలీస్ రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్ వద్ద పేదలకు ఉచిత అన్నదానం



**జగ్గంపేట (మనసులోమాట) అక్టోబరు 27 :** స్థానిక కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత నాలుగు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ కు ఈ వారం జగ్గంపేట గ్రామానికి చెందినఈవారం అన్న క్యాంటీన్ దాత జుజ్జవరపు శ్రీనివాస్ చౌదరి బుజ్జి దంపతులు ఆర్థిక సహాయంతో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేటమండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు ముఖ్యఅతిథిగా హాజరై పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా టిడిపి యువనేత పాలచర్ల నాగేంద్ర చౌదరి మాట్లాడుతూగత నాలుగున్నర సంవత్సరాలుగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వారం అన్న క్యాంటీన్ శ్రీనివాస్ చౌదరి ఆర్థిక సాయంతో అన్న క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించామని, తొందరలోనే జగ్గంపేటలో ప్రభుత్వఅన్న క్యాంటీన్ ఏర్పాటు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, టిడిపి యువనేత పాలచర్ల నాగేంద్ర చౌదరి, పాండ్రంగి రాంబాబు, మండపాక అప్పన్న దొర, వేములకొండ జోగారావు, దేగల సత్తిబాబు, దాపర్తి సీతారామయ్య, నండ్ల చిరంజీవి, ఎండి కాజా, షేక్ వల్లి, పుర్రె వీరబాబు, అప్పాజీ, కే చిన్ని తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల భద్రతే..

## కూటమి ప్రభుత్వ తొలి ప్రాధాన్యం

- కోటిపల్లి రేవు, పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి సుభాష్
- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు
- ప్రభుత్వం అండగా ఉంటుంది.. ధైర్యంగా ఉండాలంటూ ప్రజలకు సూచన
- యుద్ధ ప్రాతిపదికన ముందస్తు రక్షణ చర్యలు తీసుకున్నాం
- మంత్రి సుభాష్

**రామచంద్రాపురం(మనసులో మాట) అక్టోబర్ 27:** బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం సందర్శించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గం కె గంగవరం మండలం కోటిపల్లిలో ఏర్పాటుచేసిన ప్రభుత్వ పునరావాస కేంద్రంను పరిశీలించారు. కోటిపల్లి పుష్కర ఘాట్లను, రేవును ఆనుకుని ఉన్న వీధులలో తిరిగి ప్రజలను అప్రమత్తం చేశారు. తుఫాను ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశాలు ఉండడంతో ప్రజలంతా ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలని సూచించారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు రక్షిత మంచినీరు, ఆహారం, పాలు, తగిన సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. తుఫాను సంబంధిత సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ కి తెలియజేసి సహాయం పొందాలని సూచించారు. పలువురు ప్రజలతో మాట్లాడి ధైర్యం చెప్పారు. కూటమి ప్రభుత్వం ముందస్తుగా అన్ని రక్షణ చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రతి జిల్లాకు ఒక ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు, అన్ని విభాగాల అధికారులు కూడా తుఫాను సహాయ కార్యక్రమాలోనిమగ్నమయ్యారన్నారు. వాతావరణం ప్రశాంతంగా ఉందని అశ్రద్ధ వద్దని, ప్రజల భద్రతే ముఖ్యమన్నారు. ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా కూటమి ప్రభుత్వం ముందస్తుగా అన్ని చర్యలు తీసుకుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులందరికీ సెలవులు రద్దు చేయడం జరిగిందన్నారు. గతంలో వచ్చిన హుద్ హుద్, తిత్లి తుఫాన్ల అనుభవంతో ఎలాంటి నష్టం జరగకుండా యుద్ధ ప్రాతిపదికన తగు రక్షణ చర్యలు చేపట్టామన్నారు. మంత్రి సుభాష్ వెంట కూటమి పార్టీ సీనియర్ నాయకులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, స్థానిక కూటమి నాయకులు, వెంటూరి వీర్రాఘవులు, కోటిపల్లి సర్పంచ్ పేమ్మాడి బేబీ సత్తిబాబు, బీజేపీ నాయకుడు కర్రి చిట్టిబాబు, కంచుమర్తి బాబురావు, గొడవర్తి రామకృష్ణ, చీకట్ల సోమేష్, చీకట్ల రాము,కోటిపల్లి మత్యకారసొసైటి ప్రెసిడెంట్ ఓలేటి సుబ్రహ్మణ్యం, రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వాడపల్లి ఆలయానికి పాదయాత్రగా వచ్చిన 250మంది భక్తులు



**ఆత్రేయపురం (మనసులో మాట) అక్టోబర్ 26 :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి ని దర్శించేందుకు సోమవారం పశ్చిమ గోదావరి జిల్లా నవుడూరు, నెలమూరు, చుట్టుపక్కల గ్రామాల నుంచి 250మంది భక్తులు పాదయాత్రగా వచ్చి స్వామిని దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం 10గంటలకు మహా పాదయాత్రగా బయల్దేరి సోమవారం ఉదయం 12గంటలకు వాడపల్లి చేరుకున్నారు. అనంతరం స్వామి దర్శించుకుని ఆనంద తన్మయులయ్యారు. తమ మొక్కులు తీర్చుకున్నారు.ఆలయ అసిస్టెంట్ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు , సిబ్బంది తగు ఏర్పాట్లను చేశారు.

## వాడపల్లి ఆలయ నిత్య అన్నదాన పథకానికి రూ.మూడు లక్షలు విరాళం



**ఆత్రేయపురం (మనసులో మాట) అక్టోబర్ 27 :** ఏడు శనివారాల వెంకన్న గా పేరు పొందిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించె నిత్య అన్న పథకానికి రావులపాలెం మండలం ఉబలంక గ్రామానికి చెందిన (భవాని హాస్పిటల్స్) మేడపాటి రామలింగేశ్వర భీమారెడ్డి, భవాని దంపతులు రూ మూడు లక్షలు విరాళాన్ని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు అందజేశారు. దాతలకు ప్రత్యేక దర్శనం చేయించి స్వామివారి చిత్రపటం అందజేశారు.

## భక్తులతో పోటెత్తిన శివాలయాలు



**ఆత్రేయపురం( మనసులో మాట) అక్టోబర్ 27 :** కార్తీక మాసం తొలి సోమవారం కావడంతో మండలంలోని శివాలయాలు భక్తులతో పోటెత్తాయి ర్యాలీ ఉమా కమండలేశ్వర స్వామి, వాడపల్లి అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి, ఆత్రేయపురం రాజరాజేశ్వరి దేవి, వసంతవాడ పార్వతీ పరమేశ్వర ఆలయంలో వేకు జాము నుండి భక్తులు బారులు తీరి స్వామిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు . వాడపల్లి ఆలయ అసిస్టెంట్ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, రాలి ఆల ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి, భక్తులకు ఏర్పాట్లు చేశారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



# వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ

**రామచంద్రపురం (మనసులో మాట) అక్టోబర్ 27:** రామచంద్రపురం మండలం తాళ్ల పొలం గ్రామంలో ఆదివారం పేట రోడ్డులో వెలసియున్న కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం వద్ద నూతనంగా నిర్మించిన ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం వైభవంగా నిర్వహించారు. అర్చకులు అయ్యల సోమయాజుల శర్మ బ్రహ్మత్వాన గ్రామ ప్రజల సహాయ సహకారంతో పూజా కార్యక్రమాలు హోమ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వల్లు శివ స్వామి దంపతులు ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నురుకుర్తి శ్రీను, పెంకె మునలయ్య, నీల సత్తిరాజు, గురజాపు విగ్నేష్, మట్టపర్తి రామకృష్ణ, వనం శ్రీను, పంపన శ్రీను గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

### అధికారులు అప్రమత్తంగా ఉండండి

# తుపాను ప్రభావం ఎక్కువగా ఉంది

### వీడియో కాన్ఫరెన్స్ లో తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ



**తణుకు (మనసులోమాట) అక్టోబర్ 27:** ముంచుకొస్తున్న ముంథా తుఫాను నేపథ్యంలో తణుకు నియోజకవర్గంలో అధికారులంతా అప్రమత్తంగా వ్యవహరించాలని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆదేశించారు. సోమవారం తణుకు ఎమ్మెల్యే కార్యాలయం నుంచి తణుకు నియోజవర్గంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులతో ఎమ్మెల్యే రాధాకృష్ణ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ తీరం వద్ద తుఫాను తీరం దాటుతున్న నేపథ్యంలో నియోజకవర్గంలోని అధికారులు అంతా అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రానీయకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. తణుకు పట్టణంతోపాటు తణుకు, ఇరగవరం,లఅత్తిలి మండలాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రానీయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. తణుకు నియోజవర్గంలోని ఎక్కడైనా చెట్లు కూలిపోతే తక్షణమే వాటిని తొలగించేలా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యుత్ సరఫరాకు ఇబ్బందులు రానీయకుండా ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించాలని కోరారు.

# నేడు విద్యా సంస్థలకు సెలవు ప్రకటించిన కలెక్టర్



**పల్నాడు, అక్టోబర్ 27,(మనసులో మాట):** పల్నాడు జిల్లాలో 28వ తేదీ జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు, అంగన్‌వాడీ పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఒక ప్రకటనలో తెలిపారు. మొంథా తుపాన్ కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా నివారించే ఉద్దేశంతో జిల్లాలోని అన్ని రకాల ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలు గురుకుల పాఠశాలలు,కళాశాలలు ఇతర విద్యాసంస్థలు అన్నింటికి 28వ తేదీ సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# మొంథా తుపాను పై రైతులు అప్రమత్తంగా..

### ఏలేశ్వరం మండల ఉద్యాన శాఖ అధికారి దివ్యశ్రీ



**ఏలేశ్వరం (మనసులో మాట) అక్టోబర్ 27 :** మొంథా తుఫాను ప్రభావంతో కాకినాడ జిల్లాలో అధిక గాలులు భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ జిల్లా ఉన్నత అధికారులు హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ఏలేశ్వరం మండల ఉద్యాన శాఖ అధికారి కె. దివ్యశ్రీ ,పలు గ్రామాల్లో క్షేత్రస్థాయి పంటలను సహచర సిబ్బంది తో సోమవారం పరిశీలించారు. తీవ్ర మైన గాలులు అధిక వర్షాలుతో అక్టోబర్ 27 తేది అనగా సోమవారం కాకినాడ సమీపంలో ముంతా తుఫాన్ తీరందాటే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు . ఉద్యానవన పంటలైన అరటి బొప్పాయ కూరగాయలకు రైతులకు తుఫాన్ వల్ల సంభవించే నష్టాన్ని నివారించడానికి రైతులు తక్షణమే ఈ క్రింది రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. అరటి పంటకు తీసుకోవలసిన రక్షణ చర్యలు వివరించారు. గెలలు ఉన్న ఎత్తుగా పెరిగిన అరటి చెట్లకు వెదురు కర్రలు, లేదా కలప స్తంభాలతో రెండు వైపులా గట్టిగా ఊతం ఇవ్వాలని తెలిపారు. కోతకు సిద్ధంగా ఉన్న గెలలను అవకాశం ఉంటే కోసి సురక్షితమైన ప్రదేశానికి తరలించాలన్నారు. గాలి తాకిడిని తగ్గించడానికి ఎండిన లేదా పూర్తిగా వంగిపోయిన పాత ఆకులను జాగ్రత్తగా తొలగించాలని తోటల్లో నీరు నిలవకుండా ఉండేందుకు కాలువలను లోతుగా త్రవ్వి సిద్ధం చేసుకోవాలన్నారు. బొప్పాయి పంట పట్ల అప్రమత్తంగా ఉండాలని పక్వానికి వచ్చిన లేదా పూర్తిగా పెరిగిన బొప్పాయి కాయలను తక్షణమే కోసి భద్రపరుచు కోవాలన్నారు.మధ్య వయస్సులో ఉన్న లేదా ఎత్తుగా ఉన్న మొక్కలు గాలికి విరిగిపోకుండా బలంగా కర్రలతో కట్టాలని చెప్పారు. బొప్పాయి మొక్కల మొదళ్ల వద్ద నీరు నిలవకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కూరగాయల పంటలు టొమాటో వంకాయ, బెండ, మిరప వంటి పంటలలో కోతకు సిద్ధంగా ఉన్న కాయలు, పండ్లను తక్షణమే కోసి సురక్షిత ప్రాంతానికి తరలించాలని సూచించారు, తీగజాతి కూరగాయలు (బీర, కాకర, సొర) ఉన్న పందిళ్లు గాలికి కూలిపోకుండా స్తంభాలను, తీగలను గట్టిగా కట్టి భద్రపరచుకోవలన్నారు. తుఫాను ముందు లేదా సమయంలో ఎలాం టి పురుగు మందులు ఫంగిసైడ్స్ పిచికారీ చేయరాదన్నారు. ముక్యంగా తుఫాను ప్రభావం మొదలైన తర్వాత పొలాల్లోకి రైతులు వెళ్లడం ప్రమాదకరమని రైతన్నలు తమ ప్రాణాలకు పశువులకు రక్షణ కల్పించుకుంటూ పైన తెలిపిన చర్యలను తుఫాన్ మొదలవ్వక ముందే పూర్తి చేయాలని కోరారు. ఏదయినా నష్ట సంభవిస్తే సహాయం కోసం ఉద్యాన శాఖ అధికారులను రైతు సేవా కేంద్ర సిబ్బంది ని సంప్రదించాలని ఏలేశ్వరం ఉద్యాన అధికారి కె.దివ్యశ్రీ తెలిపారు.

### తుపాను సెంటర్లో పునరావాసం పొందుతున్న ముంపు బాధితులను పరామర్శించిన

# జిల్లా ప్రత్యేక అధికారి విజయరామరాజు





**అమలాపురం (మనసులో మాట) అక్టోబరు 27:** మొంథా తుఫాన్ దగ్గరకు వచ్చే కొద్దీ తీవ్ర ప్రభావం చూపనున్నదని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మొంథా తుఫాన్ సహాయక చర్యల ప్రత్యేక అధికారి వి విజయ రామరాజు తెలిపారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మల్కిపురం మండలం కేశనపల్లి గ్రామంలో సైక్లోన్ సెంటర్ నందు పునరావా సం పొందుతున్న ముంపు బాధితులను పరామర్శించి అధికారికంగా కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన ఆహార తయారీ విధానాలు వసతి ,ఆరోగ్య సంరక్షణ ఏర్పాట్లను పరిశీలించారు. నిర్వాసితులకు అందు తున్న ఆహారం తదితర వస తులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొంథా తుఫాన్ పశ్చిమ వాయువ్య దిశగా కదు లుతూ మంగళ వారం తీవ్ర తుఫానుగా మారి రాత్రికి తీరాన్ని దాటే అవకాశముం దన్నారు. సుమారు 90 కిలో మీటర్లు వేగంతో బల మైన ఈదురుగాలులు వేస్తాయన్నారు వాతావ రణం ప్రశాంతంగా ఉందని ఎవరు అశ్రద్ధతో ఉండవ ద్దన్నారు. తుఫాన్ ప్రభావం తగ్గింది అనుకుని నిర్లక్ష్యం వహించరాదన్నారు ప్రజల భద్రతే లక్ష్యంగా ప్రభుత్వ యంత్రాంగం చిత్తశుద్ధి అంకితభావంతో సహాయక చర్యలు అందిం చాలన్నా రు. మంగళవారం సాయం త్రం నుండి ప్రజల ఇంటి లోనే సురక్షితంగా ఉండాల న్నారు ప్రభుత్వ యంత్రాం గం సహాయక చర్యలు అందించేందుకు సంసిద్ధంగా ఉందని అత్యవసర పరిస్థితులలో వీరి సహకారం కోరుతూ సురక్షితంగా మొంథా తుఫాన్ భారీ నుండి రక్షణ పొందాల న్నారు.తీర ప్రాంత ప్రజలు కూడా ప్రభుత్వ యంత్రాంగానికి సహా యక చర్యల పట్ల సహకరించా లన్నారు. తుఫాను ముప్పు పొంచి ఉన్నదని కోస్తా తీరం వెంబడి జిల్లావ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. అధికారులు గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి విపత్కర పరిస్థితులను అయినా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. తుఫాన్ నేపథ్యంలో జిల్లా స్థాయి నుంచి గ్రామ సచివాల స్థాయి వరకు కంట్రోల్ రూములు 24/7 ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. మొంథా తుఫాన్ కదలికలను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో తెలియజేస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు .మొబైల్ టవర్ల వద్ద జనరేటర్లు ఏర్పాటు చేస్తూ కమ్యూనికేషన్ వ్యవస్థ నిరంతరాయంగా పని చేసేలా చొరవ తీసుకో వాలన్నారు. తుఫాన్ తీవ్రతను దృష్టిలో ఉంచు కొని అధికారులు అప్ర మత్తంగా వ్యవహరించాలని సహాయక చర్య లలో ఎటువంటి అలసత్వం వహించరాదన్నారు. జిల్లా ప్రత్యేక అధికారి వి విజయరామరాజు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ లు కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రాథమిక వైద్య శిబిరాన్ని సందర్శించి వైద్య సేవలు సరళని ఔషధాల పంపిణీ ప్రక్రియలను పరిశీలించారు .ఈ కార్యక్రమం లోసర్వే ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు కే ప్రభాకర్, మండల ప్రత్యేక అధికారి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.


# మొంథా తుపాను ప్రభావం పై ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ అత్యవసర సమావేశం



**జగ్గంపేట(మనసులోమాట) అక్టోబరు 27:** మొంథా తుఫాన్ ప్రభావంతో ఏలేరు పరివాహ ప్రాంతాలలో తీసుకోవలసిన చర్యలు పై జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో పెద్దాపురం ఇరిగేషన్ కార్యాలయంలో ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు అధ్యక్షతన జరిగిన అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏలేరు వరదల కారణంగా ఏర్పాటు గండ్లు, గట్లు పటిష్టపరిచేందుకు పనులకు సంబంధిత నీటి సంఘం వారి సమన్వయంతో చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా గండ్లు, గట్లు పట్టిష్టపరిచేందుకు ఇసుక, సంచులు ఓకే రా సామాగ్రి రెవెన్యూ శాఖ వారి ద్వారా సరఫరా చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ ని కోరడం జరిగిందని అన్నారు. ఏలేరు ప్రాజెక్టు నుండి దిగువకు నీటిని విడుదల చేసినప్పుడు ఏలేరు ఇన్ఫ్లో పరిగణలోకి తీసుకుని తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరడమైనది. ఎప్పటికప్పుడు సంబంధిత నీటి సంఘం ద్వారా రైతులను సమన్వయం చేసుకుని తీసుకోవాల్సిన చర్యలపై చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూషన్ కమిటీ ప్రెసిడెంట్లు సోము సత్యనారాయణ, గణపతిరాజు వెంకట సుబ్బరాజు, వేదుళ్ళ రాజశేఖర్, నీలం శ్రీనివాస్, ప్రాజెక్ట్ డి ఈ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరమైన తుపాను తస్మాత్ జాగ్రత్త

### - పలు జిల్లాలలో తుఫాన్ రెడ్ అలర్ట్ ప్రకటించారు -



**అనపర్తి (మనసులో మాట), అక్టోబరు 27:** ముఖ్యముగా గోదావరి జిల్లాల్లో 5 రోజులు. నేటి నుండి 31 వ. తేదీ వరకు సెలవులు ప్రకటించారంటే, తీవ్రమైన తుఫాన్ ప్రభావం ఉంటుంది. కాబట్టి మొంథా తుఫాన్ కు తగు జాగ్రత్తలు తీసుకోండని అధికారులు తెలియజేస్తున్నారు. కరెంటు సరఫరా నిలిచిపోవచ్చు, గ్రామాలలో జనరేటర్లు పెట్టటం జరిగిందని తగినంత త్రాగు నీరు , వాడకం నీరు పట్టి ఉంచుకోండి. ముఖ్యంగా అపార్ట్మెంట్ వాసులు ట్యాంక్ లు నింపి ఉంచుకోండి. తగినంత త్రాగే నీరు టిన్స్ లో సిద్ధం చేసుకోండి. ఆరు బయట వస్తువులు గాలి దుమారానికి ఎగిరిపోతాయి. అన్నీ లోపల సర్దుకుని కిటికీ తలుపులు, గట్టి గడియలతో బంధించండి. వాన, గాలి తీవ్రత లో తిరిగే సాహసం చేయొద్దు. వారానికి సరిపడే కిరాణా, కాయ కూరలు, బియ్యం, ఆయిల్ సిద్ధం చేసుకోండి, బట్టలు ఉతికి భయట ఆరబెట్టవద్దు. పవర్ కట్ ఉంటుంది కాబట్టి కాండిల్స్, ఛార్జింగ్ లాంప్స్ సిద్ధం చేసుకోండి. సెల్ చార్జర్స్ తో తగు మోతాదులో సెల్స్ వాడుకోండి. చెట్లు పడిపోయే అవకాశం ఉంది. టవర్స్ కూలిపోయే అవకాశం ఉంది. వాటి కిందకు చేరవద్దు. ఇంట్లోనే ఉండడం మంచిది.
తగు జాగ్రత్తలు తీసుకుని అందరూ సురక్షితంగా ఉండాలని మండలాధికారులు ఆటో మైకు అనౌన్స్మెంట్ ద్వారా గ్రామ గ్రామాల కి తెలియజేస్తున్నారు.



### మొంథా తుపాను అంచనాతో

# పటిష్టమైన చర్యలు

### - ఎమ్మెల్యే చంటి



**ఏలూరు, సెప్టెంబర్ 27 (మనసులో మాట)...** తుఫాన్ ప్రభావం వలన ఏలూరు నగర ప్రజలకు ఎటువంటి నష్టం జరగకుండా,అసౌకర్యం కలగకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నామని ఏలూరు శాసనసభ్యులు శ్రీ బడేటి రాధాకృష్ణయ్య,కో-ఆప్షన్ సభ్యులు శ్రీ ఎస్ ఎం ఆర్ పెదబాబు తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న హెచ్చరికలను దృష్టిలో పెట్టుకొని ఈరోజు ఉదయం నుండి యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న ప్రధాన డ్రైనేజీల్లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగింపు,సిల్ట్ తీయడం,ఇసుక బస్తాలు సిద్ధం చేసే పనులను జోరు వానలో సుడిగాలి పర్యటన చేస్తూ పరిశీలించారు. అవసరం అయిన చోట్ల సానిటరీ ఇన్స్పెక్టర్లతో వాకి టాకీ లో మాట్లాడుతూ ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆదేశాలు ఇచ్చారు. అనంతరం ముందస్తుగా తీసుకోవలసిన చర్యల గురించి మున్సిపల్ కమిషనర్ చాంబర్లో అధికారులతో రివ్యూ నిర్వహించారు. శాసనసభ్యులువెంటా మున్సిపల్ కమిషనర్ ఏ భాను ప్రతాప్, అదనపు కమిషనర్, డి.శ్రీనివాస్, డిప్యూటీ కమిషనర్ శివారెడ్డి, ఎం.ఈ ఈ.సురేంద్రబాబు, డిఈలు,ఏఈలు,శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.


# అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి

### తహసీల్దార్ మృత్యుంజయరావు



**రామచంద్రపురం (మనసులో మాట) అక్టోబర్ 27:** రాబోయే రెండు రోజుల్లో ఎటువంటి పరిస్థితుల్లోనైనా ఎదుర్కొనేందుకు అధికారులందరూ సిద్ధంగా ఉండాలి అని రామచంద్రాపురం తహసిల్దార్ మృత్యుంజయరావు ఆదేశించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో రామచంద్రపురం రూరల్, అర్బన్ ప్రాంతాల రెవిన్యూ అధికారులు వీఆర్వోలు వీఆర్ఏలు సచివాలయ సిబ్బంది అంగన్వాడి సిబ్బంది రేషన్ డీలర్లు ఎలక్ట్రికల్ సిబ్బంది,తదితర సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తుఫాన్ ను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పట్టణంలో కాలేజీ, హైస్కూల్స్ హాస్టల్ విద్యార్థులకు గ్రామీణ ప్రాంతాల్లో కూడా తుఫాన్ బాధిత ప్రజలకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ మృత్యుంజయరావు. రామచంద్రపురం ప్రత్యేక అధికారి, లేబర్ అసిస్టెంట్ కమిషనర్ అమలాపురం నాగలక్ష్మి గారు , ప్రత్యేక తనిఖీ అధికారి డిఎస్ఎన్ మూర్తి, ఎంపీడీవో పద్మ జ్యోతి, మండల వ్యవసాయ అధికారి మనిదీప్ తుఫాన్ సమీక్ష సమావేశంలో పాల్గున్నారు.

# తుపాను పరిస్థితి పట్ల అధికారులు అప్రమత్తం



**పెద్దాపురం, (మనసులో మాట) అక్టోబర్ 27:** తుఫాన్ పరిస్థితుల పట్ల పెద్దాపురం లో అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సూరిబాబు రాజు ఆధ్వర్యంలో అధికారులు నేతలు ముంపు ప్రాంతాలను పరిశీలించారు, కుమ్మరి చెరువు ప్రాంతంలో ప్రజలను అప్రమత్తం చేశారు. వరద ఉధృతి పెరిగితే పునరావాస కేంద్రాలకు తరలిస్తామన్నారు. తహశీల్దార్ వెంకటలక్ష్మి రెవెన్యూ అధికారులతో ఏలేరు కాలువ ప్రాంతాన్ని, వరద ఉధృతిని పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయా ప్రాంతాల్లో రైతులు, అధికారులు ప్రజలతో కలిసి ఏలేరు కాలువలకు గంటలు పడకుండా జాగ్రత్తలు చేపడుతున్నామన్నారు. ఇప్పటికే పరిసర ప్రాంతాల్లో ప్రజలను వరద పరిస్థితి పట్ల చైతన్యం చేయడం జరిగిందని వెంకటలక్ష్మి తెలిపారు.





## తుపాన్‌పై అసత్య ప్రచారాన్ని నమ్మవద్దు

**కాజులూరు (మనసులో మాట) అక్టోబర్ 27 :** తుఫాన్ల పై అసత్య ప్రచారాన్ని నమ్మవద్దని గొల్లపాలెం ఎస్సై ఎం మోహన్ కుమార్ కోరారు సోమవారం గొల్లపాలెం పోలీస్ స్టేషన్ వద్ద ఒక ప్రకటనలో ఎస్సై మోహన్ కుమార్ తెలుపుతూ సోషల్ మీడియాలో తుఫాన్ ప్రచండంగా ఉందని అనేక వీడియోలు ప్రచారం జరుగుతుందనీ ఇది ఎంత మాత్రం కరెక్ట్ కాదని సోషల్ మీడియాలో వచ్చే పోస్టులు నమ్మవద్దని ఆయన హెచ్చరించారు .వాతావరణ మార్పుల గురించి సోషల్ మీడియాలో అనేక రకాల సమాచారం వస్తోందనీ కానీ వాటిలో చాలా అసత్య ప్రచారం కూడా ఉందన్నారు. తుఫాన్ వస్తుందని, భారీ నష్టం జరుగుతుందని, కొన్ని ప్రాంతాలు మునిగిపోతాయని వంటి వదంతులు ప్రజల్లో భయం కలిగిస్తాయనీ తెలిపారు. ఈ రకమైన అసత్య ప్రచారాన్ని నమ్మడం వల్ల అనవసర గందరగోళం, భయాందోళనలు ఏర్పడతాయని కొందరు అబద్ధమైన వీడియోలు, పాత ఫోటోలు పంచుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తారనీ ఈ పరిస్థితుల్లో మనం జాగ్రత్తగా ఉండాలన్నారు తుఫాన్ గురించి నిజమైన సమాచారం తెలుసుకోవాలంటే భారత వాతావరణ శాఖ (%×వీణ%) లేదా ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్లు, వార్తా ఛానళ్లు, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థలు (%ాణపీూ%) వంటి నమ్మదగిన వనరులను మాత్రమే ఆశ్రయించాలనీ ప్రజల్లో అవగాహన పెంచడం కూడా మన బాధ్యత. మనకు తెలిసిన వారు తప్పుడు సమాచారం పంచితే, వారికి శాంతంగా సత్యాన్ని తెలియజేయాలి. తుఫాన్ సమయంలో భయపడకుండా, ప్రభుత్వ సూచనలను పాటించడం వల్లే మనం సురక్షితంగా ఉండగలమని తుఫాన్లు సహజ ప్రక్రియలు. వాటి గురించి సరైన సమాచారాన్ని తెలుసుకోవడం, అసత్య ప్రచారాన్ని గుర్తించడం ప్రతి పౌరుడి బాధ్యతగా నమ్మదగిన వనరులే నిజమైన రక్షణ అనే సూత్రాన్ని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలనీ అసత్య ప్రచారాలు చేసే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

### మొంథా తుపాను నేపథ్యంలో ప్రజలు,
## రైతులు అప్రమత్తంగా ఉండాలి
### తహసీల్దారు రామ్ కుమార్



**గొల్లప్రోలు (మనసులో మాట), అక్టోబరు 27:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడి మొంథా తుఫాన్‌గా మారడంతో, కాకినాడ జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా గొల్లప్రోలు మండల పరిధిలో భారీ వర్షాలు కురుస్తుండటంతో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని గొల్లప్రోలు ఎమ్మార్వో రామ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.
ఎమ్మార్వో రామ్ కుమార్ మాట్లాడుతూ...
తుఫాన్ ఇంకా తీరం దాటకపోవడంతో గాలులు, వర్షాలు మరింత తీవ్రతరం అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. తుఫాన్ తీవ్రత ఏ స్థాయిలో ఉన్నా అధికారులు అందరం సమిష్టిగా ముందస్తు చర్యలు తీసుకుంటున్నాము తెలిపారు. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు తగిన ఏర్పాట్లు చేసాం అని ఎమ్మార్వో పేర్కొన్నారు. అంతేకాకుండా గొల్లప్రోలు పట్టణంలోని ఎస్సీ పేట, సురంపేట, ఈబీసీ కాలనీ ప్రాంతాలు తుఫాన్ ప్రభావానికి గురయ్యే అవకాశం ఉన్నందున అక్కడి ప్రజలను అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలిస్తామని తెలిపారు. ప్రతి కుటుంబం ముందుగానే నిత్యావసర సరుకులు, త్రాగునీరు, ఔషధాలు వంటి వస్తువులు సిద్ధం చేసుకోవాలని సూచించారు. తుఫాన్ సమయంలో పిల్లలు బయటకు వెళ్లకుండా జాగ్రత్త పడాలని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఇంటి బయటకు రావాలని హెచ్చరించారు. ఎక్కడైనా చెట్లు కూలిపోవడం, విద్యుత్ వైర్లు తెగిపోవడం లేదా నీరు నిల్వ కావడం వంటి సమస్యలు తలెత్తితే వెంటనే గ్రామ సిబ్బంది లేదా మండల అధికారులకు సమాచారం ఇవ్వాలి అని ప్రజలను అప్రమత్తం చేశారు. అలాగే రైతులు తమ పంట పొలాలలో నీటి నిల్వలు లేకుండా ముందుగానే నీటి పారుదల సదుపాయాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజల సహకారంతో తుఫాన్ ప్రభావాన్ని తగ్గించగలుగుతాం అని ఎవ్వరూ భయపడవద్దు, ప్రభుత్వం ప్రజలతో ఉంది అని ఆయన హామీ ఇచ్చారు.

### మొంథా తుపాను పట్ల
# ప్రజలంతా అప్రమత్తంగా ఉండండి
### మాజీ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి సూచన





**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 27 :** మొంథా తుపాను పట్ల ప్రజలు అంతా అప్రమత్తంగా ఉండాలని వైయస్ఆర్సీపీ కాకినాడ సిటీ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ప్రజలకు సోమవారం సూచించారు. తుఫాన్ నేపథ్యంలో స్థానిక బాలాత్రిపుర సుందరి ఆలయం సమీపంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయం లో పార్టీ శ్రేణులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ద్వారంపూడి మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు, ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు సూచించారు. అధికారిక సమాచారాన్ని మాత్రమే పరిగణలోకి తీసుకోవాలని, పుకార్లు నమ్మవద్దని ద్వారంపూడి కోరారు. తుఫాన్ ప్రభావం అధికంగా ఉండే ప్రాంతాలకు చెందిన పార్టీ శ్రేణులకు ఆయన సూచనలు ఇచ్చారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవసరమైతే పార్టీ పరంగా సహాయక చర్యలకు సిద్ధం కావాలని ఆయన వైఎస్సార్సీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆయా ప్రాంతాల ప్రజకు అండగా నిలిచి భరోసానివ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి ఎం జి కె కిషోర్, కాకినాడ యువజన విభాగం అధ్యక్షులు రొక్కాల సత్యనారాయణ మాజీ కార్పొరేటర్లు పాలక సూర్య కుమారి, కంపర బాబీ, సంగని నందం, మేడిశెట్టి రమణ, చిట్నీడి నారాయణ మూర్తి, బొర్రా రమణ, పేర్ల జోగారావు, పినపోతు సత్తిబాబు, జిల్లా అధికార ప్రతినిది సుంకర విద్యాసాగర్, జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు చెక్క చక్రవర్తి, హెచ్ఎంఎస్ మాజీ అధ్యక్షులు సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# కాపు సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు
### అధ్యక్ష కార్యదర్శులుగా మీసాల చిన్నబాబు, తోలేటి సూర్యనారాయణ



**జగ్గంపేట (మనసులోమాట) అక్టోబర్ 27 :** స్థానిక కాపు సంక్షేమ భవనంలో జగ్గంపేట కాపు సంఘం సర్వసభ్య సమావేశం తాత్కాలిక అధ్యక్షులు మీసాల చిన్న బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జీను మణి బాబు దేవరపల్లి చిన రామ్మూర్తి , బండారు రాజా లు నూతన కార్యవర్గాన్ని ప్రతిపాదించగా తులా నరసింహారావు,కురుమెళ్ళ నాగేశ్వరరావు, రాయి సాయి బలపరిచారు. అనంతరం కాపు సంఘ ప్రతినిధులు హర్ష ధ్వానాల మధ్య కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కాపు సంక్షేమ సంఘం కార్యవర్గంగౌరవ అధ్యక్షులు జీను రాంగోపాల్ (రాంబాబు) దవులూరి ఈశ్వరరావు అధ్యక్షులుగా మీసాల చినబాబు, ఉపాధ్యక్షులు తులా నరసింహారావు, మారిశెట్టి రాధా తోట బుచ్చిరాజు,ప్రధాన కార్యదర్శి తోలేటిసూర్యనారాయణ, కార్యదర్శులు, కురుమెళ్ళ నాగేశ్వరరావు పుర్రె సూరన్న, అంగజాల బ్రహ్మాజీరావు కోశాధికారి మసకపల్లి భైరవ స్వామి వీరిని సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. అనంతరం వక్తలు జీను మణి బాబు , బండారు రాజా, దేవరపల్లి చిన్న రామ్మూర్తి, మారిశెట్టి సత్తిబాబు , గోన చక్రరావు, పెద్ది సత్తిబాబు, రాయి సాయి, గద్దమూరు బాబ్జి తదితరులు మాట్లాడుతూ కాపు సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేయాలని ,మెట్టలోనే అత్యధిక సంఖ్యాబలంగల సామాజిక వర్గం కాపులని , మనలో ఐకమత్యం సంఘీభావం సహకారం కొరవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నామని ఇకపై సమన్వయంతో పని చేసి సంఘాలు ముందు తీసుకురావాలని కోరిరి. నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్ష కార్యదర్శులు మీసాల చిన్నబాబు తోలేటి సూర్యనారాయణ మాట్లాడుతూ మీ సభ్యుల అందరి సహాయ సహకారాలతో సంఘాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని పేదవారికి అండగా ఉంటామని మన కీలక నేతల సహకారంతో నవంబర్ 16 ఆదివారం నాడు జరిగే కార్తీక వన సమారాధన జయప్రదం చేద్దామని తెలిపారు. మాకు ఈ అవకాశం ఇచ్చిన మీ అందరితో పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో అధికారపు అప్పారావు కాపు, గంటా రమణ, మారిశెట్టి గణేశు, జీను సత్తిబాబు, సిగిరెడ్డి వెంకటరమణ, విస్సాకోటి త్రిమూర్తులు, రాజనాల లక్ష్మణరావు, జాజుల అచ్చుతేశ్వర్రావు, లక్కాకుల శ్రీను, పుర్రె వీరబాబు, మారిశెట్టి గంగాధర్, సిరిబోలు గోవిందు, వెలిశెట్టి శ్రీనివాసరావు, బండారు నాని, మారిశెట్టి వెంకట సూర్యనారా యణ, డొంకిన మధుసూదనరావు, కోడూరు సతీష్, అమ్మ స్టిక్కరింగ్ శేఖర్, గాది రాంబాబు, కురుమేళ్ళ శ్రీను, అంగజాల కాటమస్వామి, పేకెట్ నారాయణ, ముకుంద దుర్గారావు, చక్కర రావు, బల రాంబాబు బండారు నాని, చక్రి తదితరులు పాల్గొన్నారు

# మొంథా తుపాన్ తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**పల్నాడు, అక్టోబర్ 27,(మనసులో మాట):** మొంథా తుఫాన్ తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిజిటల్ అసిస్టెంట్ శ్రీనాథ్ తెలిపారు. బెల్లంకొండ మండలంలోని మాచాయపాలెం గ్రామం లో తుపాన్ ప్రభావం పై ప్రజలకు పలు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను 28వ తేదీన కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉంది గ్రామ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా తెలియజేయడమైనది. మొంథా తుఫాను ఈ నెల 28వ తేదీ సాయంత్రం లేదా రాత్రికి కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని గంటకు 90 నుండి 100 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీయవచ్చని ఈనెల 27వ తేదీ సోమవారం నుండి తుఫాను ప్రభావం కనిపిస్తుందని భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని శ్రీయుత జిల్లా కలెక్టర్ వారు తెలియపరచి ఉన్నారు కావున గ్రామ ప్రజలందరూ తీసుకోవలసిన జాగ్రత్త చర్యలు త్రాగునీరు, పాలు, కూరగాయలు, కొవ్వొత్తులు వంటి అవసరమైన నిత్యావసర వస్తువులను తగినంత మేర అందుబాటులో ఉంచుకోవాలని, పశువులను తక్కువ ఎత్తైన లేదా నీరు నిలిచే ప్రాంతాల్లో ఉంచవద్దని, అవసరమైన ఆరోగ్య మందులను ముందుగానే సమకూర్చుకోవాలన్నారు. విద్యుత్తు లైన్లు చెట్లు, స్తంభాల దగ్గర నిలబడవద్దు, పిల్లలు వృద్దులు, గర్భిణీలు, సురక్షిత ప్రదేశాల్లో ఉండేలా చూడండి, చెట్లు విద్యుత్ స్తంభాలు గోడలు కూలే ప్రమాదం ఉన్న ప్రదేశాలకు వెళ్ళవద్దు, గాలులు బలంగా వీచినప్పుడు తలుపులు కిటికీలు తెరవవద్దు చెట్లు విద్యుత్ వైర్లు కూలిపోయిన చోట్ల దూరంగా ఉండాలన్నారు. సముద్రపు ఒడ్డున ఉన్న గ్రామాలలో లోతట్టు ప్రాంతాల వారు సురక్షిత ప్రాంతాలకు లేదా ప్రభుత్వ పునర్వాస కేంద్రాలకు వెళ్ళవలెనని, ప్రభుత్వం లేదా పంచాయతీ కార్యదర్శి, గ్రామ రెవెన్యూ అధికారి వారి ద్వారా వచ్చే సూచనలను తూచా తప్పకుండా పాటించాలని, ఏదైనా విపత్కర పరిస్థితులు వచ్చే అవకాశం ఉన్నచో మీ దగ్గర లో ఉన్న సంబంధిత అధికారులుకు సమాచారం అందజేయాలని సూచించారు. ఏఎన్ఎం వాణి, ఆశ వర్కర్ కోటేశ్వరి పాల్గొన్నారు.

## మొంథా తుపాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న తహసీల్దారు కుసరాజు, ఈ ఓ ఆర్ డి రవికుమార్ వర్మ




**ఏలేశ్వరం (మనసులో మాట) అక్టోబర్ 27..** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలంలో రెవిన్యూ మండల అభివృద్ధి శాఖ అధికారులు బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిన ముంత ముంథా తుఫాను గూర్చి జిల్లా ఉన్నతాధికారి ఆదేశాల మేరకు అప్రమత్తమయ్యారు. తుఫాన్ ముందస్తు చర్యలో భాగంగా తుఫాను నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలను మండల స్థాయి అధికారులు పరిశీలించారు. మండలవ్యాప్తంగా 19 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఏలేశ్వరం వద్ద గల అప్పన్నపాలెం బ్రిడ్జిని స్థానిక ఎమ్మార్వో కుసరాజు సహచర సిబంధితో పరిశీలించారు. ఇప్పటికే బ్రిడ్జ్ కృంగడంతో దాని పై రాకపోకలు పూర్తిగా నిలిపివేశారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవికుమార్ వర్మ యర్రవరం, తదితర గ్రామాలలో ప్రజలకు తుఫాన్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ముంతా తుఫాన్ కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని, తీరం దాటే సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, భారీ నుంచి అతిబరీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిందని తెలిపారు. తుఫాన్ సమయంలో ప్రజల అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే తప్ప బయట ప్రాంతాల్లో తిరగవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామరాజు వర్మ రెవెన్యూ ఇన్స్పెక్టర్ పొన్నాలు నాయకులు బస్సా ప్రసాద్,మైరాల కనకారావు, గంగిరెడ్ల మణికంఠ, గ్రామ రెవెన్యూ అధికారులు సచివాలయ సిబ్బంది ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



### సామర్లకోట మండలంలో పంట పొలాలను పరిశీలించిన
# ఏఓ మురళీధర్ రావు

**సామర్లకోట (మనసులో మాట) అక్టోబర్ 27:** తుపాన్ ప్రభావంతో భారీ వర్షాలు సంభవించిన ప్రస్తుతములో కాకినాడ జిల్లా సామర్లకోట మండలంలో పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి మురళీధర్ రావు ఆధ్వర్యంలో సోమవారం పరిశీలించారు. పంట పొలాలు చేతికి వస్తున్న తరుణంలో నేలకు ఒరిగిపోవడం వల్ల తీవ్ర నష్టం వాటిల్లోందని రైతులు వ్యవసాయ శాఖ అధికారులకు వివరించారు. తక్షణమే ప్రభుత్వ పంట పొలాలకు పరిహారం అందిస్తూ ఆదుకోవాలని రైతులు కోరారు. సామర్లకోట మండలంలోని మేడపాడు, పేరబ్రహ్మదేవం, వేట్లపాలెం గ్రామాల్లో పంట పొలాలను వ్యవసాయ శాఖ అధికారి మురళీధర్ రావు, రెవెన్యూ అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పరిశీలించారు. పంట పొలాల పరిస్థితిపై వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్కు, జిల్లా కలెక్టర్కు వివరిస్తామని వ్యవసాయ అధికారి మురళీధర్ రావు తెలిపారు. నేలకు ఒరిగిన పంట పొలాల సంరక్షణపై రైతులకు మురళీధర్ రావు అవగాహన కల్పించారు. ప్రస్తుత త్వరలో రైతులు వరి పంట పొలాల సంరక్షణకు తగు జాగ్రత్తలు పాటించాలని మురళీధర్ రావు సూచించారు. రేయ్ చూశావా కేంద్రం సిబ్బంది కూడా పాల్గొన్నారు.

### మొంథా తుపాను నేపథ్యంలో
# ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి
### - ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి



**అనపర్తి, ( మనసులో మాట), అక్టోబరు 27:** మొంథా తుఫాన్ తీవ్రత దృశ్య రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమై ముందస్తు చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి ఎంపీడీవో కార్యాలయంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాలస్థాయి అధికారులతోఎమ్మెల్యే సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముందస్తు జాగ్రత్త చర్యలు ఏ విధంగా తీసుకున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. నాలుగు మండలాల అధికారులు టీములుగా ఏర్పడి ప్రభుత్వ సూచనలు మేరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. ముంపు ప్రాంతాలను గుర్తించి, ముంపు ప్రాంతాలలో అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు కూడా దృష్టి సారించాలని సూచించారు. ఈ నాలుగు రోజులు అధికారులతో పాటు, కూటమి నాయకులు ప్రజాప్రతినిధులు, ప్రజలకు అందుబాటులోకి ఉండి, నిరంతరం పర్యవేక్షణ చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలకు సంబంధించి ముందస్తు చర్యలు చేపట్టడంలో, సహాయక చర్యలు చేపట్టడంలో ముఖ్యమంత్రి చంద్రబాబుది అందేవేసిన చేయి అన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ఎంపీడీవోలు తహసిల్దారులు వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

### మానవ జీవితంలో ఒక్కసారి అయినా
# సత్య దీక్ష చేపట్టాలి
### సత్య దీక్ష-ప్రచారకర్త నల్లమల్లి కృష్ణబాబు



**ఏలేశ్వరం మనసులో మాట అక్టోబర్ 27:** ప్రతీ వ్యక్తి మానవ జన్మలో ఒక్కసారైనా సత్య దీక్ష చేపట్టాలని అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణబాబు సోమవారం పిలిపించారు. ఈ మేరకు ఆయన మండలంలోని ఏలేశ్వరం, లింగంపర్తి, భద్రవరం, ఏలూరు,ప్రత్తిపాడు, బూరుగుపూడి తదితర గ్రామాల నుండి వచ్చిన భక్తులు ఏలేశ్వరం లోని శ్రీ శ్రీ శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో సత్య దీక్షలను సోమవారం స్వీకరించారు. ఈ సందర్భంగా నల్లమల్లి కృష్ణ బాబు మాట్లాడుతూ 52 మంది సత్య దీక్ష మాలధారణ ధరించరన్నారు. ముందుగా సత్య స్వాములచే చక్రవర్తుల రాఘవాఆచార్యులు, అర్చకులు సత్యనారాయణ ఆచార్యులు నరసింహమూర్తి ఆచార్యులు. సత్య స్వాములచే. గణపతి పూజ సత్యనారాయణస్వామి వారిపూజ,అభిషేకం చేసి భక్తులకు సత్య దీక్ష మాలలను ధరింపజేశారు. అన్నవరం దేవస్థానంలో నవంబర్ 12వ తేదీన సాయంత్రం 6 గంటల నుండి పడిపూజ, 13వ తేదీన స్వామివారి మఖా నక్షత్రంనాడు ఉదయం నుండి మాల విరమణ జరుగుతున్నదని సత్య స్వాములకు కృష్ణబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్యస్వామి అలమండ పెద్ద చలమయ్య, దాడిశేషగిరి, పసుపులేటి అర్జునరావు, దొడ్డిపట్ల సుబ్బారావు, కర్రెడ్ల లక్ష్మీదేవి, సత్య స్వాములు, సత్య మాతలు తదితరులు.

## ముమ్మిడివరం ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - మున్సిపల్ కమిషనర్

**ముమ్మిడివరం(మనసులో మాట) అక్టోబరు 27:** ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముమ్మిడివరం మున్సిపల్ కమిషనర్ పి.రవివర్మ పట్టణ ప్రజలకు సూచించారు. తుఫాన్,భారీ వర్షాల కారణంగా శిథిలావస్థలో ఉన్న గోడలు, పాత భవనాలు కూలిపోయే ప్రమాదం ఉన్నందున ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని ఆయన హెచ్చరించారు..వర్షాల ప్రభావంతో ఎక్కడైనా ప్రమాదకర పరిస్థితులు ఏర్పడినట్లయితే తక్షణ సమాచారం అందించేందుకు పట్టణ ప్రజలు కోసం ప్రత్యేక కాల్‌సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని(కాల్ సెంటర్స్ నంబర్లు: 08856-295266, 9849908599 ) కమిషనర్ తెలిపారు. శిథిలావస్థలో ఉన్న ప్రమాదకర భవనాలు, గోడలు, స్థంభాలు కనిపించిన వెంటనే సమీప సచివాలయం ద్వారా గాని, కాల్‌సెంటర్ ద్వారా గాని సమాచారం అందిస్తే తగిన చర్యలు చేపడతామని వెల్లడించారు..అదేవిధంగా వర్షాకాలంలో మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, వైరల్‌జ్వరాలు, డయేరియా వంటి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని కమిషనర్ కోరారు. ఆహారం కలుషితం కాకుండా చూసుకోవడంతో పాటు బయట ఆహారం తీసుకోవడం మానుకోవాలని, కాచి వడపోసిన నీరు మాత్రమే త్రాగాలని ఆయన సూచించారు..సీజనల్ వ్యాధుల లక్షణాలు గమనించిన వెంటనే సమీప హెల్త్ సెంటర్‌లో సంప్రదించాలని, అక్కడ అవసరమైన మందులు, పరీక్షలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు



# ఆలయాలకు భక్తుల తాకిడి

**ముమ్మిడివరం (మనసులో మాట) అక్టోబరు 27:** కార్తీకమాసం మొదటి సోమవారం శివనామస్మరణతో మారు మ్రోగుతున్న శివాలయాలు ముమ్మిడివరం శ్రీ ఉమా సూరేశ్వరస్వామి, రాణేలంక, క్రాపచింతలపూడి, అనాతవరం, అయినాపురం, కోమానాపల్లి, కొత్తలంక ఆలయాలకు వేకువ జామునండే పోటెత్తిన భక్తులు పూజలు చేశారు. ఆలయాలలో కార్తీక దీపాలు వెలిగించి, పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి ని సన్మానించిన ఏ మల్లవరం వైసిపి నాయకులు



**రౌతులపూడి ( మనసులో మాట)అక్టోబర్ 27 :** ఇటీవలె రాష్ట్ర అంగన్వాడి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్గా ఎన్నికైన మల్లవరం గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారిని వైయస్సార్సీపి రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి కాకి నానిఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాకి నాని మాట్లాడుతూ మా గ్రామ ఆడపడుచుకు ఎమ్మెల్సీ చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి నాని అన్నారు. వైయస్సార్సీపి రాష్ట్ర అంగన్వాడి విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికావడం మా గ్రామానికి చాలా గర్వకారణం నాని అన్నారు. లక్ష్మీ శివకుమారి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించిన మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పార్టీ అభివృద్ధి దిశగా తీసుకు వెళ్తానని లక్ష్మీ శివకుమారి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ మల్లవరం మాజీ సర్పంచ్ నాకిరెడ్డి అప్పలనాయుడు, రౌతులపూడి మండల సోషల్ మీడియా కన్వీనర్ బొడ్డు నాని, మండల కమిటీ సభ్యులు భీమిరెడ్డి రామకృష్ణ, గ్రామ కమిటీ ప్రెసిడెంట్ నాగిరెడ్డి గోవింద మరియు రౌతులపూడి మండల వైయస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో ఉంటున్న గిరిజన విద్యార్థుల సమస్యలను పట్టించుకోవాలి

**పల్నాడు, అక్టోబర్ 27,(మనసులో మాట):** రాష్ట్ర



ప్రభుత్వం గిరిజన విద్యార్థుల సమస్యలను గాలికి వదిలేసిందని, గిరిజన వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్ అన్నారు.సోమవారం చిలకలూరిపేట పట్టణ సీపీఐ కార్యాలయంలో అయన మాట్లాడుతూ పల్నాడు జిల్లా మాచర్ల ల్లో గిరిజన బాలుర వసతి గృహం స్లాపులు పెచ్చులుడుతున్నాయి.చిలకలూరిపేట పట్టణ శివారులో ఉన్న గిరిజన గురుకుల పాఠశాల పరిస్థితి అదే విధంగా ఉందని, కనీసం మరుగుదొడ్లు లేవన్నారు. ఈ పాఠశాలకు సంబంధించి మండలంలోని కమ్మవారిపాలెం వద్ద ఎ 2.50 సెంట్ల స్థలం కేటాయించి రూ.4 కోట్లు ప్రణాళికలు రూపొందించామని చెప్పి నేటికి ఒక ఇటుక కూడా వేయలేదన్నారు.పల్నాడు జిల్లా ల్లో ఎస్సి,బి.సి వసతి గృహాలు మూత పడ్డాయి.తక్షణమే పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏలూరు జిల్లా బుట్టాయిగూడెంలో గిరిజన కళాశాల వసతి గృహానికి మరుగుదొడ్ల మరమ్మతులు చేయించడంలో గిరిజన శాఖ అధికారులు విఫలమయ్యారన్నారు. ఫ్యాన్లు, లైట్లు లేక దోమలు బెడదతో గిరిజన విద్యార్థులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రధానంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న గిరిజన గురుకుల వసతి గృహాల విద్యార్థుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నిధులు కేటాయించామని చెబుతున్న అధికారులు కనీస మరమ్మతులు ఎందుకు చేయించడం లేదని పలు ప్రశ్నలు సందించారు.శిథిలావస్థల్లో ఉన్న గిరిజన వసతి గృహాలను, ప్రైవేట్ భవల్లో మార్చాలన్నారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత యువజన సమాఖ్య కన్వీనర్ బి.రాంబాబు నాయక్ పాల్గొన్నారు.

# తుపాను సంబంధిత హెచ్చరికలు..

### జిల్లాలో ఉద్యాన పంటల రక్షణకు ప్రత్యేక సూచనలు - డీహెచ్ఓ ఎన్ మల్లికార్జున రావు





**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 27:** రైతులు తుపాను సంబంధిత హెచ్చరికలు, సూచనలను ఉద్యాన శాఖ అధికారుల ద్వారా సకాలంలో తెలుసుకుని, పంటలను కాపాడుకునేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఉద్యానశాఖ అధికారి ఎన్ మల్లికార్జునరావు సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఉద్యాన శాఖ డైరెక్టర్, (గుంటూరు), జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు తూర్పు గోదావరి జిల్లాలో ఉద్యాన శాఖ అధికారులు మొంథా తుఫాను ప్రభావంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. జిల్లాలో సుమారు 1,62,000 ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగులో ఉండగా తుపాను కారణంగా బలమైన ఈదురుగాలులు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పంటలను రక్షించుకోవాలని రైతులకు సూచించారు. అరటి, బొప్పాయి, కూరగాయలు, పూల పంటల రైతులు ముందస్తుగా సంరక్షణ చర్యలు తీసుకోవాలని, తోటలలో నిల్వ నీటిని వెంటనే బయటకు పంపించి, చెట్లకు ఊతం ఇవ్వాలని సూచించారు. వర్షం ఆగిన వెంటనే యూరియా, పొటాషియం వంటి ఎరువులను వేయడం, సస్యరక్షణ మందులు పిచికారి చేయడం, గాలి ప్రసరణకు తగిన ఏర్పాట్లు చేయడం ద్వారా నష్టాలను తగ్గించవచ్చని తెలిపారు. రైతులకు వాట్సాప్ గ్రూపుల ద్వారా హెచ్చరికలు, సూచనలు పంపించడమే కాకుండా, మండల, గ్రామ స్థాయిలో సహాయక వ్యవస్థలు ఏర్పాటు చేశామని జిల్లా ఉద్యానశాఖ అధికారి ఎన్ మల్లికార్జునరావు తెలిపారు. తుపాను తీవ్రతపై ప్రభుత్వం ఇచ్చే తాజా సూచనలను గమనించి, పంటలను రక్షించుకునే చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన సూచించారు.

# తీర ప్రాంత మత్స్యకారులను అప్రమత్తం చేస్తున్న అధికారులు

### మేమంతా ఉన్నాం మీకు అండగా - ముమ్మిడివరం సిఐ మోహన్ కుమార్



**ముమ్మిడివరం(మనసులో మాట) అక్టోబరు 27:** మొంథా తుఫాను తీవ్రత డా. బీ. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పై ప్రభావం ఎక్కువగా చూపుతుందని వాతావరణ శాఖ సమచారం మేరకు అదికార యంత్రాంగం అప్రమత్తమైంది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ అదేశాలతో ముమ్మిడివరం నియోజకవర్గం లో కాట్రేనికోన, ఐ. పోలవరం, తాళ్లరేవు, ముమ్మిడివరం మండలాల్లో తీర ప్రాంత మత్స్యకార ప్రజలను పోలీస్ శాఖ అప్రమత్తం చేస్తుంది. పల్లపు ప్రాంతాలు ప్రజలను సి. ఐ మోహన్ కుమార్ అధ్వర్యంలో పడవలపై తుఫాన్ షెల్టర్లకు తరలిస్తున్నారు. గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. కాట్రేనికోన మండల పరిధిలోని బలుసు తిప్ప,. మగసాని తిప్ప గ్రామ ప్రజలతోపాటు తాటాకు ఇళ్లలో ఉన్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.. ఈ సందర్భంగా సిఐ మోహన్ కుమార్ మాట్లాడుతూ మొంథా తుఫాను తీవ్రత వల్ల ప్రజలు భయపడవద్దు అని 24గంటలు పోలీసులు మీకు అండగా ఉంటారన్నారు ఎలాంటి విపత్కర పరిస్థితులనైన ఎదుర్కొనేందుకు అదికార యంత్రాంగం సిద్దంగా వుంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మమ్మీ, తహసీల్దార్ కిరణ్, సిఐ మోహన్ కుమార్ ఎస్సై.అవినాష్,ఎంపిడివో వెంకటాచలం,గ్రామ పెద్దలు,రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## శ్రీ సూర్య విద్యా సంస్థ అధినేత వీర బాబుకు

# డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ ప్రతిభ అవార్డు



**ఏలేశ్వరం (మనసులో మాట) అక్టోబర్ 27..** విద్యా వృత్తి ఎంతో పవిత్రమైనదని అలాంటి వృత్తిలో పనిచేస్తూ పలువురికి సహాయ సహకారాలు ఇస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించే వారిని రాష్ట్రవ్యాప్తంగా పరిశీలించి గుర్తించి వారికి ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్( ఎస్ పి ఎల్ టి ఓ) సేవా సంస్థ ఎస్ పి జె అబ్దుల్ కలాం ఆజాద్ నేషనల్ సేవా పురస్కారం ఇచ్చి వారిలో మరింత స్ఫూర్తిని అందించేందుకు ఏర్పాటు చేసి, ఆ సంస్థ ద్వారా రాష్ట్రంలో ప్రైవేటు ప్రభుత్వ విద్యాసంస్థల్లో పని చేస్తూ ప్రజా సేవ చేస్తున్న వారిని గుర్తించి ఈ అవార్డును అందచేయడం జరుగుతుందన్నారు. ఇలాంటి అవార్డుల ద్వారా సమాజంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు స్ఫూర్తిని ఈ అవార్డు ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు స్టేట్ ప్రెసిడెంట్ అయిన పి నాగయ్య తెలిపారు. ఈ సంస్థ ద్వారా అందించే అవార్డులను తీసుకుంటున్న వారు విద్య పట్ల సంఘ సేవ పట్ల అంకితభావంతో పనిచేస్తారని గుర్తించి ఈ అవార్డును ఏర్పాటు చేశామన్నారు. ఈ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న వారిని రాష్ట్ర వ్యాప్తంగా పరిశీలించి వారిని గుర్తించి వారికి ఈ సంస్థ తరఫున డాక్టర్ ఎ పి జె అబ్దుల్ కలాం నేషనల్ ప్రతిభ అవార్డు కి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ విద్యా సంవత్సరంలో ఏలేశ్వరం మండలం ఎర్రవరం గ్రామ పరిధిలో ఉన్న శ్రీ సూర్య విద్యాసంస్థల అధినేత కొల్లుమల్లా వీర వెంకట సత్యనారాయణ అలియాస్ వీరబాబు 2025- 26 విద్యా సంవత్సరానికి ఎంపిక చేయడం జరిగిందని ఆ సంస్థ గౌరవ అధ్యక్షులు ప్రస్తుత ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు తెలిపారు. కాగా భారతదేశ మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభ అవార్డు 2025 విద్యా సంవత్సరానికి ఎంపిక చేసి ఎర్రవరం శ్రీ సూర్య విద్యాయం అధినేత కే వీరబాబు కి ఆదివారం గుంటూరు నగరం లోని రెవెన్యూ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ ప్రతిభ అవార్డుని డాక్టర్ పి నాగయ్య ఆధ్వర్యంలో అందజేయడం జరిగిందన్నారు . ఈ అవార్డు ని గుంటూరు మాజీ ఎమ్మెల్సీ, బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా కొల్లుమల్ల వీరబాబు కి అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ తాను చేస్తున్న విద్యా సేవకు సాంఘిక సేవా కార్యక్రమాలను గుర్తించి డాక్టర్ ఎస్ పి జె అబ్దుల్ కలాం నేషనల్ ప్రతిభ అవార్డు ఇవ్వడం నాకెంతో గర్వకారణంగా ఉందన్నారు ఈ అవార్డుతో తనకి మారేంతో బాధ్యత పెంచిదని మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి పేద విద్యార్థులకు విద్యను అభ్యసించేందుకు కృషి చేస్తానని అన్నారు. అలాగే సంఘంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ఈ అవార్డు ఒక స్ఫూర్తిగా ఉందని దీంతో మరింత బాధ్యత ఏర్పడిందన్నారు. ఈ మేరకు తాను ఆ క్రమంలోనే ఆలోచించి కృషి చేస్తానని వీరబాబు అన్నారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ ప్రతిభ అవార్డును పొందిన వీరబాబుని మండలంలోని ప్రైవేట్ పాఠశాలల యజమానులు కరస్పాండెన్సులు ఉపాధ్యాయులు రాజకీయ ప్రముఖులు బంధువర్గము స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు. వీరబాబు ఇలాంటివి ఎన్నో అవార్డులను సంపాదించుకునేందుకు మరిన్ని సేవా కార్యక్రమాలు పేద ప్రజలకు నిర్వహించి ప్రజలు మన్నన పొందాలని వారంతా ఆశించారు.

# మొంథా తుపాను నేపథ్యంలో అప్రమత్తం

### ఏలేశ్వరం మండల ప్రజలకి జాగ్రత్త చర్యలను సూచిస్తున్న అధికారులు





**ఏలేశ్వరం (మనసులో మాట) అక్టోబర్ 27 :** బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా ఏర్పడిన ముంథా తుఫాన్ నేపథ్యంలో ఏలేశ్వరం మండల పరిషత్ అధికారులు పోలీస్ అధికారులు సోమవారం అప్రమత్తమయ్యారు.ఏలేశ్వరం మండలం లో అధికారులు ముందస్తు చర్యలో భాగంగా తుఫాను ప్రభావ ప్రాంతాలలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఏలేశ్వరం వద్ద గల అప్పన్నపాలెం బ్రిడ్జిని స్థానిక ఎమ్మార్వో సోమవారం తమ సిబ్బంది తో పరిశీలించారు. అప్పన్నపాలెం బ్రిడ్జ్ మరింత కృంగడం తో దాని పై రాకపోకల అధికారులు పూర్తిగా నిలిపివేశారు. ఏలేశ్వరం అప్పన్నపాలెం మధ్యన నిర్మించిన ఈ బ్రిడ్జ్ గత ఐదు సంవత్సరాల క్రితం ఏలేరు మిగులు జలాల విడుదలతో పూర్తిగా కుంగిపోయింది. దీంతో సుమారు 50 గ్రామాల ప్రజలు ప్రతినిత్యం నానా అవస్థలు పడుతున్నారు. ఆయా గ్రామాలలో ఉన్న విద్యార్థిని విద్యార్థులు మండల కేంద్రమైన ఏలేశ్వరం రావాల్సి ఉంటుంది. అప్పటి జిల్లా కలెక్టర్ ఈ బ్రిడ్జి పడిపోవడంతో హుటాహుటిన వచ్చి పరిశీలించి త్వరలోనే బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఆ హామీ పరిమితి ఇప్పటికే ఆరున్నర సంవత్సరాలు గడుస్తున్న పట్టించుకునే ప్రజాప్రతిని లేరు అలాగని జిల్లా ఉన్నతాధికారులు దయ చూపటం లేదని ఆ ప్రాంత గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ముందా పెను తుఫాను కాకినాడ తీరం దాటుతాదని జిల్లా ఉన్నతాధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్న నేపథ్యంలో పలు గ్రామాలలో నివసిస్తున్న ప్రజలకు తుఫాన్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎంపీడీవోలు రవికుమార్ వర్మ అవగాహన కల్పించారు.ఏలేశ్వరం మండలంలో 19 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. మండల ప్రజల అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే తప్ప బయట ప్రాంతాల్లో తిరగవద్దని తాసిల్దార్ ఎంపీడీవోలు హెచ్చరించారు.




# గోల్డెన్ నంది అవార్డు అందుకున్న గుంజ గంగారావు

**పల్నాడు, అక్టోబర్ 27,(మనసులో మాట):** గోల్డెన్ నంది అవార్డును లెజెండ్ డైరెక్టర్ రేలంగి నరసింహారావు చేతుల మీదుగా బెల్లంకొండ టిడిపి మండల బీసీ సెల్ అధ్యక్షుడు గుంజ గంగారావు అందుకున్నారు. హైదరాబాదు సత్యసాయి కళా వేదికలో ఆదివారం స్వాతి ఆర్ట్స్ క్రియేషన్స్ గోల్డెన్ స్క్రీన్ అవార్డ్స్ ఫౌండర్ చైర్మన్ కే వై గిరిరాజు గోల్డెన్ అవార్డు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో జబర్దస్త్ సినీ ఆర్టిస్టులకు తన వంతు సహకారంగా సుమారు 300 మందికి ఆర్థిక సహాయం నిత్యవసర వస్తువులు అందజేసి నేనున్నాను అని భరోసా కల్పించి సామాజిక వారధి సేవయే పరమావధిగా తన వంతు సహకారం అందించిన గుంజ గంగారవు ను గుర్తించి ఈ అవార్డును ప్రధానం చేయడం జరిగిందన్నారు.సినీ ప్రముఖులు తో అవార్డు అందుకోవటం నా పూర్వజన్మ సుకృతమని గుంజ అన్నారు.ఈ కార్యక్రమంలో జబర్దస్త్ ఆర్టిస్ట్ చిట్టిబాబు, అజయ్ గోస్, సమీర్, జాను, సినీ ప్రముఖులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ కబడ్డీ టోర్నమెంట్ కు

# ఎంపికైన నన్నయ విద్యార్థులు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 27:** ఆదికవి నన్నయ యూనివర్సిటీ కబడ్డీ ఉమెన్ టీం సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంటుకు ఎంపికయ్యారని సెక్రటరీ స్పోర్ట్స్ బోర్డు, రిజిస్ట్రార్ ఆచార్య కేవీ స్వామి తెలిపారు. సోమవారం కబడ్డీ జట్టు క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేసి వివరాలు తెలిపారు. తమిళనాడు సేలంలో వినాయక మిషన్ రీసెర్చ్ ఫౌండేషన్ లోని ఈ నెల 29 నుండి నవంబరు 2 వరకు జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ మహిళా కబడ్డీ పోటీలకు ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. గొల్లలమామిడాడ లోని డీఆర్కే రెడ్డి ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో ఇంటర్ కాలేజీయెట్ పోటీలలో ప్రతిభ కనబరిచిన 14 మంది క్రీడాకారులకు ఐదు రోజుల కోచింగ్ క్యాంప్ నిర్వహించి జట్టు ఎంపిక చేశారని చెప్పారు. వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సౌత్ జోన్ పోటీలలో చక్కని ప్రతిభతో ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయ ఔన్నత్యాన్ని పెంచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వ విద్యాలయ అధికారులు ఆచార్య డీ జ్యోతిర్మయి, డాక్టర్ పీ వెంకటేశ్వరరావు, డాక్టర్ ఏ మట్టారెడ్డి, డాక్టర్ ఎంవీఎస్ ఎస్ఎన్ మూర్తి, కోచ్ పీవీవీ లక్ష్మి, మేనేజర్ కే లోవరాజు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తం గా ఉండాలి

### ప్రత్యేక అధికారి గౌతమ్



**ముమ్మిడివరం(మనసులో మాట) అక్టోబరు 27:** మొంథా తుఫాన్ ప్రభావం మరింత తీవ్రం కానుందని కోనసీమ జిల్లా తుఫాన్ సహాయక చర్యల ముమ్మిడివరం మండలం ప్రత్యేక అధికారి యం.గౌతమ్ తెలిపారు.సోమవారం ముమ్మిడివరం మండలం లోని సైక్లోన్ సెంటర్లను సందర్శించి, ముంపు బాధితులను పరామర్శించిన ఆయన, వసతి, ఆహార వసతులు, వైద్య సేవలను పరిశీలించారు. మరియు శిథిలా వ్యవస్థలో ఉన్న తాటాకు ఇండ్లు ,రేకుల షెడ్లు లలో ఎవరూ ఉండరాదని అందరూ ప్రభుత్వం వారు ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రములకు తరలిరావాలని కోరారు.

మొంథా తుఫాన్ మంగళవారం తీవ్ర తుఫానుగా మారి రాత్రికి తీరాన్ని తాకే అవకాశం ఉందన్నారు. గంటకు 90-110 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపారు.ప్రజలు అశ్రద్ధగా ఉండకూడదని హెచ్చరిస్తూ, మంగళవారం సాయంత్రం నుంచి ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలని సూచించారు. తుఫాన్ నేపథ్యంలో 24 గంటల కంట్రోల్ రూములు, అత్యవసర సిబ్బంది సిద్ధంగా ఉన్నారని చెప్పారు. మొబైల్ టవర్ల వద్ద జనరేటర్లు ఏర్పాటు చేయించి కమ్యూనికేషన్ వ్యవస్థ నిరంతరాయంగా కొనసాగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ టి.సుభాష్, మండల అభివృద్ధి అధికారి, యస్.ఐ జ్వాలసాగర్, ఫైర్ ఆఫీసర్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ , గ్రామ రెవిన్యూ అధికారులు మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమాజ చైతన్యానికి సాహిత్యం తోడ్పాటు



**కాజులూరు (మనసులో మాట) అక్టోబర్ 27:** సమాజ చైతన్యానికి సాహిత్యం తోడ్పడుతుందని ప్రముఖ కవి , మూర్తి దేవి, సాహిత్య అకాడమీ పురస్కారాల గ్రహీత, పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ అన్నారు. సోమవారం ప్రముఖ కవుల పుట్టినిల్లయిన పల్లెపాలలోని ఆంధ్రీకుటీరం ఆంధ్ర పురాణ అవతరణ వేదిక లను సందర్శించారు. ఈ సందర్భంగా ఈయన మాట్లాడుతూ సమాజ చైతన్యానికి సాహిత్యం ఎంతగానో తోడ్పడుతుందని ప్రభుత్వాలు సాహిత్యం అభివృద్ధికి తోడ్పడాలన్నారు. పూర్వకాలంలో ఎటువంటి సమాచారాలు లేని రోజుల్లో ఆంధ్రీ పత్రికను స్థాపించిన మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి సేవలు మరువలేని వారు. ఈయన వెంట కోయ కోటేశ్వరరావు ప్రముఖ కవి మధురా పంతులు సత్యనారాయణమూర్తి ఎంవి చలపతి గ్రంథాలయ ఉద్యోగిని పాఠశాల విద్యార్థినిల సలహాదారు హరిత పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## వైయస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి జమీల్ ని ఫోన్లో పరామర్శించిన వైయస్ జగన్మోహన్ రెడ్డి

**రౌతులపూడి ( మనసులో మాట)అక్టోబర్ 27 :** ఇటీవలె పితృవియోగంతో బాధపడుతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి జమీల్ ను మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఫోన్లో పరామర్శించారు. ఈ సందర్భంగా జమీల్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సంఘటనపై జమీల్ ను వివరాలు తెలుసుకున్నారు. ఇటువంటి సమయంలోనే గుండె ధైర్యం చేసుకుని నిలబడాలని జమీల్ ను ఓదార్చారు.

## శివనామస్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు

### పెనుమల్ల, కోలంక సోమేశ్వర స్వామి ఆలయాలకు పోటెత్తిన భక్తులు శైవ క్షేత్రాల్లో లక్ష బిల్వార్చన...



**కాజులూరు (మనసులో మాట) అక్టోబర్ 27..** హిందువులకు అత్యంత పవిత్ర మాసమైన కార్తీక మాసం మొదటి సోమవారం శైవ క్షేత్రాలు శివనామస్మరణతో మార్మోగాయి. ద్రాక్షారామ మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి ఆలయానికి ఈశాన్యం న పెనుమళ్ళ , తూర్పున కోలంక సోమేశ్వర స్వామి ఆలయాలు ఉండడంతో పరిసర ప్రాంతాల్లో ఉండే భక్తులు కాకుండా ఇతర జిల్లా నుండి సైతం భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు .ప్రతి సోమవారం గానీ, ఆంధ్ర ప్రదేశ్ తూర్పు గోదావరి జిల్లాలోని పెనుమల్ల మరియు కోలంక గ్రామాలు ఆధ్యాత్మిక క్షేత్రాలుగా వెలుగుందుతున్నాయి అక్కడి శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయాలు ఈ ప్రాంత ప్రజల ఆరాధన కేంద్రాలుగా వెలుగొందుతున్నాయి. ఇటీవల రోజులుగా ఈ దేవాలయాలు శివనామ స్మరణతో మారుమోగి, భక్తులతో కిక్కిరిసిపోయాయి.భక్తుల ఉత్సాహం అప్రతిహతం గా విలుగొందుతున్నాయి.

ఉదయం నుండి రాత్రివేళల వరకు "ఓం నమః శివాయ" అనే శివనామ ధ్వని ప్రతిధ్వనిస్తూ, దేవాలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. భక్తులు పాదయాత్రలుగా, కుటుంబ సమేతంగా, కొంతమంది నూట ఒక్కప్రదక్షిణలతో ఆలయాన్ని దర్శించుకుంటున్నారు. వృద్ధులు, యువకులు, స్త్రీలు, చిన్నారులు ం అందరూ ఒకే భక్తి భావంతో సోమేశ్వరుని సన్నిధిలో తలవంచి శాంతి, అభయాన్ని క కోరారు. వైభవంగా ముఖ్య పురోహితులు ప్రత్యేక రుద్రాభిషేకాలు, లింగార్చనలు, శివనామ పారాయణాలు, పూజలు నిర్వహించారు. ఆలయ ద్వారాల ముందు భక్తులు పెద్ద క్యూలలో నిలబడి స్వామివారి దర్శనానికి తరలివచ్చారు భక్తులు శివనామ జపంతో "హర హర మహాదేవ" అంటూ ఆలయ ప్రాంగణమంతా మారుమోగాయి. పెనుమల్ల సోమేశ్వర ఆలయం పాత చారిత్రక ప్రాధాన్యముతో ప్రసిద్ధి పొందింది. పురాణాలు చెబుతున్నట్లు ఈ ప్రాంతం పూర్వం "సోమతీర్థం"గా పేరొందిందనీ అలాగే కోలంక సోమేశ్వర ఆలయం గోదావరి తీరాన వెలసి, సుందరమైన ప్రకృతి మధ్య ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుతుందనీ నదీతీరంలో నిలిచిన ఈ ఆలయం శివభక్తులకు విశ్రాంతి, ఆత్మశాంతి కలిగించే స్థలంగా నిలుస్తోందనీ అర్చకులు తెలిపారు. కోలంక సోమేశ్వర స్వామి ఆలయంలో స్థానిక క్షత్రియ పరిషత్తు సభ్యులు లక్ష బిల్వార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు కొత్తలంక సుబ్రహ్మణ్య శర్మ కొత్తలంక చిన్న రామారావు ఆధ్వర్యంలో క్షత్రియ పరిషత్ సభ్యులు గ్రామ సౌభాగ్యం లోకకళ్యాణార్థం లక్ష బిల్వార్చన లక్ష కుంకుమార్చన వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో క్షత్రియ పరిషత్ సభ్యులు కోటిపల్లి డిసి దాట్ల విజయ గోపాలరాజు మాజీ సహకార సంఘం అధ్యక్షులు దంతులూరి వెంకట నరసింహారాజు, వత్సవాయి రామకృష్ణంరాజు , దంతులూరి రామభద్రరాజు, దంతులూరి వంశీ, రాజేష్ ,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు తీరం దాటే సూచనలు

# అప్రమత్తంగా ఉండండి





**ఏలూరు (మనసులో మాట) అక్టోబర్, 27:** తూపాన్ సమయంలో ప్రజలెవ్వరూ కాజ్ వే లు, కల్వర్టులు దాటకుంటా పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మరియు తుఫాన్ పర్యవేక్షణ జోనల్ ప్రత్యేక అధికారి ఆర్. పి . సిసోడియా అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లో సోమవారం జిల్లాలో తుఫాన్ ముందస్తు చర్యలపై ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి మరియు తుఫాన్ పర్యవేక్షణ జిల్లా ప్రత్యేక అధికారి కాంతిలాల్ దండే, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ లతో కలిసి ఆర్. పి . సిసోడియా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ తుఫాన్ తీవ్రతపై రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి రాష్ట్రంలో ఎక్కడా ఎటువంటి నష్టం సంభవించకుండా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. తుఫాన్ మంగళవారం తీరం దాటే అవకాశం ఉన్నందున ఆరోజు తీవ్రమైన గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, తుఫాన్ కారణంగా జిల్లాలో ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టాలు సంభవించకుండా అధికారులు ముందస్తుగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. నియోజక వర్గ, మండల ప్రత్యేక అధికారులు తుఫాన్ ప్రమాదం తొలగిపోయే వరకు వారికి కేటాయించిన ప్రదేశాలనే నివాసం ఉండి, తుఫాన్ ముందస్తు జాగ్రత్త చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. జిలాల్లో తుఫాన్ ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించిన ప్రాంతాలకు సంబందించిన ప్రజలకు 82 సహాయక కేంద్రాలు ఏర్పాటుచేసేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుందని, కలిదిండి లో ఒక తుఫాన్ సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో శిధిలావస్థలో ఉన్న భవనాలు, పూరిళ్లలో ఉండే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రసవ సమయానికి దగ్గరలో ఉన్న గర్భిణీలను దగ్గరలోని పిహెచ్సి లకు తరలించాలన్నారు. తూఫాన్ సమయంలో నీటి ఉధృతి ఎక్కువగా ఉన్న సమయంలో ప్రమాదకరమైనవిగా గుర్తించిన కాజ్ వే లు, కల్వర్టులు ప్రజలెవ్వరూ దాటకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేయడంతోపాటు పోలీస్, రెవిన్యూ సిబ్బందితో పికెట్లు ఏర్పాటు చేయాలన్నారు. కల్వర్టులు, కాజ్ వే ల వద్ద నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మండల, గ్రామ స్థాయి అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన ప్రదేశాలకు వెంటనే చేరుకొని తుఫాన్ సహాయక చర్యలు ప్రారంభించాలన్నారు. తుఫాన్ సహాయక సిబ్బంది వద్ద టార్చ్ లైట్లు, రైన్ కోట్, సెల్ ఫోన్ చార్జర్ లను తమ వెంట సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. తుఫాన్ కారణంగా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని, జెసిబి లు, చెట్లు కట్ చేసే యంత్రాలు, సిద్ధంగా ఉంచాలన్నారు. జిల్లాలో బలహీనంగా ఉన్న చేతులు, హోర్డింగ్లు, స్తంభాలను గుర్తించి కూల్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో తుఫాన్, తీవ్రగాలులు పై ప్రజలకు అవగాహన కల్పించి రానున్న మూడు రోజులపాటు ప్రజలు బయటకు రాకుండా అప్రమత్తం చేయాలనీ, ప్రజలు మూడు రోజులకు సరిపడా నిత్యావసర వస్తువులు, ఆహార ధాన్యాలు, త్రాగునీరు వంటివి ఉంచుకునేలా చూడాలన్నారు. ముఖ్యంగా జిల్లాలోని 11 లంక గ్రామాలు తుఫాన్ ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించామని, ఆయా గ్రామాలలో ఆహరం, వైద్య, త్రాగునీరుకి సమస్య లేకుండా చూడాలన్నారు. తుఫాన్ సహాయక కేంద్రాలలో భోజన, వసతి, వైద్య సదుపాయాలు ఉండేలా చూడాలని, సహాయక కేంద్రానికి వచ్చే మార్గం సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. తుఫాన్ అనంతరం త్రాగునీరు కలుషితం కాకుండా చూడాలని, అంటువ్యాధులు ప్రబలకుండా పూర్తి పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

ఐటిడిఏ పి ఓ రాములు నాయక్, జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శివనామ స్మరణతో మారుమోగిన వీరేశ్వర స్వామి ఆలయం

### వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తరలివచ్చిన భక్తులు. - ఏర్పాట్లు పర్యవేక్షించిన ఆలయ అధికారులు





**ఐ పోలవరం మండలం, ( మనసులో మాట) అక్టోబర్ 27 :** మురమళ్ల: నిత్య కల్యాణం పచ్చతోరణం గా విరాజిల్లుతున్న మురమళ్ల శ్రీ వీరేశ్వర స్వామి వారి ఆలయం కార్తీక మాసం మొదటి సోమవారం భక్తుల శివ నామ స్మరణతో మారుమోగింది. జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో భక్తులు వర్షాన్ని సైతం తరలివచ్చారు. తెల్లవారుజాము నుండే భక్తులు పవిత్ర వృద్ధ గౌతమి నదిలో స్నానాలు ఆచరించి దర్శనానికి బారులు తీరారు. అభిషేకాలు నిర్వహించుకున్నా రు. 300 పంచామృతాభిషేకాలు, 313 ఏక వార అభిషేకాలు జరిగాయి. సుమారు ఐదు వేల మంది పైగా భక్తులు స్వామి వారిని అమ్మ వారిని దర్శించుకున్నట్లు అంచనా. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. మంచి నీటి సౌకర్యం, ఉచిత ప్రసాద వితరణ జరిపారు. ముందు జాగ్రత్త చర్యగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఆలయ ధర్మకర్త, దాత చెయ్యరు వాస్తవ్యులు శ్రీ త్సవటపల్లి నాగేంద్ర రావు ఆర్థిక సహాయం తో భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఆలయ చైర్మన్ శ్రీ దాట్ల రామకృష్ణం రాజు, అసిస్టెంట్ కమీషనర్ వి. సత్యనారాయణ ఏర్పాట్లు పర్యవేక్షించారు. కార్యక్రమంలో ధర్మకర్త మండలి సభ్యులు పాల్గొన్నారు.

# ఆందోళన వద్దు.. ప్రభుత్వం అండగా ఉంటుంది





**నిడదవోలు( మనసులో మాట) అక్టోబర్ 27..** ఎర్రకాలువ మంపు నుంచి రైతులను కాపాడేందుకు ఎంత ఖర్చయినా ఫర్వాలేదని, శాశ్వత వరద నివారణ చర్యలు చేపడుతామని పేర్కొన్న రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.మొంథా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో ఎర్రకాలువ ఉద్ధృతంగా ప్రవహిస్తుండటంతో తూర్పుగోదావరి జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తం అయింది.

అలాగే మొంథా తుఫాన్ సహాయ చర్యల పర్యవేక్షణ కోసం తూర్పుగోదావరి జిల్లా ప్రత్యేక అధికారిగా కె. కన్నబాబును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.తుఫాన్ నష్టాలను లెక్కించి బాధిత కుటుంబాలకు పరిహారం పంపిణీ, సాధారణ పరిస్థితులు పునరుద్ధరించే వరకు తుఫాన్ సహాయ అధికారిగా కె. కన్నబాబు కొనసాగుతారు అని తెలియచేశారు. ఈ క్రమం లో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరితో సమన్వయం చేసుకొని తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో తూర్పుగోదావరి జిల్లా సహాయ అధికారి కె. కన్నబాబు పర్యటించారు.

అనంతరం స్థానిక నిడదవోలు మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం సమన్వయ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.మంత్రి కందుల దుర్గేష్ సూచనల మేరకు లోతట్టు ప్రాంతాలతో పాటు ఎర్ర కాలువ ముంపు పరిసర ప్రాంతాల్లో తూర్పుగోదావరి జిల్లా ప్రత్యేక అధికారి కె. కన్నబాబు, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, ఇతర అధికారులు ఇతర అధికార యంత్రాంగం పర్యటించటం జరిగింది. ఎర్ర కాలువ ముంపు తాజా పరిస్థితులపై స్థానిక రైతాంగాన్ని, ఉన్నతాధికారులు కూటమి నాయకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఇంకా ఎర్రకాలువ ముంపుకు దీర్ఘకాలిక ప్రణాళిక తో కూడిన శాశ్వత పరిష్కారం చూపాలని రైతులు కోరారు.తద్వారా తమ పంటలు ముంపుకు గురికాకుండా ఉంటాయని రైతులు తెలియజేశారు.

ప్రజలు. రైతులెవరూ ఆందోళన చెందనక్కర్లేదని భరోసాప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

ఎర్రకాలువ ముంపు వల్ల అత్యధికంగా ప్రభావితం అయ్యే గోపాలపురం, నిడదవోలు, కొవ్వూరు నియోజకవర్గాల్లో కాలువ పొడవునా గేట్లు, ఇతర నిర్మాణాల మరమ్మత్తులు చేపట్టి ఎర్రకాలువ ముంపుకు శాశ్వత పరిష్కారం చూపెట్టాలన్న సంకల్పంతో మంత్రి కందుల దుర్గేష్ పనిచేస్తున్నారు.ఎర్రకాలువ వల్ల రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేయాలన్న ఉద్దేశంతో సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని ఇప్పటికే జిల్లా అధికారులకు మంత్రి దుర్గేష్ ఆదేశాలు జారీ చేశారు.గతేడాది ఎర్రకాలువ ముంపు వల్ల తూర్పు గోదావరి జిల్లాలో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, హెూం, విపత్తుల నిర్వహణ మంత్రి వంగలపూడి అనిత, మంత్రి కందుల దుర్గేష్ బృందం పర్యటించారు.ప్రభుత్వంతో పలుమార్లు చర్చించి గతేడాది ఎర్రకాలువ ముంపు ధాటికి నష్టపోయిన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ విడుదలకు మంత్రి దుర్గేష్ కృషి చేస్తున్నారు.



## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు


### మున్సిపల్ కమిషనర్ రాజు

**రామచంద్రపురం(మనసులో మాట) అక్టోబర్ 27:** ప్లాస్టిక్ నిషేధాన్ని వ్యాపారస్తులు వీధి వర్తకులు ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని లేనిపక్షంలో చర్యలు తీసుకోక తప్పదని మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్ ఆర్ రాజు అన్నారు.రామచంద్రపురం పురపాలక సంఘం లో సోమవారం మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్.ఆర్ రాజు అధ్యక్షతన హెూటల్, ఫాస్ట్ ఫుడ్ వర్థకుల సంఘం సభ్యులకు నిషేధిత ప్లాస్టిక్ వస్తువులపై అవగాహన సదస్సు నిర్వహించారు. 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ వస్తువులు వాడరాదని తెలియజేస్తూ 10 రకాల ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయ వస్తువులను స్టాల్స్ పెట్టి ప్రదర్శన ద్వారా వర్తకులలో అవగాహన కల్పించారు. ఎవరైనా ప్లాస్టిక్ కవర్లు అడిగిన బయో డిగ్రీడబుల్ కవర్లు అనగా నేలలో కరిగే మొక్క జొన్న కంకి తో తయారుచేసిన కవర్లు మాత్రమే ఇవ్వాలని సూచించారు. వాటికి ఐదు రూపాయలు ఛార్జిలను వసూలు చేసుకొన వచ్చునని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన సూచనలు, జీవోలను వివరిస్తూ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ గురించి వివరించారు. పట్టణ పరిధిలో హెూటలలో, టిఫిన్, పానీపూరి బండ్లు, పళ్ళ దుకాణాలు, కిరాణా దుకాణాలు నిర్వహించే వారు అందరూ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ మరియు ఫుడ్ సేఫ్టీ రూల్స్ తప్పనిసరిగా పాటించాల న్నారు. ఆహార పదార్థాలు అమ్మేవారు నిల్వ ఆహర పదార్ధాలను అమ్మినట్లయితే తగిన జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశం లో హెూటల్ వర్తకుల ప్రెసిడెంట్ కె.శివ, కోశాధికారి చిన్ని స్వామి, సెక్రెటరీ రాజు, నవీన్ లు, తధితర వర్తకుసంఘ సభ్యులు పాల్గొన్నారు. తుఫాను దృష్ట్యా ప్రజలంతా అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని, నిత్యవసర సరుకులు అన్నియు సమకూర్చుకోవాలని విద్యుత్ అంతరాయాలు ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రతి ఇంట్లో కొవ్వొత్తులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఏదైనా అత్యవసరం అయితే పురపాలక సంఘ కార్యలయంలో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ నెం. 08857 242349 నకు సంప్రదించవలసినదిగా పట్టణ ప్రజలకు తెలియజేశారు.

## పాదగయకు పోటెత్తిన భక్తులు







**పిఠాపురం,(మనసులో మాట) అక్టోబర్ 27:** దక్షిణ కాశీగా వీరాజిల్లుతున్న ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ రాజరాజేశ్వరీ సమేత ఉమాకుక్కుటేశ్వర స్వామి ఆలయం సోమవారం భక్తులతో కిటకిటలాడింది, కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు విచ్చేశారు, తెల్లవారుజాము నుండే భక్తులు పాదగయా పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి దీపాలు విడిచారు, శ్రీ రాజరాజేశ్వరీ సమేత ఉమాకుక్కుటేశ్వర స్వామి లింగమూర్తికి ఆలయ అభిషేక పండితులచే ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు, అనంతరం ప్రత్యేక అలంకరణ చేసారు, అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులతో ఆలయ ప్రాంగణమంతా శివనామ స్మరణతో మారు మ్రోగింది. శివదీక్ష భక్తులు చే ఆలయ ప్రాంగణంలో గల శివ లింగానికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### - ప్రత్యేక అధికారి



**పెదపూడి, (మనసులో మాట) అక్టోబర్ 27:** బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ పరిస్థితులను గుర్తించి, అధికారులు అప్రమత్తంగా ఉండాలని పెదపూడి మండల ప్రత్యేక అధికారి ప్రసాద్ రావు ఆదేశించారు. పెదపూడి మండలం రామేశ్వరంలో ఎంపీడీవో నరేంద్ర రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో గోవిందులతో కలిసి వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. పశ్చిమ ఏలేరు, జమ్ములమ్మ గుడి ప్రాంతాల్లోని ప్రజల భద్రతపై తగు సూచనలు సలహాలు అందించారు. అచ్యుతాపురం, రామేశ్వరం గ్రామాల్లో పరిస్థితిపై పరిశీలించారు. ఎప్పటికప్పుడు సమాచారాన్ని మండల స్థాయి అధికారులకు, జిల్లా స్థాయికి అందించాలని ప్రసాదరావు ఆదేశించారు. రామేశ్వరం కార్యదర్శి ప్రసన్నాంజనేయులు, అచ్చుతాపురం కార్యదర్శి తరుణ్, మండల విద్యాశాఖ అధికారి 2 సత్యనారాయణ, గ్రామ పంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు



## మొంథా తుపాను తో ప్రాణ ఆస్తి నష్టం లేకుండా చూడాలి

### ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

**పల్నాడు, అక్టోబర్ 27,(మనసులో మాట):** మొంథా తుపాను తో ప్రాణ ఆస్తి నష్టం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అధికారులును ఆదేశించారు. మొంథా తుపాను తీవ్రస్థాయిలో ఉంటుందనే వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నియోజకవర్గంలోని రెవెన్యూ, పోలీస్, ఆర్ డబ్ల్యూఎస్, ఇరిగేషన్, విద్యుత్, వ్యవసాయ అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రమాదాలను ముందస్తుగా అంచనా వేసి ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా చూడాలన్నారు. అధికారులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పని చేయాలన్నారు. తుఫాన్ ప్రభావం తగ్గే వరకు స్థానిక నాయకుల సహకారంతో సహాయ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంతో పాటు అవసరమైన సౌకర్యాలను కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## మొంథాను ఎదుర్కొనేందుకు


# సన్నద్ధంగా ఉన్నాం

### యానాం పరిపాలనాధికారి అంకిత్ కుమార్



**యానాం(మనసులో మాట), అక్టోబరు 27:** మొంథా తుఫాను తీవ్రత యానాంపై అధికంగా ఉంటుందన్న హెచ్చరికల నేపథ్యంలో ఎదుర్కొనేందుకు అధికార యంత్రాగాన్ని సన్నద్ధం చేసిన్నట్లు యానాం ప్రాంతీయ పరిపాలనాధికారి అంకిత్ కుమార్ తెలిపారు. సోమవారం ఆయన కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొంథా తుపాను ప్రభావంతో 90 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయన్నారు. ఈ కారణంగా యానాం నియోజకవర్గంలో ప్రభావితమై, బలహీనంగా ఉన్న 86 ఇళ్ల కచ్చా ఇళ్లను గుర్తించినట్లు తెలిపారు. తీర ప్రాంతంలోని ముంపు ప్రాంతాలతో పాటు కచ్చా ఇళ్లలో నివాసం ఉంటున్న వారిని పునరావాస కేంద్రాలలోకి తరలించడం జరుగుతుందన్నారు. ఈ మేరకు యానాం నియోజకవర్గంలో 18 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పునరావాస కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసిన్నట్లు తెలిపారు. మత్స్యకారులు వేటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. కనకాల పేట నుంచి సావిత్రినగర్ వరకు ప్రత్యేక బృందాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తుఫాను కారణంగా చెట్లుగాని, విద్యుతస్థంభాలు గాని కూలిపోతే తక్షణమే పునరుద్ధరించే ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే ఎన్డీఆర్ఎఫ్ బృందాలు యానాం చేరుకున్నాయని తెలిపారు. పునరావాస కేంద్రాలలో విద్యుత్ సౌకర్యం కోసం 6 జనరేటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక జనరేటర్ పోలీస్ స్టేషన్లో మిగిలినవి పునరావాస కేంద్రాల్లో ఉంచడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఒక జెసిబిని కూడా సిద్ధంగా ఉంచామన్నారు. ప్రజలెవరూ ఆందోళన పడాల్సిన పనిలేదని తుఫాను జాగ్రత్తలు పాటించి అధికారులకు సహకరించాలని కోరారు.

## పెదపూడి మండలంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు



**పెదపూడి (మనసులో మాట) అక్టోబర్ 27:** బంగ్లా గతంలో ఏర్పడిన తుఫాన్ పరిస్థితి దృష్ట్యా పెదపూడి మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్లో ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో నరేందర్ రెడ్డి తెలిపారు. మండలంలోని 18 గ్రామాలకు సంబంధించి సత్వర సమాచారం మండల పరిషత్ కార్యాలయంకి చేరుతుందన్నారు. ప్రజల కోసం కంట్రోల్ రూమ్ లో 85208 82688 సెల్ నెంబర్ తో ప్రత్యేక కంట్రోల్ రూమ్ 24 గంటలు సేవలు అందించేలా ఏర్పాటు చేసినట్లు పరిపాలన అధికారి శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని రామేశ్వరం, అచ్యుతాపురం, కరకుదురు పరిధిలోని పశ్చిమ ఏలేరు వరద ఉధృతి పరిస్థితిపై కూడా పూర్తి సమాచారాన్ని అందించేలా ఏర్పాటులు చేపట్టినట్లు ఎంపీడీవో నరేందర్ రెడ్డి తెలిపారు.

## మొంథా తుపాను కారణంగా

# ఒక్క ప్రాణం కూడా నష్టపోవడానికి వీల్లేదు..

- ▶ అధికార యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపట్టండి...
- ▶ అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో పంట ఆస్తి నష్టాలను కనిష్ట స్థాయికి నియంత్రించండి
- ▶ కాకినాడ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగూరు నారాయణ అధికారులకు ఆదేశాలు..






**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 27** మొంథా తుఫాను కారణంగా కాకినాడ జిల్లాలో ఏ ఒక్క ప్రాణ నష్టం జరగకుండా పటిష్ట రక్షణ చర్యలు అధికారుల సమన్వయంతో చేపట్టాలని కాకినాడ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగూరు నారాయణ అధికారులను సోమవారం ఆదేశించారు.అలాగే జిల్లాలోని అన్ని శాఖల సమన్వయంతో పంట, ఆస్తి నష్టాలను కనిష్ఠ స్థాయికి నియంత్రించాలని మంత్రి పొంగూరు నారాయణ అధికారులను సూచించారు .

సోమవారం మధ్యాహ్నం కలెక్టరేట్ వివేకానందా హాలులో జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టనాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ మొంథా తుఫాను కాకినాడ సమీపంలో తీరం దాటనుందని వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరిక నేపధ్యంలో విపత్తు నియంత్రణకు జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలను, సంసిద్ధతను సమీక్షించి సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటుగా జిల్లా తుఫాను ప్రత్యేకాధికారి, పంచాయతీ రాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి కృష్ణ తేజ, రాజ్యసభ సభ్యులు సానా సతీష్, ఎంపీలు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, గంటి హరీష్ మాధూర్, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ,, పేరాబత్తుల రాజశేఖరం, ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, వనమాడి కొండబాబు, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ పాల్గొన్నారు.

సమీక్షలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ జి.బిందుమాధవ్ మొంథా తుఫాను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు చేపట్టిన కార్యాచరణలను మంత్రికి వివరించారు. అలాగే మొంథా తుఫాను ఉధృతి 1996లో వచ్చిన తుఫాను స్థాయిలో ఉండే అవకాశం ఉన్నందున నాటి అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రజాప్రతినిధులు కోరారు. ఈ సందర్భంగా ఇన్ చారి మంత్రి నారాయణ మాట్లాడుతూ తుఫాను పరిస్థితి పై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్షించి ఆదేశాలు జారీ చేస్తున్నారని, తుఫాను కారణంగా కాకినాడ జిల్లాలో ఒక్క ప్రాణానికి కూడా నష్టం కలుగకుండా అధికారులు పటిష్టమైన రక్షణ, సహాయ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే తుఫాను కారణంగా పంటలకు, ఆస్తులకు జరిగే నష్టాలను కనిష్ట సాయికి ఉండేలా నియంత్రించాలని కోరారు. అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి సమీక్షలో చర్చించిన అంశాలను, మొంథా తుఫానును సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లాలో చేపట్టిన చర్యలను వివరించారు.

వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాను వేగంగా కాకినాడ తీరం సమీపములో ఈనెల 28వ సాయంత్రం నుండి 29వ తేదీ తెల్లవారు లోపు తీరాన్ని దాటే అవకాశం ఉన్న దృష్ట్యా సందర్భముగా కాకినాడ జిల్లాలో తుపాను నష్టాల నివారణకు ప్రభుత్వము ఈ తుఫాను వలన ఎటువంటి ప్రాణనష్టం లేకుండా, పంట, ఆస్తి నష్టాలను కనిష్ట స్థాయికి నియంత్రించేందుకు ప్రభుత్వం తరపున అన్ని జాగ్రత్తలు, చర్యలు తీసుకున్నాము అని తెలిపారు . అన్ని శాఖల సమన్వయంతో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి పటిష్టంగా అమలు చేస్తున్నామని వివరించారు. జిల్లా కేంద్రంలోను అన్ని మండలముల లోను 24%ఇ%7 పని చేసే విధముగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయుట జరిగినదన్నారు. ముఖ్యముగా తీర ప్రాంత మండలము లైనటువంటి ఉప్పాడ కొత్తపల్లి, తాళ్లరేవు, తొండంగి, కాకినాడ రూరల్ కాకినాడ అర్బన్ సరిహద్దు మండలములలో మండల గ్రామ సిబ్బందిని తుఫాను రక్షణ చర్యలు తీసుకొను విధముగా అప్రమత్తంగా ఉంచడం జరిగినదని మంత్రి నారాయణ అన్నారు.

ప్రజలకు తుఫాను సమాచారం ఎప్పటికప్పుడు స్థానిక రేడియో, టీవీ, సోషల్ మీడియా ద్వారా తెలియజేసి, తుఫాను సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు పై అవగాహన కల్పించడం జరుగుతున్నదన్నారు. ప్రతి గ్రామంలో వలంటీర్ ద్వారా తుఫాను హెచ్చరిక వ్యవస్థని రియల్ టైమ్ గా అందించడం జరుగుతున్నదని పాఠశాల భవనాలు, కమ్యూనిటీ హాళ్లు, ప్రభుత్వ వసతి గృహాలలో తాత్కాలిక పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి, ప్రతి పునరావాస కేంద్రానికి ఇంచార్జ్ లను నియమించడం జరిగిందని మంత్రి చెప్పారు.

అన్ని పునరావాస కేంద్రాల వద్ద త్రాగునీరు, ఆహారం, విద్యుత్, వైద్య సహాయం, మొబైల్ ఛార్జింగ్ సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగినదన్నారు . జిల్లాలో మొత్తం 269 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి ఇన్ చార్జులను నియమించామన్నారు . 7 రోజులకు సరిపడా నిత్యావసరాలు, మందుల నిల్వలు ఏర్పాటు చేసామని ప్రతీ పునరావాస సిబ్బందికి, సచివాలయ సిబ్బంది ఇతర అధికారులకు తుఫాను సమయములో తీసుకొనవలసిన జాగ్రత్తల పై శిక్షణ యివ్వడం కూడా జరిగిందన్నారు. సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్ళి తుఫాను సమయములో తీసుకొనవలసిన జాగ్రత్తల పై తగిన సూచనలు ఇచ్చారని తెలిపారు.అంతేకాక నిత్యావసర వస్తువులు, పాలు, కూరగాయలు, పండ్లు అందుబాటులో ఉండేటట్లు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు . తుఫాను ప్రభావిత ప్రాంత ప్రజలకు మత్స్యకారులకు ఆర్థిక సహాయం, బియ్యం అవసరమైన కిరాణా వస్తువులు అందేలా ఫుడ్ ప్యాక్స్ సిద్ధం చేయడం జరిగినదని చెప్పారు. పునరావాస కేంద్రాలకు తరలించిన ప్రజలు తుఫాను ముప్పు తొలగే వరకూ ఇంటికి వెళ్లిపోకుండా ప్రజా ప్రతినిధులతో నచ్చజెప్పి ఒప్పించి, పోలీస్ సిబ్బందిని పర్యవేక్షణ ఉంచుతున్నామనితెలిపారు. ఉప్పాడ, మూలపేట, కోనపాపపేట లలో కుకింగ్ సెంటర్ల ఏర్పాటుతో బాటు, అన్నవరం దేవస్థానం, అక్షయ, అల్లూరి సీతారామరాజు ఫౌండేషన్ల ద్వారా 10 వేలు వంతున ఆహార పాకెట్లు సరఫరా చేయనున్నామన్నారు. హెూప్ ఐలాండ్ లో నివశిస్తున్న ప్రజలను ఇప్పటికే పునరావాస కేంద్రాలకు తరలించామన్నారు. 50 మందితో ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు, 30 మందితో ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను అందుబాటులో సంసిద్ధంగా ఉంచామన్నారు . ముంపు ప్రాంతములకు గురయ్యే ప్రజలను సురక్షిత ప్రాంతములలో చేరవేసేందుకు 40 బోట్లను, 100 మంది సిబ్బందిని, 140 గజ ఈతగాళ్లను అత్యవసర అవసరాల కోసము అందుబాటులో ఉంచామని తెలిపారు.

తీర ప్రాంత మండలాలైన ఉప్పాడ కొత్తపల్లి, తాళ్లరేవు, తొండంగి, కాకినాడ రూరల్ కాకినాడ అర్బన్, సరిహద్దు మండలములలో అవసరమైనటువంటి సహాయక చర్యల కోసం లారీలు, టిప్పర్లు, క్రేన్లు, జెసిబీలు, ట్రాక్టర్ లు అందుబాటులో ఉంచామని అవసరమైన జనరేటర్స్ ను, టార్చ్ లైట్లను, ఇంధన నిల్వలు అన్ని మండల కేంద్రములలోను సిద్ధంగా ఉంచడం జరిగినదన్నారు

142 మంది గర్భిణీ స్త్రీలు, బాలింతలు, శిశువులను ముందుగ జాగ్రత్తగా దగ్గరలో ఉన్న ఆసుపత్రులకు, సురక్షిత ప్రాంతాలకు తరలించామని జిల్లాలో 108 అంబులెన్స్ లు 23 వాహనాలు, 104 వాహనములు 35, రోగులను తరలించేందుకు అందుబాటులో ఉంచుట జరిగినదని తెలోపారు .తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో మొబైల్ వైద్య బృందాలను ఏర్పాటు చేశామన్నారు.

పునరావాస కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, 7 రోజులకు సరిపడ అత్యవసర మందుల నిల్వలను అన్ని సి హెచ్ సి, పి హెచ్ సి యందు వైద్య శిబిరాల యందు అందుబాటులో ఉంచడం జరిగినదని తెలిపారు. అవసరమైన అదనపు వైద్య సిబ్బందిని సి హెచ్ సి పిఠాపురం, తాళ్ళరేవు మండలములలో నియమించడం జరిగినదని చెప్పారు. జిల్లాలో అవసరమైన ప్రథమ చికిత్స కిట్స్ ను అన్ని సచివాలయములలో అందుబాటులో ఉంచుట జరుగుతుంది. గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు మరియు శిశువులకు అవసరమైన పౌష్టిక ఆహారము అందుబాటులో ఉంచుడం జరిగినదని తెలిపారు.

కాకినాడ జిల్లాలోని అన్ని పాఠశాలలకు ఈనెల 27 నుండి 29వ తేదీ వరకు సెలవులు ప్రకటించాం. 101 వసతి గృహాలు గురుకుల విద్యాలయములో ఉన్న 14,499 విద్యార్థులను వారి వారి సొంత ఇళ్ళకు తరలించడం జరిగినదన్నారు. మత్స్యకార గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, వేటకు వెళ్ళకుండా నిషేధమును అమలు చెయ్యడం జరిగినది.ఇప్పటికే సముద్రం వేటలో ఉన్న 600 పడవలను తీరానికి సురక్షితంగా వెనకకు రప్పించే చర్యలు తీసుకోవడం జరిగిదన్నారు. ఎలాంటి మత్స్యకార పడవలు సముద్రంలో ఉండకుండా, హార్బర్ అధికారులు ద్వారా నిరంతర పర్యవేక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని చెప్పారు. రైతులకు అవగాహన కల్పించి, పంటల కోతను వాయిదా వేసుకోవలసినదిగా సూచించాం. క్షేత్ర స్థాయి వ్యవసాయ సిబ్బందిని ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు అందించేందుకు కోసము రైతులకు అందుబాటు ఉండేలని ఆదేశించాం. పశువులను సురక్షిత ప్రదేశాలకు తరలించి, వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకొనడం జరిగినది.ఏలేరు ప్రాజెక్టు నుండి నీరు విడుదల ఎక్కువ అయ్యే అవకాశం ఉన్నందున, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని .

ఏలేరు, పంపా సాగునీటి వ్యవస్థలలో బలహీనంగా ఉన్న చెరువులు, కుంటలు, గట్టులను గుర్తించి, వాటికి అవసరమైన రక్షణ, పటిష్ఠీకరణ కోసం ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచుట జరిగినదన్నారు . ప్రతి 2, 3 గంటలకు జిల్లాలో ఉన్న ముఖ్య జలాశయాలు నీటి స్థాయిని రికార్డు చేసి, ప్రమాదాల ప్రభావాలకి గురయ్యే మండలాలను గమనించి, సమగ్ర నివేదికను సమర్పించే విధముగా చర్యలు తీసుకొనుట జరిగినదని ముంపునీరు గ్రామాల్లోకి ప్రవహించకుండా పొలాల్లోకి మళ్లించే అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగినదన్నారు కాలువలు, డ్రైన్లు మూసుకుపోకుండా క్లియర్ చేయించుట కొరకు ఇద్దరు తహసిల్దార్ లను నియమించి, అధికముగా ప్రవహించు నీటిని సముద్రంలోకి పంపే విధముగా తగు చర్యలు తీసుకొనడం జరిగినది. అదే విధముగా గ్రామాలు, పట్టన వార్డులలో గల డ్రైన్లు పూడిక, అవరోధాల తొలగింపుకు ఆదేశించామని చెప్పారు. భారీ వర్షాలకు, గాలులకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగకుండా భద్రతా చర్యలు తీసుకోడం జరుగుతున్నది. విద్యుత్ వ్యవస్థకు నష్టం కలిగితే యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ కోసం రాయలసీమ జిల్లాల నుండి 100 మంది విద్యుత్ సిబ్బందిని తీసుకుని రావడం జరిగింది. కూలిన విద్యుత్ స్థంబాలను పునరుద్ధరించేందుకు 3వేల పోల్స్ సిద్ధంగా ఉంచడం జరిగిందన్నారు. అలాగే శిక్షణ పొందిన 300 మంది ఫైర్ సిబ్బంది, 35 మంది అధికారులను అత్యవసర సేవల కొరకు సిద్ధంగా ఉంచామన్నారు .రోడ్లపై పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించి, రవాణా మార్గాలకు ఎటువంటి అడ్డంకి మరియు ట్రాఫిక్ రద్దీ లేని విధంగా పునరుద్ధరణకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల బస్సు సర్వీస్ లు రద్దు చేయడం జరిగినది.

త్రాగునీటి చెరువులు, ట్యాంకులు యితర ప్రాంతములు కలుషితం కాకుండా చర్యలు తీసుకొని, త్రాగునీటిని ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు అవసరమైన ప్రత్యామ్నాయ చర్యలు తీసుకొనుట జరిగినది.తుఫానుకు సంబంధించి ప్రభుత్వ సంస్థలు, వాతావరణ శాఖ, విపత్తుల నియంత్రణ శాఖ, జిల్లా యంత్రాంగం తెలియజేసే సమాచారాన్నే విశ్వసించాలని ప్రజలకు మంత్రి విజ్ఞప్తి చేశారు. అవాస్తవాలను ఊహాగానాలను ప్రచారం చేసి ప్రజలను అయోమయానికి, భయాందోళనలకు గురి చేయవద్దని సోషల్ మీడియాకు సూచించారు.

మొంథా తుఫాను సందర్భంగా ఒక్క ప్రాణం కూడా నష్టం పోకూడదనేదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంమని మంత్రి నారాణయణ ఈ సందర్భంగా తెలిపారు.



## జనసంద్రంగా మారిన

# పంచరామ క్షేత్రం

### ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**సామర్లకోట, (మనసులో మాట) అక్టోబర్ 27:** యావత్ భారతదేశం లోనే ప్రసిద్ధి చెందిన సామర్లకోట పంచరామ క్షేత్రం సోమవారం జనసంద్రంగా మారింది. కార్తీకమాస మహెూత్సవంలో భాగంగా తొలి సోమవారం కావడంతో దేశ నలుమూలలు నుండి వేలాదిగా భక్తులు సామర్లకోటలో బాల త్రిపుర సుందరయ్య సమేత భీమేశ్వర స్వామి దర్శనాలకు తరలివచ్చారు. పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప కుటుంబ సమేతంగా భీమేశ్వర స్వామిని దర్శించారు. ఆలయ ఈవో బల్ల నీలకంఠం, చైర్మన్ కంటే జగదీష్ మోహన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చినరాజప్పకు ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు రాంబాబు శర్మ, వెంకన్న శర్మ, సత్యనారాయణమూర్తి సోమేశ్వర్ శర్మ, వినయ్ శర్మ తదితర పండితులు విశేష పూజలు, ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు వేద ఆశీస్సులు అందించారు. వేలాదిగా తరలి వచ్చిన భక్తులకు సూపర్డెంట్ ఈశ్వరరావు, అన్నదాన సూపర్వైజర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అన్నప్రసాదం అందించారు. ట్రస్ట్ బోర్డ్ సభ్యులు చీమల కొండ ప్రసాదరావు, గోల్టి సత్యనారాయణ, అరుణ వంశీ, పడాల వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## తుపాన్ నేపథ్యంలో ముందస్తు చర్యలు

### ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా



**ప్రత్తిపాడు (మనసులోమాట) అక్టోబరు 27:** తుపాన్ నేపథ్యంలో ముందస్తు చర్యలు తీసుకున్నట్టు ప్రతిపాడు నియోజకవర్గశాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా విలేకరులకు తెలిపారు. పునరావాస కేంద్రాల ఏర్పాటుచేసామన్నారు. తుఫాన్ ప్రభావం దృష్ట్యా ప్రతిపాడు నియోజకవర్గం వ్యాప్తంగా అధికారుల సహకారంతోవర్షాలు, ఈదురు గాలుల ప్రభావం వల్ల ఎలాంటి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తుఫాన్ తాకిడికి గురయ్యే ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన త్రాగునీరు, నిత్యావసర వస్తువులు, ఆహార పదార్థాలు అందించేందుకు ట్రాక్టర్లు, జనరేటర్లు సిద్ధంగా ఉంచినట్లు చెప్పారు. గ్రామాల్లో విద్యుత్అంతరాయం కలిగితే సంభాధితదికారులకువెంటనే తెలియచేయాలన్నారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో ఏర్పాటైన సౌకర్యాలు ఈ విధంగా ఏర్పాటుచేసిచర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే వివరించారు.

**ప్రత్తిపాడు మండలం:** 25 పునరావాస కేంద్రాలు, 14 జెసిబీలు, 19 ట్రాక్టర్లు, 12 జనరేటర్లు
**రౌతులపూడి మండలం:** 11 పునరావాస కేంద్రాలు, 8 జెసిబీలు, 5 ట్రాక్టర్లు, 8 జనరేటర్లు
**ఏలేశ్వరం మండలం:** 19 పునరావాస కేంద్రాలు, 6 జెసిబీలు, 10 ట్రాక్టర్లు, 8 జనరేటర్లు
**శంఖవరం మండలం:** 9 పునరావాస కేంద్రాలు, 5 జెసిబీలు, 14 ట్రాక్టర్లు, 8 జనరేటర్లు ఏర్పాటు చేశామన్నారు. ఏలేరు జలాశయం నుండి 4,500 టీఎంసీల నీటిని దిగువ ప్రాంతాలకు విడుదల చేసినప్పటికీ, ప్రజలు ఎలాంటి భయాందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు నీటి విడుదల ఏర్పాట్లు చేశామన్నారు , ఎలాంటి నష్టం జరగదని ప్రజలకు భరోసా ఇచ్చారు. పునరావాస కేంద్రాలు మరియు సౌకర్యాలను వినియోగించుకోవాలని, అవసరమైతే కంట్రోల్ రూమ్ లను సంప్రదించాలని ఎమ్మెల్యే వరుపులసత్య ప్రభ ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలకు మీడియా ద్వారా విజ్ఞప్తి చేశారు.

## మొంథా తుపాన్‌పై అధికారులు పర్యటన

### పునరావాస కేంద్రాలను సందర్శించిన రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు



**కాకినాడ (మనసులో మాట )అక్టోబర్ 27:** మొంథా తుపాన్ ప్రభావం నేపథ్యంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీతో కలిసి సోమవారం సందర్శించారు.ముందుగా వారు కాకినాడ రూరల్, కరప మండలంలో పగడాలపేట ఉప్పలంక ప్రాంతంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడ అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, వైద్య శిబిరం వంటి అంశాలపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. తదనంతరం పగడాలపేటలో పర్యటించి, పాకల్లో నివసిస్తున్న ప్రజలు తక్షణమే పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలని సూచించారు. తుఫాన్ ప్రభావం పూర్తిగా తగ్గేంతవరకు కేంద్రాల్లోనే ఉండాలని ప్రజలను రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తుఫాన్ సమయంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టామని, ప్రజల భద్రతకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు మీడియాకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, సీనియర్ నాయకులు తోట నవీన్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మొంథా తుపాన్ వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు....

**కపిలేశ్వరపురం (మనసులో మాట) అక్టోబర్ 27..** బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తీవ్ర తుఫాను ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ కోస్తా జిల్లాలు భారీ వర్షాల బారిన పడనున్నాయనీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర సబ్ ఆర్డినేటర్ కమిటీ చైర్మెన్, ఎమ్మెల్సీ, మండపేట నియోజకవర్గ వైసిపి ఇన్ ఛార్జ్ తోట త్రిమూర్తులు అన్నారు. నియోజకవర్గంలో సోమవారం మధ్యాహ్నం నుంచి ఇప్పటికే వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గంటకు 50-60 కి.మీ. వేగంతో గాలులు వీయనుండగా, 10-15 సెం.మీ. వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిందన్నారు. డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో వైసిపి క్యాడర్ సహాయక చర్యల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. అన్ని శాఖలు అలర్ట్‌లో ఉన్నాయన్నారు. వారి పనితీరును పరిశీలిస్తూ సహకరించండని సూచించారు. ముఖ్యంగా కపిలేశ్వరపురం, రాయవరం, మండపేట రూరల్, మండపేట టౌన్ ప్రాంత ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని కోరారు. విద్యుత్ స్తంభాలు, వైర్ల పట్ల మరింత జాగ్రత్త వహించాలని కోరారు. రైతులు పొలాల్లో చెట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రయాణాలు వాయిదా వేసుకోవాలన్నారు. కుటుంబ సభ్యుల్లో పిల్లలు, వృద్ధులను ఇంట్లోనే ఉంచాలని, ఎమర్జెన్సీ కాంటాక్ట్‌లు తహసీల్దార్, పోలీస్ స్టేషన్ నంబర్లు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. వ్యవసాయ రంగానికి ఇది తీవ్ర ప్రభావం చూపబోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.వరి పంట పై ప్రభావ తీవ్రత తగ్గే విధంగా రైతులు ప్రత్యామ్నాయ చర్యలు చేసుకావాలన్నారు. తుపాను ప్రభావం తగ్గి రైతులకు మంచి జరగాలని ఆశించారు.

## మొంథా తుపాను ప్రభావంతో కోనసీమ వ్యాప్తంగా వర్షం





**అమలాపురం( మనసులో మాట) అక్టోబరు 27 :** ముంథా తుఫాన్ ప్రభావం కోనసీమ వ్యాప్తంగా కనిపించింది. సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు సముద్ర తీర ప్రాంతం తో పాటు కోనసీమ జిల్లా అంతా వర్షం కురిసింది. దీంతో ప్రజలు ఇళ్ళకే పరిమితమయ్యారు. ఒకపక్క జిల్లా అధికారులతో పాటు మండలాధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. గ్రామాల్లో ఉన్న పూరి గుడిసెలు ,శిథిలావస్థలో ఉన్న ఇళ్లల్లో జీవనం సాగిస్తున్న కుటుంబ సభ్యులను రెవెన్యూ సిబ్బంది సురక్షిత ప్రాంతాలకు తరలించారు . కోనసీమ జిల్లాలో జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ జిల్లా ప్రత్యేకాధికారి విజయరామరాజు లు జిల్లాలో పలు మండలాల్లో పర్యటించి తుఫాన్ షెల్టర్ లను పరిశీలించి బాధితులను పరామర్శించారు. తుఫాను ప్రభావంతో అధికారులు అప్రమత్తంగా ఉండి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వారిని ఆదేశించారు. కోనసీమ జిల్లాలో అయినవిల్లి ,ముమ్మడివరం, కాట్రేనికోన, ఉప్పలగుప్తం, అల్లవరం, రాజోలు, సఖినేటిపల్లి, మలికిపురం మండలాల్లో తుఫాన్ బాధితులకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. వారికి భోజన సదుపాయం నివాసం ఏర్పాటు చేసి రెవెన్యూ అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారు. మంగళవారం సాయంత్రానికి కోనసీమ వ్యాప్తంగా ఈదురు గాలులు తో పాటు భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిక నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో అయితే తప్ప ఎవరు బహిరంగ ప్రదేశాల్లో, రోడ్లపై తిరగరాదని రెవెన్యూ అధికారులు ప్రజలను హెచ్చరించారు.

# పిఠాపురం చేరుకున్న కేంద్ర, రాష్ట్ర సహాయక బృందాలు





**పిఠాపురం (మనసులో మాట) అక్టోబరు 27:** భారత వాతావరణ శాఖ మొంథా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో సోమవారం ఉదయం నుండి పిఠాపురం నియోజకవర్గంలో అన్ని గ్రామాలలోనూ ఓ మోస్తారు వర్షం కురుస్తుంది, వాతావరణ శాఖ అంచనా మేరకు 28వ తేదీ మంగళవారం కాకినాడ సముద్ర తీర ప్రాంతంలో తుఫాను తీరం దాటునున్నట్లు సమాచారం, తుఫాను తీరం దాటే సమయంలో సముద్ర తీర ప్రాంతంలోను సాధారణ ప్రాంతాలలోనూ భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం ఉంటుందన్న హెచ్చరికల మేరకు అధికార యంత్రాంగం పలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు , అందులో భాగంగా జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్ ), రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన (దళం) బృందాలు సోమవారం పిఠాపురం చేరుకున్నాయి, ఎన్డిఆర్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ అవసరమైన వెంటనే బాధితులకు సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు, భారత వాతావరణ శాఖ హెచ్చరికలు మేరకు తుఫాన్ ముందస్తు చర్యలో భాగంగా ఎన్టీఆర్ ఎఫ్ బృందాలు ద్వారా తుఫాన్ బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు రెవెన్యూ పోలీస్ అధికారులు సహాయంతో పునరావాస కేంద్రాలకు చేరుస్తున్నారు, పిఠాపురం నియోజవర్గం కొత్తపల్లి మండలంలో పలు గ్రామాలు సముద్ర కోతకు గురయ్యే ప్రమాదం ఉన్నందున అదనపు బలగాలంతా అక్కడ అప్రమత్తమై అక్కడ నివాసం ఉంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు, పునరాస పునరావాస కేంద్రాలకు తరలించే పనిలో నిమగ్నమయ్యారు. ప్రజలెవరు భయభ్రాంతులకు గురికాకుండా ఉండాలని పునరావస కేంద్రాలకు స్వచ్ఛందంగా తరలిరావాలని అధికారులు పిలుపునిచ్చారు.






### రూ.1.95 కోట్లతో నగరంలో

# ఐదు పార్కులు అభివృద్ధి

- ప్రజలు కోరిన చోట పార్కులు అభివృద్ధి
- ఇప్పటికే 30 పార్కుల సుందరికీరణ జరుగుతోంది
- తమ ప్రాంతాల్లోని పార్కులను కూడా అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు
- సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్





**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 27:** ప్రజలు కోరిన చోట ఆయా పార్కులను అభివృద్ధి చేస్తున్నామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. కంబాల చెరువు పార్కు అభివృద్ధి, సుందరికీకరణ చేశామని చెప్పి నగర ప్రజలందరినీ కంబాల చెరువు పార్కుకు రమ్మనడం సరైన విధానం కాదని, అందుకే నగరంలో ప్రజలు కోరిన చోట పార్కులను అభివృద్ధి చేసి సుందర నందనవనంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామన్నారు. స్థానిక 10వ డివిజన్ మోరంపూడి కాలనీలో సుమారు రూ. 15 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసిన పార్కును జనసేన పార్టీ రాజమండ్రి ఇన్‌ఛార్జ్ అత్తి సత్యనారాయణతో కలిసి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ సుమారు రూ. కోటీ, 95 లక్షలతో నగరంలో ఫేజ్ -1లో ఐదు పార్కులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. నగరంలో ఏ అభివృద్ధి అయినా టీడీపీ పాలనలోనే జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఆరోగ్యకరమైన రాజమహేంద్రవరం కోసం కృషి చేస్తున్నామన్నారు. దానిలో భాగంగానే పార్కులను అభివృద్ధి చేస్తున్నామన్నారు.

ఆయా ప్రాంతాల ప్రజల కోరిక మేరకు ఇప్పటికే నగరంలోని 30 పార్కులను దశల వారీగా అభివృద్ధి చేస్తున్నామని, మరి కొన్ని ప్రాంతాల్లో కూడా పార్కులను అభివృద్ధి సుందరికీకరణ చేయాలని స్థానిక ప్రజలు అడుగుతున్నారని, వారి అభ్యర్థన మేరకు వాటిని అభివృద్ధి చేయనున్నట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ప్రజలు వచ్చి ఆహ్లాదకరంగా గడిపేలా పార్కుల్లో సౌకర్యాలు సమకూర్చుతున్నామని, దాని ద్వారా ప్రజలకు ప్రశాంతత, అలాగే పార్కుల్లో ఏర్పాటు చేసిన జిమ్ ద్వారా వ్యాయామం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా నగర ప్రజలు ఏది కోరితే అది చేస్తామని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పాలకులు నగరంలోని రోడ్లు, అభివృద్ధి చేయలేదని మండిపడ్డారు. వారికి కావల్సిన గుత్తేదారులకు పనులు అప్పజెప్పి అరకొరగా పనులు చేసి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. తాము అలా కాకుండా ఒక్క రూపాయి కూడా వృధా కాకుండా ప్రజలకు ఏం కావాలో వారి ఆలోచనల మేరకే అభివృద్ధి పనులు, పార్కుల అభివృద్ధి, సుందరికీకరణ చేస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయా డివిజన్ల కమిటీ సభ్యులు, నగర పాలక సంస్థ అధికారులు తదితరులు ఎమ్మెల్యే వాసు వెంట ఉన్నారు.

# దొంగలు బాబోయ్ దొంగలు

### వరుస చోరీలతో ప్రజలు బేంబేలు - అప్రమత్తం గా ఉండాలంటున్న పోలీసులు

**ముమ్మిడివరం (మనసులో మాట) అక్టోబరు 27:** చీకటిపడితే చాలు ఇంటి తలుపులు భద్రంగా వేసుకున్నా దొంగల భయంతో ప్ర జలు ఆందోళన చెందుతున్నారు. దాడులు చేసి కొందరు, భయపెట్టి మరికొందరు దొంగలు దొరికినకాడికి దోచుకుపోతూ బెంబేలెత్తిస్తున్నారు. తాళం వేసిన ఇళ్లతో పాటు ఒంటరిగా ఉన్న మహిళలు, వృద్ధుల ఇళ్లపై తెగబడుతూ చోరీలకు పాల్పడుతున్నారు. డా. బీ. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నెల రోజుల వ్యవధిలో జరిగిన పలు చోరీ సంఘటనలు భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి.

**భయాందోళనలో వృద్ధులు:**

ఇటీవల దొంగల ప్రస్తావన వస్తుండటంతో ఒంటరిగా ఉంటున్న వృద్ధులు భయాందోళన చెందుతున్నారు. దొంగలు డబ్బు, ఆభరణాలు అపహరించడంతో పాటు దాడులు చేయడంతో భయపడుతున్నారు. ము ఖ్యంగా దొంగలు బంగారు ఆభరణాలను దోచుకుంటున్నారు. ఇటీవల బంగారం ధరలు ఆకాశాన్నంటడంతో దొంగలు వీటిపై దృష్టి సారించారు.

**పోలీసుల హెచ్చరికలు:**

జిల్లాలో మధ్యప్రదేశ్, రాజస్థాన్‌కు ఆరుగురు అంతర్జాతీయ దొంగల ముఠా సంచరిస్తున్నట్టు సమాచారం ఉందని పోలీసులు ప్రజలను



అప్రమత్తం చేస్తున్నారు. ఈ నెలలో సదరు గ్యాంగ్ నెల్లూరు జిల్లా కావలి, కాకినాడ జిల్లా పత్తిపాడు, తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాలలో చోరీలకు తెగబడ్డారని చెబుతున్నారు. వీరంతా తక్కువ అద్దె ఉన్న లాడ్జీల్లో తలదాచుకుంటూ పగలు రెక్కీ నిర్వహించి రాత్రిళ్లు నేరాలకు పాల్పడుతున్నారని, అనుమానాస్పదంగా వ్యవహరించే వారి సమాచారాన్ని 112కి ఫోన్ చేసి తెలియజేయాలని పోలీసులు కోరుతున్నారు. అలాగే ఎస్‌హెచ్ఓల ఫోన్ నంబర్ల సమాచారాన్ని ఇస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రస్తుత పరిస్థితుల్లో పోలీసు అధికారులు రాత్రిళ్లు ప్రత్యేక నిఘా పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

అయినవిల్లి మండలం క్రాప గ్రామం లో ఈనెల 26న రాత్రి పైబోడి వెంకన్న ఇంట్లో కి గోడ దూకి దొంగ తనం కి ప్రయత్నం చేయడం తో ఇంటి యజమాని కేకలు వేయడం తో స్థానికులు రావడం తో దొంగ పరారయ్యాడని తెలిపారు. అదే రోజు కనక దుర్గ ఆలయం లో కూడా చోరి కి ప్రయత్నం చేసాడని వారు తెలిపారు. క్రాప శంకరాయి గూడెం అమ్మవారు ఆలయం లో మంగళ సూత్రాలు చోరికి గురయ్యాయి. వారం రోజులు క్రితం ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలో సూరయ్య చెరువు లో కనక మహాలక్ష్మి అమ్మవారు మంగళ సూత్రాలు కూడా చోరి కి గురైనట్టు పోలీసులకి పిర్యాదు చేశారు.నెల రోజులు క్రితం రావులపాలెం గ్రామం లో దొంగలను చూసి భయపడిన వృద్ధురాలు తననేమీ చేయవద్దని ఇంట్లో దాచుకున్నవి, ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలు సైతం స్వయంగా ఇవ్వాల్సిన పరిస్థితి దాపురించింది. ఇప్పటికైనా పోలీసులు వీటిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు



## పునరావాస కేంద్రాలను పరిశీలించిన ఆర్డీఓ

**రామచంద్రపురం (మనసులో మాట) అక్టోబర్ 27 :** రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన తుఫాను పునరావస కేంద్రాలను ఆర్డిఓ డి అఖిల సోమవారం పరిశీలించారు.అధికారి, రామచంద్రపురం మండలం లో మాలపాడు ఎం.పి.పి స్కూల్, వెంకటాయపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్, కే.గంగవరం మండలం లో గంగవరం, కోటిపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ కే గంగవరం, కోటిపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన పునరావాసకేంద్రం లను తనిఖీ చేసి అక్కడ ప్రజలకు కావాల్సిన ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా పూరి గుడిసెల్లో నివసిస్తున్న వారు సురక్షిత ప్రాంతములకు లేదా ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించే విధంగా అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రామచంద్రపురం ఆర్డీవో కార్యాలయంలో డివిజనల్ స్థాయి అధికారులతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసామన్నారు. డివిజన్ పరిధిలో రామచంద్రపురం, కే.గంగవరం, మండపేట, కపిలేశ్వరపురం, రాయవరం మండలాల మండపేట, రామచంద్రపురం మున్సిపాలిటీలలో తుఫాను కారణంగా ఎటువంటి సమస్యలు మీ దృష్టికి వచ్చినా డివిజనల్ స్థాయి కంట్రోల్ రూమ్ లేదా మండలస్థాయి కంట్రోల్ రూమ్ కు ప్రజలు వెంటనే సంప్రదించాలని కోరారు. డివిజన్ కంట్రోల్ రూమ్ దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే మండల స్థాయి సంబందిత అధికారులకు తెలియజేసి పరిష్కరించే విధము గా చర్యలు తీసుకుంటామన్నారు.

కంట్రోల్ రూమ్ నంబర్లు ఇవే
రెవిన్యూ డివిజనల్ కార్యాలయము, రామచంద్రపురం 08857-245166
తహశీల్దారు, రామచంద్రపురం 9849386738
తహశీల్దారు కే.గంగవరం 9030422739
తహశీల్దారు,మండపేట7989997185
తహశీల్దారు, కపిలేశ్వరపురం 9381145177
తహశీల్దారు, రాయవరం 9618006344.

తుఫాన్ హెచ్చరికలు నేపథ్యంలో రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు గ్రామ, మండల మరియు డివిజన్ స్థాయి అధికారులు ఇచ్చే సూచనలను పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పసిపిల్లలు ఉన్నవారు, శిథిలావస్థ భవనంలో నివసిస్తున్న వారు, పూరి గుడిసెలు, లోతట్టు ప్రాంతాలో నివసిస్తున్న వారు ముందుగా సురక్షిత ప్రాంతములకు లేదా ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రములకు వెంటనే వెళ్ళవలసిందిగా కోరారు.ఇతర ప్రజలు అందరూ బహిరంగ ప్రదేసములలోను, విద్యుత్ స్థంబాలు వద్ద, వృక్షాలు క్రింద, నీటి ప్రవాహాలకు దూరంగా ఉంటూ సురక్షిత ప్రాంతాలలో (ఇళ్ళలో) ఉండలన్నారు. రాబోవు మూడు రోజులు అప్రమత్తం గా ఉంటూ అత్యవసర సహాయం కొరకు పైన తెలిపిన కంట్రోల్ రూమ్ నంబర్లను లేదా మీ గ్రామ పరిధిలో గల గ్రామ సచివాలయం నందు సిబ్బందిని సంప్రదించాలన్నారు.

## మొంథాను ఎదుర్కొనేందుకు సర్వం సన్నద్ధం

- తాళ్లరేవులో 22 పునరావాస కేంద్రాలు ఏర్పాటు
- తుపాను విధుల్లో నిర్లక్ష్యం తగదు




**తాళ్లరేవు(మనసులో మాట), అక్టోబరు 27:** తీవ్రమైన మొంథా తుఫాను కాకినాడ తీరంవైపుకు దూసుకువస్తున్న నేపథ్యంలో దానిని ఎదుర్కొనేందుకు అధికార యంత్రాగాన్ని అప్రమత్తం చేసినట్లు జిల్లా తుఫాను ప్రత్యేక అధికారులు అడపా వెంకటలక్ష్మి, భారతిలు తెలిపారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశపు హాలులో తహసీల్దార్ పితాని త్రినాధరావు అధ్యక్షతన మండల స్థాయి అధికారుల సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా తుఫాను సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు చేపట్టవలసిన చర్యలపై క్షేత్రస్థాయి సిబ్బందికి అవగాహన కల్పించారు. ప్రత్యేకాధికారులు, భారతి, వెంకటలక్ష్మిలు మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూము ఏర్పాటు చేయడంతోపాటు, మండలంలో 22 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు. లోతట్టు ప్రాంతాలనుంచి ప్రజలను పునావాస కేంద్రాలకు తరలించడం జరుగుతుందన్నారు. పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణలో తుపాను బాధితులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా విద్యుత్ సౌకర్యం, తాగునీరు సరఫరాతోపాటు ఉదయం అల్పాహారం, మద్యాహ్నం, రాత్రి భోజన సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తుపాను ప్రభావిత గ్రామాల ప్రజలు, శిథిలస్థితికి చేరిన గృహాల్లో నివసించేవారు తప్పనిసరిగా సమీపంలోని పునరావాస కేంద్రాలకు తరలిరావాలని సూచించారు. తుఫాను విధుల్లో నిర్లక్ష్యం తగదని, సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలియజేయాలని తహసీల్దార్ త్రినాధరావు ఆదేశించారు. ఈ సమావేశంలో వికాస పీడీ కె. అచ్చారావు, ఎంపీడీఓ లక్ష్మణరావు కోరంగి ఎస్ఐ పి.సత్యన్నారాయణ, డిప్యూటీ తహసీల్దార్ టి.సూరిబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## తుపాను నేపథ్యంలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు



**పిఠాపురం, (మనసులో మాట) అక్టోబరు 27..** మొంథా తుఫాన్ నేపథ్యంలో భాగంగా సోమవారం పిఠాపురం మండలంలోని మాధవపురం, రాపర్తి, భోగాపురం గోకివాడ గ్రామాలలో పిఠాపురం సహాయ వ్యవసాయ సంచాలకురాలు స్వాతి మరియు మండల వ్యవసాయ అధికారి వారు శ్రీ వైవి గంగాధర్ గారు పర్యటించారు. గ్రామాలలోని రైతులకు తుఫాను హెచ్చరికల లో భాగంగా వ్యవసాయ శాఖ అధికారులు పలు సూచనలు చేశారు. పొలాలలో మురుగు కాలువలు ఏర్పాటు చేసి నీటిని వెంటనే తీసివేయవలెను. నీటిని తొలగించిన తర్వాత ఎకరానికి ప్రొపికోనాజోల్ 25 200ఎంల్ లేదా హెక్సునజోల్ 5 400 ఎంల్ పిచికారి చేసుకోవాలన్నారు. ఫలితంగా గింజ రంగు మారకుండా పుడ తెగులు మాని పండు తెగులు రాకుండా నివారించుకోవచ్చును. పంట పడిపోయిన చోట్ల నిలబెట్టి కట్టవలెనని గింజ రంగు మారకుండా ఐదు శాతం ఉప్పు ద్రావణమును పిచికారి చేసుకోవాలన్నారు, మరియు ఆలస్యంగా నాటిన వరి పొలాల్లో దుబ్బు దశలో ఉన్న పొలాలలో నీరు తీసివేసిన తర్వాత ఎకరాకు యూరియా 20 కేజీలు పొటాష్ 20 కేజీలు వేసుకునవలసినదిగా తెలియజేశారు. ఈ పర్యటనలో భాగంగా గ్రామ వ్యవసాయ అధికారులు మరియు వ్యవసాయ విస్తరణ అధికారి మరియు రైతులు పాల్గొనినారు.

# ఆ తుపాను పేరు వింటేనే హడల్!

- 1996 కోనసీమ తుపాను
- ఇప్పటికీ అది భయంకరమైన పీడ కలే
- 'అమలాపురం' మరిచిపోలేని అతి పెద్ద విపత్తు అదే
- కోస్తాలో అపార నష్టం
- 215 కిలోమీటర్ల వేగంతో చెలరేగిపోయిన వాయుదేవుడు
- కోనసీమ ప్రాంతంలో 1077 మంది మృత్యువాత, మరో 925 మంది గల్లంతు
- పచ్చని పంట పొలాలు, కొబ్బరి తోటలు, తీవ్రంగా దెబ్బతిన్న లక్షలాది గృహాలు..






**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 27:** ఇప్పటిలా రెండున్నర దశాబ్దాల క్రితం సామాజిక మాధ్యమాలు లేవు. సాంకేతిక విప్లవం లేదు. కేవలం రేడియో, పేపర్ల ద్వారానే సమాచారం తెలిసేది. ఇప్పుడైతే ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుని ప్రభుత్వ యంత్రాంగం అందుకు తగ్గ ఏర్పాట్లు, సహాయక చర్యలు చేపడుతోంది. నాలుగైదు రోజుల ముందు నుంచే 'మొంథా' తుపాను హెచ్చరికలు అన్ని సామాజిక మాధ్యమాలలో, పేపర్లలో విస్తృతంగా ప్రసారం వస్తుండటంతో ప్రభుత్వ యంత్రాంగం, ప్రజలు అప్రమత్తమయ్యారు. ఈ పరిస్థితి 1996 నాటికి లేదు. అందువల్లే కోనసీమ తుపానుకు వేలాదిమంది మృత్యువాత పడ్డారు. సుమారు 602 మిలియన్ డాలర్ల నష్టం జరిగింది. ఈ తుపాను కారణంగా 1077 మంది మరణించారు. 2,41,802 హెక్టార్లు (5,97,510 ఎకరాలు) పంటలు నాశనమయ్యాయి. 2.33 లక్షల కుటుంబాలు నిరాశ్రయులయ్యారు. దాదాపు 2,27,000 హెక్టార్ల చేతికొచ్చిన వరి పంట నాశనమైంది. 40 వేలకు పైనే గృహాలు నేలమట్టం అయ్యాయి.

'తుపాను' అనగానే ప్రశాంతమైన కోనసీమ వణుకుతుంది. ఆ ప్రాంత వాసులు ఒక్కసారిగా కలవరపాటుకు గురవుతారు. 1996 నవంబరు మొదటి వారంలో జడలు విప్పి కరాళ నృత్యంతో వికటాట్టహాసం చేసిన ఆనాటి పెను తుపాను మిగిల్చిన విషాదం..కోనసీమ వాసుల హృదయాల నుంచి ఇంకా చెరిగిపోలేదు. ఆ నాటి పెను తుపాను ఇంకా ఒక పీడ కలగానే మిగిలిపోయింది. అంతటి భయంకరమైన తుపాను మరెప్పుడూ చూడలేదని చెబుతారు. 1996 తరువాత ఎన్నో తుపాన్లు వచ్చినా..ఆ పెను తుపాను కు మించినవేమీ కాదంటారు కోనసీమ వాసులు. సుమారు 215 కిలోమీటర్ల వేగంతో ప్రచండ గాలులకు ఇళ్ళ పై కప్పులు ఎగిరిపోయాయి. గోడలు కూలిపోయాయి. కిటికీల అద్దాలు వాటంతట అవే పగిలిపోయాయి. విద్యుత్ సరఫరాకు, తాగునీటి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది చాలామంది ప్రజలు చీకటిలోనే ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పునరావాస కేంద్రాలకు పరుగులు తీశారు. కోనసీమ ప్రాంతం చాలా రోజుల పాటు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. పచ్చని కోనసీమ అందవిహీనంగా, ఎడారిగా మారిపోయింది.

1996 అక్టోబరు చివర్లో పసిఫిక్ మహా సముద్రంలో ఏర్పడిన అల్పపీడ నం అండమాన్ నికోబార్ దీవుల మీదుగా పయనం సాగించి తుపానుగా మారి బంగాళాఖాతంలో ప్రవేశించింది. 1996 నవంబరు 6న తుపాను తీవ్రత పెరిగి హరికేన్ గా మారిన తుపాను ఏపీలో కాకినాడ-యానాం మధ్య తీరం దాటింది. ఆ రోజు రాత్రి వాతావరణం ప్రశాంతంగా ఉంది. రేడియోలో తుపాను హెచ్చరికలు వస్తున్నాయి. చిన్నగా చినుకులు ఆరంభం అయ్యాయి. రాత్రి 11 గంటల సమయంలో కోనసీమలోని ఐ పోలవరం ప్రాంతంలో తుపాను తీరాన్ని తాకింది. భారత వాతావరణ శాఖ అంచనా ప్రకారం గంటకు 145 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి. కానీ జాయింట్ టైఫూన్ వార్నింగ్ సెంటర్ ప్రకారం గంటకు 215 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి. ముందస్తు చర్యలలో భాగంగా అధికార యంత్రాంగం సుమారు 2.25 లక్షల కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అయినా భారీగానే ఆస్తి, ప్రాణ నష్టం జరిగింది. మొత్తం నష్టంలో 70 శాతం తూర్పు గోదావరి జిల్లాలోనే. ముందస్తు హెచ్చరికలు అందకపోవడంతో మత్స్యకారులు తగు జాగ్రత్త చర్యలు తీసుకోలేదు. కాకినాడ సమీపంలోని భైరవపద, బలుసులతిప్ప గ్రామాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. దాదాపు 90 శాతం పడవలు దెబ్బతిన్నాయి. మత్స్యకారులు చాలామంది సముద్రంలో కొట్టుకుపోయారు. అమలాపురంలో భారీ వర్షపాతం 390 ఎంఎం నమోదైంది. అలాగే తూర్పు గోదావరి జిల్లా కోనసీమ ప్రాంతంలో గల అయినవిల్లి, ఉప్పలగుప్తం, కాట్రేనికోన, ఐ పోలవరం, అల్లవరం మండలాల్లో తీవ్ర నష్టం నెలకొంది. కోనసీమ ప్రాంతంలో సుమారు 1,077 మంది ప్రాణాలు కోల్పోగా, 925 మంది గల్లంతయ్యారు. దాదాపు 6.47 లక్షల గృహాలు పాక్షికంగా లేదా పూర్తిగా ధ్వంసమయ్యాయి. కొబ్బరి చెట్లు వేల ఎకరాల్లో నేల మట్టమయ్యాయి. 4 లక్షల హెక్టార్లకు పైగా వరి పొలాలు, 2.2 కోట్ల కొబ్బరి చెట్లు నేలకూలాయి. అరటి తోటలకు భారీ నష్టం వాటిల్లింది. ఇక మండపేటలో కరెంటు స్తంభాలు నేలకొరిగాయి. హోరు గాలికి..వర్షం కారణంగా రేకుల షెడ్లు ఎగిరిపోయాయి. ఇప్పుడైతే తక్కువగా ఉన్నాయి కానీ..అప్పుడు ఎక్కువగా పెంకుటిల్లు, తాటాకు ఇళ్ళే ఉండేవి. అన్ని వార్డులలో పెంకు ఇళ్ళు పై కప్పులు ఎగిరి పోయాయి. చిమ్మ చీకటి, భారీ వర్షం, విపరీతమైన గాలి. భయంతో ప్రజలు ప్రాణాలరచేతిలో పెట్టుకుని సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీశారు. ఉదయం చూస్తామో లేదో తెలియక బిక్కుమంటూ ఆ రాత్రి అంధకారంలో గడిపారు. భారీ చెట్లు సైతం కూలిపోయాయి. తెల్లారింది. అందరూ రోడ్డు పైకి వచ్చారు. జరిగిన బీభత్సం చూస్తే కన్నీళ్ళే మిగిలాయి. ఇళ్ళ పై కప్పులు ఎగిరిపోవడంతో ఇళ్ళలోని సామాన్లన్నీ తడిసి నామరూపాలు లేకుండా తయారయ్యాయి. నష్టం అంతా ఇంతా కాదు. కొన్ని కుటుంబాలైతే కోలుకోలేని పరిస్థితి. ప్రతీ వీధిలో విద్యుత్తు స్తంభాలు పడిపోయాయి. అప్పుడు కేబుల్ నెట్ వర్క్ ఉండేది. వైర్లు తెగి కిందపడిపోయాయి. ఈ ప్రాంతంలో ఇంతటి బీభత్సం తాము ఎపుడు చూడలేదని అప్పటి ప్రత్యక్ష సాక్షులైన సీనియర్ సిటిజన్స్ చెప్పారు. కాగా ఇప్పుడున్నంత సామాజిక మాధ్యమాలు అపుడు లేవు. పేపర్ వార్తలే ఉండేవి. ఈ నేపథ్యంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నవంబరు 7న హెలికాప్టర్ లో హుటాహుటిన అమలాపురం, ముమ్మిడివరం లో పర్యటించి తిరిగి వెళుతూ మండపేట ఏడిద రోడ్డులోని ప్రస్తుత ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు కు చెందిన కళ్యాణి రైస్ మిల్లులో దిగారు. అప్పటి కలెక్టర్ సతీష్ చంద్ర ఆయనతో ఉన్నారు. మెటాడోర్ వ్యాన్ లో ఎక్కి చంద్రబాబు మండపేటలో పలు ప్రాంతాల్లో పర్యటించారు. నష్టం అంచనా వేశారు. అప్పటి ఎమ్మెల్యే దివంగత వీవీఎస్ఎస్ చౌదరి సీఎం చంద్రబాబుకు నష్టం వివరాలను తెలిపారు. ఆకస్మికంగా ముఖ్యమంత్రి వీధుల్లో తిరగడం అప్పట్లో పెద్ద సంచలనం. తక్షణ సహాయం గా ప్రతి ఇంటికీ 25 కేజీలు బియ్యం, 2 లీటర్లు కిరోసిన్ ఉచితంగా పంపిణీ చేశారు. ఆ తర్వాత విద్యుత్తు పునరుద్ధరణకు వారం రోజులు పట్టింది. ఆ వారం రోజులూ జన జీవనం పూర్తిగా స్తంభించింది. ఇళ్ళ మరమ్మత్తుల పనులలో ప్రజలు గడిపారు. అనంతరం దాదాపు చాలా మంది ప్రభుత్వ గృహ నిర్మాణ రుణం తో పక్కా ఇళ్ళు నిర్మించుకున్నారు. అలా 1996 తుపాను చరిత్రలో నిలిచింది. కోనసీమకు మాత్రం ఇదే అతి పెద్ద తుపానుగా చరిత్ర చెబుతుంది. తుపాను అనంతరం కోనసీమ ఎడారిగా మారిపోయింది. తినడానికి తిండి కూడా లేక ప్రజలు అల్లాడిపోయారు.అప్పటి ప్రభుత్వం, రెడ్ క్రాస్, ప్రపంచ బ్యాంకు ఇతర స్వచ్ఛంద సంస్థలు ఆదుకోవడంతో దశాబ్దంన్నర కాలం తరువాత కోనసీమ కోలుకోగలిగింది. ఆ తరువాత చాలా తుపానులు వచ్చినా..1996 స్థాయిలో నష్టాన్ని కలిగించలేదు. అటువంటి విలయతాండావాన్ని చూడకూడదనే ప్రతీ ఒక్కరూ భగవంతుడిని కోరుకుంటున్నారు.



## మొంథా తుపాను పట్ల జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

- తుపాన్ కాకినాడ పరిసరాల్లో తీరం తాకే అవకాశం ఉంది
- ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం తెలియజేస్తూ అప్రమత్తం చేయండి.
- ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టు రైతులకి ముందస్తు సమాచారం ఇవ్వండి
- తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో కాకినాడ జిల్లా కలెక్టర్ కు దిశానిర్దేశం చేసిన
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**కాకినాడ( మనసులో మాట) అక్టోబర్ 27:** బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుపాను కాకినాడ పరిసరాల్లో తీరాన్ని తాకే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఎలాంటి పరిస్థితుల నైనా ఎదుర్కొనేందుకు యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలని తెలిపారు. శనివారం కాకినాడ జిల్లా కలెక్టర్ తో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కాకినాడ జిల్లాలో సముద్ర తీరం ఉన్న తుని, పిఠాపురం, కాకినాడ రూరల్, కాకినాడ అర్బన్ నియోజక వర్గాలతో పాటు తాళ్ళరేవు మండలం పైనా తుపాన్ ప్రభావం ఎక్కువగా ఉండబోతుందని వాతావరణ శాఖ అంచనా వేసిందన్నారు . ఈ విషయంపై చర్చించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ తుపాను పై ప్రజలను అప్రమత్తం చేయండన్నారు. జిల్లా వ్యాప్తంగా తీరం వెంబడి ఉన్న గ్రామాల ప్రజలను సురక్షితంగా ఉంచేందుకు తగిన చర్యలు తీసుకోండని సూచించారు. తుపాను షెల్టర్లలో ఆహారం, ఔషధాలు, పాలు లాంటివన్నీ సమకూర్చి ఉంచలన్నారు. వాతావరణ శాఖ హెచ్చరికలకు అనుగుణంగా అన్ని విభాగాలను సిద్ధం చేయాలని సూచించారు. రెవెన్యూ, వ్యవసాయ, నీటిపారుదల, పోలీస్, అగ్నిమాపక శాఖలతోపాటు డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలను సిద్ధంగా ఉంచుకోవాలని వివరించారు. ఉప్పాడ సమీపంలో తీరం కోతకు గురయ్యే ప్రమాదం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు . మత్స్యకారులను అప్రమత్తం చేయండి అని ఆయన స్పష్టం చేశారు.ఏలేరు రిజర్వాయర్ పరిస్థితిపైకూడా ఉప ముఖ్యమంత్రి పవన్ ఆరా తీశారు. రిజర్వాయర్ పూర్తి సామర్థ్యానికి చేరువగా నీటి నిల్వలు పెరుగుతున్నాయని, నీటిని వదిలేటప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తామని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ తెలిపారు. వరద ముంపు పరిస్థితి వస్తే నీటిపారుదల శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని, పిఠాపురం, పెద్దాపురం నియోజక వర్గాల రైతులు, ప్రజలకి సమాచారం ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించారు.

మొంథా తుపాను ప్రభావం కాకినాడ జిల్లాపై ఉంటుందని తెలిసిన క్రమంలో కాకినాడ వెళ్ళేందుకు ఉప ముఖ్యమంత్రి సిద్ధం కాగా, ఈ పరిస్థితుల్లో వద్దని సహాయక చర్యల సన్నద్ధతలో యంత్రాంగం నిమగ్నమై ఉంటుందని, ఇప్పుడు జిల్లా పర్యటన వద్దని జిల్లా కలెక్టర్ షణ్ముఖన్ సగిలి సున్నితంగా సూచించారు.

## వారు రాకపోతే.. శిక్ష ఉద్యోగులకా?!



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 27:** గోదావరి జిల్లాలలో ఇటువంటి ప్రమాదకరమైన ఇళ్లల్లో నివసించే వారిని తుఫాను పునరావాస కేంద్రాలకు తరలించడానికి ఉద్యోగులు చాలా కష్ట పడాల్సి వస్తుంది. వాళ్లు బయటకు రావటం లేదు. వారికేమైనా అయితే సంబంధిత గ్రామ అధికారులే బాధ్యత వహించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు ఇచ్చారు. ఇదెక్కడి గొడవరా నాయనా..ఇల్లు వదిలి వారు రాకపోతే శిక్ష తమకేంటని పాపం గ్రామాధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెబుతున్నాం..బ్రతిమలాడుతున్నాం..తుపాను తీవ్ర స్థాయిని వివరిస్తున్నాం..ఎన్ని చెప్పినా వినడం లేదంటున్నారు. కష్టమైనా నష్టమైనా ఈ గూడు వదిలి వచ్చేది లేదని తెగేసి చెబుతుంటే మేమేమి చేసేదని తల పట్టుకుంటున్నారు గ్రామ అధికారులు.

## ముందస్తు చర్యలు చేపట్టాలి




**నిడదవోలు (మనసులో మాట) అక్టోబర్ 27 :** "మొంథా"తుఫాన్ ప్రభావం దృష్ట్యా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని నిడదవోలు తహశీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ప్రజల భద్రతను ప్రాధాన్యంగా తీసుకుని, అధికారులు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తాగునీటి సరఫరా, విద్యుత్, రవాణా, వైద్య సేవలు వంటి అత్యవసర సేవలకు ఎటువంటి అంతరాయం కలగకుండా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు సమయానుకూలంగా చేపట్టాలని, అవసరమైతే నిత్యావసర సరఫరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం "మొంథా" తుఫాన్‌ను ఎదుర్కొనేందుకు అన్ని విధాలా సిద్ధంగా ఉందని, ప్రజలు భయపడకుండా అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు.

## అప్రమత్తంగా ఉండండి
### బిక్కవోలు ఎస్ఐ రవిచంద్ర



**అనపర్తి (మనసులో మాట) అక్టోబరు 27:** అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు ఎస్సై రవిచంద్ర ప్రకటన విడుదల చేస్తూ మొంథా తుఫాన్ ప్రభావంతో రెండు మూడు రోజుల పాటు గాలులు, వర్షాలు తీవ్రంగా ఉన్న కారణంగా, బిక్కవోలు మండల ప్రజలందరూ కింది జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి. అత్యవసరం తప్ప బయటకు వెళ్లవద్దు. విద్యుత్ తీగలు, చెట్లు, స్తంభాల దగ్గరికి వెళ్లకండి. మీ పశువులను సురక్షిత ప్రదేశాలకు తరలించండి. చెరువులు, వాగులు, నదులు దగ్గరికి వెళ్లరాదు. ఇంటి తలుపులు, కిటికీలు బలంగా మూసి ఉంచండి. తినడానికి కావలసిన నీరు, ఆహారం సిద్ధంగా ఉంచుకోండి. గ్రామ సచివాలయం, వీఆర్ఓ, పోలీసు విభాగం సూచనలు తప్పనిసరిగా పాటించండి. ఏదైనా ప్రమాదం లేదా విద్యుత్ లైన్ తెగడం గమనిస్తే వెంటనే సమాచారం ఇవ్వండి.ముంతా తుఫాన్ సమయంలో జాగ్రత్తగా ఉండండి, మీ భద్రత మీ చేతుల్లోనే ఉంది. ఇది బిక్కవోలు మండల అధికారుల సూచన.

## తుపాను పేరుతో జిల్లాలో ఏ ఒక్క ప్రాణ నష్టం జరగకూడదు..
### - జిల్లా కలెక్టర్ షణ్మోహన్ -



**పిఠాపురం (మనసులో మాట), అక్టోబరు 27:** మొంథా తుపాను కారణంగా జిల్లాలో ఏ ఒక్క ప్రాణ నష్టమూ జరగరాదని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జిల్లా తుపాను ప్రత్యేక అధికారి , పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి కృష్ణ తేజ , కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ తో కలిసి యూ కొత్తపల్లి మండలంలో పర్యటించారు. మండలంలోని సముద్ర తీరాన్ని పరిశీలించారు. యూ కొత్తపల్లిలోని లోతట్టు పల్లపు ప్రాంతాలను పరిశీలించి అక్కడ ఉన్న ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తుపాను సమయంలో లోతట్టు ప్రాంతాలే కాకుండా అన్ని చోట్ల భారీ వర్షాలు కురిసి ఈదురు గాలులతో బీభత్సం సృష్టిస్తాయన్నారు. ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఏ ఒక్క ప్రాణ నష్టము జరగకుండా అధికారులందరూ బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. రెవెన్యూ, పంచాయతీ, పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అధికారులు, సిబ్బందీ అందరూ కూడా వారి వారి ప్రధాన కార్య స్థానాల్లో అందుబాటులో ఉండాల న్నారు. తుపాను పరిస్థి తులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అందు కు తగ్గట్టుగా తగిన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ముఖ్యంగా మంచి నీరు ఎక్కడా కూడా కలుషితం కాకుండా చూడాలని, అవసరమైతే ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని సూచించారు. గ్రామాల్లో పూరి గుడిసెలలో నివసిస్తున్న ప్రజలను తక్షణమే పునరావాస కేంద్రానికి చేర్చాలన్నారు. ఏ ఒక్కరినీ కూడా వదిలిపెట్టరాదని అందరినీ తరలించాలని, ఎటువంటి పరిస్థితుల్లోనూ ఏ ఒక్క ప్రాణ నష్టం కూడా జరగరాదని స్పష్టం చేశారు. ఎక్కడైనా రహదారి మార్గాల్లో చెట్లు గాని, విద్యుత్తు స్తంభాలు గాని పడిపోతే రాకపోకలకు అంతరాయం కలగకుండా వెంటనే వాటిని తొలగించే ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్తు సౌకర్యాన్ని కూడా వెంటనే పునరుద్ధ రించాలన్నారు. ఇందు కోసం అవసరమైన విద్యుత్తు రంపాలను, క్రేన్లను తదితర యంత్ర పరికరాలను అందుబాటులో ఉంచామన్నారు. గర్భవతులు, వృద్ధులు, బాలింతలను ఆసుపత్రులకు పంపించారా లేదా అని విచారించి, పంపించారని చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. తదనంతరం జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మొంథా తుపాను వలన జిల్లాలో ఈ నెల 27, 28, 29 తేదీలలో భారీ వర్షాలు కురుస్తాయన్నారు. ఈ నెల 28న తుపాను తీరం దాటే సమయంలో బలమైన ఈదురు గాలులు వీచడంతోపాటు బీభత్సమైన వర్షము కురుస్తుందన్నారు. జిల్లా యంత్రాంగం మొత్తం గ్రామ, మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అందరినీ అప్రమత్తం చేశామన్నారు. లోతట్టు ప్రాంతాలు, కాలువ గట్లు, పూరిల్లు, తాటిపాకలు పెంకుటిళ్ళలో నివసిస్తున్న ప్రజలను వెంటనే తుపాను వలన ఇబ్బంది కలగకుండా సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 269 పునరావాస కేంద్రాలను గుర్తించి సిద్ధం చేశామన్నారు. తుపాను ప్రభావిత మండలాల్లోని ప్రతి గ్రామంలో అధికారులు ఇంటింటికి వెళ్లి తుపాను సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లాలో ఈ నెల 27, 28, 29 తేదీలలో అన్ని విద్యా సంస్థలకు సెలవు దినాలుగా ప్రకటించామని తుపాను ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలందరూ వారి ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలని, ఎవరూ కూడా బయటకు రావద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. పూరిల్లు, పాకలు, బలహీనమైన ఇళ్లల్లో ఉండే వారు వెంటనే ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు స్వచ్ఛందంగా రావాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నానికి ప్రజలందరూ సహకరించాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎవరికీ ప్రాణం నష్టం జరగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేశామన్నారు. పునరావాస కేంద్రాలలో మంచినీరు ఆహారంతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. ఎన్ డీఆర్ఎఫ్ బృందం, ఎస్డీ ఆర్ఎఫ్ ఇప్పటికే జిల్లాలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం | చిత్తూరు | కడప
మంగళవారం 28 అక్టోబర్ 2025


## విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలి ఏఈ నరసన్న



**కౌతాళం అక్టోబర్ 27 (మనసులో మాట)**:కౌతాళం మండలం సంబంధించిన గ్రామ ప్రజలకు విద్యుత్ వినియగాదారులకు తెలియజేయడమేమనగా మాంత తుఫాన్ కారణంగా తెలియజేయడమేమనగా ఎక్కడైనా గాని విద్యుత్ వైర్లు తెగిపోయిన ముట్టుకో రాదు అలాగే విద్యుత్ ట్రాన్స్ఫర్ దగ్గర వర్షం వచ్చేటప్పుడు దగ్గర ఉండకండి మరియు తడిసిన చేతనతో స్విచ్ ఆన్ చేయకండి ముఖ్యంగా వర్షాలు వచ్చేటప్పుడు లైన్ కింద గాని ట్రాన్స్ఫార్మర్ దగ్గర గాని ఉండకండి ఎందుకనగా వర్షాలు వచ్చినప్పుడు మీరు సురక్షితమైన ప్రాంతంలో ఉండండి అవసరమైతే తప్ప బయటకు రాకండి అత్యవసర పరిస్థితిలో మీకు విద్యుత్ సరఫరా ఏమైనా అంతరాయం జరిగితే విద్యుత్ ఏ.ఈ నెంబర్ 9493193228 ఫోన్ చేయండి లైన్ ఇన్స్పెక్టర్ ఫోన్ నెంబర్ 9642747433 సబ్ స్టేషన్ ఫోన్ నెంబర్ 7382605625 ఈ నంబర్లకు సంప్రదించండి అలాగే మీ గ్రామానికి సంబంధించిన లైన్మెన్ నెంబర్లు మీ దగ్గర ఉంటాయి కాబట్టి వాళ్ళని సంప్రదించండి అని పత్రిక ముఖంగా ఏఈ నర్సన్న తెలపడం జరిగింది . ఇది ప్రమాదకర తుఫాను కాబట్టి చాలా జాగ్రత్తగా ఉండాలని మండల ప్రజలకు తెలియజేస్తున్నాను

# మేమెంతో మాకు అంత కేటాయించాలి

**ఏ ఎన్నికలొచ్చినా అగ్రకులాలకే అగ్ర తాంబూలం.**

**కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు చారిత్రాత్మక తప్పిదం చేయొద్దు**



**ధర్మవరం అక్టోబర్ 27 (మనసులో మాట)** :కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏ ఎన్నికలొచ్చినా ఆయా రాజకీయ పార్టీలకు బీసీల ఓట్లు ఎంత ముఖ్యమో, బీసీలకు కేటాయించిన రిజర్వేషన్ కూడా అంతా ముఖ్యమని బీసీల మహిళలకు కేటాయించిన రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు కూడా 34 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆంధ్ర రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సంకారపు జయ శ్రీ తెలిపారు. అక్టోబర్ 29న తిరుపతి తిరుపతి అన్నమయ్య సర్కిల్ ఆర్డిఓ కార్యాలయం వద్ద బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు ఆదేశాల మేరకు మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని ఒక రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర నలమూలాను ఉన్న బీసీ మహిళలు ఓబీసీ మహిళలు తమ మద్దతు ప్రకటించి విజయవంతం చేయాలని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు తన స్వగృహంలో సోమవారంఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిందని, అందులో 34% బీసీ మహిళలకు రిజర్వేషన్ కేటాయించినప్పటికీ ఓబీసీలకు అన్యాయం చేయడం జరుగుతుందని, ఏ ఎన్నికలొచ్చినా అగ్రకులాల వారికే అగ్ర తాంబూలం పడుతున్నారని బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్ ప్రకారం ఓబీసీ మహిళలకు రిజర్వేషన్ శాతాన్ని కేటాయించి చట్టసభల్లో అవకాశం కల్పించడం లేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చారిత్రాత్మక తప్పిదం మరొకసారి చేయకుండా మహిళలు కేటాయించిన 34 శాతం రిజర్వేషన్లు ఓబీసీ మహిళలకు కూడా రిజర్వేషన్ కల్పించి తగిన న్యాయం చేయాలని కోరారు. గతంలో విశాఖ విజయవాడ తర్వాత తిరుపతిలో మహిళల కేటాయించిన రిజర్వేషన్ బిల్లును ఆమోదం చేయాలని నిరసనలు వ్యక్తం చేయడం జరిగిందన్నారు. త్వరలో జరిగే జనగణన కులగణాలలో నిష్పత్తి ప్రకారం ఓబీసీలకు తగినంత న్యాయం చేయాలన్నారు. చట్టసభల్లో బీసీలకు న్యాయం జరగాలంటే కచ్చితంగా తమకు రావలసిన హక్కులను మనం సాధించుకోవాలని బీసీలకు రాష్ట్ర బీసీ మహిళ అధ్యక్షురాలు సంకారపు జయశ్రీ పిలుపునిచ్చారు. 29న జరిగే ఒక రోజు నిరాహార దీక్షను జయప్రదం చేయాలని రాష్ట్రంలో ఉన్న బీసీల అందరికీ కూడా పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గడ్డం పార్థసారథి, మల్లన్న, నీలూరు శ్రీనివాసులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అత్యుత్సాహంగా జరుగుతున్న క్రీడా పోటీలు

**ధర్మవరం అక్టోబర్ 27 (మనసులో మాట):** పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో అథెటిక్ మీట్ నిర్వహించడం జరిగిందని మండల కోఆర్డినేటర్ స్వరూప తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరుగు పందెములో 100 మీటర్లు, 200 మీటర్లు, 800 మీటర్లు 1500 మీటర్లు, మూడు వేల మీటర్లు, లాంగ్ జంప్, హై జంప్, షాట్ పుట్, డిస్క్ త్రో, జావెలిన్ లో పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. పై పోటీలలో మొదటి రెండవ ప్లేస్ వారిని, డివిజన్ సాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. అనంతరం ఎంపికైన వారందరికీ అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు రఘునాథరావు, ఓబులేసు, రమేష్ బాబు, నాగేంద్ర, సరళ, ప్రైవేట్ స్కూల్ పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు బండారు పోతులయ్యకు ఘన నివాళులు



**ధర్మవరం అక్టోబర్ 27 (మనసులో మాట):** ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు బండారు పోతులయ్య మాదిగ కు ఘనంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రెడ్డి, భూదెప్ప మాదిగ తదితరులు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండారు పోతులయ్య ఎన్నో సేవలు చేశాడని వారు కొనియాడారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షులు సాకే నాగరాజు, పూజారి పెద్దన్న, అవినాష్ బాబు, పూజారి హరి, నాగచైతన్య, రామకృష్ణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అరుణాచలం గిరి ప్రదర్శన కొరకు ప్రత్యేక బస్సు

**ధర్మవరం అక్టోబర్ 27 (మనసులో మాట):** పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజల కొరకు నవంబర్ 5వ తేదీ పౌర్ణమి సందర్భంగా అరుణాచలం, గిరి ప్రదర్శన, కాణిపాకం గోల్డెన్ టెంపుల్ దర్శనార్థం ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును నవంబర్ 4వ తేదీ ఉదయం 6 గంటలకు ఏర్పాటు చేస్తున్నట్లు డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రానుపోలు చార్జీలు 1400 రూపాయలు మాత్రమేనని తెలిపారు. అంతేకాకుండా భక్తాదులు ఆన్లైన్లో గాని ,బస్టాండ్ రిజర్వేషన్ కౌంటర్లో గాని షీట్లు రిజర్వేషన్ చేసుకునే అవకాశం కలదని తెలిపారు. "భగవంతుని సేవలో భక్తులు! భక్తుల సేవలో ఏపీఎస్ఆర్టీసీ ఎల్లప్పుడు ఉంటుందని



తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9959225859 సంప్రదించవచ్చునని తెలిపారు.

# ఎరుకుల ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులుగా గుజ్జల సురేష్ నియామకం



**ధర్మవరం అక్టోబర్ 27 (మనసులో మాట):** ఎరుకల ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులుగా శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన గుజ్జల సురేష్ ను నియమించారు. ఈ సందర్భంగా ఇటీవల అనంతపురం ఎన్జీవో హెూం లో ఈ ఎంపిక జరిగింది. గుజ్జల సురేష్ గతంలో ఒక సంవత్సరం పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉంటూ అనేక సేవలను, అనేక పోరాటాలను తెలిపారు. రమేష్ సేవలను గుర్తించిన ఎరుకుల ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులుగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా గుజ్జల సురేష్ మాట్లాడుతూ ఎరుకల జాతి హక్కుల కొరకు శక్తివంచన లేకుండా రాజీలేని పోరాటలు సలుపుతానని తెలిపారు. నామీద నమ్మకం ఉంచి నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకులు గుజ్జల ముత్యాలమ్మ గంగులప్ప రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జల ఆదర్శ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో, నియోజకవర్గాలలో, మండలాలలో కమిటీలను ఏర్పాటు చేస్తామని వారు స్పష్టం చేశారు. ఎరుకుల ప్రజా సమస్యలపై ప్రభుత్వంతో పోరాటం కలుపుతూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని వారు తెలిపారు.

## ఆత్మకూరు చెరువునుల పరిశీలించిన జిల్లా ప్రత్యేక అధికారి గిరీషా

**మొరవ కాలువను పటిష్ట పరచడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలి**



**గంగాధరనెల్లూరు, అక్టోబర్ 27(మనసులో మాట):** ఆత్మకూరు చెరువు మొరవ కాలువను పటిష్ట పరచడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లను ఆదేశించారు. తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాల కారణంగా గంగాధరనెల్లూరు మండలంలో సుమారు 26 చెరువులు పూర్తిగా నిండాయి. ప్రమాదకరంగా మారాయి. ఈ సమాచారం మేరకు మెంథా తుఫాను జిల్లా ప్రత్యేక అధికారి గిరీషా, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ తుషార్ డూడీ సోమవారం ఆత్మకూరు చెరువు మొరవను పరిశీలించారు, మొరవను పటిష్ట పరచి ఎంత నిధులు అవసరమో సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆదేశించారు, సుమారు 20 లక్షల నుండి 25 లక్షల వరకు నిధులు అవసరమని ఇంజనీర్ అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ చెరువు ద్వారా సుమారు 300 ఎకారాల రైతులకు సాగునీరు అందుతుందని, ఎల్లాపల్లి చెరువు, వంక, నీవా కాలవ ఈ చెరువు సమీపన ఉన్నాయని సంబంధిత అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లు ఆనంద రెడ్డి, సుగుణాకర్ రావు, ఎమ్మార్వో, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలు కాదు, మనిషి ఆరోగ్యం ముఖ్యం



**ధర్మవరం అక్టోబర్ 27 (మనసులో మాట):**ప్రజల సంక్షేమం విషయంలో ఎలాంటి రాజకీయ భేదాభిప్రాయాలు లెక్కచేయకుండా, ప్రతి ఒక్కరికీ సహాయం చేయడమే తన ధ్యేయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ మరోసారి చాటిచెప్పారు. ఈ సందర్భంగా నియోజకవర్గ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు ధర్మవరానికి చెందిన వైయస్సార్సీపి పార్టీ కార్యకర్త వైయస్సార్సీపీ పార్టీ కార్యకర్త చందమూరు నరేంద్ర రెడ్డి భార్య చందమూరు హరిత ఇటీవల ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కు దరఖాస్తు చేసుకున్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేక ఆదేశాల మేరకు ఆ దరఖాస్తు పరిశీలించి రూ.1.57 /- లక్షల రూపాయల, సీఎంఆర్ఎఫ్ చెక్కును మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు స్వయంగా వారి ఇంటికి వెళ్లి అందజేశారు. అనంతరం హరీష్ బాబు మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలు, జీవన పరిస్థితులు ఎవరి పార్టీని చూసి రావు. పార్టీలు ముఖ్యం కాదు, మనిషి ఆరోగ్యం ముఖ్యం అని మా మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎల్లప్పుడూ చెబుతుంటారు. ఆయన దృష్టిలో పార్టీలు కాదు, మనిషే ప్రధానమైనవాడు. ఏ పార్టీకి చెందిన వారైనా సరే, అనారోగ్యంతో బాధపడే ప్రతి ఒక్కరికి సహాయం అందించడం, వారిని ఆరోగ్యంగా నిలబెట్టడం ఆయన ప్రధాన లక్ష్యం అని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, రాష్ట్ర స్థాయిలో సీఎం రిలీఫ్ ఫండ్ వంటి సదుపాయాలు ఎవరి పార్టీ కార్యకర్తైనా సమానంగా అందించాలనే దృక్పథంతో మంత్రి సత్య కుమార్ యాదవ్ నిరంతరం కృషి చేస్తున్నారని హరీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతుకుంట రాజు, శ్రీనివాసులు, కొంక నాగర్జున, పెద్దకోట్ల ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

**మద్యం తాగి వాహనాలు**

## నడిపితే వాహనాలు సీజ్



**ధర్మవరం అక్టోబర్ 27 (మనసులో మాట,)** :ద్విచక్రవాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచామని వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు. పట్టణంలో సోమవారం రాత్రి ఆర్టీసీ బస్టాండ్ ఏరియాలో అనుమానిత వ్యక్తులను తనిఖీలు చేపట్టారు. వారి వద్దనున్న బ్యాగులను పరిశీలించారు. అనంతరం ట్రిబుల్ రైడింగ్, మైనర్లు బైకులు నడపడం, లైసెన్సు లేని వాహనాలను సీజ్ చేసి స్టేషన్కు తరలించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ పట్టణంలో మైనర్లు ద్విచక్రవాహనాలు నడిపితే బైకులను సీజ్ చేస్తామన్నారు. ద్విచక్రవాహనాలలో ముగ్గురు వెళితే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. చాలామంది ద్విచక్రవాహనదారులు లైసెన్సులు లేకుండా బైకులు నడుపుతున్నారని అలాంటి వారికి జరిమానా తప్పదన్నారు. ప్రతిఒక్కరూ లైసెన్సులు తీసుకోవాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే భారీ జరిమానాతోపాటు బైకులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. చాలామంది యువకులు ద్విచక్రవాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్నారని అలాంటి వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.



**రైతులు పంటలు కాపాడుకోవడానికి అవసరమైన**

# టార్పులిను లేదా బట్టలు అందుబాటులో ఉంచాము



**ధర్మవరం అక్టోబర్ 27 (మనసులో మాట):** ప్రస్తుతం గత మూడు రోజులుగా తుపాను కారణంగా రైతులు వేసిన పంటను కాపాడుకోవడానికి వ్యవసాయ శాఖ ద్వారా అవసరమైన రైతులకు టార్పోలిన్ తో పాటు పట్టలు కూడా అందుబాటులో ఉంచడం జరిగిందని అగ్రికల్చర్ ఆఫీసర్ లక్ష్మానాయక్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల ప్రకారము మొంత తుఫాను హెచ్చరికలు జారీ చేయడం జరిగింది అని, ఈనెల 28,29,30 తేదీలలో ధర్మవరం డివిజన్ పరిధిలో భారీ నుండి మధ్యస్థంగా వర్షపాతం పడే హెచ్చరిక ఇవ్వడం జరిగిందన్నారు. కావున రైతు సోదరులందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. .కావున వేరుశనగ కోతలు రెండు రోజులు రెండు రోజులు అనగా 28,29,30 తేదీల వరకు వాయిదా వేసుకోవాల్సిందిగా సూచించడం జరిగింది అన్నారు .ఇంత వరకు వేరుశనగ తొలగించిన రైతులు పంటను వర్షం బారి నుండి కాపాడుకోవడానికి అవసరమైన టార్పాలిన్ లేదా పట్టలు అందుబాటులో ఉంచుకొనవలెను అని తెలిపారు. మొలకలు రాకుండా ఉండడానికి 5 శాతము ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేసుకోవాల్సిందిగా సూచించడం జరిగింది అన్నారు.నీరు నిలువ లేకుండా గాడులు చేసి మురుగునీరు తొలగించుకునే ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అలాగే వర్షాల వల్ల తెగులు నివారణ కోసం బావిస్టిన్ పొడి మందును ఒక గ్రాము లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలి అన్నారు. మొక్కజొన్న పంటలో 48 గంటల్లోపు నిలువ నీటిని తొలగించి 2 శతము యూరియా లేదా 1 సాతము పొటాషియం నైట్రేట్ పిచికారి చేయడం వల్ల పంట త్వరగా కోలుకోవడం జరుగుతుంది అని తెలిపారు. అధిక వర్షాల వల్ల కాండం కుళ్ళు తెగులు ఆశించే అవకాశం ఉన్నందున నివారణ కోసం కర్బెండజిం ఒక గ్రాము లీటర్ నీటికి లేదా మెటలాక్సీల్ రెండు గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి అని తెలిపారు.


# మొంధా తుఫాను దృష్ట్యా ముందస్తు చర్యలు

**పలమనేరు అక్టోబర్ 27 ( మనసులో మాట):** పురపాలక సంఘపరిధిలోమొంధా తుఫాను రిత్య ముందస్తు చర్యల్లో భాగంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా పలమనేరు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి వర్షా బావ ప్రభావిత ప్రాంతాలైన నటువంటి లోతట్టు ముంపు ప్రాంతాలు అయినటువంటి పెద్ద చెరువు బాలాజీ సూపర్ మార్కెట్ ఏరియా ఎద్దుల చెరువు తదితర ప్రాంతాలను తనిఖీ చేయడం జరిగింది. పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డి ఆదేశాల మేరకు ఎస్టి కాలనీ, దండపల్లి రోడ్డు, లక్ష్మీ నగర్, శ్రీనగర్ కాలనీలలో తక్షణ చర్యల్లో భాగంగావెట్ మిక్స్ ద్వారా గుంతలను ఉచ్చడం జరిగిందన్నారు. జెసిబి సహాయంతో రోడ్లకు మరమ్మత్తులు చేయడం జరిగిందన్నారు. ముంపు ప్రాంతాల్లోని ప్రజలకు సురక్షత ప్రాంతాలకు చేరవలసినదిగా కోరారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రజలందరూ కాచిన వడపోసిన నీటిని త్రాగాలన్నారు. పట్టణంలోని ఎద్దుల సంత పంప్ హౌస్ ను ఈ ఎల్ ఎస్ ఆర్ ట్యాంకును సందర్శించడం జరిగిందన్నారు. నేటి సరఫరా క్లోరినేషన్, హెల్త్ డిపార్ట్మెంట్ వారితో కోఆర్డినేషన్ చేసుకోవాలన్నారు.



అంటువ్యాధులు ప్రబలకుండా నీరు నిల్వ ఉన్న కొబ్బరి చెప్పలు టైర్లు, నీటి తొట్టెలు డ్రమ్ములు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు.మొంధా తుపాను దృష్ట్యా రానున్న28,29 రెండు రోజులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పురపాలక సంఘం నందు టోల్ ఫ్రీ నెంబర్7337388215కు వెంటనే సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ కారణాలతో విద్యార్థిని ఆత్మహత్య



**ధర్మవరం అక్టోబర్ 27 (మనసులో మాట):** పట్టణములోని గుట్ట కింద పల్లెలో గల ఓబులేసు, రామాంజనమ్మ కుమార్తె కే. పుష్పలత (23) సోమవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయాన చీరతో ఉరివేసుకొని మృతి చెందింది. టూ టౌన్ సీఐ రెడ్డప్ప తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మృతురాలు గుట్ట కింద పల్లి లోని కే హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇటీవలే పూర్తి చేసింది. అనంతరం కుటుంబంలో తల్లి, తండ్రి గొడవపడే వారిని, అంతేకాకుండా తండ్రి మద్యం సేవించి ఇంట్లో ప్రతిరోజు గొడవ కొనసాగేదని తెలిపారు. ప్రతిరోజు జరిగే ఈ గొడవలకు తోడు మృతురాలకు కడుపునొప్పి కూడా ఉండేదని, దీంతో మనస్థాపం చెంది చీరతో ఉరి వేసుకొని మృతి చెందింది అని తెలిపారు. సంఘటన స్థలానికి టూ టౌన్ పోలీసులు చేరుకొని మృతదేహాన్ని, ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని వారు తెలిపారు

## ఆర్టీసీ బస్టాండ్ ను పరిశీలించిన- డిఎం అల్తాఫ్, ఏడిఎం లక్ష్మీనారాయణ



**పలమనేరు అక్టోబర్ 27( మనసులో మాట):** పలమనేరు ఆర్టీసీ డిఎం అల్తాఫ్ బస్టాండ్ నందు ఆకస్మికంగా పర్యటించారు. శనివారం కురిసిన భారీ వర్షానికి బస్టాండ్ ఆవరణం వర్షపు నీరుతో నిండిపోయింది.దానికి నష్ట నివారణ చర్యలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా బస్టాండ్కు ఇరువైపులా ఉన్న రాజు కాలువలలో వ్యర్థాల వలన నీరు సరిగా పోకుండా బస్టాండ్, లోతట్టు ప్రాంతాలలో వర్షపు నీరు, డ్రైనేజీ వాటర్ చేరుకుంది. మరోసారి అలాంటి ఘటనలకు తావు లేకుండా మున్సిపల్ అధికారులతో కోఆర్డినేషన్ చేసుకొని ఆర్టీసీ బస్సు ప్రాంగణం ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలుతీసుకుంటున్నామన్నారు. అనంతరం రాజు కాలువలను పరిశీలించారు. దుకాణాల మధ్య కాలీ ప్రదేశాలలో చెత్త ఎక్కువగా ఉండటం వలన ఆ ప్రదేశాలను క్లీన్ చేయించడం జరిగిందన్నారు. బస్సు ప్రయాణికులను కలిసి వచ్చిపోయే సర్వీసులలో ఏవైనా ఇబ్బందులు ఉంటే తెలపాలని కోరి వారి సమస్యలను తన దృష్టికి తీసుకురమ్మని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం అల్తాఫ్, ఏడిఎం లక్ష్మీనారాయణ, ఆర్టీసీ సిబ్బంది రాజా తదితరులు పాల్గొన్నారు.

# ఏనుగుల బారినుండి రైతులకు పూర్తి రక్షణ కల్పించాలి

పలమనేరు అక్టోబర్ 27 ( మనసులో మాట): ఏనుగుల బారి నుండి రక్షణ కల్పించాలని జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు ఉమాపతి నాయుడు అటవి శాఖ అధికారి సుబ్బరాజుకు సోమవారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లాలో ఏనుగుల దాడుల నుండి పంటలతోపాటు రైతులకు పూర్తి రక్షణ కల్పించి గజ దాడులను అరికట్టెందుకు శాశ్వత పరిష్కారం చేపట్టాలని చిత్తూరు జిల్లాలో సుమారు 3 లక్షలా 40 వేలపైన రైతు కుటుంబాలు పూర్తిగా వ్యవసాయాన్ని నమ్ముకుని కాయకష్టంతో శ్రమజీవులై జీవిస్తున్నారని ఈ నేపథ్యంలో కొన్ని సంవత్సరాలుగా ఏనుగులు కర్నాటక రాష్ట్రం నుంచి గుంపులవారీగా వచ్చి చిత్తూరు జిల్లాలోని అడవి ప్రాంతాలైన కుప్పం,రామకుప్పం,పలమనేరు,బంగారుపాళ్యం,పులిచెర్ల,సోమల,ఐరాల, కల్లూరు,తదితర ప్రాంతాల్లో ఏనుగులు ఎక్కువగా సంచారం చేస్తూ ఇప్పటికి వీటి సంఖ్య పెరిగి సుమారు 125 ఏనుగులు ఉన్నాయని అందులో కొన్ని ఏనుగులు అనేక కారణాలతో మరణించగా ఇంకనూ వందకు పైగా ఉన్నాయని ఇవన్నీ ప్రాంతాలవారిగా విడివిడిగా విడిపోయి అడవి ప్రాంతాలలో ఉంటూ సమీప పంట పొలాలపై రాత్రి పగలు తేడా లేకుండా ప్రతినిత్యం పంటపొలాలను ధ్వంసం చేయడమే కాకుండా పొలాల

వద్దనివాస ముంటున్న ఇళ్లను,పూరి గుడిశెలను, పశువుల షెడ్లను, పట్టుపురుగుల షెడ్లను,ధ్వంసం చేస్తూ సమీప గ్రామాలపై కూడా చొరబడి మూగజీవాలైన పాడి పశువులను,గేదెలను, గొర్రెలను,మేకలను సైతం లెక్కచేయక అతి క్రూరాతి క్రూరంగా చంపేస్తున్నాయని అన్నారు వీటిని తరిమెందుకు ప్రయత్నిస్తున్న అటవీశాఖ అధికారులు,ట్రాకర్స్, రైతులపై కూడా అతి క్రూరంగా వారిపై తిరగబడి దాడిచేసి ఇప్పటికే ఎంతోమందిని చంపి పొట్టన పెట్టుకుంటున్నాయని మరికొందరు బలమైన గాయాలతో ఇప్పటికీ కోలుకోలేని స్థితిలో మంచానికే పరిమితమైకొట్టు

మిట్టాడుతున్నారని అన్నారు.ఇలాంటి సంఘటనలు పలమనేరుకుప్పం, రామకుప్పం పులిచెర్ల,సోమల,కల్లూరు,ఐరాల,చంద్రగిరి, దామలచెరువు,తదితర ప్రాంతాల్లో ఎక్కువగా జరుగుతూనే ఉన్నాయని తెలిపారు.ఏనుగు బారినుండి పంటలను కాపాడుకునేందుకు రైతులతోపాటు అటవి శాఖ వారు తమ పొలాల వద్ద ప్రతినిత్యం రాత్రిళ్ళు కంటిమీద కునుకు లేకుండా వారి ప్రాణాలను సైతం లెక్క చేయక రాత్రుళ్ళు నిద్రలు మేల్కొని వర్షానికి.చలికి తట్టుకుని నిద్రలేని రాత్రులు గడుపుతూ పొలాల వద్ద అగ్గి మంటలు వెలిగిస్తూ పటాసులు పేల్చుకుంటూ కూడా ఏదో ఒక వైపున వచ్చి పంటలను ధ్వంసం చేస్తూనే ఉన్నాయని అన్నారు.వీటి భయాలకు రైతులు పొలాల వద్దకు వెళ్ళలేక భయభ్రాంతులకు గురవుతున్నారని రైతులకు వ్యవసాయమే వారి కుటుంబ జీవనాధారం ఈ నేపథ్యంలో రైతులు పంట పెట్టుబడులకు లక్షలాది రూపాయలు అప్పులు చేసి వేసుకున్న పంటలకు పగటిపూట వేలకులది కోతుల బెడద.రాత్రిపూట ప్రతినిత్యం గుంపుల వారీగా ఏనుగులతోపాటు అడవి పందులు.జింకల బెడదలతో రైతులు వేసుకున్న పంటలు పూర్తిగా చేతికందక ఏళ్ళతరబడి నష్టపోతూనేవున్నారని తెలిపారు. రైతులు పంట పెట్టుబడులకు పంటలపై తీసిన ప్రైవేటీ. బ్యాంకు అప్పులను కట్టలేక అప్పులపాలై అలమటిస్తున్నారని మరికొందరు తీసిన అప్పులకు వడ్డీలు కూడా కట్టలేక మనోవేదనకు గురై ఆత్మహత్యలకుపాల్పడుతున్నారని అన్నారు.ఒకవైపు ఏనుగులు.మరోవైపు అడవి పందులు.కోతులు.జింకల బెడదలకు తట్టుకోలేక కొన్ని ప్రాంతాల్లో పంటలు వేయక వ్యవసాయాన్ని వదులుకుని బీడుముబులుగా వదిలేస్తున్నారు.ప్రస్తుత వ్యవసాయ పెట్టుబడులు కూలీల రేట్లు భారీగా పెరిగాయని తెలిపారు.ఈ నేపథ్యంలో ఏనుగులు వలన జరిగే పంట నష్టాలకు ప్రభుత్వ ఇస్తున్న నష్టపరిహారం ఎక్కడికి సరిపోవదని 100 శాతం పంట నష్టానికి ప్రభుత్వం ఇస్తున్న నష్టపరిహారం 10 శాతం కూడా ఇవ్వడం లేదని తెలిపారు.అది కూడా పంటలకు మాత్రమే ఇండ్లు,పశువుల షెడ్లు,వ్యవసాయబోరు మోటార్లు,పైపులు,పశుగ్రాసం మరికొన్ని వాటిని నష్టపరిస్తే ఏమి ఇవ్వమని అట్టవిశాఖ వారు అంటున్నారు.ఏనుగులతో పాటు అడవి జంతువుల వలన జరిగే నష్టాలను వ్యవసాయానికి సంబంధించిన వాటన్నిటికీ వ్యవసాయ బోర్లతో పాటు అన్ని పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న నష్టపరిహారాన్ని 5 రెట్లు పెంచి పంటలవారీగా పంట పెట్టుబడులకు అనుగుణంగా ప్రస్తుత మార్కెటు రేటు ప్రకారం ఇవ్వాలన్నారు. అదేవిధంగా పంటలపై ఏనుగులతో పాటు అడవి పందులు,కోతులు,జింకలు కూడా నష్టపరుస్తూనే ఉన్నాయని ఈ ఏనుగులతో పాటుగా అడవి



పందులు,కోతులకు,జింకలకు కూడా సమానంగా నష్టపరిహారం ఇప్పించి,అడవి సమీప ప్రాంతాల్లోని రైతుల పంట పొలాలను కాపాడుకునేందుకు అటవీశాఖ అధికారుల ఆమోద మేరకు.ఇద్దరూ లేక ముగ్గురు రైతులు కలిసి వారి వ్యవసాయ పొలాలకు సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు కొరకు 100 శాతం పూర్తి సబ్సిడీలతో ఇలాంటి రైతులను ప్రభుత్వం గుర్తించి వెంటనే వెసులుబాటు కల్పించాలని తెలిపారు.ఈ విషయాన్ని గత 15 ఏళ్ళుగా అనేకసార్లు ప్రభుత్వానికి ప్రజాప్రతినిధులకు తెలియపరుస్తూనేవున్నామని కానీ ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు.ఏనుగులు సంచరిస్తున్న ప్రాంతాల్లో అటవీ శాఖ అధికారులతో పాటు ట్రాకర్స్ ల సంఖ్యను కూడా పెంచి.వారికి ఇస్తున్న జీతాలను కూడా మరెంత పెంచి ఇన్సూరెన్స్ వంటి అనేక సదుపాయాలను కల్పించాలని కోరారు పంటపొలాలపై ఏనుగులు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా గతంలో పలమనేరు అటవీ సమీప ప్రాంతాల్లో పంట పొలాలపై ఏనుగులు రాకుండా కొన్నిచోట్ల కందకాలతో పాటు సోలార్ పెంచింగ్ ఏర్పాటు చేశారని కొన్నిచోట్ల కొండలు. గుట్టలు.బండరాళ్లు ఉన్న ప్రాంతాల్లో అలాగే వదిలేశారని అటువంటి ప్రాంతాల్లో కూడా పూర్తి స్థాయిలో సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలనీ గతంలో చేపట్టిన పనులన్నీ పూర్తిగా పాడైపోయి అధిక వర్షాలకు కందకాలు పూర్తిగా పూడిపోయాయని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఏనుగులలే కాళ్ళతో తొక్కి కందకాలను పూడ్చేసి వస్తూనే వున్నాయని వీటి కొరకు అప్పటి ప్రభుత్వం కోట్లాది రూపాయల ఖర్చు చేసి కాంట్రాక్టర్లు లాభ పడినారే కానీ (ప్రజాధనం వృదా తహా) అన్నట్టు దీనివలన రైతులకు ఏమాత్రం ఉపయోగం లేదని తెలిపారు. వీటికోరకు కోట్లాది రూపాయల ఖర్చు చేసి ప్రతి ఐదేళ్లకొకసారి కందకాలు పూడిక తీయడానికి ఖర్చు పెట్టే డబ్బులు వృధా కాకుండా శాశ్వతంగా ఒకేసారి సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి వాటిని సక్రమంగా మెయింటెనెన్స్ చేసుకుంటే బాగుంటుందని రైతులు కూడా కోరుతున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో పలమనేరు సమీపంలోని ఇంద్రానగర్ నుండి గబ్బిళ్ళకోటూరు వరకు.కర్ణాటక న్యూ మోడల్ తో హ్యాంగింగ్ సోలార్ ఫెన్సింగ్ లను కొంత దూరం వేసి అక్కడికే ఆపేశారని ఇంకను గుడియాత్తం రోడ్డు మార్గాన ఇంద్రానగర్ నుండి కాలవపల్లి చెక్ పోస్ట్ కు అవతల ఉన్న చెత్త పెంట గ్రామం వరకు సోలార్ ఫెన్సింగ్ వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.అదేవిధంగా చాలా ప్రాంతాల్లో ఇప్పటివరకు పెండింగులోనే ఉన్నాయని అలాంటి చోట కూడా ఫెన్సింగ్ వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు.అడవి ఏనుగులను అరికట్టేందుకు కుంకీ ఏనుగులతో ప్రభుత్వ చేపట్టిన ప్రయత్నం చాలా మంచి ప్రయత్నమే.కానీ ఈ కుంకీ ఏనుగులు ఉన్న గ్రామ పరిధిలో కొంతవరకు నివారించవచ్చు.కానీ వీటితో జిల్లా అంతటా మారుమూల సుదూర ప్రాంతాల్లో తిరిగి కాపాడ లేవు.ప్రస్తుతం ఏనుగులు పంటపొలాలపై రాకుండా వాటికోసం అడవుల్లో ఆహార ఉత్పత్తుల కోసం వాటికి కావలసిన మేత.త్రాగునీటి కుంటలతో పాటు మొక్కలను పెంచి వాటికి కావలసిన అనేక మౌళిక సదుపాయాలను వెంటనే ఏర్పాటు చేసి అడవి చుట్టూ సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేపట్టి వాటి శాశ్వత నివారణ చర్యల కొరకు మనకు పక్కనున్న కర్నాటక తమిళనాడు,కేరళ, మహారాష్ట్ర,తదితర రాష్ట్రాల్లో చేపడుతున్న విధానాన్ని పరిశీలించి,అక్కడ రైతులకు ఇస్తున్న నష్టపరిహారం కొత్త జీవోల విధానాన్ని అనుసరించి మన రాష్ట్రంలో కూడా కొత్త జీవోను వెంటనే అమలుపరచి అదే తరహాలో రైతులకు నష్టపరిహారం ఇప్పించి ఏనుగుల శాశ్వత స్థావరాల కొరకు మూడు రాష్ట్రాల సరిహద్దుల మధ్య ఎలిఫెంట్ క్యారిడార్ నిర్మాణం కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి వాటికి కావలసిన నిధులను కేటాయించి వాటి శాశ్వత నివారణ చర్యల కొరకు ప్రభుత్వం నిర్దిష్టమైన వార్షిక ప్రణాళికను రూపొందించేందుకు రైతులతో పాటు ప్రజాప్రతినిధులతో చేర్చించి కేంధ్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆమోదంతో రైతులను సహకార భాగస్వాములను చేసి ఏనుగుల బారినుండి రైతులకు.పంటలకు పూర్తి రక్షణ కల్పించి అడివి జంతువుల వలన ఎటువంటి ప్రాణ,పంట నష్టాలు జరగకుండా రైతాంగాన్ని ఆదుకోవాలని ఏ ఐ కె ఎం ఎస్ చిత్తూరు జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు ఉమాపతి నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

### హైడ్రో పవర్ ప్రాజెక్టు నిపుణుల కమిటీ అల్లూరి

## జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశం

ఆదివాసులకు రెచ్చగొట్టే కవ్వింపు చర్యలు మానుకోవాలి

నిరసనగా హైడ్రో పవర్ కార్పోరేట్ దిష్టి బొమ్మ దగ్ధం చేసిన ఆదివాసులు



**అరకులోయ అక్టోబర్ 27( మనసులో మాట):** రాష్ట్ర ప్రభుత్వం ,ప్రభుత్వ యంత్రాంగం అల్లూరి సీతారామరాజు జిల్లాలో హైడ్రోపవర్ ప్రాజెక్ట్ఒప్పందాలు,పర్యావరణ అనుమతులు, రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జీఓ నెంబర్లు 2,13,51 తక్షణమే రద్దు చేయాలని ఆదివాసులు ఆందోళన పోరాటాలు చేస్తుంటే జిల్లా కలెక్టర్ జిల్లా అధికార యంత్రాంగం ఆదివాసులకు కవ్వింపు చర్యగా డి పి ఆర్ రిపోర్ట్ కోసం నిపుణుల కమిటీ సమావేశం ఏర్పాటు చెయ్యడం ఆదివాసులకు రెచ్చగొట్టడమేనని ఆదివాసీ గిరిజన సంఘం, హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ తీవ్రంగా ఖండించింది. ఆదివాసీ హక్కులు,చట్టాలు,పెసా గ్రామసభకు వ్యతిరేకంగా హైడ్రో పవర్ ప్రాజెక్టు కోసం ఏ రకమైన చర్యలు చేపట్టమాని హామీ ఇచ్చిన జిల్లా కలెక్టర్ డి పి ఆర్ నివేదిక కోసం హైడ్రో పవర్ ప్రాజెక్టు నిపుణుల కమిటీతో అల్లూరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించడమంటే హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం చేసి ఆదివాసులకు జలసమాధి చెయ్యడమేనా అని రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు హైడ్రో పవర్ ప్రాజెక్టు కోసం బడా కార్పోరేట్ నవయుగ,అదానీ, సిరిడిసాయి ఎలాక్ట్రికల్, మెగా కంపెనీలకు అనుకూలంగా ముందుకొస్తే ఆదివాసులనుండి ప్రతిఘటన తప్పదని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిపుణుల కమిటీ సమావేశానికి నిరసనగా బస్కీ పంచాయితీ దేవరాపల్లిలో హైడ్రో పవర్ కార్పోరేట్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. లోతరు ఇరగాయి, భూర్జ , వేంగడ, పైనంపాడు, పెదలబుడు పంచాయితీల పరిధిలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు ఎస్ కొండలరావు హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ బస్కి కన్వీనర్ బురిడీ దశరథ్ అరకులోయ వైస్ ఎంపీపీ కిల్లో రామన్న, కిల్లో కమల, మాణిక్యం, రామారావు, లచ్చిందర్, బురిడీ నర్సింగరావు, ఇరగాయి కన్వీనర్ కొర్రా స్వామి, లోతేరు కన్వీనర్ సురేష్ కుమార్, బూర్జ పంచాయితీ కన్వీనర్ కృష్ణంరాజు, బూర్జ పంచాయితీ కో కన్వీనర్ రామచందర్, అప్పలనాయుడు, సింహాద్రి, జగనాధం, గెన్ను, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

### ప్రజలకు అండగా మేము ఉన్నాం అంటున్న నాతవరం మండల అధికారులు



**నాతవరం, అక్టోబర్ 27,( మనసులో మాట):**నీటి ప్రవాహానికి అడ్డంగా ఉన్న చెట్ల తొలగిస్తున్న అధికారులునర్సీపట్నం - తుని ప్రధాన రహదారిలో నాతవరం మండలం గన్నవరం మెట్ట వద్ద గల ఎర్రగెడ్డ సమీపంలో ఉన్న కల్వర్టు కింద నీటి ప్రవాహానికి అడ్డుగా 2 తాటి చెట్లు ఉన్నాయి. తుపాన్ నేపథ్యంలో సోమవారం మండల ప్రత్యేకాధికారి మంగవేణి, ఎంపీడీవో ఎంఎస్.శ్రీనివాస్, తహశీల్దార్ వేణుగోపాల్, ఎస్ఐ వై. తారకేశ్వరరావు పర్యవేక్షణలో జేసీబీ సహాయంతో ఈ చెట్లను తొలగించారు. అంతేకాకుండా వరద ప్రభావం రాకుండా రహదారిని శుభ్రపరిచారు. ప్రతి గ్రామానికి ఎస్ఐ తారకేశ్వరరావు వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు తుఫాన్ ఎస్సై తారకేశ్వరరావు చెప్పారు

## తుఫానును ఎదుర్కొనడానికి సర్వసన్నద్ధం



**పాడేరు, అక్టోబరు 27 (మనసులో మాట):**మొంథా తుఫానును ఎదుర్కొనడానికి జిల్లా యంత్రాంగం సర్వ సన్నద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు అప్రమత్తంగా ఉన్నామని అన్నారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో మీడియా తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తుఫాను సన్నద్ధతను వివరించారు. రేపు మొంథా తుఫాను కాకినాడ వద్ద తీరాన్ని తాకే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో వరుసగా మూడు రోజులపాటు భారీ వర్షాలు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు తెలిపారు. అధికారులు ఇచ్చే సూచనలు పాటిస్తూ, యంత్రాంగానికి ప్రజలు తమవంతు సహకారాన్ని అందించాలని కోరారు. జిల్లాలో తుఫాను ప్రభావం పడే అవకాశం ఉన్న 163 గ్రామాలను ముందే గుర్తించామని, అక్కడి యంత్రాంగాన్ని మరింత అప్రమత్తం చేశామని తెలిపారు. రాష్ట్రప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా తుఫాను ప్రభావం పడే 12 మండలాల లో పరిధిలో ముందస్తు చర్యలను చేపట్టామని, పోలీసు సిబ్బందిని కూడా సిద్దంగా ఉంచామని చెప్పారు. జిల్లా లో 63 పునరావాస కేంద్రాలను సిద్ధం చేశామని, ఆహార పదార్ధాలు, మందులు తదితర అత్యవసరమైన వాటిని సిద్దంగా ఉంచామని తెలిపారు. వాగులు, గెడ్డలు, రిజర్వాయర్లు, నదుల్లో నిరంతరం నీటి మట్టాన్ని గమనిస్తూ, ఎప్పటికప్పుడు సూచనలు చేస్తున్నామన్నారు. నిండుగా ఉన్న రిజర్వాయర్లలో ముందుజాగ్రత్త చర్యగా నీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు. గండ్లు పడే అవకాశం ఉన్నచోట ఏఈలకు పర్యవేక్షణా బాధ్యతలను అప్పగించామన్నారు. పంటనష్టం కలగకుండా పంటలను బట్టి వ్యవసాయ శాఖాధికారులచేత సూచనలు అందిస్తున్నామన్నారు. 11 హేలిప్యాడ్స్ అత్యవసర పరిస్థితి లో పెట్టడం జరిగిందని చెప్పారు. కమ్యూనికేషన్ కి ఎటు వంటి ఇబ్బంది రాకుండా అయా మొబైల్ నెట్వర్క్ సంస్థల నుండి ప్రత్యక బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. శాటిలైట్ ఫోన్స్ ఏర్పాటు చేశాము అన్నారు. రహదారుల మరామత్తుల కోసం 14 ప్రత్యక బృందాలు ఏర్పాటు చేసాము అన్నారు. 82 దుర్లభమైన పాయింట్స్ గుర్తించి అక్కడ పోలీస్ మరియు రెవెన్యూ శాఖాల సిబ్బందని యేపాటు చేసామని చెప్పారు. ప్రార్ధన స్థలాలు, పబ్లిక్ స్థలాలు, ఆటో ల లౌడ్ స్పీకర్స్ తో తుఫాను హేచ్చరికలను గురుంచి ప్రజలకు చేరవేయడం జరిగిందని అన్నారు. ప్రజలు అత్యావసర పరిస్థితి అయితే తప్పించి బయటకి రావద్దని తెలిపారు.విద్యాసంస్థలకు రెండు రోజులపాటు సెలవులు ప్రకటించామని, సంక్షేమ వసతిగృహాల పిల్లలను బయటకు వదలకుండా చూడాలని సూచించామన్నారు. చెట్లు, కొమ్మలు విరిగిపడే అవకాశం ఉన్నందున, వాటిని వెంట వెంటనే తొలగించేందుకు 21 క్రేన్స్ , పవర్ సా తదితర పరికరాలను జిల్లా కు 5 చెక్ పోస్ట్ దెగ్గర సిద్దంగా ఉంచామని చెప్పారు. విద్యుత్ అధికారులు, సిబ్బందిని అప్రమత్తం చేయడంతోపాటు, సబ్ స్టేషన్లలో అదనపు సిబ్బందిని సైతం సిద్దంగా ఉంచమని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ప్రసవానికి 10 రోజులు గడువు ఉన్న గర్భిణులను సైతం ముందుజాగ్రత్తగా ఆసుపత్రికి తరలిస్తున్నామని తెలిపారు. మత్స్యకారులంతా సముద్రంలోకి వెళ్లకుండా చర్యలు తీసుకున్నామని, అందరూ ప్రస్తుతం తమ గ్రామాల్లోనే ఉన్నారని సమాచారం వచ్చిందని కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమం లో ఎస్ పి అమిత్ బర్దర్, ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ , పాడేరు ఐ టి డి ఏ పి ఓ తిరుమణి శ్రీ పూజ, ఆర్ డి ఒ లోకేశ్వర రావు తదితరులు పాల్గున్నారు.

## శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆదికారులకు అదేశాలు

**అనకాపల్లి, అక్టోబర్ 27 (మనసు లో మాట):**మొంథా తుఫాన్ ప్రభావంపై తీసుకోవలసిన జాగ్రత్త ల గురించి ప్రభుత్వ అధికారులకు మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అదేశించారు. స్థానిక రింగురోడ్డు లో గల జనసేన పార్టీ కార్యాలయం నుంచి ఫోన్ లో ఆదికారులతో మాట్లాడారు తుఫాన్ నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయాల్సిన సహాయక చర్యలు, గాలులు బలంగా విచే సమయంలో చెట్లు పడిపోతే వెంటనే తొలగించే వ్యవస్థ, ప్రజలకు సాధ్యమైనంత మేరకు విద్యుత్ అంతరాయం లేకుండా వెంటనే మరమ్మతులు చేసేలా అన్ని విధాలుగా సిద్ధంగా ఉండాలని అన్నారు. శారదా పరివాహక ప్రాంతంలో ఉండే ప్రజలను ఎప్పటికి అప్పుడు నది ప్రవాహం యొక్క ఉదృతి మేరకు అప్రమాత్తం చేయాలనీ సూచించారు. 30 వ తేదీ వరకు అధికారులు ఎవరు సెలవులు తీసుకోకుండా ఈ కష్ట సమయంలో ప్రజలకు కావాల్సిన అన్ని సహాయక చర్యలు చేపట్టాలని కోరారు.



## కశింకోట పిఎసిఎస్ చైర్ పర్సన్ సిదిరెడ్డి శ్రీనివాసరావు ను సత్కరించిన..మండల టిడిపి నాయకులు

**కశింకోట, అక్టోబర్ 27 ( మనసులో మాట ):** కశింకోట పిఎసిఎస్ చైర్ పర్సన్ సిదిరెడ్డి శ్రీనివాసరావు ను మండల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ,గంటా యువసేన కన్వీనర్ జెర్రిపోతుల నూకు నాయుడు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సత్కరించారు.శ్రీనివాసరావు ను సత్కరించిన వారిలో మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు ఆనాల తాతయ్య నాయుడు, మాజీ సర్పంచ్ బుదిరెడ్డి చిట్టిబాబులు ఉన్నారు. కార్యక్రమంలో పచ్చమట్ల సూర్యనారాయణ రాజు, కశింకోట గ్రామ టిడిపి అధ్యక్షులు తాకాసి కృష్ణ, గ్రామ పార్టీ ఉప అధ్యక్షులు ఎర్ర జ్యోతి కుమార్, గొంతిని నూకేష్, మజ్జి నూకి నాయుడు, తిర్రి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక

తెలంగాణ

హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం

మంగళవారం 28 అక్టోబర్ 2025




# దిగివస్తున్న బంగారం ధరలు

## రూ. 1140 మేర తగ్గుదల నమోదు



**హైదరాబాద్, అక్టోబర్ 27 (మనసులో మాట):**

ఊహించినట్టుగానే సోమవారం ట్రేడింగ్ ప్రారంభంలోనే బంగారం ధరలు మరింతగా తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్‌ల్లో పసిడి ధరల తగ్గుదల, అమెరికా-చైనా వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం, డాలర్ బలపడుతుండటం వెరసి మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో నేడు ట్రేడింగ్ మొదట్లో పసిడి ధరలు తగ్గాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, ప్రస్తుతం 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర గతంతో పోలిస్తే రూ. 1140 మేర తగ్గి రూ. 1,24,480కు చేరుకుంది. 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1050 మేర తగ్గి రూ.1,14,100 వద్ద తచ్చాడుతోంది. హైదరాబాద్, విజయవాడ నగరాల్లో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి అంతర్జాతీయ మార్కెట్‌లల్లో కూడా పసిడి ధరలు తిరోగమనంలో పయనిస్తున్నాయి. ఔన్స్ బంగారం (24 క్యారెట్) స్పాట్ ధర రూ.0.7 శాతం మేర క్షీణించి 4,082.77 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. డిసెంబర్ గోల్డ్ ఫ్యూచర్స్ ధర కూడా 1 శాతం మేర తగ్గి 4,095.80 డాలర్ల వద్ద కొనసాగుతోంది. నేటి ట్రేడింగ్ ముగిసే సమయానికి ధరలు మరింత తగ్గే ఛాన్సుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.అమెరికా, చైనా మధ్య సానుకూల వాతావరణంలో వాణిజ్య చర్చలు జరుగు తుండటంతో సురక్షిత పెట్టుబడి సాధనాలైన పసిడి, వెండికి డిమాండ్ తగ్గుతోందని నిపుణులు చెబుతున్నారు. ప్రామాణిక వడ్డీ రేట్ల కోత విషయంలో ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు తీసుకునే నిర్ణయం గురించి మార్కెట్ వర్గాలు ఎదురుచూస్తున్నాయి. అమెరికాలో ద్రవ్యోల్బణం కాస్త నెమ్మదించంతో కేంద్ర బ్యాంకు ఫెడరల్ రిజర్వ్.. వడ్డీ రేట్లల్లో 25 బేసిస్ పాయింట్ల మేర కోత విధించే అవకాశం ఉంది. యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ జపాన్ మాత్రం వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించే అవకాశం ఉంది.



# రైతులు ఆందోళన చెందొద్దు

- పత్తి, ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది
- కొనుగోలు కేంద్రాలపై సమీక్షలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి

**భువనగిరి, అక్టోబర్ 27 (మనసులో మాట):**

యాదాద్రి భువనగిరి జిల్లా రైతులు పండించిన ధాన్యం, పత్తిలో ఒక్క గింజను కూడా వదలకుండా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి భరోసా ఇచ్చారు. రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారనే వివరాలను ఆయన సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

### అలసత్వం వహించవద్దు

వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని తేమ శాతం చూడగానే వెంటనే కాంటా వేసి, మిల్లులకు తరలించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రభుత్వం తరఫున టార్పలిన్ కవర్లను అందించామని, రైతులు వాటిని అందుబాటులో ఉంచుకుని, ఇంకో రెండు, మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్యం విషయంలో జాగ్రత్త వహించాలని సూచించారు.

### రెండు పూటలా లోడింగ్

తేమ శాతం వచ్చిన ధాన్యం కుప్పలను ఎప్పటికప్పుడు తూకం వేసి, లారీలలో లోడ్ చేసి వెంటనే మిల్లులకు పంపాలని, ఎటువంటి అలసత్వం వహించవద్దని కోమటిరెడ్డి వెంకట రెడ్డి స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం నిల్వ ఉండటానికి వీలు లేదని, ధాన్యం వచ్చిన వెంటనే రెండు పూటలా లోడింగ్ చేసి అప్పుడే వచ్చిన ధాన్యాన్ని అప్పుడే తరలించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంత రావు, డీసీపీ అక్షాంశ్ యాదవ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, ఏసీపీ రాహుల్ రెడ్డి మరియు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మోటకొండూరులో నూతన ప్రభుత్వ కార్యాలయాలకు భూమి పూజ

- ఒకే చోట అన్ని ప్రభుత్వ సేవలు అందించడమే లక్ష్యం
- మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి



**భువనగిరి, అక్టోబర్ 27 (మనసులో మాట):**

యాదాద్రి భువనగిరి జిల్లా, మోటకొండూరు మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం మరియు పోలీస్ స్టేషన్ నూతన భవన నిర్మాణాలకు భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ... ప్రజలకు అందుబాటులో, సమీపంలోనే అన్ని ప్రభుత్వ సేవలు అందేలా సదుపాయాలు కల్పించడం తమ ప్రభుత్వ ముఖ్య లక్ష్యం అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, పరిపాలనా వ్యవస్థ మరింత బలోపేతం అయ్యేందుకు ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని ఆయన తెలిపారు. త్వరలోనే ఆధునిక సౌకర్యాలతో కూడిన ఈ నూతన భవనాలు మోటకొండూరు మండల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. పరిపాలనలో పారదర్శకత, వేగం పెంచేందుకు ఈ నూతన భవనాలు దోహదపడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులు మరణిస్తున్నా స్పందించరా?



- బీఆర్ఎస్ హయాంలో గురుకులాల పురోగతి
- కాంగ్రెస్ హయాంలో దిగజారిన పరిస్థితులు
- ఇప్పటి వరకు వందమంది విద్యార్థుల మృతి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, అక్టోబర్ 27 (మనసులో మాట):**

బీఆర్ఎస్ పాలనలో గురుకులాలు ఎంతో వృద్ధి సాధించాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. కానీ కాంగ్రెస్ పాలనలో గురుకుల పాఠశాలల స్థాయి దిగజారిందని విమర్శించారు. రెండేండ్లలో 100 మందికిపైగా గురుకుల విద్యార్థులు మరణించారన్నారు. విద్యార్థుల మరణాలపై కాంగ్రెస్ సర్కార్ కనీసం స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు రోజుల క్రితం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలోని గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న వర్షిత (15) ఆత్మహత్య చేసుకున్న ఘటనపై కేటీఆర్ స్పందించారు. ఈ ఘటనపై కేటీఆర్ స్పందించారు. వర్షిత ఆత్మహత్య చేసుకోవడం హృదయ విదారకమన్నారు. ఆమె కుటుంబానికి తీవ్ర సంతాపం తెలిపారు. విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి బాధ్యతలేదంటూ మండిపడ్డారు. సాన-ుభూతి, జవాబుదారీతనం అసలే లేవని దుయ్యబట్టారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం రాంపూర్‌కు చెందిన మమత, తిరుపతి దంపతుల కూతురు శ్రీవర్షిత (15) వంగరలోని పీవీ రంగారావు తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో పదోతరగతి చదువుతున్నది. దీపావళి సెలవులకు వెళ్లిన శ్రీ వర్షిత ఈ నెల 23న తిరిగి పాఠశాలకు వచ్చింది. గత శుక్రవారం ఉదయం (ఈ నెల 24) పాఠశాల సిబ్బంది సెల్‌ఫోన్ నుంచి ఆమె తల్లిదండ్రులకు ఫోన్ చేసింది. ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ వేధిస్తున్నారని, తనను వెంటనే తీసుకెళ్లాలని, ఇక్కడ ఉండలేనని మొరపెట్టుకున్నది. దీంతో తల్లిదండ్రులు తీసుకెళ్లేందుకు పాఠశాలకు వస్తున్నట్టు బదులిచ్చారు. ప్రార్థనా సమయం కావడంతో విద్యార్థులంతా బయటకు రాగా, శ్రీవర్షిత కనిపించలేదు. దీంతో డార్మెటరీ హాల్‌కు వెళ్లి చూడగా చున్నీతో ఉరేసుకొని విగత జీవిలా కనిపించింది. కాగా, వర్షిత మృతదేహాన్ని కూడా అంబులెన్సులో కాకుండా ట్రాక్టర్లో తరలించడం తోటి విద్యార్థినులతో పాటు అందరినీ కలచివేసింది. విద్యార్థినులు రోదిస్తున్న వీడియోను కేటీఆర్ పోస్టు చేశారు.

# దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్యం అవసరం

- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- సర్దార్150 యూనిటీ మార్చ్ లో చురుగ్గా పాల్గొనాలని కరీంనగర్ యువతకు పిలుపు




**కరీంనగర్, అక్టోబర్ 27 (మనసులో మాట):**

ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని మేరా యువ భారత్ ఆధ్వర్యంలో నిర్వహించే సర్దార్‌ఏ150 యూనిటీ మార్చ్ దేశ నిర్మాణ దిశగా యువతలో స్ఫూర్తి నింపుతుందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈ జాతీయ కార్యక్రమంలో యువత, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, తెలంగాణ పౌరులు చురుకుగా పాలుపంచుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సోమవారం నాడు స్థానిక మేరా యువభారత్ కరీంనగర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి ప్రసంగించారు. నిస్వార్థ సేవ, ఏకత, దేశ నిర్మాణం వంటి ఆదర్శ భావనలకు సర్దార్ పటేల్ మార్గదర్శకత్వం వహించారని, ఈ భావనలకు ప్రతీకగా జాతీయ స్థాయిలో చేపట్టే కార్యక్రమాల్లో యువత ముందుండాలని ఆయన కోరారు.

### హైదరాబాద్ విలీనంలో పటేల్ పాత్ర

ఇండియన్ యూనియన్‌లో హైదరాబాద్ విలీనం కావడంలో సర్దార్ పటేల్ చరిత్రాత్మక పాత్రను మంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. 'ఆయన దార్శనికతతో, దృఢ సంకల్పంతో పూనుకోకపోతే భారత్‌లో హైదరాబాద్ విలీనం సాధ్యమయ్యేదే కాదు' అని బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ జీవితం అందించిన స్ఫూర్తితో జాతీయ సమగ్రత, ఏకత, యువజన భాగస్వామ్యాన్ని ఒక ఉత్సవంగా జరుపుకొనే కార్యక్రమమే ఈ యూనిటీ మార్చ్ అని ఆయన అభివర్ణించారు. సమావేశంలో మేరా యువభారత్ కరీంనగర్ జిల్లా డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ ఎం వెంకట రాంబాబు, ప్రోగ్రాం అధికారి బి రవీందర్, జి శ్రీనివాస్ కన్వీనర్ పాదయాత్ర కరీంనగర్ జిల్లా, శ్రీ శ్రీనివాస్ కన్వీనర్ పాదయాత్ర రాజన్న సిరిసిల్ల డిస్ట్రిక్ట్, డాక్టర్ కే తిరుపతి ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శాతవాహన యూనివర్సిటీ, వి శ్రీనివాస్ గౌడ్ డీవైఎస్ఓ కరీంనగర్ సహా పలు యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### కార్యక్రమ వివరాలు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికత నుంచి ప్రేరణ పొంది, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ 'మై భారత్' సహకారంతో ఈ వికసిత్ భారత్ పాదయాత్రలను నిర్వహిస్తోంది. రాబోయే రెండు నెలల్లో తెలంగాణ అంతటా యువతను భాగస్వాములను చేస్తూ పాదయాత్రలు, ప్రతిజ్ఞా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మొదటి దశలో ఈ నెల 31 నుంచి నవంబరు 25వ తేదీ వరకు జిల్లా స్థాయి పాదయాత్రలు చేపడుతారు. ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గంలోనూ వరుసగా మూడు రోజుల పాటు ప్రతి జిల్లాలో రోజుకు 8 నుంచి 10 కి.మీ. మేర ఈ పాదయాత్రలు కొనసాగుతాయి. ఈ నెల 6న మొదలైన డిజిటల్ ప్రచారంలో భాగంగా సామాజిక మాధ్యమాల్లో రీల్ పోటీలు, వ్యాస రచన పోటీలు ఉంటాయి.

# చిరంజీవి డీప్ ఫేక్ కేసుపై దర్యాప్తు

- త్వరలోనే ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేస్తాం
- నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ వెల్లడి



**హైదరాబాద్, అక్టోబర్ 27 (మనసులో మాట):**

మెగాస్టార్ చిరంజీవి ఫిర్యాదు చేసిన డీప్‌ఫేక్ కేసులో విచారణ చేస్తున్నట్లు నగర సీపీ సజ్జనార్ తెలిపారు. చిరంజీవి ఫొటోలను అశ్లీలంగా మార్ఫింగ్ చేసిన కేటుగాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. డీప్‌ఫేక్ కేసు విషయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. డీప్‌ఫేక్ మూలాల్లోకి వెళ్లి నిందితులను అరెస్ట్ చేస్తామని చెప్పారు. ఇలాంటి డీపీఫేక్ సెలబ్రిటీల కేసులు పెరిగే అవకాశం ఉందని అన్నారు. దీనిపై త్వరలోనే ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేసి విచారణ చేస్తామని ఆయన వెల్లడించారు. చాదర్‌ఘాట్ కాల్పుల కేసులో కూడా పురోగతి ఉందని స్పష్టం చేశారు. త్వరలో అన్ని వివరాలు వెల్లడిస్తామని సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. మెగాస్టార్ చిరంజీవి ఫొటోలను మార్ఫింగ్ చేసి అశ్లీల వీడియోలుగా మార్చి వెబ్‌సైట్లు, సోషల్ మీడియాలో దుండగులు పోస్ట్ చేశారు. దీంతో అవి వైరల్‌గా మారాయి. దీనిపై ఆయన వెంటనే సీపీ వీసీ సజ్జనార్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం కోర్టును సైతం ఆశ్రయించటంతో న్యాయస్థానం ఆదేశాలతో సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తన పేరును దెబ్బతీసేలా డీప్‌ఫేక్ వీడియోలు రూపొందిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను మెగాస్టార్ చిరంజీవి కోరారు.

# నాలుగు రోజులు భారీ వర్షాలు

- హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక



**హైదరాబాద్, అక్టోబర్ 27 (మనసులో మాట):**

తెలంగాణలో రాగల నాలుగు రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.మంగళవారం పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. నిర్మల్, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, యాదాద్రి భువనగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అక్కడక్కడ అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆయా జిల్లాలకు అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మంచిర్యాల, నిర్మల్, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని చెప్పింది. గురు, శుక్రవారాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది.

## పదేళ్లపాటు బందిపోట్లలా

# తెలంగాణ దోపిడీ

### బావ,బామ్మర్దుల తీరుపై మండిపడ్డ అద్దంకి



**హైదరాబాద్, అక్టోబర్ 27 (మనసులో మాట):**

బావ, బామ్మర్దుల నస భరించాల్సిన దుస్థితి తెలంగాణ ప్రజలకు పట్టిందంటూ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు అధికారంలో ఉన్న పదేళ్లు బందిపోట్ల లాగా దోచుకున్నారని ఆయన విమర్శించారు. 'బీఆర్ఎస్ నాయకులు ఇంత దిగజారి మాట్లాడతారా? బీఆర్ఎస్ మంత్రులకు సెల్ఫ్ రెస్పెక్ట్ లేకుండే. బీఆర్ఎస్ మంత్రుల్లో వెన్నెముక ఎవరికీ లేకుండే. ముఖ్యమంత్రిపై ఎక్కువ మాట్లాడే దరిద్రులను హెచ్చరిస్తున్నా. ఆటో కార్మికులు చనిపోయిన రోజు బీఆర్ఎస్ నేతలు ఎక్కడ ఉన్నారు? మంత్రి వర్గాన్ని కించపరిచిన వారిపై కార్యాచరణ ప్రకటిస్తాం.' అంటూ అద్దంకి తిట్లదండకం అందుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో పారిపోయిన హరీశ్.. ఇప్పుడు అడ్లూరిని చూసి పారిపోయారని అద్దంకి ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ నేతలు అమ్మపాలు తాగి రొమ్ము గుద్దే రకం అంటూ ఆరోపించారు. సొంత మనిషి కవిత.. తనకి అన్యాయం జరిగిందని చెప్పినా పట్టించుకోవడం లేదని అద్దంకి అన్నారు. అప్పుడు బీఆర్ఎస్ ను ప్రజలు గెలిపించడం.. తెలంగాణను దోచుకోవడానికి బీఆర్ఎస్ పార్టీకి లైసెన్స్ ఇచ్చినట్టు అయింది అని అద్దంకి తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ఇక, క్రియాశీల రాజకీయాలకు వస్తాడో లేదో తెలియదంటూ కూడా అద్దంకి కామెంట్ చేశారు.

# చర్చిల్లో బీఆర్ఎస్ ప్రచారం

- నిబంధనల ఉల్లఘంనలతో మోసం
- ఆధారాలతో కాంగ్రెస్ నేతల ఫిర్యాదు

**హైదరాబాద్, అక్టోబర్ 27 (మనసులో మాట):**

బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు పాల్పడుతోందని ఎన్నికల ఆర్వోకు సోమవారం కాంగ్రెస్ ఎమ్మెల్సీలు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే శ్రీగణెశిష్, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్, మీడియా సెల్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి కంప్లైంట్ చేశారు. కోడ్ ఉల్లంఘనలో భాగంగా చర్చిలకు వెళ్లి ప్రచారం చేస్తున్నట్లు ఆధారాలను ఆర్వోకి అందజేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అభ్యర్థి పేరు, ఫోటోతో కూడిన ఓటర్ స్లిప్స్ పంపిణీ చేస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీపై రిటర్నింగ్ ఆఫీసర్‌కి ఫిర్యాదు చేశామని మీడియా సెల్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. చర్చిలలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలు ఓటరు పోల్ చిట్టిలను పంచుతూ అడ్డంగా దొరికారని మండిపడ్డారు. ఆధారాలతో సహా రిటర్నింగ్ ఆఫీసర్ కు ఫిర్యాదు చేశామని తెలిపారు. కోడ్ ఉల్లంఘనకు పాల్పడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థిపై చర్యలు తీసుకోవాలని కోరారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అధికార దుర్వినియోగం చేసినట్టే.. ఇప్పుడు కూడా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు బరితెగిస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడే కాదు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా అక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. కేటీఆర్ పొంగనాలు కొడుతున్నారాన్ని ÷ర్ అయ్యారు. కేటీఆర్, హరీష్ దొంగతనం చేసి మాగంటి సునీతకు అంటగడుతున్నారని విమర్శించారు. సునీత గెలవడం బీఆర్ఎస్ నేతలకు ఇష్టం లేనట్టుందని.. ఓడిపోతారని తెలిసే పిచ్చి నాటకాలు వేస్తున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. నిజాయితీగా ఎన్నికల్లో గెలిస్తే హర్షిస్తామని.. బీఆర్ఎస్ నేతలు సునీత మంచి కోసం పని చేయాలన్నారు. కేసీఆర్ గురించి మాట్లాడితే దుబాయ్ శేఖర్ అనే పిలవాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తాము ఏం చేసినా చెల్లుతుందని బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ తన సొంత మీడియాలో ప్రకటనలు ఇస్తోందని.. వాటిని అభ్యర్థి లెక్కలో జమకట్టాలన్నారు. కాంగ్రెస్ క్యాండిడేట్ పై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల రూల్స్ ఉల్లంఘిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణెశిష్ మాట్లాడుతూ.. 'ఎన్నికలను ఆదర్శంగా నిర్వహించాలని మేం ప్రయత్నిస్తున్నాం. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించడం సరికాదు. చర్చిలలో ప్రచారం చేయడం తప్పు. పోల్ స్లిప్స్ పంచితే చర్యలు తీసుకోవాల్సిందే. జూబ్లీహిల్స్ ప్రజలు నవీన్ యాదవ్‌ను గెలిపించాలని నిర్ణయించుకున్నారు. దొంగ దారిలో గెలిస్తే చర్యలు తప్పకుండా ఉంటాయని హెచ్చరించారు.

## కవిత ప్రశ్నలకు సమాధానం చెప్పు

### పదేళ్లు దండుపాళ్యం బ్యాచ్ లాగా దోచారు

### మరోమారు హరీష్ రావుపై మండిపడ్డ మంత్రి అడ్లూరి

**హైదరాబాద్, అక్టోబర్ 27 (మనసులో మాట):**



కవిత చేసిన ఆరోపణలకు ముందు హరీష్ రావు సమాధానం చెప్పాలని మాజీ మంత్రి హరీశ్‌రావుపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మండిపడ్డారు. మీ కుటుంబంలో గొడవలు పెట్టుకుని.. మంత్రివర్గాన్ని విమర్శించడమేంటని మండిపడ్డారు. మేమే రాజులం.. మేమే మంత్రులం అన్నట్లుగా పరిపాలన చేశారు. పదేళ్లు పాలించిన హరీశ్‌రావు.. రాష్ట్ర కేబినెట్‌లో పంపకాల గురించి మాట్లాడుకున్నారంటూ మాట్లాడతారా? నోటికి ఎంత వస్తే అంత మాట్లాడేస్తారా? అబద్దాలు పదిసార్లు చెప్పి నిజం అని నమ్మించే పనిలో హరీశ్‌రావు ఉన్నారని అంటూ మంత్రి ధ్వజమెత్తారు. కేబినెట్ మంత్రులపై చేసిన వ్యాఖ్యలకు హరీశ్‌రావు క్షమాపణ చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. 'దండుపాళ్యం అని మమ్మల్ని అంటున్నావు.. పదేళ్లు మీరు స్టువర్టుపురం దొంగల్లా పంచుకున్నారా..?, పదేళ్లు మీ కేబినెట్‌లో అసలు మాట్లాడే అవకాశమే లేదు కదా..? ఐతే మీరు.. మీ బామ్మర్ది? మీ మామే కదా..? మాట్లాడింది. కనీసం హోంమంత్రిని కూడా ప్రజా భవన్‌కు రానియని చరిత్ర మీది. సామాన్య కార్యకర్తలే ప్రస్తుతం మంత్రులుగా ఉన్నారు. దళితులు.. బలహీన వర్గాల బిడ్డలం కేబినెట్‌లో ఉన్నాం. బడుగు.. బలహీన వర్గాలు అంటే నీకు ఎందుకు అంత చిన్నచూపు. కేబినెట్ మీద విషం కక్కినావు. హరీశ్‌రావు నామినేషన్ వేసే సిద్దిపేట వేంకటేశ్వర స్వామి ఆలయంకి రమ్మంటే తోక ముడిచాడు. హరీశ్‌రావు? అంబేద్కర్ విగ్రహం దగ్గరికి వస్తా అని.. ఇప్పటి మేము కాదు.. మా కొప్పుల ఈశ్వర్ వస్తాడు అంటున్నారు. తోక ముడిచావు హరీశ్‌రావు. ముఖ్యమంత్రిని ఏకవచనంతో మాట్లాడటం మానుకో అంటూ మంత్రి లక్ష్మణ్ హితవు పలికారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై కాంగ్రెస్ కీలక భేటీ

- యూసుఫ్‌గూడా డివిజన్‌లో భారీ మెజారిటీ లక్ష్యంగా సమగ్ర కార్యాచరణ



**హైదరాబాద్, అక్టోబర్ 27 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక నేపథ్యంలో యూసుఫ్ గూడా డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నేతలు సోమవారం మినిస్టర్ క్వార్టర్స్ లో కీలక సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి సలహాదారు శ్రీ వేం. నరేందర్ రెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ సమావేశానికి పలువురు ముఖ్య నాయకులు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ నవీన్ యాదవ్ కు మద్దతుగా ప్రచారాన్ని మరింత ఉధృతం చేసే అంశంపై ఈ భేటీలో సమగ్ర కార్యాచరణ రూపొందించారు. ముఖ్యమంత్రి గారి రోడ్ షోతో ప్రచారానికి మరింత జోష్ తీసుకురావాలని నిర్ణయించారు.

**కీలక నిర్ణయాలు:**

యూసుఫ్ గూడా డివిజన్‌లోని ప్రతి కాలనీలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలని, ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. లోకల్ క్యాడర్‌లో జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ గెలుస్తుంది అనే నమ్మకాన్ని పెంచి, మరింత ఉత్సాహం నింపాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రతి 100 ఓట్లకు ఒక ఇంచార్జిని ఏర్పాటు చేసి, పోలింగ్ రోజు ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రానికి చేరుకొని ఓటు వేసేలా పర్యవేక్షించాలని సూచించారు. పోలింగ్ శాతాన్ని పెంచేలా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. యూసుఫ్ గూడా డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీ సాధించేలా సమగ్ర కార్యాచరణ రూపొందించడం జరిగింది. సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు శ్రీ వేం. నరేందర్ రెడ్డి తోపాటు ఎమ్మెల్యేలు శ్రీ ఈర్లపల్లి శంకయ్య గారు, శ్రీ కసిరెడ్డి నారాయణ రెడ్డి గారు, శ్రీ బత్తుల లక్ష్మా రెడ్డి గారు, శ్రీ జయవీర్ రెడ్డి గారు, శ్రీ బెల్లయ్య నాయక్ గారు, శ్రీ శివసేన రెడ్డి గారు, శ్రీ గిరిధర్ రెడ్డి గారు, శ్రీ గుత్తా అమిత్ రెడ్డి గారు, శ్రీ ఎగ్గే మల్లేశం గారు, శ్రీ లక్ష్మణ్ యాదవ్ గారు, శ్రీమతి ఝాన్సీ రెడ్డి గారు, శ్రీ కుస్రు పాషా గారు, శ్రీ సంజయ్ గౌడ్ గారు, డివిజన్ ప్రెసిడెంట్ శ్రీ ఫిరోజ్ ఖాన్ గారు మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ భేటీతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచినట్లయింది.

## నవీన్ యాదవ్ గెలుపుతో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి

### - సంగారెడ్డి జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి



**పటాన్ చెరు, అక్టోబర్ 27 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ పై ఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలుపుతో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి దోహదం పడుతుందని ఐఎన్టీయూసీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ బీసీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు సాధిస్తే నియోజకవర్గంలో అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. సోమవారం నిర్వహించిన సమావేశంలో సంగారెడ్డి జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు కోల్కురి నర్సింహారెడ్డి, పటాన్ చెరు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసింహ రెడ్డి మాట్లాడుతూ, "బీసీ వర్గానికి చెందిన యువ నాయకుడు నవీన్ యాదవ్ గారిని గెలిపించడం ద్వారా బడుగు, బలహీన, పేద మరియు మధ్యతరగతి వర్గాల అభివృద్ధికి దోహదపడతాం" అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ళు, డబుల్ బెడ్రూం గృహాలు, యువతకు ఉద్యోగ నియామకాలు వంటి అనేక సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని తెలిపారు. ఆ పథకాలను మరింత ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలదేనని ఆయన అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, కార్మికుల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి గారులు కట్టుబడి ఉన్నారని చెప్పారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ పీసీసీ కార్యదర్శి మతీన్, భవన నిర్మాణ రాష్ట్ర మరియు కాంగ్రెస్ నాయకులు రవి గౌడ్, సురేష్ యాదవ్, విక్రమ్ గౌడ్, సహదేవరెడ్డి, ముక్తార్, ఫయూమ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి మహిళా అధికారులను పిలిపించి మాట్లాడడం ఏమిటి?

### కాంగ్రెస్ సర్కార్‌పై మండిపడ్డ కేంద్రమంత్రి బండి

**కరీంనగర్,అక్టోబర్ 27 (మనసులో మాట):**



మహిళా అధికారులను కాంగ్రెస్ మంత్రులు వేధిస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంటికి పిలిచి వార్నింగ్‌లు ఇస్తున్నారని విమర్శించారు. అర్ధరాత్రి మహిళా అధికారులను ఇంటికి పిలిపించుకోవడం ఏమిటని ప్రశ్నల వర్షం కురిపించారు. అలాంటి మంత్రులను కేబినేట్ నుంచి వెంటనే తొలగించాలని అన్నారు. ఈ మేరకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై కేంద్రమంత్రి బండి ఘాటు వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే మహిళల నమ్మకం కోల్పోయిందని ఎద్దేవా చేశారు బండి సంజయ్ కుమార్. సోమవారం కరీనంగర్‌లో బండి సంజయ్ పర్యటించిన సందర్భంగా మీడియాతో కేంద్రమంత్రి మాట్లాడారు. మహిళా అధికారులపై కాంగ్రెస్ మంత్రుల వేధింపులపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో పోలీసులకే రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా అధికారులని వేధింపులకి గురిచేసిన ఆ మంత్రులను వెంటనే బర్తరఫ్ చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయని ఆరోపించారు బండి సంజయ్ కుమార్. రౌడీషీటర్లు పోలీసులపై హత్యాయత్నం చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టింపు లేదా..? అని ప్రశ్నించారు. పట్టపగలు గోరక్షకులపై కాల్పులు జరిపితే ఏం చేస్తున్నారు..? అని నిలదీశారు. తప్పు చేసిన రౌడీషీటర్లకు ఎంఐఎం అండగా ఉంటే వారికే వత్తాసు పలుకుతారా..? అన్ని ÷ర్ అయ్యారు. ఒక వర్గం ఓట్ల కోసం ఎంఐఎం నేతల కాళ్లు పట్టుకునే దుస్థితిలో కాంగ్రెస్ నేతలు ఉన్నారని ఎద్దేవా చేశారు. మహిళలు కాంగ్రెస్‌పై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని చెప్పుకొచ్చారు బండి సంజయ్ కుమార్. నెలకు రూ.2, 500లు, తులం బంగారం, స్కూటీపై కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని ధ్వజమెత్తారు. యూపీ తరహాలో రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. రౌడీషీటర్లు బయటకు రావాలంటేనే గజగజ వణికేలా చేయాలని హెచ్చరించారు. సర్దార్ వల్లభాయిపటేల్ 150వ ఐక్యతా మార్చ్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని యువతకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ సర్దార్ వల్లభాయి పటేల్ చరిత్ర తెలుసుకోవాలని బండి సంజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికతో తెలంగా భవిష్యత్

- బిజెపి ఎంపి లక్ష్మణ్

**హైదరాబాద్, అక్టోబర్ 27 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తెలంగాణ భవిష్యత్‌తో ముడిపడి ఉందని బీజేపీ ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ అన్నారు. లక్ష్మణ్ మీడియాతో మాట్లాడుతూ.. 'కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల అజెండా మజ్లిస్‌ను పెంచి పోషించడమేనని అన్నారు. డబ్బు కుమ్మరించడంలో రెండు పార్టీలు పోటీ పడుతున్నాయి. కాంగ్రెస్ ముసుగులో మజ్లిస్‌ను గెలిపించే ప్రయత్నం జరుగుతుంది. చొరబాటు దారులు, రోహింగ్యలు పెత్తనం చలాయిస్తున్నారు. ఈ ఎన్నికను బీజేపీ కార్యకర్తలు సవాల్‌గా తీసుకోవాలని కోరారు. తెలంగాణలో ఒక్క ఏడాదిలో 5 వందల హత్యలు జరిగాయి. పోలీసులకే రక్షణ లేదు. గన్ కల్చర్ పెరిగిపోయింది. శాంతి భద్రతలు క్షీణించిపోయాయి. ఇక బీఆర్ఎస్‌ది గత చరిత్రనే.. మళ్లీ గెలిచేది లేదు. కాంగ్రెస్ మభ్య పెట్టి అధికారంలోకి వచ్చింది. మంత్రులు అవినీతిలో పోటీ పడుతున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలన మీద పట్టు కోల్పోయారు. ఐఏఎస్‌లు





బలవంతంగా పదవి విరమణ చేసే పరిస్థితి వచ్చింది. బీసీ నినాదం ఎత్తుకుని రాహుల్ గాంధీ అభాసు పాలయ్యారు. మొసలి కన్నీరు కారుస్తున్నారు. మొదటి నుంచి బీసీ రిజర్వేషన్లను వ్యతిరేకించింది రాహుల్ కుటుంబం. మోడీ ఓటు బ్యాంక్‌ను చీల్చే కుట్ర. బీసీలకు న్యాయం జరుగుతుంది అంటే అది మోడీ ప్రభుత్వంతోనేనని' లక్ష్మణ్ అన్నారు. బీహార్‌లో ఎన్డీఏ కూటమి భారీ మెజారిటీతో గెలువబోతుంది. జంగల్ రాజ్‌గా ఉన్నా బీహార్ ఇప్పుడు అభివృద్ధిలో దూసుకుపోతుంది. రాహుల్ గాంధీ విదేశీ కుట్ర దారులతో చేతులు కలిపారు. దేశాన్ని మతాల పేరుతో విడగొట్టే ప్రయత్నాన్ని ప్రజలు తిప్పికొడుతున్నారు. ఓటు చోరీ నినాదం కాంగ్రెస్‌కి బూమరంగ్ అయింది. దొంగ ఓట్లను చేర్పించి దొంగే దొంగ అన్నట్టుగా కాంగ్రెస్ అరుస్తుంది. తెలంగాణలో ప్రజలు కాచుకుని చూస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పారదర్శకత, జవాబు దారి పాలన తెలంగాణలో కూడా రావాలని చూస్తున్నారని లక్ష్మణ్ వ్యాఖ్యానించారు.

**ఉప ఎన్నికపై రాంచందర్ రావు సమావేశం**

రాబోయే రోజుల్లో భాజపా విజయానికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నాంది కావాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఉప ఎన్నికపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, శక్తి కేంద్ర ఇన్‌ఛార్జ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రామచందర్‌రావు మాట్లాడారు. జూబ్లీహిల్స్‌లో మజ్లిస్–భాజపా మధ్యే పోటీ ఉంటుంది. ప్రజలు భాజపాకు ఓటేయకుంటే మజ్లిస్ సీట్లు 8 అవుతాయి. ఆ పార్టీని ఆపాలంటే భాజపాను గెలిపించాలి. జూబ్లీహిల్స్‌కు కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి చేసిందేమీ లేదు. భాజపాను గెలిపించాలనే ఆలోచనలో ప్రజలు ఉన్నారని రామచందర్‌రావు అన్నారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ హఠాన్మరణం చెందారు. దీంతో జూబ్లీహిల్స్‌కు బైపోల్ అనివార్యమైంది. నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ జరగనుంది. ఫలితం మాత్రం నవంబర్ 14న విడుదల కానుంది. ఈ ఎన్నికలో కాంగ్రెస్–బీఆర్ఎస్–బీజేపీ నువ్వానేనా? అన్నట్టుగా పోటీ పడుతున్నాయి. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ పోటీ పడుతున్నారు.

# మైనార్టీలను మోసం చేసిన కాంగ్రెస్

- బీఆర్ఎస్ హయాంలోనే వారికి మేలు జరిగింది
- మేమూ కొన్ని పొరపాట్లు చేసినా..మేలు చేశాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి



**హైదరాబాద్, అక్టోబర్ 27 (మనసులో మాట):**

రాష్ట్రంలో మైనార్టీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ మైనారిటీలను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. మైనార్టీల కోసం రూ.4 వేల కోట్ల బ్జడెట్ పెడతామని చెప్పి ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. తాము కూడా కొన్ని కొన్ని పొరపాట్లు చేసి ఉంటే చేసుండొచ్చు కానీ.. ఇండియాలో మైనార్టీలకు కేసీఆర్ చేసినన్ని పనులు ఇంకెవరూ చేయలేదని కొనియాడారు. హైదరాబాద్‌లోని శంషాబాద్‌లో సోమవారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ మైనారిటీ నేతల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. ఈ విషయాన్ని ఇతర రాష్ట్రాల్లో అసదుద్దీన్ ఒవైసీ కూడా చెప్పారు.. కానీ ఇక్కడ చెప్పరని విమర్శించారు. రాష్ట్రంలో నడుస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదని.. ఇది కాంగ్రెస్–బీజేపీ కలిసి నడిపిస్తున్న ప్రభుత్వమని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ ఎమ్మెల్యే కానీ, ఎమ్మెల్సీ కానీ లేరని అన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలోనైనా ఒక్క మైనార్టీ లీడర్‌ను కూడా ఎన్నుకోలేదని దుయ్యబట్టారు. షబ్బీర్ అలీ, అజారుద్దీన్ లాంటి వారు కూడా కాంగ్రెస్‌కు కనిపించట్లేదా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఇచ్చినట్లే ఇచ్చి అజారుద్దీన్‌ను పక్కన పెట్టేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రికెట్‌లో అజారుద్దీన్ కట్ షాట్‌లు కొడితే.. ఇక్కడ అజారుద్దీన్‌నే రేవంత్ రెడ్డి కట్ చేసేశారన్ని ÷ర్ అయ్యారు. బుల్డోజర్ రాజ్యం నడవదని యూపీపై రాహుల్ గాంధీ విమర్శించారని.. ఇక్కడ అదే బుల్డోజర్ రాజ్యం నడుస్తుంటే రాహుల్ గాంధీ ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నించారు. హైడ్రా గురించి రాహుల్ గాంధీ సైలెంట్‌గా ఉంటారని విమర్శించారు. రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌తో పాటు మరో తొమ్మిది మంది ఎమ్మెల్యే పార్టీ మారారని మండిపడ్డారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను మీరు ఏ పార్టీలో ఉన్నారని వారిని అడగాలని.. వాళ్లు సమాధానం చెప్పలేరని విమర్శించారు. ఇదే విషయంపై కడియం శ్రీహరిని ప్రశ్నిస్తే.. 'ఎక్కడ ఉండాలో అక్కడే ఉన్నా' అని సమాధానం చెప్పారని.. ఇది వాళ్ల పరిస్థితి అంటూ ఎద్దేవా చేశారు. సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలు మోదీ జేబు నింపే సంస్థలని రాహుల్ గాంధీ విమర్శిస్తే.. రేవంత్ రెడ్డి మాత్రం కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పగిస్తారని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి బంధువుకు కేంద్రంలో కాంట్రాక్టులు వస్తాయని.. బదులుగా రేవంత్ రెడ్డి కూడా బీజేపీ నేతలకు లాభం చేకూరుస్తారని ఆరోపించారు. మోదీ తెచ్చిన చట్టాలను బీజేపీ పాలిత రాష్ట్రాలకంటే తొందరగా ఇక్కడ రేవంత్ అమలు చేస్తారని విమర్శించారు. ఇది బడే భాయ్ కోసం రేవంత్ రెడ్డి చేసిన పని అంటూ ఎద్దేవా చేశారు. మహిళలకు ఫ్రీ బస్ అని చెప్పి పురుషులకు టికెట్ రేట్ డబుల్ చేశారని విమర్శించారు. కాంగ్రెస్ మాట తప్పిందని.. రెండేళ్లు అయిపోయాయి.. ఇంకో మూడేళ్లలో కూడా వీళ్లు చేసేది ఏమీ ఉండదని కేటీఆర్ విమర్శించారు. శంషాబాద్‌లో బీఆర్ఎస్ మైనార్టీ నేతలతో జరిగిన సమావేశంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ షాదీ ముబారక్ వంటి పథకాన్ని ప్రవేశపెట్టారు.. షాదీ ముబారక్ కింద రూ.లక్ష ఇస్తే.. మేం అంతకంటే ఎక్కువ ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని.. మైనార్టీలను కాంగ్రెస్ ఓటు బ్యాంక్‌కుగా చూస్తోందని ఆరోపించారు. మైనార్టీ స్కూళ్లను కేసీఆర్ ప్రారంభించారని.. మైనార్టీ స్కూల్స్‌తో ఎంతో మంది విద్యార్థులు డాక్టర్లు అవుతున్నారన్నారు. నాలుగు ఉన్న మెడికల్ కాలేజీలు కేసీఆర్ 34కు పెంచారాని.. విద్యార్థులకు 20 లక్షల స్కాలర్‌షిప్ ఇచ్చారని.. పదేళ్లలో ఎన్నో పనులు చేశారన్నారు. మోదీ స్కూల్లో చదివానని.. చంద్రబాబు కాలేజీకి వెళ్లానని.. రాహుల్ దగ్గర ఉద్యోగం చేస్తున్నానని రేవంత్ బహిరంగంగానే చెబుతున్నారని.. చౌకీదార్ చోర్ అని రాహుల్ అంటే.. రేవంత్ రెడ్డి కాదు కాదు.. ఆయన నా పెద్దన్న అని చెబుతున్నాడన్నారు. సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలు మోదీ జేబు సంస్థలు అని విమర్శిస్తే.. రేవంత్ రెడ్డి మాత్రం కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పగిస్తారని.. ఒక సంవత్సరం క్రితం పొంగులేటి ఇంటిపై ఈడీకి రైడ్స్ అయ్యాయని.. ఒకటి కాదు రెండు రోజులు రైడ్స్ అయ్యాయని గుర్తు చేశారు. నోట్లు లెక్కపెట్టే మెషిన్‌లను లోపలికి తీసుకెళ్లిన దృశ్యాలు అంతా చూశారని. అంత జరిగిన తర్వాత ఏమైంది.. ఏమీ కాలేదు.. అంతా సైలెంట్ అంటూ విమర్శించారు.

# ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి

- బాకీపడ్డ 24 వేలు ఒక్కొక్కరి ఖాతాలో వేయాలి
- ఆటో డ్రైవర్లకు మద్దతుగా హరీష్ రావు డిమాండ్



**హైదరాబాద్, అక్టోబర్ 27 (మనసులో మాట):**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్ల పరిస్థితి పూర్తి అధ్వానంగా తయారైందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా ఆటో కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీనీ రేవంత్ రెడ్డి అమలు చేయలేదని మండిపడ్డారు. ఆటో కార్మికులకు బాకీ పడిన రూ. 24 వేలు ఎంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడిస్తేనే హామీని నెరవేరుస్తారని చెప్పారు. కోకాపేటలోని తన నివాసం నుంచి ఎర్రగడ్డకు, అక్కడి నుంచి తెలంగాణ భవన్ వరకు హరీశ్ రావు ఆటోలో ప్రయాణించారు. అనంతరం మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు ఆందోళనలో ఉన్నారు. రైతులు, చిరు ఉద్యోగులు, మహిళలు, ఆటో డ్రైవర్లు కావచ్చు.. అందరూ ఆవేదనలో ఉన్నారు. ఆటో డ్రైవర్ల పరిస్థితి మరీ ఆందోళనకరంగా ఉంది. పేరుకి ఉచిత బస్సు అన్నారు, మహిళలకు ఫ్రీ అన్నారు. మొగోళ్ళకి డబల్ టికెట్ కొడుతున్నారు. టికెట్ రేట్లు పెంచి కుటుంబం మీద భారం వేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఐదుసార్లు బస్ చార్జీలు పెంచింది. రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారంలో హైదరాబాద్‌కి వచ్చి సినిమా నటులకంటే ఎక్కువ యాక్టింగ్ చేశారు. చిక్కడపల్లి సెంట్రల్ లైబ్రరీలో మెట్ల మీద కూర్చొని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మొదటి ఏడాది 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశారు. నిరుద్యోగులను వాడుకొని ఓట్లు, డబ్బులు తీసుకొని.. నిరుద్యోగ యువతీ యువకులను వదిలేశారు. నాడు రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చి ఇదే యూసఫ్‌గూడా జూబ్లీహిల్స్‌లో ఆటో ఎక్కి ఆటో కార్మికులకు అరచేతిలో వైకుంఠం చూపించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ. 12 వేలు ఇస్తామని చెప్పారు. ఆటోనగర్, ఆటో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. ఆటోనగర్ అసలే లేదు. ప్రమాద బీమా రూ. 10 లక్షలకు పెంచుతామని పత్తా లేదు. ఇస్తామన్న రూ. 12 వేలకి దిక్కు లేదు. రాష్ట్రంలో ఉన్న 5 నుంచి 6 లక్షల ఆటోలకు కాంగ్రెస్ పార్టీ ఒక్కొక్క ఆటోకు రూ. 24 వేలు బాకీ పడింది. ఆ మొత్తాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు వాటాల కోసం తన్నుకుంటున్నారు. వాటికోసం పైసలు ఉన్నాయి. కానీ ఆటో కార్మికులకు నెలకు రూ. 1000 ఇవ్వడానికి లేవా?. రేవంత్ రెడ్డి నెల నెల మూటలు మోస్తూ ఢిల్లీకి కప్పం కడుతున్నాడు. ఆటో డ్రైవర్లు అంటే ఎందుకు అంత చిన్న చూపు. లక్ష కోట్లతో మూసీ సుందరీకరణ చేస్తున్నాం, లక్ష కోట్లతో ఫోర్త్ సిటీ నిర్మిస్తానంటున్నావు. కానీ ఆటో డ్రైవర్లకు నెలకు రూ. 1000 ఇవ్వలేవా రేవంత్ రెడ్డి అంటూ ప్రశ్నించారు. మరోసారి రాహుల్ గాంధీ హైదరాబాద్ వస్తే శంషాబాద్‌లో ఆటోలతో నిరసన తెలుపుతాం. రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆటో కార్మికుల బాధ తెలవాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఆటోల నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. వెంటనే బాకీ పడ్డ రూ. 24 వేలు ప్రతి ఆటో డ్రైవర్‌కి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. రూ. 3 లక్షలు ఫీజు పెంచితే మద్యం టెండర్లపై రూ. 3 వేల కోట్లు ప్రభుత్వానికి వచ్చాయి. అందులో నుంచి రూ. 1500 కోట్లు ఆటో కార్మికులకు ఇచ్చి వారిని కాపాడాలని డిమాండ్ చేచేశారు. ఇప్పటివరకు 161 మంది ఆటో కార్మికులు చనిపోయారు. ఆ కుటుంబాలు రోడ్డున పడ్డాయి. చనిపోయిన ఆటో డ్రైవర్ కుటుంబానికి ఒక్కొక్కరికి రూ. 10 లక్షల చొప్పున ఇవ్వాలన్నారు. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. తప్పకుండా మిమ్మల్ని కాపాడుకుంటాం. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఆటో కార్మికులు ఎక్కడ ఉన్నా కాంగ్రెస్‌ని ఓడించేలా పనిచేయండని పిలుపునిచ్చారు.

# ఆయిల్‌పామ్ సాగు విస్తరణ లక్ష్యం సాధించాలి

### జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

**సంగారెడ్డి, అక్టోబర్ 27 (మనసులో మాట):**

జిల్లాలో ఆయిల్ పామ్ సాగుకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేసిన అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య , వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సంవత్సరానికి గాను 3,750 ఎకరాల ఆయిల్ పామ్ సాగు లక్ష్యాన్ని సాధించేందుకు వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యాన శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రైతులకు అర్హత ప్రకారం ప్రోత్సాహకాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణ సూక్ష్మ నీటి సేద్యం , సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్ , రాష్ట్రీయ కృషి వికాస్ యోజన , జాతీయ వెదురు మిషన్ ,వర్షాధార ప్రాంతాల అభివృద్ధి పథకం వంటి పథకాల అమలు ప్రగతిని సమీక్షించారు. ప్రతి పథకం రైతుల స్థాయిలో ఫలితాలను ఇవ్వాలంటే సమయపాలనతో పాటు సాంకేతిక మార్గదర్శకాల ప్రకారం వ్యవసాయ విస్తరణ ఉండాలి అన్నారు. ఆయిల్ పామ్ సాగు జిల్లాలో ఆదాయాన్ని పెంచే పంటగా మారేలా అన్ని విభాగాల అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి అని సూచించారు. ఆయిల్ పామ్ సాగు విస్తరణలో భాగంగా గోద్రెజ్ ఆగ్రోవేట్ ఆధ్వర్యంలో మండల వారీగా రైతుల అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి (%ఖీూజ%) సి. హెచ్. పండరి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఏడీఎస్ అధికారులు, ఉద్యాన విభాగ సిబ్బంది, గోద్రెజ్ ఆగ్రోవేట్ జనరల్ మేనేజర్ స్వీటీ వేగుంట, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.





# ఆటోలో ప్రయాణిస్తూ..
# సమస్యలు తెలుసుకుంటూ..

### యూసుఫ్‌గూడలో బీఆర్ఎస్ ప్రచారం

**హైదరాబాద్, అక్టోబర్ 27 (మనసులో మాట):**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు, వారికి మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ నేతలు వినూత్న కార్యక్రమం చేపట్టారు. సోమవారం ప్రచారంలో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని యూసుఫ్‌గూడ ప్రాంతంలో ముఖ్య నేతలు ఆటోలో ప్రయాణించి, ఆటో కార్మికులకు తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీ గంగుల కమలాకర్ గారు, రాజ్యసభ సభ్యులు శ్రీ వద్దిరాజు రవిచంద్ర గారు, ఎమ్మెల్యే శ్రీ పాడి కౌశిక్ రెడ్డి గారు, మాజీ ఎమ్మెల్యే శ్రీ పైళ్ల శేఖర్ రెడ్డి గారు, మాజీ రెడ్ కో చైర్మన్ శ్రీ వై. సతీష్ రెడ్డి గారితో పాటు ఇతర ముఖ్య బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. తెలంగాణలో కొత్త ప్రభుత్వం వచ్చాక ఆటో కార్మికుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం కొనసాగుతోందని, వారికి ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ఆటోలో ప్రయాణించడం ద్వారా వారి కష్టాలను నేరుగా తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న ఇంధన ధరల పెరుగుదల, సంక్షేమ పథకాల అమలులో జాప్యం వంటి సమస్యలను నేతలు ఈ సందర్భంగా చర్చించారు. ఆటో కార్మికులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ వారికి అండగా ఉంటుందని నేతలు హామీ ఇచ్చారు. ఆటో కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి పోరాడతామని ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పాలనలో ఆటో డ్రైవర్ల పరిస్థితి ఆగమ్యగోచరం

### బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**హైదరాబాద్, అక్టోబర్ 27 (మనసులో మాట):**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. సోమవారం బీఆర్ఎస్ నాయకుడు నవీన్ రెడ్డితో కలిసి ఆయన సోమాజీగూడలోని శ్రీనగర్ కాలనీ, యూసుఫ్‌గూడ ప్రాంతాలలో ఆటోలో ప్రయాణించి, డ్రైవర్ల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... కేసీఆర్ హయాంలో నెలకు రూ. 20 వేలు సంపాదించిన ఆటో డ్రైవర్లు ఇప్పుడు ఇంటి అద్దె కూడా కట్టుకోలేని పరిస్థితికి చేరుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇస్తామన్న రూ. 12 వేల ఆర్థిక సాయం ఇంతవరకు ఇవ్వలేదని విమర్శించారు. హామీలు అమలు కాలేదు: "ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు, కానీ అది కూడా అమలు కాలేదు. రాష్ట్రంలో 161 మంది ఆటో డ్రైవర్లు మరణిస్తే, ఒక్క కుటుంబానికి కూడా ఎక్స్ గ్రేషియా ప్రకటించలేదు, ఒక్క బాధిత కుటుంబాన్ని కూడా ఆదుకోలేదు" అని ఆయన దుయ్యబట్టారు. ప్రభుత్వ నిర్లక్ష్యంపై విమర్శలు చేస్తూ... "పిల్లల చదువుకు ఫీజులు కట్టలేక తల్లిదండ్రులు వారిని ప్రభుత్వ గురుకులాలకు పంపిస్తే, అక్కడ కూడా 110 మంది విద్యార్థులను ప్రభుత్వం బలి తీసుకుందని ఆటో డ్రైవర్లు భయపడుతున్నారు" అని ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. "జూబ్లీహిల్స్, తెలంగాణ ప్రజలు ఆలోచించాలి. ఈ మోసపు ప్రభుత్వానికి బుద్ధి చెప్పకపోతే, ఈ దోపిడీ దొంగలు ఇంకా మూడేళ్లలో ఎంత మంది విద్యార్థులను, ఎంత మంది ఆటో డ్రైవర్లను పొట్టనపెట్టుకుంటారో అర్థం చేసుకోవాలి" అని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అందుకే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్‌కి తగిన బుద్ధి చెప్పాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు.

# ధాన్యం కొనుగోళ్లలో అప్రమత్తంగా ఉండాలి

**కరీంనగర్, అక్టోబర్ 27 (మనసులో మాట):**



అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులకు నష్టం వాటిల్లకుండా తగు చర్యలు తీసుకోవాలనలనికలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వ్యవసాయ, మార్కెటింగ్, పౌరసరఫరాల శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలని, రైతులు ఇబ్బంది పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం తరలింపునకు వాహనాల సమస్య లేకుండా చూడాలన్నారు. నిర్ణీత తేమశాతం, నాణ్యత ప్రమాణాలు పాటించేలా వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ధాన్యము కొనుగోలు కేంద్రాల్లో ఇన్చార్జీలు అప్రమత్తంగా ఉండాలని,వాతావరణ శాఖ సూచనలు గమనిస్తూ ధాన్యం తడవకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రజనీకాంత్, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు, జడ్పీ సీఈవో శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా సహకార అధికారి రామానుజాచార్యులు పాల్గొన్నారు.

## భాశెట్టి వెంకటేశ్వర్లుకు ఎడ్యు-ఐకాన్ అవార్డు



**వరంగల్, అక్టోబర్ 27 (మనసులో మాట):**

స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్, నేషనల్ ఇండిపెండెన్స్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని హెూటల్ మారియట్ లో ఇటీవల నిర్వహించిన జాతీయస్థాయి ఎడ్యు ఐకాన్ –2025 అవార్డును తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ జిల్లా అండర్ రైల్వే గేట్ ప్రాంతానికి చెందిన సన్ రైస్ గ్రామర్ హైస్కూల్ కరస్పాండెంట్ శ్రీ బాశెట్టి వెంకటేశ్వర్లు వైజాగ్ ఎంపీ ఎం.భరత్ చేతులమీదుగా అందుకున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత 20 సంవత్సరాల నుండి ఎంతోమంది విద్యార్థులను డాక్టర్లు, ఇంజనీర్, లాయర్, టీచర్లుగా తీర్చిదిద్దిన ఘనత వెంకటేశ్వర్లుకు చెందుతుంది. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో, ఒక ప్రణాళిక ప్రకారం, అంకితభావంతో పనిచేసి విద్యార్థుల అభివృద్ధికి పునాదులు వేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనకు ఈ అవార్డు రావడం మరింత బాధ్యతను పెంచిందని, రాబోయే రోజుల్లో ఇంకా ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేస్తూ విద్యార్థుల అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు తులసి విష్ణు ప్రసాద్, తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) అధ్యక్షులు సాదుల మధుసూదన్, నిసా జాతీయ అధ్యక్షులు కులభూషణ్ శర్మ పాల్గొన్నారు. అవార్డు అందుకున్న భాశెట్టి వెంకటేశ్వర్లునుని ట్రస్మా రాష్ట్ర కార్యదర్శి ఎన్. రమేష్ రావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు చల్ల నాగార్జున రెడ్డి, రాష్ట్ర సలహాదారు భూపాల్ రావు అభినందించారు.

## నేడు ప్రజాభవన్‌కు డిజిటల్ మీడియా జర్నలిస్టులు

### వివిధ అంశాలపై వినతిపత్రం అందజేత




**హైదరాబాద్, అక్టోబర్ 27 (మనసులో మాట):**

తెలంగాణ రాష్ట్రంలో డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ సిద్ధమైంది. తమ ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి అక్టోబర్ 28 (మంగళవారం) నాడు హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో యూనియన్ నేతలు వినతిపత్రం సమర్పించనున్నారు. డిజిటల్ మీడియా జర్నలిస్టుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం గత కొంతకాలంగా డీఎంజేయూ కార్యక్రమాలు చేపడుతోంది. ఈ క్రమంలోనే ప్రభుత్వానికి తమ డిమాండ్లను బలంగా వినిపించాలని నిర్ణయించింది. డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ ప్రధానంగా మూడు డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచనుంది డిజిటల్ మీడియాకు చట్టబద్ధత కల్పించాలని, మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, డిజిటల్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఎలాంటి షరతులు లేకుండా అక్రిడిటేషన్ కార్డును ఇవ్వాలని కోరనుంది. ఈ మేరకు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కే రాజేంద్ర ప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. కడమంచి చెన్నయ్య ఇతర సభ్యులతో కలిసి ఈ వినతిపత్రం అందజేయనున్నారు. యూనియన్ సభ్యులతో పాటు యూట్యూబ్, వెబ్, న్యూస్ యాప్స్, ఈ–పేపర్ నడుపుతున్న లేదా వాటిలో పనిచేస్తున్న డిజిటల్ మీడియా జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీఎంజేయూ నేతలు కోరారు. డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## ఎస్జీఎఫ్ జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు పారమిత విద్యార్థి



**కరీంనగర్, అక్టోబర్ 27 (మనసులో మాట):**

స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పి. సిమ్రితారెడ్డి జాతీయ స్థాయి బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు అర్హత సాధించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. ఇటీవల హనుమకొండ పట్టణంలో రాష్ట్రస్థాయి ఎస్.జి.ఎఫ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 69వ బాక్సింగ్ పోటీలలో పారమిత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పి. సిమ్రితారెడ్డి అండర్ 17 బాలికల 75 నుంచి 80 కేజీల విభాగంలోఅత్యుత్తమ ప్రతిభ కనబరచి బంగారు పతకం గెలిచి ఈ నెల 28 తేదీ నుండి నవంబర్ 3 వరకు అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని ఇటానగర్ పట్టణంలో నిర్వహించనున్న 69వ జాతీయ ఎస్. జి. ఎఫ్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొనబోతున్నది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు మరియు పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వి.యు. ఎం. ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత ప్రసాద్ సమన్వయకర్త శ్రీనాథ్ లు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే విద్యార్థి పి. సిమ్రితారెడ్డి ని మరియు బాక్సింగ్ కోచ్ ఎ. రామకృష్ణను అభినందించారు.

# మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలి

- మంచిగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి
- విద్యార్థులతో కూర్చొని పలు అంశాలపై చర్చ
- ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్
- తంగళ్లపల్లి కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ



**తంగళ్లపల్లి, అక్టోబర్ 27 (మనసులో మాట):**

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలని ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)ను ఇంచార్జి కలెక్టర్ సోమవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టోర్ రూమ్ లో ఆహార సామగ్రి, కోడి గుడ్లు, కూరగాయలు పరిశీలించారు. కోడి గుడ్లపై స్టాంప్ ఉండేలా చూసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతోపాటు కింద కూర్చుని మెనూ ప్రకారం చికెన్, మటన్, కోడి గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని వివరించారు. పర్యావరణ, భవిష్యత్ ప్రణాళికలు, అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా విద్యాలయం ఆవరణలో 9 వ తరగతి విద్యార్థులకు బయో సైన్సులోని ఫోటో సింథసిస్ పై వివరించారు. విద్యార్థులందరూ చదువు పై శ్రద్ధ పెట్టాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. తాము అనుకున్న ఉద్యోగాలు, ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపు ఇచ్చారు. ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. విద్యాలయం ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యాలయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ఆయా సమస్యలను పరిష్కరించాలని డీఈవోను ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. సందర్భనలో కేజీబీవీ ఎస్ఓ శ్యామల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ వ్యయంతో ప్రాణహిత చేవెళ్ల పునరుద్ధరణ

- ప్రభుత్వం పరిశీలనలో ఉందన్న మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్,అక్టోబర్ 27 (మనసులో మాట):**

ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుని తక్కువ వ్యయంతో పునరుద్ధరించేలా తమ ప్రభుత్వం ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో నీటిపారుదల ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి ఉత్తమ్ దిశానిర్దేశర చేశారు. సుందిల్లా లింక్ ద్వారా కొత్త అలైన్‌మెంట్‌తో 10 నుంచి 12 శాతం వ్యయం తగ్గే అవకాశం ఉందని వివరించారు. భూసేకరణ సగం మేరకు తగ్గే అవకాశం ఉందని తెలిపారు. సుమారు రూ.1,500 నుంచి 1,600 కోట్లు ఆదా అవుతుందని చెప్పుకొచ్చారు. కొత్త అలైన్‌మెంట్ సాంకేతికంగా, బలంగా ఉండేలా రూపకల్పన చేస్తున్నామని పేర్కొ?న్నారు. నీటి సరఫరా, పర్యావరణ పరిరక్షణతో సమతౌల్యంగా ప్రాజెక్టు రూపకల్పనపై దృష్టి పెట్టామని వెల్లడించారు. తక్కువ పొడవు ఉన్న కాలువలు, టన్నెల్‌లతో నిర్మాణ వ్యయం తగ్గనుందని వివరించారు. పంప్ హౌస్‌ల సంఖ్య 15 నుంచి 10కి తగ్గే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి ఒక్క పంప్ హౌస్ 30మెగావాట్ల సామర్థ్యం ఉంటుందని స్పష్టం చేశారు.విద్యుత్ వినియోగం తగ్గి,నిర్వహణ సులభతరం కానుందని చెప్పుకొచ్చారు. సుందిల్లా లింక్ ద్వారా ప్రాజెక్టు పర్యావరణపరంగా సానుకూల మార్గంలో ముందుకెళ్లనుందని తెలిపారు. కొత్త డీపీఆర్ కోసం భౌగోళిక, సాంకేతిక, పర్యావరణ సర్వేలు మళ్లీ ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఈ డీపీఆర్ పూర్తయ్యాక రాష్ట్ర క్యాబినెట్ ముందుకు తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. తుమ్మిడి హట్టి బ్యారేజ్ ఎత్తుపై మహారాష్ట్రతో చర్చలు జరుపుతామని తెలిపారు. ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా 12 లక్షల ఎకరాలకు నీరు, హైదరాబాదుకు తాగునీరు సరఫరా అందించడమ తమ లక్ష్యమని మంత్రి ఉద్ఘాటించారు.

# ధాన్యం కొనుగోలు పూర్తయ్యే వరకు పర్యవేక్షణ చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్, అక్టోబర్ 27 (మనసులో మాట):**

ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు పక్కాగా కార్యచరణ రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం మెదక్ మండలం రాయనపల్లి గ్రామంలో ఐ.కె.పి ధాన్యం కొన్నిగోలు సెంటర్ ను పరిశీలించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అన్నదాతలు ఎంతో శ్రమించి పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించి,ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కేంద్రాలకు వచ్చే చివరి గింజను కొనుగోలు చేసేందుకు జిల్లా లో498 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అధికారులు కేంద్రాలను పర్యవేక్షణ చేస్తారని,రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దాన్యం కొనుగోలు పక్కాగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. గన్ని బ్యాగులు,తేమ కొలిచే యంత్రాలు, తూకం యంత్రాలు, రైతులకు కనీసం మౌలిక వసతులు ,లోడింగ్ అన్ లోడింగ్ లో జాప్యం రాకుండా తగు రవాణా సదుపాయాలు మొదలగునవన్నీ ప్రతీ కొనుగోలు కేంద్రంలో అందుబాటులో ఉండే విధంగా అధికారులను ఆదేశించామన్నారు. ఏ రోజు కా రోజు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ,వాటి వివరాలను రిజిస్టర్ లో, ట్యాబ్ లో నమోదు చేసి వీలైనంత త్వరగా రైతుల ఖాతాలో నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అధికారులు సిబ్బంది ఉన్నారు.

# పారదర్శకంగా మద్యం దుకాణాలకు లక్కీ డ్రా నిర్వహణ

### జిల్లాలో 101 షాపుల కేటాయింపుకు 4,432 దరఖాస్తులు




**సంగారెడ్డి, అక్టోబర్ 27 (మనసులో మాట):**

నూతన ఎక్సైజ్ పాలసీ నిబంధనలను అనుసరిస్తూ సంగారెడ్డి జిల్లాలోని మద్యం దుకాణాల కేటాయింపును పూర్తిగా పారదర్శకంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. జిల్లాలో 2025- 2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపు ప్రక్రియ సోమవారం సంగారెడ్డి పట్టణంలోని జె.ఎస్.ఆర్. గార్డెన్‌లో లాటరీ పద్ధతిలో లక్కీ డ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ %–% జిల్లాలోని 101 మద్యం షాపుల కేటాయింపుకు గాను మె–ంత్తం 4,432 దరఖాస్తులు అందాయి. 100 మద్యం షాపులకు సంబంధించి ఒక్కో షాపు వారీగా దరఖాస్తుదారులను ఆహ్వానించి, వారి సమక్షంలో లక్కీ డ్రా నిర్వహించారు. 100 షాపుల కేటాయింపు పూర్తయింది. ఈ కార్యక్రమం మొత్తం ఫోటో, వీడియో చిత్రీకరణతో సజావుగా జరిగినట్లు కలెక్టర్ తెలిపారు. షాపు నంబర్%–%24 కు సంబంధించి తక్కువ దరఖాస్తులు అందిన నేపథ్యంలో, ఎక్సైజ్ శాఖ ఆదేశాల మేరకు రీ%–%నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ క్రమంలో పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరుకావడంతో టోకెన్ కలిగిన వారిని మాత్రమే లోపలికి అనుమతించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎక్సైజ్అధికారుల పర్యవేక్షణలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జె. హరికిషన్, సూపరింటెండెంట్ నవీన్ చంద్ర పాల్గొన్నారు.

# పారదర్శకంగా మద్యం దుకాణాల లక్కీ డ్రా

- ఆదిలాబాద్‌లో 40 షాపులకు గాను 34 షాపుల కేటాయింపు పూర్తి
- మిగిలిన వాటికి రీ-టెండర్
- జిల్లా కలెక్టర్ రాజార్షి షా



**ఆదిలాబాద్, అక్టోబర్ 27 (మనసులో మాట):**

ఆదిలాబాద్ జిల్లాలో 2025-2027 ఎక్సైజ్ పాలసీ ప్రకారం మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ సోమవారం అత్యంత పారదర్శకంగా పూర్తయింది. స్థానిక రత్న గార్డెన్‌లో జిల్లా కలెక్టర్ రాజార్షి షా స్వయంగా లక్కీ డ్రా నిర్వహించారు. జిల్లాలో మొత్తం 40 మద్యం దుకాణాల కేటాయింపు జరగగా, ఈ రోజు జరిగిన లక్కీ డ్రా ద్వారా 34 షాపులను కేటాయించారు. ప్రక్రియ ప్రారంభం నుంచి ముగింపు వరకు పూర్తి పారదర్శకత ఉండేలా కలెక్టర్ రాజార్షి షా పర్యవేక్షించారు. ప్రతి షాపునకు వచ్చిన దరఖాస్తుల ఆధారంగా టోకెన్ నంబర్లు కేటాయించి, దరఖాస్తుదారుల సమక్షంలోనే ఆయన స్వయంగా డ్రా తీశారు. ఈ మొత్తం ప్రక్రియను ఫోటో, వీడియో రికార్డింగ్ చేయడం జరిగింది. పది కంటే తక్కువ దరఖాస్తులు వచ్చిన 6 షాపులకు డ్రా నిర్వహించలేదు. ఈ షాపుల కోసం మళ్లీ రీ-టెండర్ నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమానికి ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కే. రఘు రామ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ హిమశ్రీ, మద్యం దుకాణాల దరఖాస్తుదారులు, ఇతర అధికారులు హాజరయ్యారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో లక్కీ డ్రా కార్యక్రమం జరిగింది. భద్రతా ఏర్పాట్లలో భాగంగా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. డ్రాలో ఎంపికైన వారికి లైసెన్స్ ఫీజు చెల్లించేందుకు వీలుగా వేదికపైనే అవసరమైన కౌంటర్లను అధికారులు ఏర్పాటు చేశారు. జిల్లా ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది, దరఖాస్తుదారులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా జరగడంతో దరఖాస్తుదారులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# రూ. 70 లక్షలతో ఎస్సీ హాస్టల్ నూతన భవనం


**పటాన్ చెరు/జిన్నారం, అక్టోబర్ 27 (మనసులో మాట):**

సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపల్ కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌లో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం శుభవార్త అందించింది. గత కొన్ని రోజులుగా హాస్టల్ భవనం శిథిలావస్థలో ఉండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని జిల్లా మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ గారికి తెలియజేయడంతో, ఆయన పరిశ్రమ ప్రతినిధులు మరియు ఉన్నతాధికారులతో సమీక్షించి 70 లక్షల రూపాయల సీఎస్ఆర్ నిధులతో నూతన భవనం నిర్మాణానికి ఆమోదం తెలిపారు. ఈ క్రమంలో సోమవారం పాత భవనాన్ని తొలగిస్తూ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. నూతన భవనం మంజూరై విద్యార్థుల వసతి సమస్య పరిష్కారమవుతుందని స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ పుట్టి భాస్కర్, నాయకులు మేదరి శంకరయ్య, గోకర్ వెంకటేష్, యనగండ్ల నరేందర్, పల్నాటి భాస్కర్, శ్రీనివాస్ యాదవ్, బాల్ రెడ్డి, ఎర్రవల్లి ప్రవీణ్, యాదిరెడ్డి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. స్థానిక నాయకులు, విద్యార్థులు జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి మరియు పరిశ్రమల ప్రతినిధులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



# నాణ్యమైన విద్య, పోషకాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు నిరంతరం గమనించాలి
- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**కరీంనగర్, అక్టోబర్ 27 (మనసులో మాట):**

నాణ్యమైన విద్య, పోషకాహారం అందించడమే కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని.. ప్రజలకు పోషకాహారం ప్రాధాన్యతపై మరింత అవగాహన కల్పించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కళాభారతి లో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మాసం ముగింపు వేడుకలు నిర్వహించగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తల్లిదండ్రులు ఆరోగ్యంగా ఉండి పిల్లలు పోషకాహార లోపం బారిన పడకుండా చూసుకోవాలన్నారు. ఇందుకు తగ్గట్లు మనం తీసుకునే ఆహారంలో మార్పులు చేసుకోవాలన్నారు. బాల్యంలో పోషకాహార లోపం అధిగమిస్తే చిన్నారులు శారీరకంగా మానసికంగా దృఢంగా మారుతారని పేర్కొన్నారు. ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే కేంద్రం 21 వేల కోట్లు చిన్నారుల సంక్షేమానికి కేటాయించినట్లు వివరించారు. జిల్లాలో 52,000 మంది లబ్ధి పొందినట్లు పేర్కొన్నారు. చిన్నారుల సంక్షేమం, విద్య, వైద్యానికి జిల్లా కలెక్టర్ అధిక ప్రాధాన్యతనిస్తున్నారని ప్రశంసించారు. నివేదికల ప్రకారం సంబంధిత శాఖ అధికారుల పనితీరుతో రాష్ట్రంలోనే మన జిల్లా ముందువరుసలో ఉందన్నారు. అవగాహన లేకనే అనారోగ్య సమస్యలు వస్తాయని.. ప్రతి ఒక్కరూ పోషకాహారం పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరూ రోజు ఏదో ఒక టాబ్లెట్ వేసుకుంటున్నారని, ఇది తగ్గాలని ఆకాంక్షించారు. అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి ఎంపీ ల్యాడ్స్ నిధులు అందిస్తానని ప్రకటించారు.


### పిల్లలు ఏం చేస్తున్నారో గమనించాలి

యువత, విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ కు బానిసలవుతున్నారని మన పిల్లలు ఏం చేస్తున్నారు.. ఎవరిని కలుస్తున్నారు.. ఏం తింటున్నారు ఇలా వారి ప్రవర్తన పై నిరంతరం గమనించాలని కేంద్రమంత్రి తల్లిదండ్రులకు సూచించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం కేంద్ర ప్రభుత్వం నషాముక్తుభారత్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. డ్రగ్స్ గురించి తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.

### 20వేల మందికి సైకిళ్ళు ఇచ్చాం

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ప్రభుత్వ బడుల్లో పదో తరగతి చదివే బాల బాలికలకు సైకిళ్ళు అందించినట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వైద్యానికి పెద్దపీట వేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులతోనే సర్కారు ఆసుపత్రుల్లో ఎక్స్ రే మిషన్లు, తదితర అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డు కింద ఐదు లక్షల రూపాయల వరకు వైద్యం పొందవచ్చన్నారు. అంగన్వాడీ సిబ్బంది అందిస్తున్న సేవలను కేంద్ర మంత్రి ప్రశంసించారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం జబ్బుల దారిన పడకుండా ఎలాంటి ఆహారం తీసుకోవాలో వివరించడమన్నారు. ప్రస్తుత సమాజంలో చిన్నారులు పోషకాహార లోపంతో బాధపడుతున్నారని.. జిల్లాలో వారి సంఖ్య తగ్గించాలని సిబ్బందికి సూచించారు. ఐదేళ్ల వరకు 90 శాతం మెదడు ఎదుగుతుందని.. ఈలోగా చిన్నారులు పోషకాహార లోపం బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత పేరెంట్స్ దేనని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తప్పనిసరిగా సమీపంలోని అంగన్వాడి కేంద్రానికి వెళ్లి పోషకాహారం గురించి తెలుసుకోవాలని సూచించారు. నగర పాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ న్యూట్రిషన్ ఫుడ్, హెల్త్ పై అవగాహన కల్పించేందుకు పలు పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆరోగ్యానికి మేలు చేసే ఆహారం మాత్రమే తీసుకోవాలన్నారు. మన ప్లేట్లు లో ప్రోటీన్లు, విటమిన్లు ఫైబర్ తో కూడిన ఆహారం ఉండేలా చూసుకోవాలన్నారు. మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని.. ఇంట్లో అందరూ కలిసి తినాలన్నారు. అనారోగ్యానికి గురైతే ప్రభుత్వాసుపత్రులకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి మాట్లాడుతూ పోషణ మాసోత్సవంలో భాగంగా చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా చేపట్టిన రంగోలి పోటీలు, పోస్టర్ మేకింగ్ వాల్ పెయింటింగ్, కాన్షియస్ క్లబ్ ద్వారా సహాయక సంఘాల సభ్యులతో కలిసి చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఆవరణలో ఏర్పాటుచేసిన పోషకాహారం స్టాళ్లను కేంద్ర మంత్రి పరిశీలించారు. అనంతరం అన్నప్రాసన, సీమంతం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పోషకాహారం ప్రతిజ్ఞ, నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వంటల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి, పాల్గొన్న వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శ్రీనివాస్, డిఎంహెచ్ఓ వెంకటరమణ, సిడిపివోలు, ఐసీడీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# నవజాత శిశు మరణాలను తగ్గించేందుకు చర్యలు

ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, అక్టోబర్ 27 (మనసులో మాట):**

జిల్లాలో నవజాత శిశువుల సంరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో నిర్వహించిన నూతన శిశు సంరక్షణ శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నవజాత శిశు మరణాల రేటును సింగిల్ డిజిట్ స్థాయికి తగ్గించేందుకు వైద్యులు, నర్సింగ్ సిబ్బంది మరింత అంకితభావంతో, నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో గిరిజన ప్రాంతం అధికంగా ఉండటం, పలు భౌగోళిక, సామాజిక సవాళ్లు ఉన్నా వైద్య బృందం అహర్నిశలు కృషి చేస్తోందని తెలిపారు. ఇప్పటికే వైద్య శాఖ చేపడుతున్న చర్యల వలన మాత, శిశు, బాల మరణాలు గణనీయంగా తగ్గాయన్నారు. ప్రతి ప్రసవ కేంద్రంలో, ప్రతి జనన సమయంలో నాణ్యమైన సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వివరించారు. నవజాత శిశు మరణాలను తగ్గించడమే ప్రధాన లక్ష్యంగా ఐసీఎంఆర్ కార్యక్రమం లో భాగంగా రిమ్స్ ఆదిలాబాద్, నిలోఫర్, ఏఐఐఎంఎస్ ఆసుపత్రులు, హైదరాబాద్ సహకారంతో ఈ శిక్షణ నిర్వహిస్తున్నారని, ఈ శిక్షణ ద్వారా వైద్యులు, నర్సింగ్ సిబ్బంది ప్రతి శిశువుకూ సమయానికి సురక్షిత సేవలు అందించే నైపుణ్యం పెంపొందించుకోవాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రతి వైద్యుడు, నర్సు ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఆచరణలోకి తీసుకురావాలని, ప్రతి శిశువుకు సమయానికి అవసరమైన ప్రాణరక్షక సేవలు అందేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం శిక్షణలో నవజాత శిశు పునరుద్ధరణ, తల్లిపాలు అందించే ఉత్తమ పద్ధతులు, కంగారూ మదర్ కేర్, సంక్రామణ నియంత్రణ విధానాలు వంటి అంశాలపై నిపుణులు ప్రాక్టికల్ సెషన్లు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ డా. జైసింగ్ రాథోడ్, డా. ధన్నిగై నాథన్, వైద్యులు, నర్సింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి అవకాశాల కల్పనకు కృషి

- జిల్లా కలెక్టర్ రాజార్షి షా
- ఎంఎస్ఎన్ లాబొరేటరీస్‌లో 17 మంది యువతకు ఉద్యోగాలు
- నియామక పత్రాలు అందజేత



**ఆదిలాబాద్, అక్టోబర్ 27 (మనసులో మాట):**

జిల్లా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా తెలిపారు. జిల్లా యువతకు మంచి భవిష్యత్తును అందించడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. సోమవారం నాడు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఎంఎస్ఎన్ లాబొరేటరీస్‌లో ఉద్యోగాలకు ఎంపికైన 17 మంది అభ్యర్థులకు కలెక్టర్ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన జాబ్ మేళాలో సుమారు 50 మంది యువకులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. వారిలో 17 మంది అభ్యర్థులు పరీక్షలో ఉత్తీర్ణులై, ప్రముఖ ఔషధ తయారీ సంస్థ అయిన ఎంఎస్ఎన్ లాబొరేటరీస్‌లో ఉద్యోగాలు పొందారని పేర్కొన్నారు. పటాన్‌చేరు (సంగారెడ్డి)లో ఉన్న ఈ సంస్థలో నియామకం పొందిన అభ్యర్థులకు ఉచిత వసతి, భోజనం, రవాణా సౌకర్యాలను కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇది జిల్లా యువతకు లభించిన మంచి అవకాశం అన్నారు. జిల్లాలోని మరిన్ని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లా ఉపాధి కార్యాలయం ద్వారా భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలు చేపడతామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి మిల్కా, ఎంఎస్ఎన్ లాబొరేటరీస్ హెచ్.ఆర్. సుబ్బారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నేడు రైతు నేస్తం కార్యక్రమం




**హైదరాబాద్,అక్టోబర్ 27 (మనసులో మాట):**

వ్యవసాయ శాఖ ద్వారా నిర్వహించే రైతునేస్తం కార్యక్రమంలో ఆయా ప్రాంతాల రైతులు పాల్గొనాలని వ్యవసాయశాఖ అధికారులు సూచించారు. ఈ మంగళవారం ఉదయం 10 నుండి 11 గంటల వరకు పత్తి కొనుగోలు మరియు మొక్కజొన్న కొనుగోలు అంశాలపై మార్కెటింగ్, మార్క్ఫెడ్, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ ) మరియు వ్యవసాయ శాఖ అధికారులతో కార్యక్రమం నిర్వహించబడును. కావున రైతు సోదరులు అందరూ తమ దగ్గరలో ఉన్న రైతు వేదికల ద్వారా పాల్గొని మీ సందేహాలను నివృత్తి చేసుకోగలరు. ఇతర వివరాలకు దగ్గరలోని వ్యవసాయ అధికారులను సంప్రదించగలరని సూచించారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# మాక్లూర్ ఉన్నత పాఠశాల ప్రారంభం

- బిగాల సోదరుల దాతృత్వం అభినందనీయం
- రూ. 6.70 కోట్లతో నిర్మించిన పాఠశాల భవనాలు ప్రారంభించిన వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస రెడ్డి



**ఆర్మూర్/మాక్లూర్, అక్టోబర్ 27, (మనసులో మాట):**

మాక్లూర్ మండలంలో మాజీ శాసనసభ్యులు బిగాల గణేష్ గుప్తా, సోదరులు బిగాల మహేష్ గుప్తా తమ స్వగ్రామానికి చేసిన విద్యా సేవ అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం ఆర్మూర్ నియోజకవర్గం మాక్లూర్ మండలంలో స్వర్గీయ బిగాల కృష్ణమూర్తి, స్వర్గీయ బిగాల గంగారం జ్ఞాపకార్థం నిర్మించిన బిగాల కృష్ణమూర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బిగాల గంగారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నూతన భవనాలను పోచారం శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు.

**రూ. 6.70 కోట్ల పెట్టుబడి:**

నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, బిగాల మహేష్ గుప్తా ఈ భవన నిర్మాణాలకు స్వంత నిధులుగా కోటి రూపాయలు సమకూర్చగా, విద్యాశాఖ నిధులు రూ. 5 కోట్ల 70 లక్షలు కలిపి మొత్తం రూ. 6 కోట్ల 70 లక్షల వ్యయంతో ఈ నూతన భవనాలను నిర్మించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు పైడి రాకేష్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు కే.ఆర్. సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

**బిగాల సోదరులకు అభినందనలు**

ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ... విద్యకు పెద్దపీట వేస్తూ, తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఇంతటి గొప్ప నిర్మాణాలు చేసిన బిగాల సోదరులు, వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఉన్నత ప్రమాణాలతో నిర్మించిన ఈ పాఠశాల భవనాలు మాక్లూర్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నిజామాబాద్ మాజీ మేయర్ నితుప్రసాద్, జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ విఠల్ రావు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. బిగాల సోదరుల దాతృత్వాన్ని స్థానిక ప్రజలు, నేతలు కొనియాడారు.

# సంపత్ ల సైన్యం కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ నియామకం




**కరీంనగర్, అక్టోబర్ 27 (మనసులో మాట):**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా సంపత్ ల సైన్యం జిల్లా కమిటీని సోమవారం ప్రకటించారు. ఈ సమావేశాన్ని రంగు సంపత్ గౌడ్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ప్రకటించారు. కన్వీనర్ గా ముక్కెర సంపత్, కో కన్వీనర్లుగా రంగు సంపత్ గౌడ్, దుర్గం సంపత్ గౌడ్, పింగిలి సంపత్ రెడ్డి, జంపాల సంపత్ నాయి, భూసారపు సంపత్, ఎలగందుల సంపత్ , తాళ్లపల్లి సంపత్, శనిగరం సంపత్, గొర్రె సంపత్, సముద్రాల సంపత్ ను ఎన్నుకున్నారు. సంపత్ల సైన్యంను సన్నాహక సమావేశంలో జంపాల సంపత్ నాయి అధికారికంగా ప్రకటించారు.

# నగదు భారీష్ పేరుతో మోసం



**రంగారెడ్డి, అక్టోబర్ 27 (మనసులో మాట):**

డబ్బును ఎలాగైనా సంపాదించాలని లక్ష్యాన్ని పెట్టుకున్న ఓ పథకం పన్నారు. పూజలు ప్రజలను మోసం చేసి ఫలానా పూజ చేస్తే మీకు డబ్బు ఎక్కువగా అవుతుందని నమ్మించిన ఘనుల ఉదాంతం ఇలా ఉంది. గండి మైసమ్మ ఎక్స్ రోడ్ మహావీర్ కాంప్లెక్స్ వద్ద సంఘటన జరిగిందని పోలీసులు నిర్ధారించారు. ఇది గుర్తించిన మేడ్చల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది నిందితుల ఆచూకీ కోసం గాలింపు ముమ్మరం చేశారు. నిందితులు మహమ్మద్ ఇర్ఫాన్. గుగులోతు రవీందర్. కవిర సాయిబాబా. ఠాకూర్ మనోహర్ సింగులను సాయంత్రం గండి మైసమ్మ వద్ద అరెస్టు చేశారు. గతంలో అనేక కేసులు నమోదు చేయడం జరిగింద న్నారు. పూజల చేయిస్తూ ప్రజల దగ్గర కుంకుమ పసుపు. స్వీట్లలో మత్తుమందులు కలిపి వారు మూర్తి పోయిన తర్వాత ఇలాంటి ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. వెంటనే పోలీసులు స్పందించి ఈ ముఠా నువ్వు గుర్తుకు చేసి వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు పోలీసులు తెలిపారు

# అన్నం పెట్టే రైతుకు సున్నం పెడితే సహించం

- అధికారులపై ఎంపీ రఘునందన్ రావు ఆగ్రహం
- పత్తి కొనుగోలులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు: ఎంపీ హెచ్చరిక



**సిద్దిపేట/గజ్వేల్, అక్టోబర్ 27 (మనసులో మాట):**

పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద అధికారుల నిర్లక్ష్యంపై మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు మద్దతుగా నిలబడిన ఎంపీ, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకే పత్తిని కొనుగోలు చేయాలని అధికారులను హెచ్చరించారు. సోమవారం సిద్దిపేట జిల్లా, గజ్వేల్ మండలం, అనంతరావుపల్లి గ్రామంలో ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డిలతో కలిసి సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ... 'అన్నం పెట్టే రైతుకు సున్నం పెట్టకూడదు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేయకపోతే చర్యలు తప్పవు' అని స్పష్టం చేశారు.

**మోడీ ప్రభుత్వ మద్దతు ధర రూ. 8,110**

గత ప్రభుత్వ పాలనలో పత్తి క్వింటాల్‌కు కేవలం రూ. 4,000 మాత్రమే మద్దతు ధర ఉండేదని, కానీ ప్రస్తుత మోడీ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని క్వింటాల్‌కు రూ. 8,110 మద్దతు ధర అందిస్తోందని ఆయన గుర్తు చేశారు. రైతులకు న్యాయం జరిగేలా చూడాలని, దళారీ వ్యవస్థను ప్రోత్సహించకుండా అధికారులు కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. బహిరంగ మార్కెట్లలో దళారీ వ్యవస్థకు ఆస్కారం ఇవ్వడంపై ఎంపీ, సీసీఐ మార్కెటింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'రైతుల పట్ల నిర్లక్ష్యం చూపే అధికారులను వదిలిపెట్టేది లేదు' అని ఆయన కఠిన హెచ్చరిక జారీ చేశారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు, ఆత్మ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల సంస్కృతికి ప్రతీక పటాన్‌చెరు

- అన్ని వర్గాలను గౌరవించే గొప్ప సాంప్రదాయం తెలంగాణ ప్రజలది
- పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి
- అంగరంగ వైభవంగా ఛట్ పూజ ప్రారంభం
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు తో కలిసి సాకి చెరువు కట్టపై ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే జీఎంఆర్



**పటాన్ చెరు, అక్టోబర్ 27 (మనసులో మాట):**

అన్ని వర్గాల ప్రజలను గౌరవించే గొప్ప సాంప్రదాయం తెలంగాణ ప్రజలదని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఉత్తర భారతీయులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే ఛట్ పూజా సందర్భంగా పటాన్ చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపై ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మెదక్ ఎంపీ రఘునందన్ రావు తో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూర్య భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ విభిన్న సంస్కృతి సాంప్రదాయాలకు నిలయం పటాన్ చెరు నియోజకవర్గము అన్నారు. ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గంలోని అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులందరికీ అందజేస్తున్నామని తెలిపారు. తెలంగాణ ప్రజలతో సమానంగా అన్ని రాష్ట్రాల ప్రజలను కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నామని తెలిపారు. భగవంతుడి కృపతో వచ్చే సంవత్సరం చట్ పూజ లోపు సాకి చెరువు కట్ట పైన సూర్య భగవాన్ దేవాలయం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. సూర్య భగవానుడి పూజల కోసం ప్రత్యేక ఘాట్ సైతం నిర్మిస్తామని తెలిపారు. అనంతరం ఉత్తర భారతీయుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు, వివిధ రాష్ట్రాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు

## కలెక్టర్ నేతృత్వంలో కొనసాగిన ప్రక్రియ

**నిజామాబాద్, అక్టోబర్ 27 (మనసులో మాట):**

మద్యం దుకాణాల లైసెన్సుల జారీ కోసం సోమవారం నిజామాబాద్ నగర శివారులోని భారతీ గార్డెన్ లో లాటరీ పద్ధతిలో వైన్ షాపుల కేటాయింపునకు లక్కీ డ్రా నిర్వహించారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి నేతృత్వంలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా సాఫీగా ఈ ప్రక్రియ కొనసాగింది. నూతన ఎక్సయిజ్ పాలసీ నియమ, నిబంధనలను అనుసరిస్తూ ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పక్కాగా ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని 102 మద్యం షాపులకు గాను మొత్తం 2786 దరఖాస్తులు దాఖలయ్యాయి. ఒక్కో షాపు వారీగా దాఖలైన దరఖాస్తులకు సంబంధించిన వారిని ఆహ్వానిస్తూ, వారి సమక్షంలో కలెక్టర్ లక్కీ డ్రా తీస్తూ మద్యం దుకాణాల కేటాయింపును ఖరారు చేశారు. లక్కీ డ్రా కోసం వినియోగించిన టోకెన్ లను అందరికీ చూపిస్తూ, పారదర్శకంగా డ్రా నిర్వహించారు. ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా లక్కీ డ్రా ప్రక్రియ ప్రారంభం నుండి చివరి వరకు ఫొటో, వీడియో చిత్రీకరణ జరిపించారు. పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరు కావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా భారతీ గార్డెన్ తో పాటు పరిసర ప్రాంతాల్లోనూ కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పోలీసు బందోబస్తును పర్యవేక్షించి, అధికారులకు పలు సూచనలు చేశారు. లక్కీ డ్రాలో అదృష్టం వరించి వైన్ షాపులు కేటాయించబడిన వారు నిబంధనలను అనుసరిస్తూ, లైసెన్స్ ఫీజు రూపేణా నిర్ణీత రుసుము చెల్లించేందుకు వీలుగా వేదిక వద్దనే అవసరమైన ఏర్పాట్లు కల్పించారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి.సోమిరెడ్డి, సూపరింటెండెంట్ మల్లారెడ్డి, ఇతర అధికారుల పర్యవేక్షణలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా కొనసాగింది.




**మద్యం షాపుల లక్కీడ్రా**

మద్యం షాపుల కేటాయింపుల్లో భాగంగా సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఆధ్వర్యంలో షాపులను లక్కీ డిప్ ద్వారా కేటాయించారు. జిల్లాలో 32 మద్యం షాపులు ఉండగా 25 షాపులకు లక్కీ ద్వారా కేటాయిస్తున్నట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి "జ్యోతి కిరణ్ తెలిపారు. మిగిలిన ఏడు షాపులను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు లక్కీ పద్ధతిన కేటాయించడం జరుగుతుందని తెలిపారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

## ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన అదనపు కలెక్టర్

పెద్దపల్లి, అక్టోబర్ 27 (మనసులో మాట):

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన దార సతీష్ గ్రామంలోని సర్వే నెంబర్ 563 లో గల 16 గుంటల ప్రభుత్వ భూమి లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వీటిని తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పాలకుర్తి మండలం కుక్కల గూడూరు గ్రామానికి చెందిన మంథని లక్ష్మీ అలియాస్ సంధ్య లొంగిపోయిన నక్సలైట్ పునరావాసం క్రింద జీవనోపాధి కోసం కుక్కల గూడూరు గ్రామ శివారు సర్వే నెంబర్ 309 లో 5 ఎకరాల భూమి కేటాయించి పట్టా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. రామగుండం మండలం వీర్లపల్లి గ్రామానికి చెందిన భోజరాజు తన బాగోగులు పట్టించుకోకుండా ఇంటిలో నుండి గెంటేసిన తన కుమారుడు శ్రీధర్ పై తల్లిదండ్రులు వృద్ధులు పోషణ సంక్షేమ చట్టం కింద చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా రెవెన్యూ డివిజన్ అధికారిక రాస్తూ చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని అన్నారు. పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కమాన్ వాడ వాస్తవ్యులు వేణు మాధవ్ కమర్షియల్ ఏరియా లోని వెనకాల స్థలం చిత్తడిగా ఉందని, అందులో నుండి పాములు ఇళ్లల్లోకి వస్తున్నాయని, అక్కడ చిత్తడి లేకుండా శుభ్రం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్‌కు భారత్ సన్నద్ధం

### సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో బరిలోకి..

### సిరీస్ కు అందుబాటులోకి జస్ప్రీత్ బుమ్రా



భారత క్రికెట్ జట్టు ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉంది. ఇటీవల జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియా జట్టు విజయం సాధించింది. తొలి 2 వన్డేల్లో కంగారూలు నెగ్గగా, మూడో వన్డేలో టీమిండియా ఘన విజయం సాధించింది. భారత్, ఆస్ట్రేలియా మధ్య అక్టోబర్ 29 నుంచి ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. టీ20 సిరీస్‌లోని అన్ని మ్యాచ్‌లు భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 1:45 గంటలకు ప్రారంభమవుతాయి. అదే సమయంలో మధ్యాహ్నం 1:15 గంటలకు అన్ని మ్యాచ్‌ల టాస్ వేస్తారు. ఇటీవల జరిగిన వన్డే సిరీస్ మ్యాచ్‌లు ఉదయం 9:00 గంటలకు మొదలయ్యేవి. టీ20 సిరీస్‌లో ఇండియా జట్టుకు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. జట్టులో కీలకమైన ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా సిరీస్ కు అందుబాటులోకి వచ్చాడు. విధ్వంసకర బ్యాటర్ అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, శివమ్ దూబే, సంజు శాంసన్, వరుణ్ చక్రవర్తి వంటి స్టార్ ఆటగాళ్లు టీ20 జట్టులో భాగం కానున్నారు. అయితే, స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా గాయం నుంచి కోలుకోని కారణంగా టీ20 సిరీస్‌కు అందుబాటులో లేదు. వన్డే సిరీస్‌లాగే టీ20 సిరీస్‌లోనూ ఆస్ట్రేలియా జట్టుకు కెప్టెన్‌గా మిచెల్ మార్ష్ వ్యవహరించనున్నాడు. అయితే తొలి రెండు టీ20 మ్యాచ్‌లకు ఆసీస్ జట్టును ప్రత్యేకంగా ప్రకటించారు. ఆ తర్వాత మూడో టీ20కి వేరే జట్టును, నాల్గవ, ఐదవ టీ20లకు వేరే జట్టును ప్రకటించారు. ఇందులో జోష్ ఇంగ్లిష్, మార్కస్ స్టోయినిస్, టిమ్ డేవిడ్ అందుబాటులోకి వచ్చారు. అలాగే ట్రావిస్ హెడ్, మాథ్యూ షార్ట్ కూడా టీ20 జట్టులో ఆడనున్నారు. అక్టోబర్ 29న కాన్‌బెర్రాలో జరగనున్న మ్యాచ్‌తో టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. మొత్తం 5 టీ20 మ్యాచ్‌లు ఆడనుండగా.. గబ్బా వేదికగా చివరి టీ20 షెడ్యూల్ చేశారు. వన్డే సిరీస్ కోల్పోయిన భారత్, టీ20 సిరీస్ లో ఎలాగైనా నెగ్గాలని భావిస్తోంది.

తొలి టీ20 – అక్టోబర్ 29 – కాన్‌బెర్రా – భారత టైం ప్రకారం మధ్యాహ్నం 1:45 గంటలకు

రెండవ టీ20 – అక్టోబర్ 31 – మెల్‌బోర్న్ – భారత టైం ప్రకారం మధ్యాహ్నం 1:45 గంటలకు


మూడవ టీ20 – నవంబర్ 2 – హెూబర్ట్ – భారత టైం ప్రకారం మధ్యాహ్నం 1:45 గంటలకు

నాల్గవ టీ20 – నవంబర్ 6 – గోల్డ్ కోస్ట్ – భారత టైం ప్రకారం మధ్యాహ్నం 1:45 గంటలకు

ఐదవ టీ20 – నవంబర్ 8 – గబ్బా – భారత టైం ప్రకారం మధ్యాహ్నం 1:45 గంటలకు

## దక్షిణాఫ్రికా కెప్టెన్‌గా బావుమా

### భారత్‌తో టెస్ట్ సిరీస్ జట్టు ప్రకటన



నవంబర్ నెలలో దక్షిణాఫ్రికా భారత్ పర్యటనకు వచ్చి 2 టెస్టులు, 3 వన్డేలు, 5 టీ20 మ్యాచ్‌ల సిరీస్‌లను ఆడనుంది. టెస్ట్ సిరీస్‌తో ప్రారంభం కానుంది, దీని మొదటి మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో నవంబర్ 14 నుంచి నవంబర్ 18 వరకు జరుగుతుంది. దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు భారత్‌తో జరిగే టెస్ట్ సిరీస్ కోసం తమ జట్టును ప్రకటించింది. టెస్ట్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ రెండో హెూమ్ టెస్ట్ సిరీస్ ఇది, దీనికి ముందు గిల్ అండ్ టీమ్ వెస్టిండీస్‌తో జరిగిన 2 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను 2–0తో గెలిచింది. దక్షిణాఫ్రికా తన చివరి టెస్ట్ సిరీస్‌ను పాకిస్తాన్‌తో 1–1తో ముగించింది, మొదటి మ్యాచ్ పాకిస్తాన్ గెలిస్తే, రెండో మ్యాచ్ దక్షిణాఫ్రికా గెలిచింది. టెంబావుమాతో పాటు కార్బిన్ బాష్, డెవాల్డ్ బ్రెవిస్, టోనీ, డీ జోర్జి, జుబేర్ హంజా, సైమన్ హార్మర్, మార్కో యాన్సెన్, కేశవ మహరాజ్, ఎయిడెన్ మార్క్‌రమ్, వియాన్ ముల్డర్, సెనురన్ ముత్తుసామి, కగిసో రబడా, ర్యాన్ రికెల్టన్, ట్రిస్టన్ స్టబ్స్, కైల్ వెరినెలు చోటు దక్కించుకున్నారు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025–27 ఎడిషన్‌లో భాగంగా జరిగే ఈ సిరీస్ గెలవడం టీమిండియాకు కీలకం. సొంతగడ్డపై జరిగే సిరీస్‌లు గెలిస్తేనే టీమిండియా ఫైనల్ అవకాశాలు మెరుగుపడుతాయి. తొలి రెండు ఎడిషన్స్‌లో ఫైనల్ చేరి తృటిలో టైటిల్ చేజార్చుకున్న భారత్.. మూడో ఎడిషన్‌లో తృటిలో ఫైనల్ బెర్త్‌ను కోల్పోయింది. ఈ ఎడిషన్‌లో సౌతాఫ్రికా విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. వరల్డ్ ఛాంపియన్ అయిన సౌతాఫ్రికా.. పాకిస్థాన్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్‌ను డ్రా చేసుకుంది. భారత్‌లో గెలవడమే లక్ష్యంగా బరిలోకి దిగుతుంది. నవంబర్ 14 నుంచి కోల్‌కతా, 22 నుంచి గువాహతి వేదికగా టెస్ట్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ సిరీస్ కోసం ఇంకా భారత జట్టును ప్రకటించలేదు. వెస్టిండీస్‌తో ఆడిన జట్టునే దాదాపు కొనసాగించే అవకాశం ఉంది.

**దక్షిణాఫ్రికా టెస్ట్ జట్టు**

టెంబా బావుమా (కెప్టెన్), డెవాల్డ్ బ్రెవిస్, మార్కో జాన్సెన్, ఎయిడెన్ మార్క్రమ్, జుబైర్ హంజా, కేశవ్ మహారాజ్, రయాన్ రికెల్టన్, టోనీ డి జోర్జీ, సెనరన్ ముత్తుసామి, ట్రిస్టన్ స్టబ్స్, కోర్బిన్ బోష్, కగిసో రబాడా, కైల్ వెరెన్నే, వియాన్ ముల్డర్, సైమన్ హార్మర్.

## కోహ్లీ, రోహిత్ నాశనం కోరుకున్నారు

### ఏబీ డివిలియర్స్ సంచలన వ్యాఖ్యలు



సౌతాఫ్రికా క్రికెట్ దిగ్గజం ఏబీ డివిలియర్స్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. టీమిండియా స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ విఫలమవ్వాలని కొంతమంది కోరుకున్నారని, వారు రిటైర్మెంట్ ప్రకటించాలని భావించారని తెలిపాడు. ఈ ఇద్దరిపై అనవసరమైన నెగటివిటీని క్రియేట్ చేస్తూ విమర్శలు గుప్పించారని మండిపడ్డాడు. సుదీర్ఘ విరామం తర్వాత ఆస్ట్రేలియా పర్యటనతో టీమిండియాలోకి రీఎంట్రీ ఇచ్చిన కోహ్లీ, రోహిత్ తొలి మ్యాచ్‌లో దారుణంగా విఫలమయ్యారు. కోహ్లీ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో డకౌట్ కాగా.. రోహిత్ తొలి మ్యాచ్‌లో 8 పరుగులకే ఔటయ్యాడు. ఆఖరి మ్యాచ్‌లో ఇద్దరూ అద్భుతమైన బ్యాటింగ్‌తో టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించారు. రోహిత్(121) సెంచరీతో చెలరేగగా.. కోహ్లీ(74) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. అయితే తొలి రెండు మ్యాచ్‌ల్లో విఫలమైన కోహ్లీపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. రిటైర్మెంట్ ప్రకటించాలనే మాటలు వినిపించాయి. ఈ విమర్శలపై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన ఏబీ డివిలియర్స్ తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. 'ప్రజలు ఏం అనుకుంటున్నారో అర్థం కావడం లేదు. అసలు వారిని ప్రజలు అని పిలవచ్చో లేదో కూడా తెలియదు. క్రీడాకారులు తమ కెరీర్ చివరి దశకు చేరుకోగానే.. బొద్దింకల్లా బొక్కల్లో నుంచి బయటకు వచ్చినట్లు వచ్చి విమర్శలు గుప్పిస్తారు. ఇలా ఎందుకు చేస్తారు? దేశం కోసం, క్రికెట్ కోసం తమ జీవితాన్ని ధారపోసిన ఆటగాళ్లపై ఎందుకు ఇంత నెగటివిటీని పెంచుతారు? వారిని గౌరవించుకోవడానికి ఇదే సరైన సమయం.గత కొద్ది నెలలుగా కోహ్లీ, రోహిత్ చాలా విమర్శలు ఎదుర్కొన్నారు. కారణం ఏంటో తెలియదు కానీ ప్రతీ ఒక్కరు కోహ్లీ, రోహిత్‌లను తక్కువ చేసే ప్రయత్నం చేశారు. నేను కొంతమంది గురించి ఈ వ్యాఖ్యలు చేస్తున్నాను. ఎందుకంటే మెజార్టీ ప్రజలు రోహిత్, విరాట్ కోహ్లీలను ఆరాధిస్తారు. వారి అద్భుతమైన కెరీర్‌ను కొనియాడుతారు. వారి సక్సెస్‌ను సంబరాలు చేసుకుంటారు. వారి సక్సెస్‌ను మరోసారి సెలెబ్రేట్ చేసుకోవడానికి ఇదే అద్భుతమైన సమయం'అని ఏబీ డివిలియర్స్ చెప్పుకొచ్చాడు.

## భారత ఓపెనర్ ప్రతికా రావల్‌కు తీవ్ర గాయం

2025 మహిళల వరల్డ్‌కప్ లీగ్ స్టేజ్‌లో భారత్– బంగ్లాదేశ్ మధ్య జరిగిన ఆఖరి మ్యాచ్ వర్షం కారణంగా రద్దయ్యింది. తొలి నుంచీ వర్షం ఆటకు అంతరాయం కలిగించడంతో మ్యాచ్‌ను 27 ఓవర్లకు కుదించారు. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లా 27 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 119 పరుగులు చేసింది. అనంతరం ఛేదనలో భారత్ ఆధిపత్యం ప్రదర్శిస్తూ విజయం వైపునకు దూసుకెళ్తుండగా వర్షం మరోసారి ఆటకం కలిగించింది. 8.4 ఓవర్ల వద్ద వర్షం రావడంతో ఆట ఆగిపోయింది. అప్పటికి భారత్ స్కోర్ 57–0 గా ఉంది. ఎంతసేపటికీ వర్షం తగ్గకపోవడంతో మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. అయితే ఈ మ్యాచ్‌లో భారత్‌తు అతిపెద్ద షాక్ తగిలింది. సెమీఫైనల్‌కు ముందు స్టార్ ఓపెనర్ గాయపడడం టీమ్ఇండియా ఫ్యాన్స్‌ను ఆందోళనకు గురిచేస్తుంది. ఈ మ్యాచ్‌లో భారత ఓపెనర్ ప్రతికా రావల్ ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు తీవ్ర గాయానికి గురైంది. దీప్తి శర్మ బౌలింగ్‌లో బంగ్లా బ్యాటర్ ఆఫ్ సైడ్? బాదిన షాట్ బౌండరీ వైపునకు దూసుకెళ్తుంది. అక్కడే ఫీల్డింగ్ చేస్తున్న ప్రతీక బంతిని ఆపే ప్రయత్నంలో జారి పడింది. దీంతో ఆమె కాలి చీలమండ మెలికపడి నొప్పితో విలవిల్లాడింది. వెంటనే వైద్య సిబ్బంది వచ్చి ఆమెను మైదానం నుంచి బయటకు తీసుకెళ్లారు. ఆ సమయంలో ప్రతీక కుంటుతూ కనిపించింది.



'ఫీల్డింగ్ చేస్తుండగా ప్రతీకా రావల్ గాయపడింది.

ఆమె కాలి చీలమండకు గాయమైంది. ప్రస్తుతం ఆమె స్కానింగ్‌కు వెళ్లింది. రిపోర్టులు రావాల్సి ఉంది. బీసీసీఐ వైద్య సిబ్బంది మాత్రం ఆమె పురోగతిని పర్యవేక్షిస్తుంది' అని టీమ్ఇండియా మేనేజ్‌మెంట్ పేర్కొంది. కాగా, ఈ టోర్నీలో ప్రతీకా ఓపెనర్‌గా భారత్‌కు అద్భుతమైన ఆరంభాలు ఇస్తోంది. గత మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై 122 పరుగుల భారీ ఇన్నింగ్స్‌తో సత్తా చాటింది. ప్రస్తుత టోర్నీలో ప్రతీక 6 ఇన్నింగ్స్‌ల్లో 51 యావరేజ్‌తో 308 పరుగులు చేసింది. అయితే భారత్ ఈనెల 30 (గురువారం) రెండో సెమీఫైనల్ ఆడాల్సి ఉంది. ఈ పోరులో బలమైన ఆస్ట్రేలియాను ఢీ కొట్టాల్సి ఉంది. ఈ క్రమంలో ప్రతీక తొందరగా కోలుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు.ఇక ఈ మ్యాచ్ రద్దు అవ్వడంతో ఇరుజట్లకు చెరో పాయింట్ దక్కింది. దీంతో భారత్ 7 మ్యాచ్?ల్లో 3 విజయాలతో భారత్ (7 పాయింట్లు) నాలుగో స్థానంతో లీగ్ స్టేజ్?ను ముగించింది. మ–రోవైపు బంగ్లాదేశ్ ఏడింటిలో ఒకే ఒక్క విజయం (3 పాయింట్లు)తో ఏడో స్థానంతో టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఇక టోర్నీలో ఒక్క ఓటమి లేని ఆస్ట్రేలియా (13 పాయింట్లు) టాప్‌లో ఉండగా, ఇంగ్లాండ్ (11 పాయింట్లు), సౌతాఫ్రికా (10 పాయింట్లు) రెండు, మూడు స్థానాల్లో వరుసగా ఉన్నాయి.



## శ్రేయస్ అయ్యర్ పక్కటెములకు గాయం

సిడ్నీ వేదికగా ఆసీస్‌తో జరిగిన మూడో వన్డేలో హర్షిత్ రాణా బౌలింగ్‌లో ఆసీస్ బ్యాటర్ అలెక్స్ కేరీ షాట్ ఆడగా అది మిస్‌టైమింగ్ కావడంతో బంతి గాల్లోకి లేచింది. బ్యాక్‌వర్డ్ పాయింట్ నుంచి బ్యాక్‌కి పరిగెత్తిన శ్రేయాస్ అయ్యర్.. డైవ్ చేస్తూ కళ్లు చెదిరే క్యాచ్ అందుకున్నాడు. అయితే ఈ క్యాచ్‌ను అందుకునే సమయంలో శ్రేయాస్ బలంగా నేలను గుద్దుకోవడంతో.. అతడి పక్కటెముకలకు గాయమైంది. ఫిజియో వచ్ చూడగా.. శ్రేయాస్ తీవ్రమైన నొప్పితో బాధపడుతుండడంతో గ్రౌండ్ నుండి వెళ్లిపోయాడు.ఇక వెంటనే బీసీసీఐ వైద్య బృందం శ్రేయాస్‌ను సిడ్నీలోని ఓ ఆస్పత్రికి తరలించారు. అక్కడ నిర్వహించిన వైద్య పరీక్షల్లో.. శ్రేయాస్‌కి అంతర్గత రక్తస్రావం అవుతున్నట్లు రిపోర్టులో వచ్చింది. దీంతో అతన్ని ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నట్లు పీటీఐ తెలిపింది. ఓ బీసీసీఐ అధికారి మాట్లాడుతూ.. శ్రేయాస్ అయ్యర్ పక్కటెముకల్లో గాయమైంది. రిపోర్టుల్లో అతడికి రక్తస్రావం అవుతున్నట్లు గుర్తించారు. వెంటనే అతడిని ఐసీయూలో చేర్చాం. కనీసం 2 నుంచి 7 రోజుల పాటు అతడు వైద్యుల పర్యవేక్షణలోనే ఉంటాడు. రక్తస్రావం ఆగి, ఇన్ఫెక్షన్ కాకుండా ఉంటే అప్పుడు తదుపరి చర్యలు తీసుకుంటారన్నాడు. మరో బీసీసీఐ అధికారి మాట్లాడుతూ.. శ్రేయస్ అయ్యర్ గాయపడిన వెంటనే టీమ్ డాక్టర్, ఫిజియో ఎలాంటి అవకాశాలను తీసుకోలేదు. వెంటనే అతడిని ఆస్పత్రికి తీసుకువెళ్లారు. లేకపోతే అతడికి ప్రాణాల మీదకు వచ్చి ఉండొచ్చు. ప్రస్తుతం అతడి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉంది. శ్రేయస్ అయ్యర్ ఎంతో ధృఢమైన వ్యక్తి.. అతడు త్వరగా కోలుకుని వస్తాడని చెప్పాడు. నిజానికి శ్రేయాస్ అయ్యర్ మూడు వారాల్లో కోలుకుంటాడని మొదట వార్తలు వచ్చాయి. ఇప్పుడు అంతర్గత రక్తస్రావం జరుగుతుండడంతో అతడు కోలుకునేందుకు ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉంది. దీంతో అతడు చాలా కాలం పాటు ఆటకు దూరం అయ్యే అవకాశం కనిపిస్తుంది. ఈ క్రమంలో శ్రేయాస్ అయ్యర్ దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌కు అందుబాటులో ఉండకపోవచ్చు.



## చెన్నై సూపర్ కింగ్స్ నాయకుడిగా సంజూ శాంసన్!?

వచ్చే ఐపీఎల్‌లో కొన్ని జట్లకు కొత్త కెప్టెన్లు వచ్చే అవకాశం ఉంది. మినీ వేలం తరువాత టీమ్‌లో ఆటగాళ్లను బట్టి.. కొత్త కెప్టెన్ ఎంపిక చేసే ఛాన్స్ ఉంది. ముఖ్యంగా చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ వంటి జట్లు కచ్చితంగా కెప్టెన్లను మారుస్తారని ప్రచారం జరుగుతోంది. సంజూ శాంసన్ రాజస్థాన్‌ను వీడడం దాదాపు ఖాయమైంది. వచ్చే సీజన్ ఐపీఎల్‌కు అన్ని టీమ్‌లు రెడీ అవుతున్నాయి. మినీ వేలానికి ముందు ప్లేయర్లపై ఓ అంచనాకు రానున్నాయి. కొన్ని టీమ్‌లు కెప్టెన్లను మార్చే అవకాశం ఉంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్‌ను మార్చే అవకాశం లేదు. కమ్మిన్స్ నాయకత్వంలోనే సన్‌రైజర్స్ ఓసారి ఫైనల్స్‌కు చేరుకుంది. కమ్మిన్స్‌ను ఎస్ఆర్‌హెచ్ మేనేజ్‌మెంట్‌కు పూర్తి నమ్మకం ఉంది. ముంబై ఇండియన్స్‌ను హార్దిక్ పాండ్యా నడిపించనున్నాడు. ఈ సీజన్‌లో పాండ్యా నాయకత్వంలో టాప్–4లో నిలిచింది. 2024 సీజన్‌కు ముందు రోహిత్ శర్మను కాదని.. పాండ్యాకు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. కోల్‌కతా నైట్ రైడర్స్ వచ్చే సీజన్‌కు కొత్త కెప్టెన్‌ను ఎంపిక చేసే అవకాశం కనిపిస్తోంది. ఈ సీజన్‌కు కెప్టెన్‌గా వ్యవహరించిన అజింక్య రహానే స్థానంలో యువ కెప్టెన్‌ను ఎంపిక చేస్తారని అంటున్నారు. మినీ వేలం తరువాత కెప్టెన్ ఎంపికపై తుది నిర్ణయం తీసుకోనుంది. ఎలాంటి అంచనాలు లేకుండా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు కెప్టెన్‌గా ఎంపికైన రజత్ పాటిదార్.. తొలిసారి ట్రోఫీని అందించాడు. వచ్చే సీజన్‌కు కూడా రజత్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్‌గా రాకతో పంజాబ్ కింగ్స్ టీమ్ జాతకం మారిపోయింది. అద్భుతమైన బ్యాటింగ్.. స్ఫూర్తిదాయకమైన నాయకత్వంతో పంజాబ్‌ను ఫైనల్ వరకు తీసుకువచ్చాడు. వచ్చే ఏడాది కూడా అయ్యర్ కెప్టెన్‌గా ఉండనున్నాడు.ఢిల్లీ క్యాపిటల్స్ కొత్త కెప్టెన్ ఎంపిక చేయాలని ప్లాన్ చేస్తోంది. ఈ సీజన్‌లో అక్షర్ పటేల్ పెద్దగా ప్రభావం చూపించలేకపోయాడు. మినీ వేలం తరువాత ఢిల్లీ కూడా కెప్టెన్సీ విషయంలో నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉంది. రుతురాజ్ గైక్వాడ్‌ను కెప్టెన్‌గా కొనసాగించాలా.. వద్దా.. అని చెన్నై సూపర్ కింగ్స్ ఆలోచిస్తోంది. ఒకవేళ సంజూ శాంసన్‌ను టీమ్‌లోకి తీసుకుంటే అతడికే కెప్టెన్సీ కూడా అప్పగించే అవకాశం ఉంది. ఇతర స్టార్ ప్లేయర్లు ట్రేడ్ జరగకపోతే.. రుతురాజ్ కెప్టెన్‌గా ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. గుజరాత్ టైటాన్స్‌ను శుభ్‌మాన్ గిల్ మరోసారి నాయకుడిగా నడిపించనున్నాడు. ఇప్పుడు టీమిండియా కెప్టెన్‌గా ప్రమోట్ అయిన గిల్‌కు గుజరాత్‌కు నాయకత్వం వహించడం కలిసి వచ్చింది. గుజరాత్ టైటాన్స్‌ను శుభ్‌మాన్ గిల్ మరోసారి నాయకుడిగా నడిపించనున్నాడు. ఇప్పుడు టీమిండియా కెప్టెన్‌గా ప్రమోట్ అయిన గిల్‌కు గుజరాత్‌కు నాయకత్వం వహించడం కలిసి వచ్చింది. రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్సీ మార్పు దాదాపు ఖాయమైంది. సంజూ శాంసన్ టీమ్‌ను వీడే అవకాశాలు ఎక్కువగా ఉండడంతో రియాన్ పరాగ్ లేదా మరో స్టార్ ప్లేయర్‌ను మినీ వేలంలో తీసుకుని కెప్టెన్‌గా నియమించే ఛాన్స్ ఉంది. ఒకవేళ సంజూ టీమ్‌లోనే ఉంటే.. అతనే కెప్టెన్‌గా కొనసాగుతాడు.



# కుందనాల బొమ్మ

## వీడియో సాంగ్ విడుదల

బాబీ కొల్లి ఆధ్వర్యంలో, దర్శకుడు రాజేష్ జైకర్ దర్శకత్వంలో రూపొందిన 'కుందనాల బొమ్మ' వీడియో సాంగ్ ను తాజాగా విడుదల చేశారు. విరాజ్ మరియు సంస్కృతి ప్రధాన పాత్రల్లో నటించారు. ప్రకృతి సౌందర్యాన్ని, మహిళా ఆత్మసౌందర్యాన్ని చెబుతూ ఈ పాటను రూపొందించారు. శేఖర్ మాస్టర్సొం నిరంతగా వ్యవహరించినా ఈ పాటను ఆయన యూట్యూబ్ ఛానెల్ ద్వారా విడుదల చేశారు. విడుదల చేసిన అతి తక్కువ సమయంలోనే వీక్షకుల మన్ననలు పొందుతుంది ఈ సాంగ్. అలాగే సోషల్ మీడియా ట్రెండింగ్ లో ఉంటూ ఎంతో వైరల్ గా మారింది. సింగర్ఈ దీపు ఈ పాటను ఆలపించారు. మార్క్ప్రశాంత్ స్వరపరిచారు.

# మిరాయ్ భామ మెరుపులు..

## అదరగొట్టిన రితిక నాయక్





రితికా నాయక్.. ఢిల్లీకి చెందిన ఈ ముద్దుగుమ్మ మోడలింగ్ ద్వారా కెరీర్ ప్రారంభించింది. ఆతర్వాత నటిగా మారి ప్రేక్షకులను అలరిస్తుంది. ఆమె ప్రధానంగా తెలుగు చలనచిత్ర పరిశ్రమలో పనిచేస్తుంది.రితిక నాయక్.. ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో జోరు మీద దూసుకుపోతున్న హీరోయిన్. మాస్ కా దాస్ విశ్వక్ సేన్ నటించిన అశోకవనంలో అర్జున కళ్యాణం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. రితికా నాయక్.. ఢిల్లీకి చెందిన ఈ ముద్దుగుమ్మ మోడలింగ్ ద్వారా కెరీర్ ప్రారంభించింది. ఆతర్వాత నటిగా మారి ప్రేక్షకులను అలరిస్తుంది. ఆమె ప్రధానంగా తెలుగు చలనచిత్ర పరిశ్రమలో పనిచేస్తుంది. రితిక నాయక్.. ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో జోరు మీద దూసుకుపోతున్న హీరోయిన్. మాస్ కా దాస్ విశ్వక్ సేన్ నటించిన అశోకవనంలో అర్జున కళ్యాణం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే నటిగా మంచి మార్కులు కొట్టేసింది. నాని నటించిన హాయ్ నాన్న మూవీలో చిన్న పాత్రలో మెరిసింది. ఇక తేజ సజ్జ నటించిన మిరాయ్ సినిమాతో భారీ హిట్ అందుకుంది. మిరాయ్ సినిమా తర్వాత ఈ చిన్నదాని క్రేజ్ మారిపోయింది. ఇక ఇప్పుడు వరుస ఆఫర్స్ అందుకుంటూ దూసుకుపోతుంది ఈ చిన్నది. అలాగే మెగా హీరో వరుణ్ తేజ్, మేర్లపాక గాంధీ కాంబోలో రాబోతున్న కొరియన్ డ్యాక్ డ్రాప్ హారర్ కామెడీ మూవీలోనూ ఈ అమ్మడు ఛాన్స్ దక్కించుకున్నట్లు సమాచారం. రితికా నాయక్ తన అందం, నటనా నైపుణ్యంతో తెలుగు సినీ అభిమానులను ఆకట్టుకుంటూ ఆకట్టుకుంటుంది.

# తీసింది రూ.15 కోట్లతో కొల్లగొట్టింది రూ.800 కోట్లు..

## రికార్డులు అన్నీ బద్దలు



సైలెంట్‌గా వచ్చి.. కొన్ని సినిమాలు బాక్సాఫీస్‌ను షేక్ చేస్తుంటాయి. హైప్ లేకుండా రిలీజయ్యి.. ఇండస్ట్రీ రికార్డులు క్రియేట్ చేస్తాయి. ఇప్పుడు అలాంటి ఓ సినిమా గురించి మీకు వివరించబోతున్నామ్. కేవలం రూ.15 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం.. చివరకు ఏకంగా రూ.800 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టి.. ఇండస్ట్రీ రికార్డులు బద్దలుకొట్టింది. 16 ఏళ్ల అమ్మాయి చుట్టూ తిరిగే ఆ సినిమా నేమ్ సీక్రెట్ సూపర్ స్టార్. దాదాపు 8 సంవత్సరాల కింద వచ్చిన ఈ చిత్రం.. సెన్సేషన్ క్రియేట్ చేసింది. అద్వైత్ చందర్ డైరెక్ట్ చేసిన ఈ మూవీని అమీర్ ఖాన్ ప్రొడ్యూస్ చేయడంతో పాటు కీలక పాత్ర పోషించాడు. జైరా వసీం పాత్ర ఈ మూవీలో ఎంతో కీలకం. గాయని అవ్వాలనే కలతో.. ఓ యుక్త వయస్సు అమ్మాయి బురఖా ధరించి.. పాటలు పాడి యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేస్తుంది. సమాజంలోని చాలా మూఢ కట్టుబాట్లకు ఎదరెళ్తుంది. తన తల్లిని కూడా నరకప్రాయమైన వైవాహిక జీవితం నుంచి విముక్తి కల్పించి.. కొత్త జీవితంవైపు అడుగులు వేసేలా చేస్తుంది. చాలా ఎమోషనల్‌గా సాగే ఈ సినిమాలో బలమైన మెసేజ్ కూడా ఉంటుంది. అందుకే సినిమా అంత సెన్సేషనల్ హిట్ అయింది. లీడ్ రోల్ చేసిన జైరా వసీం పాత్రకు ప్రాణం పోసింది. తన అమోఘమైన నటనతో ప్రేక్షకుల్ని కట్టిపడేసింది. ఈ సినిమాకుగాను తను ఫిల్మ్ ఫేర్‌తో పాటు చాలా అవార్డులు దక్కించుకుంది. ఆమె స్టార్ డమ్ నెక్ట్స్ లెవల్‌కు వెళ్లింది. అయితే ఆమె కెరీర్ మంచి పీక్ సమయంలో ఉండగా.. 2019లో కేవలం 18 ఏళ్ల వయసులోనే నటనకు వీడ్కోలు పలికింది. తన జీవన విధానం, ఆధ్యాత్మిక చింతను ఇబ్బంది కలుగుందని చెప్తూ.. వెండితెరకు దూరమైంది. ఇక ఈ సినిమాకు మన దేశంలో రూ.60 కోట్ల వరకు కలెక్షన్లు వస్తే.. చైనాలో రూ.750 కోట్ల వరకు కలెక్షన్లు వచ్చాయి. మిగితా అన్ని దేశాల్లో కలిపి రూ.40 కోట్లవరకు కలెక్షన్లు వచ్చాయి. అలా మొత్తంగా రూ.850 కోట్ల వరకు ఈ సినిమా వసూలు చేసింది.

# గర్ల్‌ఫ్రెండ్‌లో గెస్ట్ రోల్‌ను తిరస్కరించిన వంగా




నేషనల్ క్రష్ రశ్మికా మందణ్ణ నటించిన హిందీ మూవీ 'థామా'వంద కోట్ల క్లబ్ లో చేరింది. మ్యాడ్ డాక్ ఫిలిమ్స్ బ్యానర్ నుండి ఇటీవల కాలంలో వచ్చిన సూపర్ హిట్ చిత్రాల సరసన ఇది చేరకపోయినా... రశ్మిక అభిమానులు మాత్రం ఆమె పోషించిన బేతాళు రాలి పాత్ర కొత్తగా ఉందని ఆనందిస్తున్నారు. ఇదిలా ఉంటే... రశ్మిక నటించిన మరో చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్' నవంబర్ 7న పాన్ ఇండియా స్థాయిలో జనం ముందుకు రాబోతోంది. దీన్ని అల్లు అరవింద్ సమ-ర్పణలో నిర్మించారు. నటుడు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో ఓ కీలక పాత్రను చేయమని ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగను అడిగారట. ఈ విషయం గురించి దర్శకుడు రాహుల్ ఇటీవల మాట్లాడుతూ, 'ఈ సినిమాలో అతిథి పాత్రను మించిన ఓ కీలకమైన పాత్ర ఒకటి ఉంది. అది సందీప్ రెడ్డి వంగ చేస్తే కొత్తగా ఉంటుందనిపించింది. ఆయనలో మంచి నటుడు కూడా ఉన్నాడని నా నమ్మకం. అదే ధైర్యంతో ఆయన్ని అప్రోచ్ అయ్యాను. అయితే సందీప్ ఈ ఆఫర్ ను సున్నితంగా తిరస్కరించాడట. అతిథి పాత్రలో సరదాగా ఒకటి రెండు సీన్స్ అంటే ఓకే కానీ... నాలుగైదు సీన్స్ చేయడం కష్టమే' అని చెప్పేశాడట. దాంతో రాహుల్ రవీంద్రన్ ఆ పాత్ర చేయమని ప్రముఖ నటుడు 'వెన్నెల' కిశోర్ ను కోరాడట. ఎందుకంటే... 'వెన్నెల' కిశోర్, రాహుల్ రవీంద్రన్ మధ్య మంచి స్నేహం ఉంది. మాములూ గా అయితే రాహుల్ రవీంద్రన్ మాటను 'వెన్నెల' కిశోర్ ఎప్పుడూ కాదని చెప్పడు. కానీ ఆ పాత్రకు ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని, కమెడియన్ ఇమేజ్ ఉన్న తాను అలాంటి సీరియస్ పాత్ర చేస్తే జనం యాక్సెప్ట్ చేయరని కిశోర్ స్పష్టం చేశాడట. దాంతో ఇక గత్యంతరం లేక తానే ఆ పాత్రను చేశానని రాహుల్ తెలిపాడు. ఇటీవల వచ్చిన 'ది గర్ల్ ఫ్రెండ్' ట్రైలర్ లో రాహుల్ రవీంద్రన్ కనిపించాడు. నిజానికి తాను మల్టిపుల్ టాస్క్స్ చేయలేనని, అందుకే దర్శకత్వం, నటన ఒకేసారి చేయడం ఇష్టముండేది కాదని రాహుల్ రవీంద్రన్ తెలిపాడు. తాను గతంలో దర్శకత్వం వహించిన 'చి.లా.సౌ.', 'మన్మధుడు -2' చిత్రాలలో అందుకే నటించలేదని తెలిపాడు. కానీ ఈ సినిమాలో మాత్రం ఆ పాత్ర చేయకతప్పలేదని అన్నాడు. నిజానికి రాహుల్ ఫస్ట్ ఛాయిస్ అయిన సందీప్ రెడ్డి వంగా ఈ పాత్రను చేసి ఉంటే... సినిమాకు ఖచ్చితంగా ప్లస్ అయ్యి ఉండేది. ఎందుకంటే... 'పుష్ప' సినిమా తర్వాత హిందీలో రష్మికా మందణ్ణకు మళ్ళీ ఆ రేంజ్ హిట్ ఇచ్చిన సినిమా 'యానిమల్'. దాని దర్శకుడు సందీప్ రెడ్డి వంగ, రశ్మిక స్క్రీన్ షేర్ చేసుకుని ఉంటే... ఖచ్చితంగా అది ఉత్తరాది ఆడియెన్స్ లోనూ క్యూరియాసిటీ క్రియేట్ చేసి ఉండేది.

# మన శంకర్ వరప్రసాద్ గారు

## హాట్ కేకులా బిజినెస్ పార్ట్ పూర్తి

మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం 'మన శంకర్ వరప్రసాద్ గారు' అనే సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాని అత్యంత ప్రతిష్టాత్మకంగా మెగాస్టార్ చిరంజీవి కుమార్తె సుష్మితతో పాటు సాహు గారపాటి కూడా నిర్మిస్తున్నారు. సంక్రాంతి సందర్భంగా రిలీజ్ ప్లాన్ చేయబడిన ఈ సినిమా అనౌన్స్ చేసిన నాటి నుంచి భారీ అంచనాలు ఉన్నాయి. దానికి కారణం అనిల్ రావిపూడి కామెడీ టైమింగ్ అనే చెప్పాలి. ఎందుకంటే, గతంలో ఆయన చేసిన అన్ని సినిమాలు కామెడీ టైమింగ్‌తోనే వర్కౌట్ అయ్యాయి. దానికి తోడు, చివరిగా ఆయన చేసిన విక్టరీ వెంకటేష్ సినిమా, సంక్రాంతికి వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఏకంగా 300 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టింది. ఈ నేపథ్యంలో, మెగాస్టార్ టైమింగ్‌తో పాటు అనిల్ రావిపూడి కామెడీ టైమింగ్ కూడా సింక్ అయితే, ఈ సినిమాని ఆపేవారే లేరని ప్రచారం. ఈ నేపథ్యంలో సినిమా బిజినెస్ కూడా హాట్ కేకులా పూర్తయినట్లుగా సమాచారం. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈ సినిమా నాన్ థియేట్రికల్ రైట్స్ తోనే సినిమా బడ్జెట్ అంతా కవర్ అయి-ుపోయినట్లుగా తెలుస్తోంది. ఈ మధ్యకాలంలో సినిమాల నాన్ థియేటర్ బిజినెస్ గాలిలో దీపంలా మారిపోతున్న తరుణంలో, ఏకంగా షూటింగ్ దశలో ఉండగానే నాన్ థియేట్రికల్ పూర్తి చేసుకోవడం అనేది ఒక ఆసక్తికరమైన పరిణామం అనే చెప్పాలి. ఈ సినిమా డిజిటల్ రైట్స్ జీ సంస్థ దక్కించుకున్నట్లుగా సమాచారం. నయనతార హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమా సంక్రాంతి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రంగం సిద్ధమవుతోంది.



